వైదిక వాఙ్మయము

కాత్యాయన మహర్షి ప్రోక్తమగు

శుక్లయజుర్వేద (వాజసనేయి) ప్రాతిశాఖ్య
('పరిమళ' నామకాంధ్ర వివరణముతో)

: వివరణ కర్త :

డా॥ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రిము
M. A. Ph. D.

సంస్కృత విభాగము
ఆంధ్ర విశ్వవిద్యాలయము.

వైదిక వాఙ్మయము :
కాత్యాయన ప్రాతిశాఖ్య

మొదటి ముద్రణ
ఫిబ్రవరి 1994
ప్రతులు : 1000

ఈ గ్రంథము శ్రీమత్తిరుమల తిరుపతి దేవస్థానమువారి
"ధార్మిక గ్రంథ ప్రచురణ సహాయనిధి"
నుండి అందించిన ఆర్థిక సహాయముతో ముద్రింపబడినది.

ప్రతులకు :

వేదుల కామేశ్వరశర్మ
30-13-14 మాధవ రోడ్డు
దాబా గార్డెన్సు,
విశాఖపట్టణము - 530 020

ముద్రణ :
శర్వాణి ప్రింటర్సు
విశాఖపట్టణము.
ఫోన్ : 555320

వెల : **100/-**

ఈ గ్రంథము శ్రీ మత్తిరుమల తిరుపతి దేవస్థానము వారు
"ధార్మిక గ్రంథ ప్రచురణ సహాయనిధి" నుండి
అందించిన ఆర్థిక సహాయముతో
ముద్రించబడినది.

□ శుక్లయజుర్వేదము యొక్క పదునైదుశాఖలకు
ఉన్నట్టి "ప్రాతిశాఖ్య" - ఇది ఒక్కటె. □□

*

గురుత్వం లఘుతా సామ్యం హ్రస్వదీర్ఘప్లుతాని చ ।
లోపాగమ వికారాశ్చ ప్రకృతిర్విక్రమః క్రమః ॥
స్వరితో దాత్త నీచత్వం శ్వాసో నాదోఽఙ్గ మేవ చ ।
ఏతత్సర్వం తు విజ్ఞేయం ఛందో భాషా మధీయతా ॥

పదక్రమ విశేషజ్ఞః వర్ణక్రమ విచక్షణః ।
స్వర మాత్రావిభాగ జ్ఞః గచ్ఛేదాచార్య సంసదమ్ ॥

*

తెలుగులో దీనికున్న

వ్యాఖ్యానం ఇది ఒక్కటె.

వి ష య సూ చి

పరిచయ వాక్కులు.

I. ప్రాతిశాఖ్య విషయము - విహంగ వీక్షణము.

1. ప్రాతిశాఖ్య - ఆవశ్యకత - కాత్యాయన ప్రాతిశాఖ్య స్వరూపము. 3. శబ్దోత్పత్తి 4. వర్ణసమామ్నాయము 5. స్వరము (Accent) 6. సంస్కారములు 7. పదపాఠము 8. క్రమపాఠము 9. త్రిక్రమ చతుష్క్రమములు 10. వేదాధ్యయన విధులు 11. ప్రాతిశాఖ్య వ్యాఖ్యానములు - వ్యాఖ్యాతలు 12. ప్రాతిశాఖ్య ప్రకాశనము.

II సూత్ర వివరణము.

అధ్యాయములు - విషయము		సూత్రము	- పుట
1. ప్రథమాధ్యాయము :	వర్ణోత్పత్తి-అధ్యయనవిధి సంజ్ఞా పరిభాషలు- స్థానకరణములు- అంగనిర్ణయము.	169	1 - 62
2. ద్వితీయాధ్యాయము :	స్వరనియమములు	65	63 - 85
3. తృతీయాధ్యాయము :	సంధి నియమములు	151	86 - 137
4. చతుర్థాధ్యాయము :	సంధి, పదపాఠ, క్రమపాఠ నియమములు	198	138 - 239
5. పంచమాధ్యాయము :	అవగ్రహనియములు	46	240 - 264
6. షష్ఠమాధ్యాయము :	ఆఖ్యాతోపసర్గ స్వర నియమములు- కొన్ని పదముల వివరణము	31	265 - 280
7. సప్తమాధ్యాయము :	ప్రగ్రహ నియమము	12	281 - 285
8. అష్టమాధ్యాయము :	వర్ణ సమామ్నాయము అధ్యయనవిధి - వర్ణ దేవతలు చతుర్విధ పదగోత్ర దేవతలు	62	-286-
అధ్యాయములు - 8 మొత్తము సూత్రములు		734	

III అకారాదిక్రమంలో సూత్ర సూచి 1 - 15

హరిః ఓమ్.

పరిచయ వాక్యాలు

భారతీయ ధర్మమునకు వేదములు మూలస్తంభములు. అట్టి వేదములలో యజుర్వేద మొకటి. ఇదియె యజ్ఞయాగాది విధులకు ప్రాణము. కనుక దీనిని, కేవలము షడంగ పూర్వకముగనె శాక, లక్షణ గ్రంథ వివరణముతో కలిపి అధ్యయనము చేయవలెను. అపుడే అధ్యేతకు వేదాచార్య పదవి సిద్ధించును.

ఈ యజుర్వేదము శుక్లయజుర్వేదమనియు, కృష్ణ యజుర్వేద మనియు రెండుగ నున్నది. మరల యీ శుక్లయజుర్వేదము పదు నైదు శాఖలుగ వర్ధిల్లినది. కనుక ఈ పదునైదు శాఖలకు వేర్వేరు లక్షణ గ్రంథము లుండెడివి. వీనినే ప్రాతిశాఖ్యాలని అందురు.

ఈ పదునైదు శాఖలలో మాధ్యందిన శాఖ యొకటి. దీనికి కాత్యాయన మహర్షి ఒక ప్రాతిశాఖ్యను వ్రాసెను. వారు తమ గ్రంథ మందు, కేవలము మాధ్యందిన శాఖకు చెందిన నియమము లనె గాక, ఇతర శాఖలకు సంబంధించిన లక్షణ విశేషములను కూడ మతాంతరముగ చెప్పిరి. అందుచే ఈ ప్రాతిశాఖ్యకు ప్రశస్తి, ప్రాధాన్యతలు పెరిగినవి. కాలాంతరములో మిగిలిన ప్రాతిశాఖ్యాలు నశించి సమస్త శాఖలకు నిది యొక్కటియె ప్రాతిశాఖ్యగ మిగిలినది.

ఇదియె ఈ ప్రాతిశాఖ్య మహత్త్వము. దీనినె "శుక్లయజు ర్వేద ప్రాతిశాఖ్య" అనియు, "వాజసనేయి ప్రాతిశాఖ్య" అనియు "కాత్యాయన ప్రాతిశాఖ్య" అని కూడ వ్యవహరింతురు. శుక్ల యజుర్వేదమునకు సంబంధించి నేడు ఈ ప్రాతిశాఖ్య ఒక్కటియె యున్నది.

ఈ ప్రాతిశాఖ్య యందు ఎనిమిది అధ్యాయములు కలవు. ఇందు మొత్తము 734 సూత్రములున్నవి. ఈ సూత్రములు శుక్ల యజుర్వేదమునకు సంబంధించిన స్వర సంస్కార విధులను అన్నిటిని కూలంకషముగను, మిక్కిలి శాస్త్రీయముగను, మహత్త్వ పూర్ణముగను వివరించిరి.

శబ్ద శాస్త్ర భాషాశాస్త్ర పరిధులలో, యీ శుక్లయజుర్వేద మంత్ర పాఠమును చక్కగ విశ్లేషించి మృదువగు, స్ఫుటమగు పదములతో ఈ ప్రాతిశాఖ్యలో వివరించిరి. ఈ విధముగ ఈ కాత్యాయన ప్రాతిశాఖ్య (వాజసనేయి ప్రాతిశాఖ్య) శుక్లయజుర్వేదము యొక్క పదునైదు శాఖలను శాసించుచున్నది.

నేను లభించుచున్న శుక్లయజుర్వేద ప్రాతిశాఖ్య లన్నిటికిని ఇది యొక్కటియె ప్రాతిశాఖ్య.

ఇంతటి మహత్త్వ పూర్ణమగు ప్రాతిశాఖ్యకు తెలుగులో ఇంతవరకు వ్యాఖ్య లేకుండుట మిక్కిలి శోచనీయము. కనుక ఆలోటును తీర్చుటకై "పరిమళ" మను ఈ వ్యాఖ్యా వివరణము, కాత్యాయన ప్రాతిశాఖ్యకు, సంస్కృతములో గల ఆరు వ్యాఖ్యానములను పరిశీలించి, సవిమర్శముగ వ్రాయబడినది.

ఈ గ్రంథమున కింతవరకు తెలుగులో వివరణముగాని వ్యాఖ్యలు గాని వెలువడ లేదు. ఈ "పరిమళ" వివరణమె మొట్టమొదటి వివరణ గ్రంథము. దీనిని పండితుల సన్నిధిని సమర్పించుచుంటిని. ఇందలి బాగోగులను వారి ప్రజ్ఞాపాటవములతో పరిశీలింతురు గాక.

ఇట్లు
బుధజన విధేయుడు
గ్రంథకర్త.

ప్రాతిశాఖ్య విషయము - విహంగ వీక్షణము

I అవతారిక :

1. ప్రాతిశాఖ్య - ఆవశ్యకత - 2. కాత్యాయన ప్రాతిశాఖ్య - 3. గ్రంథకర్త - కాలము -

II ప్రాతిశాఖ్య స్వరూపము :

III శబ్దోత్పత్తి : IV వర్ణ సమామ్నాయము :

1. స్వరములు 2. వ్యంజనములు 3. స్పర్శలు - అంతస్థలు - ఊష్మలు - అయోగవాహలు - ప్రయత్నము- బాహ్య ప్రయత్నము. స్థానకరణములు. వర్ణోచ్చారణ కాలము - విశేషాచ్చులు - సంధిజ స్వరములు. అనుస్వారకాల ప్రమాణము - సంయోగము-యమ వర్ణము - స్వరభక్తి - అభినిధానము - ద్విత్వవిధి - అంగ నిర్దేశము.

V. స్వరము : (Accent)

స్వరముల స్థానము - స్వర సంఖ్య - స్వరత్రయము - ఉదాత్తాను దాత్త స్వరితములు - ప్రయత్నములు - ఉదాత్తమయము - స్వర ప్రదర్శనము - స్వరములు పద విభజన.

VI. సంస్కారము :

1. సంధి ప్రభేదములు - లోపము - ఆగమము - వర్ణ వికారము ఏకీభావము - అనస్థి భావము - అయాధి భావము - పూర్వరూపత దీర్ఘభావము. వ్యంజనములు-స్పర్శ వికారము-ఊష్మ వర్ణములు- విసర్జనీయము - నతి విధానము.

VII. పదపాఠము : ఇతి కరణము - అవగ్రహ - సంక్రమము.

VIII. క్రమపాఠము : ప్రయోజనము - నియమములు IX. త్రిక్రమము చతుష్క్రమము - స్థితోపస్థితి.

X. వేదాధ్యయన విధులు - అధ్యయన ఫలము.

IX. ప్రాతిశాఖ్య వ్యాఖ్యానములు - వ్యాఖ్యాతలు - మాతృమోదము పదార్థ ప్రకాశము - జ్యోత్స్న - దీపిక - శివాఖ్య - అజ్ఞాత వ్యాఖ్య

XII. ప్రాతిశాఖ్య ప్రకాశనము :

I. ప్రాతిశాఖ్య విషయము

విహంగ వీక్షణము

అరుణాం కరుణాతరంగితాక్షీం
ధృతపాశాంకుశ పుష్పబాణచాపాం
అణిమాదిభి రావృతాం మయూఖై
రహమిత్యేవ విభావయే భవానీమ్.

కాత్యాయన మహర్షి ప్రోక్తమగు

శుక్లయజుర్వేద (వాజసనేయి) ప్రాతిశాఖ్య

"విహంగ వీక్షణము"

ఓమ్ :

అవతారిక

భారతీయ విజ్ఞాన సర్వస్వమునకు ఋగ్యజుస్సామాథర్వణము లనెడి నాల్గు వేదములు నాల్గు మూలస్తంభములు. అట్టి వానిలో నొకటి యగు యజుర్వేదము శుక్లయజుర్వేదమనియు, కృష్ణ యజుర్వేదమనియు రెండుగ (మూలశాఖలుగ) విడివడినది. అందు శుక్ల యజుర్వేదమునకు వాజసనేయి సంహితయనియు, ప్రథమ శాఖ యనియు నామాంతరములు.

1. ప్రాతిశాఖ్య-ఆవశ్యకత

ఈ అనంత కాల ప్రవాహములో, కలియుగమున ఈ శుక్ల యజుర్వేదము అనేక మంది ఋషులచే భిన్న ప్రాంతములలో ప్రవచింపబడినది. వారి ప్రవచనములలో స్వల్పమగు పాఠ భేదములు కన్పించినవి. అట్టి పాఠ భేదములను పదే పదే సవరించుచున్నను, చివరకు అత్యంత స్వల్పమగు పాఠ భేదములతో ఈ శుక్ల యజుస్సంహిత 1. వాజసనేయి, 2. జాబాల, 3. బోధాయన, 4. కాణ్వ, 5. మాధ్యందిన, 6. శాపేయ, 7. తాపనీయ, 8. కాపాల (కపోల) 9. పౌండరవత్స, 10. ఆవటిక, 11. పరమావటిక, 12. పారాశర 13. వైణేయ, 14. అద్ధ, 15. బౌధాయన యను పదునైదు శాఖలుగ స్థిర పడినవి. ఇందువలన, నేడు కేవలము మాధ్యందిన,

కాణ్వ శాఖలు రెండుమాత్రమే పఠన పాఠన ప్రచారాభ్యాసము అందున్నవి. ఇట్టి వైదిక శాఖాపరిణామము ఋక్సామాథర్వణము లందు కూడ వచ్చినది. కనుక నాటి మహర్షులు వైదిక శాఖల యందలి సంహితా పాఠములందు మరింతగ అపపాఠములు ప్రవేశింప కుండ నిరోధించుటకై కొన్ని రక్షణచర్యలను ప్రవేశపెట్టిరి.

మంత్రపాఠ రక్షణ చర్యలలో పదపాఠ క్రమపాఠము లనునవి ప్రధానములు. ప్రధాన సంహితాపాఠముల నుండియే ఈ పాఠములనేర్పరచిరి. అట్లు ఏర్పరచుటలో, మంత్ర పాఠమందలి స్వర సంస్కారములు కొంతవరకు పదక్రమపాఠములందు మార్పు చెందినవి. ఈ మార్పులను సూత్రములద్వారా నిర్దేశించి స్థిరపరచిరి. ఈ సూత్ర గ్రంథములను లక్షణ గ్రంథములందురు. ఇట్టి లక్షణ గ్రంథము ప్రతి వైదిక శాఖకు నొకటి యుండును. కనుక వీనికి "ప్రాతిశాఖ్యలు" అని రూఢియైనది. ఈ విధముగ "ప్రాతిశాఖ్య" అనగ ఒక వైదిక సంహితా (మంత్ర) శాఖకు సంబంధించిన స్వర సంస్కారాదులను తెలుపునట్టి లక్షణ గ్రంథమని భావము.

స్వరమనగ ఉదాత్తానుదాత్త స్వరితాదులు. పదపాఠ క్రమపాఠరచనలో, మంత్రపాఠమునందలి కొన్ని వర్ణములకు లోపా గమ వికార ప్రకృతి భావాద్యనేకములగు మార్పులు వచ్చును. వీనిని బోధించు కార్యములను సంస్కారములందురు. ఈ విధముగ చూచినచో శుక్ల యజుర్వేదమందలి పదునైదు శాఖలకు పదునైదు ప్రాతిశాఖ్యలుండవలెను.

I 2. కాత్యాయనప్రాతిశాఖ్య :

శుక్ల యజుర్వేద శాఖలలో మాధ్యందిన శాఖయొకటి. ఈ శాఖకు లక్షణగ్రంథములను కూర్చునపుడు ఆ మహర్షి ఇతర శాఖాలక్షణములను కూడ పరిశీలించెను. వాజసనేయి సంహితా

శాఖలు పదునైదింటియందు వైవిధ్యము అతిస్వల్పము. వాని స్వర సంస్కార నిరూపణ లక్షణములలో వైవిధ్యమత్యంత స్వల్పముగ నుండెను. కనుక ఈ శాఖాప్రాతిశాఖ్యకర్త అట్టి మతాంతరములను కూడ తనగ్రంథములో యథోచితముగ చేర్చెను. కాగా, ఈ ప్రాతిశాఖ్య నధ్యయనము చేసినచో కేవలము మాధ్యందిన శాఖకు సంబంధించిన లక్షణ జ్ఞానమె కాక, ఇతర శాఖాసంబాధ లక్షణజ్ఞానము కూడ సిద్ధించుచున్నది. పాణినీయము వచ్చినతర్వాత ప్రాచీన వ్యాకరణములు నశించినట్లు, భట్టోజి దీక్షితుని "వైయాకరణసిద్ధాంత కౌముది" వచ్చిన పిదప మిగిలిన ప్రక్రియా గ్రంథములు మూల పడినట్లుగ, ఈ కాత్యాయన ప్రాతిశాఖ్య వచ్చిన తరువాత ఇతర శాఖలకు సంబధించిన ప్రాతిశాఖ్యలు క్రమముగ నశించిపోయెను.

ఈనాడు శుక్ల యజుర్వేదీయములగు పదునైదు శాఖలకు ఈ మాధ్యందిన ప్రాతిశాఖ్య యొక్కటియె ఆధారము. ఇది ఈ ప్రాతిశాఖ్య యొక్క ఆధిక్యత, మహత్వము, ఉత్కృష్టత ఇంతటి మహత్వపూరితమగు ప్రాతిశాఖ్యను రచించినవారు "కాత్యాయన మహర్షి." కనుక ఈ ప్రాతిశాఖ్య వైదికలోకమున "కాత్యాయన ప్రాతిశాఖ్య" యనియు, "శుక్లయజుర్వేద ప్రాతిశాఖ్య" యనియు ప్రసిద్ధిచెందినది. దీనికే "వాజసనేయిప్రాతిశాఖ్య" మని నామాంతరము కలదు.

3. గ్రంథకర్త - కాలము - కృతులు :

ఈ శుక్ల యజుర్వేద ప్రాతిశాఖ్యను కాత్యాయన మహర్షి వ్రాసెను. వైదిక వాఙ్మయమున అనేక కాత్యాయనులు కలరు. కనుక వారిలో ఈతడెవరో, ఈతని కాలమెద్దియో నిశ్చయముగ చెప్పలేకపోవుచున్నారు. ఈతడు పతంజలికి పూర్వుడైనట్టియు, పాణినీయమునకు వార్త్తికములను కూర్చిన కాత్యాయనుడై యుండు

నని కొందరి అభిప్రాయము. కాని అది సరికాదు. ఈతడు పాణిని కంటెను ప్రాచీనుడని చెప్పుటకు బలమగు ప్రమాణములు కలవు. కొందరు "ఈతడు పాణిని సమకాలీనుడనియు, వార్త్తిక కారుడగు కాత్యాయనునికితడు తాత యగుననియు చెప్పిరి. అదియును మాకు సమ్మతముకాదు. పాణిని కాలముకంటె ప్రాతిశాఖ్య కర్త్తయగు కాత్యాయనులు చాలపూర్వీకులు. ఈతడు శౌనకుని శిష్యుడనియు కనుక విక్రమునికి పూర్వము 3500 సం॥ల నాటివాడని వైదికలోక దృఢవిశ్వాసము. మరియు ఆధునిక వైదిక విజ్ఞానపరిశోధక శ్రేష్ఠులగు ఆచార్య "యుధిష్ఠిరమీమాంస"కుల[1] వారి నిశ్చయముకూడ పై విషయమునే నిర్ధారించుచున్నది.

ఇతర రచనలు :

కాత్యాయనులవారు ప్రాతిశాఖ్యనేగాక, స్వర సంస్కార విధులకు చెందిన ప్రతిజ్ఞాసూత్రము, భాషిక సూత్రములనెడి మరి రెండు పరిశిష్టములను కూడవ్రాసెను. ప్రసిద్ధమగు శతపథ బ్రాహ్మణము ఈయన కృతియె. ఇది గాక ఈతడు మరి పదునెన్మిది వైదికగ్రంథములను రచించినట్లు "చరణవ్యూహ పరిశిష్టము" అను గ్రంథమున శౌనకులు చెప్పిరి.[2]

II ప్రాతిశాఖ్య స్వరూపము :

ఈ ప్రాతిశాఖ్య యందు ఎనిమిది అధ్యాయములు కలవు. ఇక సూత్ర సంఖ్యయన్నచో వివిధ లిఖిత మాతృకా గ్రంథములలో వేర్వేరుగనున్నది. దీనికి ప్రధాన కారణము, అష్ట మాధ్యా

---

1. యుధిష్ఠిరమీమాంసకులవారి "సంస్కృత వ్యాకరణశాస్త్రకా ఇతిహాస్" అనుగ్రంథమును చూడుడు.

2. వివరములకు మాచే వ్రాయబడిన "ప్రాతిశాఖ్య - శిక్షా సాహిత్యము" అనుగ్రంథమును చూడుడు.

యములో నున్న అనుష్టుప్ శ్లోకములను సూత్రములుగ విభజించి గణన చేయుటయే. అంతియెకాని విషయమునకు సంబంధించి నంతవరకు లిఖిత మాతృకా గ్రంథములన్నియు నొక్క విధముగనె యున్నవి. కాగ అధ్యాయములు ఎనిమిది. వీనిలో క్రమముగ 169, 65, 152, 197, 46, 31, 12, 62 చొప్పున మొత్తము 734 సూత్రములు కలవు. ముద్రిత గ్రంథము లందు కూడ సూత్రి సంఖ్య భిన్నములుగనున్నది. అది సూత్ర విభజనము సంకలనములవలనను వచ్చినట్లు కన్పించుచున్నది.

మరియు నీ గ్రంథమును ఖండములుగ కూడ విభజించిరి. ఈ ఎనిమిది అధ్యాయములందు క్రమముగ 9, 4, 8, 10, 3, 2, 1, 4 చొప్పున మొత్తము 41 ఖండములు గలవు.

ఈ గ్రంథమునందు, కాత్యాయ నాచార్యులు శబ్దోత్పత్తి, వర్ణోత్పత్తులను వివరించిరి. అల్లే శాస్త్రావగాహనకు వలయు సంజ్ఞా పరిభాషలను చెప్పిరి. స్వర సంస్కారములను, పదపాఠ క్రమ పాఠ విధులను స్పష్టపరచిరి. అల్లే వేదాధ్యయనము చేయు వ్యక్తి ఎట్లుండవలెనో విశదీకరించిరి. వేదాధ్యయనాధ్యాపన ప్రయోజనము లను చెప్పుచు, చివరగ పదములయొక్క దేవతా, ఋషి, గోత్రా దులను స్పష్టీకరించిరి.

III శబ్దోత్పత్తి :

మానవుడు ఒక భావమును వాగ్రూపమున వ్యక్తము చేయదలచినపుడు, అతని మస్తిష్కము నుండి ఆ భావము కొన్ని సంకేతముల రూపములో మూలాధారమునకు నరముల కంపన ద్వార పంపబడును. అపుడు మూలాధారము కంపించగ, అచట నుండు వాయువు ఈ కంపనలచే ప్రేరేపింపబడి చలించుచు, నాభిదేశమును చేరును. అచటనుండు అగ్నిచే చోదన చేయబడి ఈ

వాయువు వ్యాకోచము చెంది అస్పష్టమగు శబ్దముతో ఉరఃకుహరము ప్రవేశించును. అచటి నుండి కంఠ నాళమును ప్రవేశించును. కంఠమునందు స్వరపేటిక (Larynx) కలదు. దీనిని కృకాగ్రి మందురు. ఈ కృకాగ్రిమున నాదతంత్రులు (Vocal chards) అను పొరలపొరలుగనుండు చర్మపు జంట కలదు. కంఠ నాళము లోనికి ప్రవేశించిన వాయుకంపనలచే, వివిధములగు ఒత్తిడులకు లోనయి స్వరపేటిక యందలి పొరలుకంపించును. ఈ స్థితిలో వాయుతరంగములు శబ్దతరంగములుగ ఈ పొరల నుండి బయటపడి, ముఖగోళమును ప్రవేశించును. అపుడు నోటియందలి భిన్న భాగముల యొక్క నానావిధ ప్రయత్నములచే, నోటి యందు భిన్న ప్రదేశము లందాహతములై, శ్రవణయోగ్యమగు వర్ణసంకేతములుగ నోటి నుండి బయటపడును. భిన్నధ్వనులు కలుగుటకు మన మస్తిష్కమువంపు ఆజ్ఞలననుసరించి కంఠనాళములందలి వాయువు స్తంభించుటయో నిరోధింపబడియో, స్ఫోటనము పొందియో, మరల విడువబడి నిర్గమించుటయో కారణమగును. ఈ విధముగ మన మూలాధారమందు చేరి యుండు వాయువే శబ్దముగ పరివర్తనము చెంది, వర్ణములకు కారణమగుచున్నది. ఈ విధముగ వర్ణోత్పత్తికి అవకాశము సిద్ధించెను. (అధ్యాయము 1 సూత్రములు 6-14)

IV వర్ణసమామ్నాయము :

సాధారణముగ ప్రతి ప్రాతిశాఖ్యయు ఈ వర్ణసమామ్నాయమును ప్రథమాధ్యాయమున చెప్పుదురు. కాని ఈ ప్రాతిశాఖ్య వర్ణసమామ్నాయమును గ్రంథాంతమున-అనగ అష్టమాధ్యాయమున వివరించుచున్నది. దీని ననుసరించి శుక్లయజుర్వేద సంహితయందు సామాన్యముగ అరువదిఐదు (65) వర్ణములు కలవు. (సూ 8-25) ఇందు అచ్చులు 23, హల్లులు 42 (సూ 8-38).

IV- 1. స్వరములు :

అచ్చులు : అ ఆ ఆ౩ ఇ ఈ ఈ౩ ఉ ఊ ఊ౩ ఋ ౠ ౠ౩ ఌ ౡ ౡ౩ ఏ ఏ౩ ఐ ఐ౩ ఓ ఓ౩ ఔ ఔ౩ (23)

ఈ ఇరువదిమూడు స్వరములలో మూలస్వరములు 15. అవియె అ ఇ ఉ ఋ ఌ వర్ణముల రూపములు. మిగిలిన ఎనిమిది సంధ్యక్షరములు. అనగ అ+ఏ=ఐ; అ+ఓ=ఔ; అ+ఇ=ఏ అ+ఉ=ఓ; ఇది స్వరమాల.

IV- 2. వ్యంజనములు :

(హల్లులు) : ఇవి నలుబదిరెండు. వీనిని ప్రధానముగ స్పర్శలు అన్తస్థలు, ఊష్మలు, అయోగవాహాలని నాల్గురకములుగవిభజించిరి అందు స్పర్శలు 25: అన్తస్థలు 4, ఊష్మలు 4, అయోగవాహాలు 9

V-2.1 స్పర్శలు :

స్వరముల తర్వాతనున్న 25 వర్ణములను స్పర్శలందురు. వీనియందలి ఐదు, ఐదువర్ణములనొక్కొక్క వర్గగ, ఐదువర్గలుగ విభజించిరి. ప్రతివర్గయందలి ప్రథమవర్ణముతో ఆవర్గను వ్యవహరింతురు. ఈ విధముగ

క ఖ గ ఘ ఙ	–	ప్రథమవర్గ	–	క వర్గ అని అందురు
చ ఛ జ ఝ ఞ	–	ద్వితీయవర్గ	–	చ వర్గ అని అందురు
ట ఠ డ ఢ ణ	–	తృతీయవర్గ	–	ట వర్గ అని అందురు
త థ ద ధ న	–	చతుర్థవర్గ	–	త వర్గ అని అందురు
ప ఫ బ భ మ	–	పంచమవర్గ	–	ప వర్గ అని అందురు

ప్రతివర్గయందలి ప్రథమ ద్వితీయ వర్ణములకు "జిత్" అని సంజ్ఞ (సూ 1-50); తృతీయ చతుర్థ వర్ణములకు ఘోష్మలనిపేరు. (సూ 1-54).

IV- 2.2. అంతస్థలు :

య ర ల వ - ఈ నాల్గు వర్ణములను అంతస్థలందురు.

IV- 2.3 ఊష్మలు :

శ ష స హ అను ఈ నాల్గు వర్ణములకు ఊష్మలని పేరు. మరల ఇందులో శ, ష, స - ఈ మూడింటికి "జిత్" (సూ1-51), అనియు, "ముత్" (సూ 1-52) అనియు ప్రత్యేక సంజ్ఞలు.

V- 2.4 అయోగవాహులు :

1. జిహ్వామూలీయము. (ః క) పూర్వమందు విసర్గను కల్గిన క కారము. 2. ఉపధ్మానీయము (ః ప) పూర్వమందు విసర్గను కలిగిన ప కారము. 3. అనుస్వార (అం); 4. విసర్గ(ః) 5. నాసిక్యము (హుం), 6. నాల్గుయమ వర్ణములు. (కుం, ఖుం, గుం, ఘుం) ఈ తొమ్మిదింటిని అయోగవాహాలందురు

శుక్ల యజుర్వేదీయ శాఖలలో కొన్నింటియందు ఈ 65 వర్ణములకంటె (ళ, ళ్హ) అధికముండవచ్చును. కొన్నిటియందు తక్కువ ఉ డవచ్చును. ఉదాహరణకు మాధ్యందిన శాఖలో ళ, ళ్హ, ఃక, ఃప, ఞా కారములు లేవు. (సూ 8-39).

వర్ణోత్పత్తి, స్థానకరణ ప్రయత్నములు. సామాన్య విశేషో చ్చారణ విధులనుగురించి ఈ ప్రాతిశాఖ్య ప్రథమాధ్యాయమునందు (సూ - 5 నుండి 15; 29 - 84). నాల్గవ అధ్యాయమునను (సూ 17, 144 - 146; 148 - 151). వివరించిరి.

కంఠమునుండి ముఖగోళమును ప్రవేశించి శబ్దము ముఖ మందు భిన్న స్థానములలో, భిన్న ఒత్తిడులలో బడి పరావర్తనము చెందుటకు, ముఖగోళమందలి కొన్ని అవయవములు కొంత ప్రయత్న ములు చేయవలెను. ప్రయత్నము చేయు అవయవము కరణము.

శబ్దము పతనమగు స్థలము స్థానము. ఇపుడు వీనినిగురించి వివరించు చున్నారు.

IV- 3. ప్రయత్నము :

ముఖగోళమును ప్రవేశించు ధ్వని భిన్న స్థానములందు పతన మగుటకు మనము చేయు ప్రయత్నము రెండువిధములుగ నుండును.
1. బాహ్యప్రయత్నము. 2. ఆభ్యంతర ప్రయత్నము.

IV- 4. బాహ్య ప్రయత్నములు:

ముఖగోళమునకు వెలుపల జరుగు ప్రయత్నము బాహ్య ప్రయత్నము. మూలాధారము నుండి బయద్దేరిన వాయువు స్వరపేటికను చేరి ధ్వనిగ మారి, ముఖగోళమున ప్రవేశించుచున్నది. అనగ శబ్ధముగ మారుట ముఖగోళమునకు వెలుపలనే (వెనుక భాగమున) జరుగుచునది. కనుకనిది "వాయువు ధ్వనిగ మారుటకు" మనము చేయు ప్రయత్నము – బాహ్య ప్రయత్నమేయగును. ఈ బాహ్య ప్రయత్నము వివృతము, సంవృతమని రెండు విధములు (సూ 1–11)

IV- 5. వివృతము :

మన స్వరపేటిక యందలి నాదతంతులను. ఉన్న స్థితి నుండి వేరుగ, ఒకదాని కొకటి దూరముగ, విస్తృతముగ నుంచుటకు మనము చేయు ప్రయత్నమె వివృతము. ఈ స్థితిలో తంత్రులు ఒకదానికొకటి దూరముగ నుండి, వాని మధ్య నుంచి వాయువు స్వేచ్ఛగ, ఎట్టి రాపిడి ఘర్షణ లేకుండ బయుటకు పోవును. ఇట్లు వచ్చు వాయువును "శ్వాస" మందురు.

IV- 6. సంవృతము :

ఈ ప్రయత్నముచే నాదతంతులు ఒకదాని కొకటి దగ్గరగ చేరి, సాగి, బిగింపబడి యుండును. ఇట్టి ప్రయత్నమును సంవృత

మందురు. ఈ స్థితిలో వీని మధ్య నుండి పోవు వాయువు ఈ తంత్రులను రాచుకొనుచు ముందుకు పోవును. అపుడు ఆ తంత్రులు కంపించుచు శబ్దమును పుట్టించును. ఇట్టి వాయువు "నాదము" అనబడును.

ఈ విధముగ స్వరపేటికనుండి, వాయువు శ్వాస, నాద రూపమున శబ్దము నుత్పత్తి చేయుచు, ముఖగోళమందనేక స్థలముల పడి పరావర్తనము చెందుచున్నది. ఇట్లు శబ్దము ముఖగోళమున భిన్న స్థానములందు పడుటకు చేయు (అంతః) ప్రియత్నములను ఆభ్యంతర ప్రియత్నములుఅని అందురు.

కాత్యాయనులవారీ ఆభ్యంతర ప్రియత్నములను విశదీకరించ లేదు. కాని వ్యాఖ్యాతయగు ఉవటాచార్యులు సూ 1–43 ను వ్యాఖ్యానించు సందర్భమున వీనిని వివరించెను. వానిని ఆ సూత్రము వద్ద గ్రిహించుదురు.

IV- 7. ఆభ్యంతర ప్రయత్నములు :

కంఠమందు వాయువు, ధ్వనిగమారి ముఖగోళమును ప్రివేశించు చున్నది. అట్లుప్రివేశించు శబ్దమును భిన్న స్థానములకు మరల్చు ప్రియత్నములే ఆభ్యంతర ప్రియత్నములు. అవి 1. సంవృతతా (సంవారము), 2. వివృతతా(విహారము) 3. స్పృష్టత 4. అర్థస్పృష్టత 5. ఈషత్ స్పృష్టత 6. అస్పృష్టత. అని ఆరు విధములు. అనగ కరణము స్థానమును స్పృశించు వివిధ రీతులు.

IV- 8. స్థాన కరణములు :

ముఖగోళమును ప్రివేశించుచున్న శబ్దమును భిన్నవర్ణములుగ మార్చుటలో ముఖమునందున్న రెండురకముల విశేషభాగములు పనిచేయుచున్నవి. అందు ఒకటి కదిలెడి అవయవము. రెండవది

కదలని అవయవము. కదలెడు అవయవములు నాలుక, క్రిందిదవడ, క్రిందిపెదిమ. మిగిలినవి కదలనిభాగములు. ఇట్లు కదిలెడి భాగములను కరణములందురు. స్థిరముగ నుండువానిని స్థానములందురు.

ఈ కరణములు ముఖమందలి ధ్వనిని పూర్తిగగాని, పాక్షికముగగాని అడ్డగించి, భిన్నస్థానములందు పడునట్లు చేయుచున్నవి. కరణావయవము ఈ ప్రయత్నములో, స్థానావయవములను స్పృశించుట, కొద్దిగ స్పృశించుట, స్పృశించి వదలివేయుట మొదలగు ఆరు విధములుగ పనిచేయుచున్నది. ఈ స్పర్శ విశేషములనే ఆభ్యంతర ప్రయత్నములని చెప్పిరి.

అ కారమున కాభ్యంతర ప్రయత్నము అస్పృష్టత. స్పర్శవర్ణములకు స్పృష్టత. అంతస్థ వర్ణములకు ఈషత్ స్పృష్టత. ఊష్మాను స్వారములకు అర్థ స్పృష్టత-యు అగుచున్నవి

వర్ణసమామ్నాయమందలి భిన్నవర్ణములకు స్థానకరణములను ఈ క్రింద చూపినరీతిలో నున్నట్లు ఈ ప్రాతిశాఖ్య స్పష్టపరచుచున్నది.

వర్ణముల స్థాన కరణ వివేచనము

	వర్ణములు	స్థానము		కరణము	
1.	ఋ, క – వర్గ, ః క	జిహ్వామూలీయము.	(సూ 1–65)	హనుమూలము	సూ 1–84
2.	ఇ, ఏ చ – వర్గ, య, శ	తాలవ్యము	(సూ 1–66)	జిహ్వామధ్యము	సూ 1–83
3.	ట – వర్గ, ష	మూర్ధన్యము	(సూ 1–67)	ప్రతివేష్టితజిహ్వాగ్రము	సూ 1–78
4.	రేఫ	దన్తమూలీయము	(సూ 1–78)	జిహ్వాగ్రము }	సూ 1–76,77
5.	ఌ, త – వర్గ, ల, స	దన్త్యములు	(సూ 1–69)	జిహ్వాగ్రము }	
6.	ఉ, ఓ, ప – వర్గ ఃప	ఓష్ఠము	(సూ 1–70)	ఓష్ఠము (క్రింది పెదిమి)	సూ 1–80
7.	అః, హ, అకారము	కంఠ్యము	(సూ 1–71)	హనుమధ్యము	సూ 1–84
8.	నాసిక్యము	నాసిక	(సూ 1–74)	నాసికాగ్రము	సూ 1–80
9.	వ	ఓష్ఠ్యము	(సూ 1–70)	దన్తాగ్రము	సూ 1–81
10.	యమవర్ణములు	నాసిక్యము	(సూ 1–74)	నాసికామూలము	సూ 1–82
11.	అనుస్వారము	నాసిక్యము	(సూ 1–74)	హనుమూలము	సూ 1–83

IV- 9. వర్ణోచ్చారణ కాలము :

మనము పలుకు ప్రతివర్ణమునుచ్చరించుటకు కొంతకాలము పట్టును. కనుక వీనిని పరిశీలించి స్థిరపరచుటకై, హ్రస్వ "అ" కారమును ఉచ్చరించుటకు పట్టు సమయమును ఒకమాత్రాకాలమని నిర్ణయించిరి. ఈ మాత్రాకాలమును ప్రమాణముగ తీసుకొని భిన్న వర్ణోచ్చారణ కాలములనుపరిశీలించి, వానిని ఈవిధముగనిర్ణయించిరి. ఏకమాత్రాకాలమును గ్రహించు స్వరములను హ్రస్వములనిరి. అవి "అ, ఇ, ఉ, ఋ, ఌ" (5)

ద్విమాత్రాకాలమును గ్రహించు స్వరములను దీర్ఘములు అనిరి. (సూ 1-57). ఆ, ఈ, ఊ, ౠ, ౡ, ఏ, ఐ, ఓ, ఔ (9).
త్రిమాత్రాకాలమును గ్రహించు స్వరములను ప్లుతములనిరి.
(సూ 1-58). ఆ౩, ఈ౩, ఊ౩, ౠ౩, ౡ౩, ఏ౩, ఐ౩, ఓ౩, ఔ౩ (9)

ఈ విధముగ అచ్చులన్నియు ఏక, ద్వి, త్రిమాత్రా కాలికములు. ఇక హల్లులు అర్ధమాత్రాకాలికములు. అనగ శుద్ధహల్లునుచ్చరించుటకు పట్టుకాలము అర్ధమాత్ర. అయితే శుద్ధ హల్లులనుచ్చరించుట కష్టము కనుక వానిని అచ్చుతో కలిపి ఉచ్చరించెదరు. అట్టి ఉచ్చారణకు ఆ అచ్చుయొక్క కాలమే పట్టును. అనగ హల్లు అర్ధమాత్రయగు తనకాలమును అచ్చుయొక్క ఉచ్చారణకాలములో లీనముచేసి, స్వీయప్రత్యేక కాలమును కోల్పోవును. క=క్+అ, అయినను ఉచ్చారణకాలము ఏక మాత్రయె. అట్లే కా=క్+ఆ. ద్విమాత్రాకాలికము.

IV- 9-1 అచ్చులు - విశేషములు :

ఋకార ఌ కారములు.

ఆచార్య కాత్యాయనులు సూ4-148 నందు ఈ వర్ణములుగ చూపిరి. అ, ఇ, ఉ- ఇవి శుద్ధమగు అచ్చులు. ఋ, ఌ- ఇవి

సంకీర్ణమగు అచ్చులు. అనగ వీనియందు క్రమముగ రేఫ, లకారములు గర్భితములై యున్నవి. ఋ, ౡ- వర్ణములను నిశితముగ పరిశీలించిన, వీనిలో స్వర తత్త్వము, వ్యంజన తత్త్వము కూడ యున్నవి. అయితే ఉచ్చారణలో వ్యంజన శ్రవణముండదు. కేవలము అచ్చుధ్వని మాత్రమే శ్రుతమగును.

ఇక వీని ఉచ్చారణ కాలమును గురించి కాత్యాయనులు ఏమియు చెప్పలేదు. కాని వ్యాఖ్యాతలు, వీని ఆద్యంతములు పావుమాత్రా కాలములు స్వరతత్త్వమనియు, మధ్యనందువ్యంజనము అర్థమాత్రయని చెప్పిరి. అనగ

స్వరము 1/4 మాత్ర - వ్యంజనము 1/2 మాత్ర - స్వరము 1/4 మాత్ర. కాని శ్రుతిలో స్వరతత్త్వమే యున్నది. ఋకారమందలి వ్యంజనము రేఫ. ౡ కారమందలి వ్యంజనము ల కారము. ఇవి సంకీర్ణ స్వరములు.

VI-9-2 సంధిస్వరములు :

సంధ్యక్షరములు. ఏ ఐ ఓ ఔ.

అ + ఇ = ఏ; అ + ఉ = ఓ. ఇందు అ, ఇ, ఉ - వర్ణములు ఏకమాత్రా కాలికములు. కనుక సంధ్యక్షరములగు ఏ, ఓ వర్ణములు ద్విమాత్రా కాలికములు. కనుక ఇవి దీర్ఘములు.

ఐ, ఔ వర్ణముల విషయము గమనార్హము. అ + ఏ = ఐ అ + ఓ = ఔ. ఇచట సంధిజములగు ఐ, ఔ-లు త్రిమాత్రా కాలికములుగ నుండవలెను. కాని అవి సంధిలో ఏకమాత్రను కోల్పోయి ద్విమాత్రా కాలికములుగనె శ్రుతములగుచున్నవి. కనుకనె వీనిని కూడ దీర్ఘములుగనె గ్రహించిరి. అట్లుకానిచో ఇవి ప్లుత సంజ్ఞను

పొందవలెను. కాని వానికంటె భిన్నముగ ఏ౩ ఐ౩ ఓ౩ ఔ౩ ప్లుతాక్షరములు వేరుగనున్నవి.

ఈ సంధ్యక్షరములలో (ఐ, ఔ) పూర్వభాగము కంఠ్యమనియు, ఉత్తరభాగము క్రమముగ తాలవ్యము, ఓష్ఠ్యములని ఆచార్యులవారు (సూ 1-73) చెప్పిరి అయితే వీని కాలప్రమాణము గూర్చి ఏమియు చెప్పలేదు. కాని భాష్యకారులు మాత్రము కంఠ్యము అర్ధమాత్రాకాలికమనియు. తాలవ్య, ఓష్ఠ్యములు సార్ధమాత్రా కాలికములనియు చెప్పిరి.

IV-9-3 అనుస్వారకాలప్రమాణము :

అనుస్వారము వ్యంజనము. అయోగవాహాలలో చేరియున్నది. ఉచ్చారణలో ఇది ఎప్పుడూ తత్పూర్వమందున్న స్వరముతోనె కూడియుండును. అనగ ఇది పూర్వస్వరాంగము. ఉచ్చారణలో ఈ సముదాయము ద్విమాత్రాకాలికము. అనుసార్వమునకు పూర్వమందు హ్రస్వమున్నచో, ఆ హ్రస్వము అర్ధమాత్రా కాలికము, అనుస్వారము సార్ధమాత్రికము, (1 1/2). కాని అనుస్వారముకంటె పూర్వమందు దీర్ఘమున్నచో, ఆ దీర్ఘము సార్ధ మాత్రికము. అనుస్వారము అర్ధమాత్రికము.

IV-9-4 సంయోగము :

అచ్చుతో వ్యవధానము లేనట్లుగ, హల్లుల కలయికను సంయోగమందురు, ఈ సంయోగము నాధారము చేసికొని కొన్ని విశేషములు చెప్పబడినవి.

IV-9-5 యమవర్ణము :

వర్గముయొక్క మొదటి నాలుగు వర్ణములలో నొకదానితో ఏవర్గముయొక్క పంచమాక్షరము ఐనను సంయోగ చెందినచో, ఆ పంచమాక్షరమునకు పూర్వమందున్న వ్యంజనము ద్విరుక్త

మగును. అపుడు పంచమాక్షరమునకు పూర్వమందున్న అధికమగు వ్యంజనమును అనునాసికముగ పలుకవలెను. ఇట్టి అనునాసిక వ్యంజనమునకు "యమ" వర్ణమని సంజ్ఞ. ఉదాహరణ : రత్నము→ రత్ త్నము; రుక్ క్మము. ఇచట ద్వితీయ త కారము, క కారములు అను నాసికోచ్చారణము గల్గిన యమ వర్ణములు.

IV-9-6 స్వరభక్తి :

పదమందు స్వరముకంటె రేఫోష్మవర్ణములతో కూడిన స్వర ముండవలెను. (రేఫోష్మసంయోగాక్షరము). లేక, లేఫోష్మ సంయోగాక్షరముకాని యుండవలెను. అట్టిసంయోగములో రేఫ కంటె పరముగ ఋకార సదృశమగు శబ్దముతో కూడిన విశిష్టో చ్చారణముండును. అట్లే లకారము తర్వాత ఌ కార సదృశ శబ్దముతో కూడిన విశిష్టోచ్చారణముండును. ఇట్లు విశేషముగ వినిపించు ఋకార, ఌ కార సదృశ ధ్వనిని స్వరభక్తి యందురు. గార్హపత్యము→గార్ ఋహపత్యము. శతవల్శః→శతవల్ ఌశః

IV9-7 అభినిధానము :

పదమునందు రెండచ్చుల మధ్యనుండు వ్యంజనము ద్విరుక్త మగుచో (ద్విత్వాక్షరమైనచో) ఉచ్చారణలో కంఠనాళములను బిగించి శ్వాసను ఆపి, దానిని ఏకవ్యంజనముగనె పలుకవలెను. ఉదా కుక్కుటః ఇట్టి ఉచ్చారణమును "అభినిధాన" మందురు.

అభినిధానమను సంజ్ఞ ఆచార్య కాత్యాయనునిచే చెప్పబడ లేదు. కాని సూ 4–144 ను వ్యాఖ్యానించుచు, ఉవటాచార్యుల వారీ సంకేతమును చెప్పిరి.

IV9-8 ద్విత్వవిధి :

స్వరము.కంటె పరముగ నున్న సంయోగమందలి పూర్వ వ్యంజనమునకు ద్విత్వము చెప్పబడినది (సూ4–101). ఇట్లు ద్విత్వము

నొందిన వ్యంజనములను పలుకుటలో, పూర్వము వివరించిన స్థానములందు మినహా మిగిలిన స్థలములందు వానిని ద్విరుక్తమైనట్లు స్పష్టముగ పలుకవలెను. ఈ ద్విత్వవిధికి సంబంధించిన విశేషములను ఈ ప్రాతిశాఖ్య నాల్గవ అధ్యాయమున సూత్రములు 101–107, 110–118 యందు వివరించిరి.

IV-9-9 అక్షరవిభజనము : (అంగనిర్దేశము) :

అక్షర మనగ స్వరముగాని, స్వరముతో కూడియున్న వ్యంజనముగాని అగును దీనినే ఆంగ్లమందు **Syllable** (సిలబల్) అందురు. వ్యంజనమెల్లపుడు అచ్చుతో కూడియుండును. సాధారణముగ శుద్ధవ్యంజనము తనకంటె పరమందున్న స్వరముతో కూడియుండును. అనగ ఆ అచ్చునకే వ్యంజనము అంగము అగును. ఇకనిపుడు కొన్ని విశేషవివరణములు :

1. రెండు స్వరముల మధ్య రెండువ్యంజనముల సంయోగమున్నచో, అందు పూర్వవ్యంజనము పూర్వస్వరాంగమగును. పరవ్యంజనము పరస్వరాంగమగును.

2. యమ సంజ్ఞక వ్యంజనము పూర్వస్వరాంగమె యగును. అనగ పంచమాక్షరమునకు పూర్వమందుండు స్పర్శద్వయం పూర్వస్వరాంగమగును.

3. సంయోగమున మూడువ్యంజనము లున్నచో, అందు పూర్వవ్యంజనము పూర్వస్వరాంగము. తురీయము పరస్వరాంగమగును. ఇక మిగిలిన మధ్యవంజనము పూర్వ స్వరాంగముగగాని పరస్వరాంగముగ గాని గ్రహించవచ్చును. అయితే ఈ మూడవ వ్యంజనము స్పర్శ వర్ణమగుచో, రెండవ వ్యంజనముకూడ పూర్వస్వరాంగమె యగును.

4. ద్విత్వమందుత్పన్నమగు వ్యంజనము పూర్వస్వరాంగమగును.

5 పదాంత మందలి వ్యంజనము ఎల్లపుడును పూర్వ స్వరాంగమె యగును.

6. అనుస్వారమెల్లపేడు పూర్వస్వరాంగమె యగును.

పై విషయములన్నిటిని ప్రాతిశాఖ్య ప్రథమాధ్యాయమున సూత్రములు 101–106 లలో చెప్పిరి.

ఈ విధముగ వర్ణోత్పత్తి, స్థానకరణప్రయత్నములు, వర్ణ విశేషోత్పత్తి, వాని ఉచ్చారణ కాలమును తెలిపితిమి. ఇకనిపుడు వేదమునకు ప్రాణమనదగు ఉదాత్తాది స్వరవిధానమును (**Accent System)** పరిశీలింతము,

V స్వరము (Accent)

వేదమునకు స్వరము ముఖ్యమైనది. స్వర విధానము మహత్తరమైనది. వేదగానము స్వరహీనముగ ఉండరాదు. కనుకనే ప్రతి లక్షణ గ్రంథమందును స్వరవివరణమును ఒక ముఖ్య విషయముగ గ్రహించి, దానిని వివరించిరి. ప్రాతిశాఖ్యగ్రంథములన్నిటి యందు ఆ యా శాఖలకు సంబంధించిన స్వరవిధానము మిక్కిలిగ వివరింపబడినది. ప్రస్తుతమున ఈ కాత్యాయన ప్రాతిశాఖ్య యందును, కాత్యాయనులు స్వరమును వివరించిరి. ద్వితీయాధ్యాయము, చతుర్థాధ్యాయమున చాలభాగము, ఆరవఅధ్యాయమున సుమారు 24 సూత్రములలో ఈ స్వరవివరణమునె చేసిరి. అంతియె కాక, ప్రథమాధ్యాయమున స్వరమునకు సంబంధించిన అనేక సంజ్ఞా పరిభాషలను వివరించిరి. వీనినన్నిటిని పరిశీలించగ శుక్లయజుర్వేద స్వర వివరణమునకు కాత్యాయన మహర్షి తీసికొనిన, చూపిన శ్రద్ధ, స్వరప్రాధాన్యత మన కవగతమగును.

V-1 స్వరములస్థానము :

స్వరమును అచ్చులందే మనము విందుము. అనగ ఉదాత్తాది స్వరధర్మము అచ్చులందెగాని హల్లులందుండదు. అయితే హల్లులు అచ్చులను కూడి యున్నపుడు, ఆ అచ్చులు ఏస్వరమును కలిగి యుండునో, ఆ హల్లుయు నా స్వరము నె కలిగియున్నట్లుగ తెలియ వలెను. ఈ విషయము ప్రాతిశాఖ్య సూ I-107 నందు స్పష్టము చేయబడెను. మరియు శిక్షాగ్రంథములుకూడ ఇట్లే హల్లునందు స్వరధర్మమును చూపినవి. యాస్క శిక్ష (సూ 118) గూడ ఇట్లే అనగ, వ్యంజనము అచ్చునకు అంగము. కనుక ఆ అచ్చుయొక్క స్వరమును ఈ అంగమున కూడ నున్నట్లు గ్రహించవలెను- అని చెప్పెను. కాగ స్వరము అచ్చులయందలి లక్షణమెగాని, హల్లు లందుండునదికాదు.

V-1-1 స్వర సంఖ్య :

సాధారణముగ ఉదాత్తము, అనుదాత్తము, స్వరితము-అని స్వరములు మూడు అని చెప్పుదురు. అయితే వీనికి సంబంధించిన అనేకములగు అనక్తికర విశేషములను, ప్రాస్తావికముగ కాత్యా యనులు ప్రథమాధ్యాయమున చెప్పిరి.

సామవేదమునందు సప్త స్వరములను అంగీకరించిరి. అవి క్రమముగ షడ్జ, ఋషభ, గాన్ధార, మధ్యమ, పంచమ, ధైవత, నిసాదములని ఏడు విధములు. (సూ 1-127)

స్వరిత స్వరమునందు ఏడు భేదములు గలవు. జాత్యము, అభినిహితము, క్షైప్రము, ప్రశ్లిష్టము, తైరోవ్యంజనము, తైరో విరామము, పాదవృత్తమని స్వరిత భేదములు. (అధ్యాయము 1, సూ 111 నుంచి 119). తాథాభావ్యమను స్వరిత భేదమును వాజసనేయిశాఖ అంగీకరించదు.

V-1-2 స్వరత్రయము :

యజుర్వేదమున ఉదాత్తానుదాత్త స్వరితములను మూడు స్వరములనె చెప్పుచున్నారు. (సూ 1-128). అయితే శతపథ బ్రాహ్మణమందు ఉదాత్తానుదాత్తముల రెండింటినె ఉపయోగింతురు. (సూ 1-129). యజ్ఞమందు మాత్రము 'ఏకశ్రుతి' సంజ్ఞకమగు ఒక్క స్వరమునె చెప్పుదురు. (సూ 1-130).

పర్యాలోచనము చేయగ, వేదములందు ఉదాత్తానుదాత్త స్వరితములను మూడింటిని ఉపదేశింతురు అని నిశ్చయముగుచున్నది.

V1--3 ఉదాత్తము :

ఉచ్చైరుదాత్తః (సూ 1-108) అను సూత్రముచే ఉదాత్తమును వివరించిరి. అట్లే నీచైరనుదాత్తః (సూ1-109) అను సూత్రముచే అనుదాత్తమును, "ఉభయవాన్ స్వరితః" (సూ 1-110) అనుదానిచే స్వరితమును వివరించిరి.

V 1-- స్వరితము :

ఉదాత్తానుదాత్త మేళనముచే స్వరితస్వరము పుట్టుచున్నది. అనగ ఉచ్చారణావయవముల ఊర్ధ్వగమనముచే ఉదాత్తము, అధోగమనముచే అనుదాత్తము పుట్టును. ఈ గమనములను కలుపుటకు ఈ రెండు స్వరములందుకంటె, ఉచ్చారణావయవములు తిర్యగ్గమనము కలిగి యుండును. అట్టి తిర్యగ్గమన సన్నివేశమునందె స్వరిత స్వరముత్పన్నమగును. సూత్రకారులీ ప్రయత్నమును అభిఘాతమనిరి (సూ 1-31). ఉవటాచార్యులు ఈ అభిఘాతమును తిర్యగ్గమనముగ వివరించిరి. సూ 1-32 నందు ఉదాత్తానుదాత్త విశేషమిశ్రమము ఈ స్వరితమని చెప్పిరి.

స్వరితమందు పూర్వార్ధము ఉదాత్తమనియు, పరార్ధము అనుదాత్తమనియు నిర్ణయము. స్వరితము, హ్రస్వ, దీర్ఘ, ప్లుతము లగు అచ్చునందున్నచో, అందు క్రమముగ మొదటి అర్ధమాత్ర, కాలము ఉదాత్తము.

ఇచట ఒక విషయమును స్పష్టముగ గ్రహించవలెను. స్వరితము ఉదాత్తము అనుదాత్తములకలయికచే వచ్చు ఒక విశేష ధ్వని సమ్మేళనము (Compound). మిశ్రమము (Mixture) కాదు. (సూ 1-126) ఇత్తడి, రాగి కలయికచే కంచు ఏర్పడుచున్నది. అట్లే ఉదాత్తానుదాత్త సమ్మేళనమునందు స్వరితము త్పన్నమగును.

స్వరితము ప్రధానముగ రెండు విధములు. 1. సహజ స్వరితము దీనినే జాత్య స్వరితమందురు. 2 సంధిజము అనగ ఉదాత్తము కంటె పరముగనున్న అనుదాత్తము స్వరితమగును. లేదా ఉదాత్తానుదాత్తములను అచ్చులు సంధికార్యమును పొందు నపుడు స్వరితముగ మారును ఇట్లు సంధికార్యములందు వచ్చు స్వరితము సంధిజము అనబడును. ఈ సంధిజమగు స్వరితము మరల సప్త విధములు-1. అభినిహితము 2. క్షైప్రము 3. ప్రశ్లిష్టము 4. తైరోవ్యంజనము 5. తైరో విరామము 6. పాదవృత్తము 7. తాథాభావ్యములు.

V-2 ప్రయత్నములు :

ఈ మొత్తము ఎనిమిది విధమగు స్వరితములను పలుకుటందు చేయు ప్రయత్నము నిపుడు చెప్పుచున్నారు. జాత్యస్వరితము సామ్య ప్రయత్నముగలది. అనగ తీక్ష్ణముగగాని, మృదువుగ గాని కాకుండ, సామ్యప్రయత్నమును కల్గియుండును.

ఇక సంధిజ స్వరితములలో అభినిహితము తీక్ష్ణతమప్రయత్నము గలది. తాథాభావ్యము మృదుతమ ప్రయత్నము గలది. మిగిలినవి

క్రమముగ పూర్వాపేక్షయా పరము మృదుతరముగ నుండును. ఈ విషయము సూ 1-125 నందు కాత్యాయనులు వివరించిరి.

అభినిహితము	క్షైప్ర	ప్రశ్లిష్ట	తైరోవ్యాజన
తీక్షతమ	తీక్ష్ణతర	తీక్ష్ణ	సౌమ్య
తైరోవిరామ	పాదవృత్త	తాథాభావ్య	
మృదు	మృదుతర	మృదుతమ	

ప్రయత్నములు గలవి. కాని ఉవటాచార్యులవారు - అభినిహితము తీక్ష్ణతమమనియు, ప్రశ్లిష్టము దాని కంటె మృదువనియు, జాత్య క్షైప్రములు రెండును మృదుతరములనియు, తైరోవ్యంజనము పూర్వపు రెండింటి కంటె మృదుతరమనియు, పాదవృత్తము అన్నిటికంటె మృదు తమ ప్రయత్నము గలదని చెప్పిరి. దానిని సమర్థించుచువారు వర్ణ ప్రదీప శిక్షను ప్రమాణముగ చూపిరి.

V-3 ఉదాత్తమయము :

ఉదాత్తమయమనగ ఉదాత్త శ్రుతి గలిగిన అనుదాత్తము. దీనినే ప్రచితమనియు, ప్రచయమనియు అందురు. సాధారణముగ ఉదాత్తానుదాత్త స్వరితములని స్వరములు మూడు విధములు. అయితే ప్రచయమనెడి ఇంకొక స్వరమును కూడ ఇచట చెప్పిరి. స్వరితము కంటె వ్యంజన వ్యవధానము గల్గిపరమందు వరుసగ రెండుగాని లేక, అధికమగు అనుదాత్తములున్నచో, అందు చివరి అనుదాత్తము కంటె పూర్వమందున్నవన్నియు ఉదాత్తమయ స్వరమును కల్గియుండును. అనగ వానినన్నిటిని ప్రచయములని అందురు. అనగ ఇవి ఉదాత్త శ్రుతి గల్గిన అనుదాత్తములే. ఈ నిర్వచనమునకింకొక నిబంధన గూడ కలదు. స్వరితము కంటె పరమందున్న అనుదాత్తము (లు) కంటె పరముగ ఉదాత్తముగాని, స్వరితముగాని యుండరాదు. అట్లు పరమందున్నచో, వీనికి

పూర్వమందుండు అనుదాత్తము అనుదాత్తమె యగును అది ప్రచయము కానేరదు.

మరియు స్వరితము కంటె రెండుగాని, అంతకంటె ఎక్కువ కాని, అనుదాత్తములుండి, వాని కంటె ఉదాత్తముగాని, స్వరితము గాని యున్నచో చివరి అనుదాత్తము మినహా, తత్పూర్వమందున్న అనుదాత్తములన్నియు ప్రచయములె అగును.

కాత్యాయనాచార్యులు ప్రచయమను పదమును వాడలేదు. వారు ఉదాత్తమయమనియె చెప్పిరి. కాని ఉదాత్తమయము, ప్రచితము, ప్రచయము, ఏకశ్రుతి అనునవి పర్యాయ పదములని ఉవటాచార్యులు వివరించిరి. ఈ విషయములు అధ్యాయము 4 సూత్రము 141–143 లలో ప్రాతిశాఖ్యయందు వివరింపబడినవి.

పూర్వపదాన్తమందలి అచ్చునకు ఉత్తరపదాదియందలి అచ్చుతో సంధిజరుగగ, వానియొక్క స్వరములందు గలుగు మార్పును కాత్యాయనాచార్యుల వారు అధ్యాయము 4 సూత్రము 131–136లలో వివరించిరి.

V-4 స్వర ప్రదర్శనము :

స్వరముల నుచ్చరించునపుడు వానిని హస్త ప్రదర్శనము ద్వార చూపవచ్చును. వాని వివరములు ప్రథమాధ్యాయమున సూత్రము 121–124 లలో చెప్పబడెను.

V-5 స్వరములు-పద విభజన :

పదమునందలి స్వరముల నాధారముగ చేసికొని వానిని 1. సర్వోదాత్తములు 2. ఆద్యుదాత్తములు 3. మధ్యోదాత్తములు 4. అన్తోదాత్తములు 5. ద్వ్యుదాత్తములు 6. త్ర్యుదాత్తములు 7. సర్వస్వరితములు 8. ఆదిస్వరితములు 9. మధ్యస్వరితములు

10. అన్తస్వరితములు 11. సర్వానుదాత్తములని పదునొకండు విధములుగ విభజించి వ్యవహరించ వచ్చును.

వీనిని వివరముగ ద్వితీయాధ్యాయమున సూత్రములు 22-62 లలో చెప్పిరి. ఇట్లే షష్ఠాధ్యాయమున సర్వానుదాత్త విషయములు చెప్పబడినవి.

VI సంస్కారములు :

సంస్కారమనగ వర్ణాగమ, లోప, వికార ప్రకృతి భావము మొదలగు విశేష కార్యములు. సంధి కార్యములలో జరుగు విశేష మిదియొకద. సంధి అనగ పూర్వపదాన్తవర్ణము ఉత్తర పదాది వర్ణముల మధ్య జరుగు విశేష ప్రక్రియ. తత్ఫలితముగ ఆ వర్ణము లలో నొకదానికి గాని, రెండింటికిగాని లోపాగమాదేశ వికార ప్రకృతి భావాదులు సిద్ధించును. ఈ స్వర సంస్కార జ్ఞానము లేనిచో సంహితా పాఠము నుండి పదపాఠమునుగాని, పదపాఠము నుండి సంహితా పాఠమునుగాని కూర్చుట సాధ్యము కాదు. కనుక శుక్లయజుర్వేదమునకు సంబంధించిన సంధి స్వరూపములను ఈ ప్రాతిశాఖ్యలో వివరించిన విధమును సంక్షేపముగ పరిశీలించెదము.

సంధి విషయక నియమములను కూర్చి తృతీయాధ్యాయమునను, చతుర్థాధ్యాయమునను చెప్పిరి.

VI-1 సంధి ప్రభేదములు :

సంధులకు అనేక పేర్లు ఉన్నను, స్థూలముగనివి సంధత్తములగు వర్ణములననుసరించి, నాల్గు విధములు. 1. రెండచ్చుల మధ్య జరుగు సంధులు 2. రెండు హల్లుల మధ్య జరుగు సంధులు 3. అచ్చు-హల్లు మధ్య జరుగునవి. 4. హల్లు-అచ్చు మధ్య జరుగునవి.

సంధి కార్యము సాధారణముగ పదాన్త పదాది వర్ణము లకు సంబంధించినది. కనుక ఆచార్యులవారు పదాన్తమందుండు వర్ణము – అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ఏ ఐ ఓఔ, క్, ట్ త్ ప్ ఙ్ ణ్ న్ మ్ అః – అని చెప్పిరి. (అ 1–సూ 88–88) అయితే పదాది యందుండు వర్ణముల గూర్చి చెప్పలేదు.

ఈ ప్రాతిశాఖ్యలో చెప్పబడిన సూత్రములను ప్రవర్తింప చేయుటలో అనుసరించదగిన పరిభాషాసూత్రములను అ 3–సూ 3, 4, 5 లలో చెప్పిరి. వీనిని దృష్టియందుంచుకొని సంధి సూత్రము లను ప్రవర్తింప చేయవలెను. ఇకనిపుడీ సంస్కారములను వివరముగ చూతము.

VI-2 సంధి 1. లోపము :

లోపమనగ వర్ణములయొక్క అనుపలబ్ధి లేక అదర్శనము. దీనికి సంబంధించిన వివరములు అ 3లో 18, 138 సూత్రములలోను అ 4 లో 41, 42, 99, 128, 130 మొదలగు సూత్రములలో వి, ఇ, య్, ఆ, అ, న్, య్, వ్ మొదలగు వర్ణ లోపములు చెప్పబడినవి.

VI-2.2 ఆగమము :

ఆగమమనగ పదములో ఒక వర్ణము అధికముగ చేరుట. ఇట్టి ఆగమ వర్ణములగురించి అ 3 లో సూ 49 నుంచి 54; అ 4లో సూ 15, 25 మొదలగు సూత్రములలో రేఫ స, ష, శ, క, త, చకారాది వర్ణాగమముల గూర్చి చెప్పబడినవి.

VI-3.0 వర్ణ వికారము :

లోపాగమములలో సంధి కార్యములు లేవు. కాని ఈ వికార సంస్కారము సంధి కార్యములకునికి పట్టు. ఈ ప్రాతి శాఖ్యలో ఇవి చాల విస్తృతముగ చర్చించబడెను. ఇందనేక

విధములగు వికారములున్నవి. వానిని పరిశీలించగ, సుమారుగ ఈ దిగువ చూపిన రీతిని విభజించ వచ్చును.

VI-3.1 స్వరములందలి వికారములు :

1. ఏకీ భావము : పూర్వపదాన్త మందలి స్వరము, ఉత్తర పదాది యందున్న స్వరము ఈ రెండును సంధియందు ఏక వర్ణముగ మారును. ఈ విధముగు సంస్కారమును సుమారు 11సూత్రములలో (అ 4 సూ 51 నుండి 61) వివరించిరి. సవర్ణదీర్ఘము, ఏ కారము ఓ కారముగ మారుట, ఐ కారౌ కారములుగ మారుట, ఆర్ ఆల్ గ మారుట మొదలగునవి చెప్పబడెను.

2. అన్తస్థీభావము : పదాన్తమందలి ఇకార ఉకారములు యకార వకారములుగ మారుట. (అ 4 – సూ 47)

3. అయాది భావము : పదాన్త మందలి ఏ ఓ ఐ ఔ లు క్రమముగ అయ్, అవ్, ఆయ్, ఆవ్ గ మారుట (అ 4–సూ 48)

4. పూర్వరూపత : పదాన్త మందలి ఏకార ఓకారముల కంటె పరముగనున్న అకారమునకు పూర్వ స్వరరూపము వచ్చును. దీనినె అభినిధాన మందురు. (అ 4–సూ 62 నుండి 86).

5. దీర్ఘ భావము : పదపాఠమున హ్రస్వముగ నుండు కొన్ని వర్ణములు, సంహితలో కొన్ని సందర్భములలో దీర్ఘములుగ మారును. దీనినె దీర్ఘ భావమనుచున్నారు. వీనిని గూర్చి అ 3 – సూ 96 నుండి 129 లలో వివరించిరి.

ఇంతవరకు అచ్చులలో రాగల మార్పులను చెప్పితిమి. ఇకనిపుడు వ్యంజనములలో జరుగు మార్పులను పరిశీలింతము. ముందుగ స్పర్శవర్ణములలోని మార్పులను చూతము.

IV-3.2 వ్యంజనములు - స్పర్శల వికారము :

1. ప్రథమ స్పర్శ ద్వితీయ స్పర్శగ మారుట : శౌనకుని మతము ననుసరించి "ముత్" సంజ్ఞక వర్ణములను పరమందు గల్గిన ప్రథమ స్పర్శవర్ణము తద్వర్గీయ ద్వితీయ స్పర్శగ మారును. (అ 4 – సూ 122)

2. ప్రథమ స్పర్శకు తృతీయ స్పర్శ భావము : పదాన్తమందలి ప్రథమ స్పర్శ వర్ణము కంటె స్వరము కాని, 'ఘి' సంజ్ఞక వర్ణము కాని పరముగనున్నచో, ప్రథమ స్పర్శ వర్ణము ఆ వర్గ తృతీయ స్పర్శ వర్ణముగ మారును. (అ 4 – సూ 120)

3 అపంచమ స్పర్శకు పంచమ స్పర్శభావము : పదాన్తమందలి అపంచమ స్పర్శకంటె పరముగ పంచమ స్పర్శవర్ణమేది యున్నను, పూర్వమందున్న అపంచమ స్పర్శ తద్వర్గీయ పంచమ స్పర్శగ మారును. (అ 4 – సూ 123)

4. అపంచమ స్పర్శకు ప్రథమ స్పర్శ భావము : పదాన్తమందలి అపంచమ స్పర్శ కంటె భిన్నమగు స్పర్శ వర్ణమునకు "జిత్" సంజ్ఞకవర్ణము పరమగుచో, పూర్వ పదాన్త మందున్న స్పర్శ వర్ణము తద్వర్గీయ ప్రథమ స్పర్శగమారును. (అ 4 సూ 121)

5. టకార డకారములు :

అ : సంఖ్యావచకమగు 'దశ' శబ్దమును, వయోబోధకమగు "దన్త" పదమును పరమందు గల్గిన "షట్" లోని టకారము సోపధముగ ఓకారముగమారును. పరవర్ణము మూర్ధన్యమగును. (అ 3 సూ 47)

ఆ : కొందరి ఆచార్యుల మతానుసారము రెండచ్చుల మధ్యనున్న డకార ఢకారములు క్రమముగ ళకార, ళ్హకారములుగ మారును. (అ 4 – సూ 146)

6. తవర్గ వికారము : పదాన్తమందలి తవర్గ వర్ణముకంటె చవర్గ వర్ణముగాని, శకారముగాని పరమగుచో, ఆ తవర్గ వర్ణము చవర్గ వర్ణముగ మారును. (అ 4 – సూ 96, 97). అట్లే పదాన్త తకారం కంటె లకారము పరమగుచో, ఆ తకారము లకారముగ మారును. (అ 4 సూ 13)

7. నకార వికారము : పదాన్తనకారము ఆయా పరిస్థితులను బట్టి శకార సకార విసర్జనీయ, యకార, రేఫ మొదలగు వానిగ మారును. ఈ సంస్కారములను అ 3 సూ 133 నుంచి 137; 140 నుంచి 150, అట్లే అ 4 సూ 2, 3, 5, 9, 14 లలో వివరించిరి.

8. మకార వికారము : పదాన్త మందలి మకారము, ఆయా పరిస్థితులనను సరించి ఉత్తర పదాది యందున్న వర్ణమునను సరించి, శకార సకార అనుస్వార, పరస్పర్శవర్గీయ పంచమవర్ణముగను, అనునాసిక, అంతస్థము మొదలగు మార్పులను చెందును. ఈ వివరములు 4–వ అధ్యాయమున మొదటి పదునైదు సూత్రములలో యథావసరముగ చెప్పిరి.

ఇవి స్పర్శ వర్ణములకు సంబంధించిన సంస్కారములు. ఇక

ఊష్మవర్ణములు :

శషస హ–అను ఈ నాలుగు ఊష్మవర్ణములు కద. వీనికి సంబంధించిన మార్పుల నీ క్రింది విధముగ చెప్పవచ్చును.

1. పదాన్త తవర్గ వర్ణము కంటె పరముగనున్న శకారము, తనకు పరముగ స్పర్శ వర్ణము లేనిచో, ఛకారముగమారును. (అ 4 – సూ 98)

2. "అశ్వ" అనువానికంటె "స్థ" పరమందుండి, ఆ మొత్తము సంజ్ఞావాచక పదమైనచో, 'స్థ' లోని సకారము తకారముగ మారును. అశ్వ + స్థ → అశ్వత్థ వృక్షము. (అ4–సూ100)

3. "అనస్" అనుదానికంటె "వాహ్" అనునది పరమైనచో, అనస్ అందలి సకారము డకారముగ మారును.

4. పదాన్తమందున్న స్పర్శ వర్ణము తృతీయ స్పర్శవర్ణముగ మారగ, దాని కంటె పరమందున్న హకారము పూర్వమందున్న స్పర్శవర్గీయ చతుర్థ వర్ణముగ మారును. ఉత్ + హర్ష → ఉద్ + హర్ష → ఉద్ధర్ష; అవాట్ + హవ్యాని → అవాడ్ + హవ్యాని → అవాడ్ఢవ్యాని (అ 4 – సూ 124)

VI-3.3 విసర్జనీయము :

పదాన్తమందలి విసర్గ ఆయా సందర్భముల ననుసరించి, ఓకార, యకార, రేఫ శకార, షకార, సకార, జిహ్వామూలీయ, ఉపధ్మానీయములుగ మార్పు నొందును. విసర్గకు సంబంధించిన ఈ మార్పులను ఈ ప్రాతిశాఖ్య యందలి మూడవ అధ్యాయమున, ముప్పదియారు సూత్రములలో (అ 3 సూ 6 నుండి 17; 21 నుండి 44) వివరించిరి.

VI-3.4 నతి విధానము :

దన్త్యాక్షరములు (త థ ద ధ న స); మూర్ధన్యాక్షరములుగ (ట ఠ డ ఢ ణ ష) మార్పు చెందుటను "నతి" యందురు. ఇట్టి మార్పులను అధ్యాయము 3 సూత్రములు 84–95 వరకు గల 12 సూత్రములలో నకారము ణకారముగ మారుటను చెప్పిరి. అట్లే సూత్రము 53 నుంచి 78; 80 నుంచి 83 వరకుగ 27 సూత్రములలో సకారము షకారముగ మారుటను చెప్పిరి. అట్లే తకార థకారములు టకార,ఠకారములుగ మారుటను అ3 సూ 79నందు చెప్పిరి.

ఈ విధముగ ఈ ప్రాతిశాఖ్య యందలి సంస్కార విధులను సంక్షేపముగ వివరించితిమి. ఇకనిపుడు పదపాఠ, క్రమపాఠ విధుల గూర్చి తెలుసుకొందుము.

VII. పదపాఠము :

వేదమంత్ర పాఠమును రక్షించుటకు మహర్షులు అనేక చర్యలను తీసికొనిరి. అందు పదపాఠము, క్రమపాఠములను ప్రకృతి పాఠములందురు. ఇవిగాక మాలా, శిఖా, జటా, ఘన మొదలగు పాఠములను వికృతి పాఠము లందురు. సంహితారూపమున నుండెడి మంత్రములను ఏ పదమునకాపదముగ విభజించి వ్రాయుటను పదపాఠమందురు. అయితే ఈ పదపాఠము నుండి మరల మంత్ర పాఠమును కూర్చుకొనవచ్చును. కనుక మంత్ర పాఠ రక్షణమునకు పదపాఠము ముఖ్య సాధన మగును.

ఈ పద పాఠ రచన యందు కొన్ని నియమములను పాటించవలెను. ఈ నియమములు సామాన్యముగ అన్ని వేదములకు సమానముగనె యుండును. కనుక కాత్యాయన మహర్షి శుక్ల యజుర్వేదీయ మాధ్యందిన శాఖకు సంబంధించిన పద పాఠ నియమములను ఈ ప్రాతిశాఖ్య యందు చెప్పిరి. అందు కొన్ని ముఖ్యమైన వానిని చెప్పుచున్నాము.

VII-1.1 ఇతికరణము :

a) ప్రగృహ్య పదమును పదపాఠమున ద్విరుక్తము చేయవలెను. ద్విరుక్తి యందలి ద్వితీయ పదమును "చర్చ" యందురు. అట్టి చర్చా పదమునకు పూర్వమందు ఇతికరణముండును. (ఇతి అను పదమును చేర్చుట ఇతి కరణము). ద్వే ఇతి ద్వే, త్వే ఇతి త్వే, శీర్షే ఇతి శీర్షే (అ 4 - సూ 18).

b) సంహిత యందలి రిఫిత్ సంజ్ఞక పదమును పదపాఠమున ఇతి కరణముతో స్పష్ట పరుపవలెను. పునరితి పునః; స్వరితి స్వః. (అ 4 సూ 19).

c) సంహిత యందలి కొన్ని పదములను క్రమపాఠమున పునరుక్తము చేసి పఠించవలెను. అపుడు ఆ రెండు పదముల మధ్యన ఇతిని చేర్చవలెను. క్రమపాఠమున ఎట్టి పదములు పునరుక్తము లగునో అ 4 – సూ 21, 22 లలో వివరించిరి.

d) మంత్ర పాఠమున కొన్ని పదములు వికారము నొందిన వర్ణములతోగాని, అధిక వర్ణములతోగాని యుండును. అట్టి పదములను పదపాఠమున వాని యదార్థ స్థితిలో చూపవలెను. అపుడు వికారరూపము నొందిన పదమును ముందుగ చెప్పి, తర్వాత వికారములేని సహజమగు పదమును ద్విరుక్తము చేయవలెను. అట్లు ద్విరుక్త పదములను "ఇతి" అను పదముతో వేరు చేసి చూపవలెను. వీనిని గురించి అ 3 సూ 19; అ 4 సూ 23 ల వ్యాఖ్యానములో వివరించిరి. ఉదాహరణ : మామహానః। మమహానః ఇతి మమహానః ॥; సుషావ । సుసావేతి సుసావ॥ అట్లే "విశ్వతీవ" పద విషయమునను గ్రహించవలెను. (అ 4 సూ 24)

VII-1.2 అవగ్రహ :

అవగ్రహ యనగ సమాస పదమును విభజించి చూపుట. మంత్ర పాఠమందలి సమాస పదమును పదపాఠమున పదవిభజన చేసి చూపుదురు. దీనినె అవగ్రహ యందురు. ముందుగ సమాసపదము చెప్పి, తర్వాత అవగ్రహతో వివరించవలెను. ఉదా : మృగయు వితి మృగ-యువ్; అపామార్గ అపామార్గేతి అప-మార్గ; కిమ్పూరుషమ్ । కిమ్పూరుషమితి కిమ్-పూరుషమ్ ॥ ఈ అవగ్రహకు సంబంధించిన సూత్రములను పంచమాధ్యాయమున చెప్పిరి.

భ్యామ్, భ్యస్, భిస్, నామ్, సు (సప్తమీ బహువచన ప్రత్యయము). - ఈ విభక్తి ప్రత్యయములను ప్రాతిపదిక నుంచి వేరుచేసి, పదపాఠమున అవగ్రహాతో చూపవలెను. హరి-భ్యామ్, ఋషి-భిః, ఋషి-భ్యః ॥

ప్రాతిపదికాంతమున మూర్ధన్యముగ మారు అవకాశముగల వర్ణము, అచ్చుతో కలసికాని, వ్యస్తముగ కాని ఉండరాదు అట్టి 'సు' ను మాత్రమే అవగ్రహాతో చూపవలెను. అప్-సు॥ ప్రత్యుదాహరణ అగ్నిషు ।

ఉపసర్గలను అవగ్రహాతో చూపవలెను. సు - కృతా, సమ్-ఋతిమ్;

ఒక పదమున రెండుగాని, అధికముగగాని ఉపసర్గలున్నచో, అందు మొదటి దానిని మాత్రమే అవగ్రహాతో చూపవలెను.

ప్రతి-ఆవర్తయ; అను-ఆలేభిరే.

త్వ, తర, తమ ప్రత్యయములను అవగ్రహాతో చూపవలెను. ఉత్-తరః, మాతృ-తమమ్.

VII-2.0 సంక్రమము :

సంక్రమమనగ అతిక్రమణము, పరిత్యాగము, లేక వదలి వేయుట అని అర్థము. మంత్ర పాఠములో ఒక మంత్రములోని మూడుగాని, అంతకంటె ఎక్కువ పదములు అదే క్రమములో ఇతర మంత్రము లందు పునరుక్తములగుట కలదు. అట్టి మంత్రముల యొక్క పదపాఠమున ఈ పునరుక్త పదములను వదలివేసి, మిగిలిన పదములను మాత్రమే పదపాఠమున చూపవలెను దీనికి సంబంధించిన వివరములు అధ్యాయము 4 సూత్రములు 168-181లలో చెప్పబడెను.

VII-2.1

ఆచార్య శౌనకులు మంత్రపాఠములోని కొన్ని పదములను ఈ ప్రాతిశాఖ్యలో పఠించిరి. మంత్రములలో ఆ పదములను పోలి, కొద్ది మార్పులతో ఇంకొన్ని పదములు కలవు. కనుక ఒకదానికొకటి పొరబడు అవకాశము కలదు. కనుక అట్టి ప్రమాదమును వారించుటకై ఆచార్యులవారె కొన్ని పదములను ప్రాతిశాఖ్యలో పఠించిరి. (అ 4 - సూ 27 - 34; 152 - 162-; అ 6 సూ 25 - 30).

ఈ విధముగ పదపాఠ రచనకు సంబంధించిన కొన్ని ముఖ్య విషయములను ఇచట చెప్పుకొంటిమి. ఇకనిపుడు క్రమపాఠమునకు సంబంధించిన కొన్ని ముఖ్య విషయములను పరిశీలింతము.

VIII- క్రమపాఠము :

సంహితా పాఠరక్షణలో పదపాఠము తర్వాత ముఖ్యమైనది క్రమ పాఠము. ఈ క్రమ పాఠమునకు పదపాఠమే ఆధారము. కనుక పదపాఠ క్రమపాఠములను నిశితముగను, నిర్దుష్టముగ అభ్యసించినచో, సంహితా పాఠమును, నిశ్చయముగను, నిస్సందేహముగను నిర్మించవచ్చును శౌనక మహర్షి ఈ ప్రాతిశాఖ్య నాల్గవ అధ్యాయమున (సూ 182-197), మరియు సప్తమాధ్యాయమునందును క్రమపాఠ నిర్మాణమునకు వలయు విషయములను పూర్తిగ వివరించిరి. అందుకొన్ని ముఖ్యాంశముల నీ క్రింద చెప్పుచున్నాము.

VIII-1 క్రమపాఠ ప్రయోజనము :

"ప్రయోజనమనుద్దిశ్య న మందోఽపి ప్రవర్తతే" అని కద ఆలంకారిక వ్యవహారము. కనుక ముందుగ ఈ క్రమ పాఠ ప్రయోజనమును ఆచార్యుల వారు "క్రమః స్మృతి ప్రయోజనః" (అ 4 సూ 182) అని చెప్పిరి. అనగ మంత్రపాఠ, పద పాఠములను

దృఢముగ జ్ఞాపక ముంచుకొనుటకు ఉపకరించుటయె ఈ క్రమపాఠ ప్రయోజనము.

ఈ ప్రయోజన సిద్ధి క్రమపాఠ నిర్మాణ శైలిలో బంధించ బడియున్నది. దీనినె భాష్యకారులగు ఉవటాచార్యులవారు వివరించిరి. క్రమ పాఠములో రెండు పదములుండును. కనుక ఆ పదముల వర్ణ సంహిత స్పష్టముగ తెలియును. మరియు పూర్వపదాన్త-ఉత్తర పదాదియందలి వర్ణముల మేలనములో జరుగు మార్పులు, ఉదాత్తాది స్వర విషయమున గలుగు మార్పులు కూడ స్పష్టముగ తెలియును. కనుక మంత్ర సంహితలో నెచటనైనను సందేహము కలిగినచో పద క్రమ పాఠముల నుండి దానిని సవరించుకొనవచ్చును. ఈ విధముగ క్రమ పాఠము మంత్రపాఠ రక్షణము చేయుచున్నది.

VIII-2 క్రమపాఠ నియమములు :

రెండు పదములను కలిపి క్రమ పాఠములో ఒక వర్గగ చెప్పుదురు. పదపాఠములో ప్రథమ ద్వితీయ పదములను కలిపి చెప్పుదురు. తర్వాత ద్వితీయ తృతీయ పదములను కలిపి చెప్పుదురు. తర్వాత మూడు, నాల్గు పదములు, ఇట్లే ఆ మంత్రము చివర వరకు కలుపుకొని చెప్పవలెను. అనగ పదపాఠమందలి 1, 2; 2, 3; 3, 4; 4, 5;......ఈ విధముగ కలిపి చెప్పినచో ఆ మంత్రము యొక్క క్రమపాఠము ఏర్పడును. ఉదాహరణ : ఉప । త్వా । అగ్నే । హవిష్మతీః । ఘృతాచీః । యన్తు । హర్యత । .... ఇది పదపాఠము. ఇపుడీ మంత్రమునకు క్రమపాఠము :

ఉపత్వా । త్వాఽగ్నే । అగ్నేహవిష్మతీః । హవిష్మతీర్ఘృతాచీః । ఘృతాచీర్యన్తు । .... ఇత్యాదిగ ఉండును. (సంహితా 3-4). ఈ విధముగ కలిపి చెప్పుటను క్రమపాఠమందురు. కాని మంత్రమందలి చివరి పదమును తర్వాత మంత్రము యొక్క

ప్రథమ పదముతో కలిపి చెప్పరాదు. కనుక ఆ చివరి పదమును పునరుక్తముగ ఇతికరణతముతో చెప్పవలెను. అది మంత్రము యొక్క సమాప్తిని తెలియచేయును. పైన చెప్పిన ఉదాహరణలో ....యన్తహార్యత । హార్యతేతి హార్యత ॥ హార్యత అనునది మంత్రమందలి చివరి పదము. ఇట్లే తర్వాత మంత్రమునకు సంబంధించిన క్రమమును చెప్పవలెను.

ఇది క్రమపాఠ సామాన్య వివరణము. క్రమ పాఠమునకు మూలము పదపాఠమేగాని, మంత్రపాఠము కాదని గుర్తించు కొన వలెను. కనుక పదపాఠములో సంక్రమిత పదములను క్రమ పాఠమున కూడ వదలి వేయవలెను.

IX-త్రిక్రమ-చతుష్క్రమములు :

సాధారణముగ క్రమ పాఠమందు రెండుపదములె యుండును. కాని కొన్ని సందర్భములలో మూడు, నాలుగు పదములు కూడ ఉండును. వీనినె త్రిక్రమ పదమనియు, చతుష్క్రమ పదమనియు అందురు. కనుక వీనిని మరికొంచెము వివరముగ పరిశీలించెదము. చూడుడు.

IX-1 త్రిక్రమము :

ఆ, ఉ-ఈ వర్ణములు అపృక్తములు. అపృక్తమనగ అర్థవంత మగు ఏకాక్షర పదము మంత్ర పాఠములో కొన్ని చోట్ల ఈ అపృక్త పదములు వచ్చు చుండును. క్రమపాఠమున, వీనిని వీనికంటె పూర్వోత్తర పదములతో కలపి ఒక వర్గముగ చెప్పవలెను. ఇది త్రిక్రమమగును. అట్లు చెప్పిన తర్వాత, ఉకారమునకు వేష్టనము (స్థితోపస్థితి ఇతికరణముతో మరల చెప్పుట) చూపవలెను. పిదప ఆ మూడవ పదముతో తర్వాత పదమును కలపి క్రమము చెప్పవలెను. ఈ క్రింది ఉదాహరణతో స్పష్టమగును.

మంత్రము :

ఉదుత్యం జాతవేదసం దేవం వహన్తి కేతవః...... ॥

పదపాఠము :

ఉత్ । ఊ ఇతి । త్యం। జాతవేదసమ్। దేవమ్। వహన్తి।...॥

ఇపుడు క్రమపాఠమును గమనింపుడు :

ఉత్ ఉత్యం (ఉదుత్యం) । ఊ, ఇత్యూ, । త్యం జాతవేదసమ్ ।

జాతవేదసమితి జాత-వేదసం। జాతవేదసం దేవం। దేవం వహన్తి ।
ఇచట "ఉదుత్యం" అనునది త్రిక్రమము. అపృక్తమగు "ఉ" స్థితో పస్థితితో మరల చూపబడినది. అట్లే అవగ్రహపదమగు "జాతవేదసం" ను కూడ స్థితోపస్థితితో చూపితిమి.

ఇక అపృక్తపదము "ఆ" ఐనచో, ఆవర్ణముతో ముందుగ త్రిక్రమము చెప్పవలెను. తర్వాత "ఆ" తో తర్వాత పదమును కలపి ద్విక్రమము చెప్పవలెను. తర్వాతతృతీయ పదముతో మామూలుగ క్రమము చెప్పవలెను.

హంసాన్ । ఆ । లభతే । మయి......పదపాఠము.

హంసానాలభతే । ఇదిత్రిక్రమము తర్వాత ఆలభతే అని క్రమము. తర్వాత లభతేమయి......ఇత్యాది.

హంసానాలభతే । ఆలభతే । లభతేమయి .... ఇది క్రమ పాఠసరళి.

"సు" అనుపదమునకు సంహితలో పూర్వోత్తరములతో మో, నః అనిగాని, అభి, నః అనిగాని యున్నచో "సు"ను వానితో కలపి త్రిక్రమము చెప్పవలెను. మోషుణః; అభిషుణః॥ వానిని క్రమ పాఠములో మోషూణః । మో ఇతిమో । సు నః । ఇపుడు నః తో

తర్వాత పదము కలపి క్రమము చెప్పుదురు. న ఇన్ద్ర......ఇత్యాది. "మో" అనునది ప్రగృహ్యముకనుక స్థితోప స్థితి చెప్పవలెను. షూ, ణః అని మంత్రపాఠములో వికృతి చెందియున్నవి కనుక, వాని యదార్థరూపము పద క్రమ పాఠములో సు నః అని చూప వలెను. అట్లే అభిషుణః । సునః । నః సఖీనామ్ । ......ఇత్యాది.

IX-2 చతుష్క్రమము :

"సు" అనుపదము కంటె పూర్వమందు అపృక్తపదమును, పరమందు నకారమున్నచో, అపృక్తపదమునకు పూర్వమందున్న పదము, అపృక్తము, సు, నకారాది కలపదమును-మొత్తం ఈ నాల్గింటితో క్రమము చెప్పవలెను. దీనిని చతుర్క్రమమందురు. చతుర్క్రమమును చెప్పిన తర్వాత, అపృక్తపదమునకు క్రమము చెప్పవలెను. తర్వాత "సు" నకారాదిపదమునకు క్రమము చెప్పవలెను.

ఉదాహరణ :

ఊర్ధ్వ ఊ షు ణః ఇది చతుర్క్రమము. ఇకనిపుడు ఊ ఇత్యూ । సునః । న ఊతయే । ...... ॥ ఇట్లే ఇంకొక ఉదాహరణము : ఏతాదృశా స ఊ షు ణః సదృశాసః ॥ మంత్రము ఇకక్రమము : ఏతాదృశా స ఊ షు ణః । ఊ ఇత్యూ । సునః । నః సదృశాసః ।.........ఇత్యాది.

IX-3 స్థితో పస్థితి :

ఒక పదమునకు ద్విరుక్తి చెప్పవలసినపుడు వాని రెండింటి మధ్య "ఇతి" అనుపదమును చేర్చి ద్విరుక్తి చెప్పవలెను.

ఉదా : ద్వే ఇతి ద్వే ॥ ఇంద్రాగ్నీ ఇతీంద్రాగ్నీ ॥ ఇట్లు చెప్పటను స్థితోప స్థితి యందురు.

ఇట్టి సందర్భములను ప్రాతిశాఖ్యయందు కాత్యాయన మహర్షి ఈ క్రింది విధముగ వివరించిరి.

IX-3.

1. క్రమమందలి రెండు పదములలో పూర్వపదము అవగ్రహ యోగ్యమైనచో, క్రమముచెప్పి, ఆ అవగ్రహపదమునకు స్థితోపస్థితి చెప్పవలెను. (అ 4 సూ 190). ఉదా :

శ్రేష్ఠతమాయ కర్మణే। శ్రేష్ఠతమాయేతి శ్రేష్ఠ-తమాయ। స్థితోపస్థితి శ్రేష్ఠతమాయపదమునకుచెప్పి, కర్మణే పదమును తర్వాత పదముతో కలుపుచు క్రమము చెప్పవలెను.

2. క్రమ వర్గలోని పదములలో పూర్వపదమందు దీర్ఘీ భావమున్నచో అట్టి పదమునకు క్రమము తర్వాత, స్థితోపస్థితి చెప్పవలెను. (అ 4 సూ 192) మామహాన్తామదితిః। మమహాన్తామ్। అదితితో తర్వాత క్రమము చెప్పవలెను.

3. క్రమ వర్గలోని పూర్వపదమందు మూర్ధన్యభావము నొందిన అక్షరమున్నచో, అట్టి పదమునకు మరల స్థితోపస్థితి చెప్పవలెను. (అ 4 సూ 193) ॥ సుషావ సోమమ్। సుసావేతి సు-సావ। సోమంతో తర్వాత క్రమము వచ్చును.

4. క్రమ వర్గలోని ప్రథమ పదము ప్రగృహ్య సంజ్ఞక పదమగుచో, క్రమము చెప్పిన తర్వాత, ఆ ప్రగృహ్యకుస్థితోపస్థితిని చెప్పవలెను. (అ 4 సూ 194) :

అమీ రోచనే। అమీ ఇత్యమీ। రోచనే దివః। ......

5: క్రమ వర్గలో ప్రథమ పదము రిఫిత సంజ్ఞకమగుచో దానితో క్రమము చెప్పిన త్వరాత, ఆ రిఫితమునకు స్థితోపస్థితిని చెప్పవలెను. (అ 4 సూ 195)

నేష్ఠః పిబ । నేష్ఠరితి నేష్ఠః । పిబ ఋతునా ।

6. మంత్రమునందు అంతిమ పదమునకు స్థితోపస్థితి చెప్ప వలెను. (అ 4 సూ 196).

...... । అగ్న యే జాత వేదసే । జాత వేదసే ఇతి జాత–వేదసే (సం. 3-2)

ఈ విధముగ క్రమపాఠమున స్థితోపస్థితి చెప్పవలసిన సంద ర్భములను వివరించిరి. ఇంతటితో క్రమపాఠమునకు చెందిన కొన్ని ముఖ్య విషయములను చెప్పుటముగిసినది. ఇకనిపుడు వేదాధ్యయన విధులను తెలుసుకొందము.

X వేధాధ్యయన విధులు :

వేదాధ్యయనమునకు శబ్ద శుద్ధి ప్రధానము. కనుక అట్టి శుద్ధోచ్చారణకు వలయు విషయముల నెన్నిటినో ఈ ప్రాతిశాఖ్య యందు కాత్యాయన మహర్షి వివరించియున్నారు. ఇకనిపుడు వేదాధ్యయనము చేయు వ్యక్తి బాహ్యములగు దైహిక, కాల, ఆహార శుద్ధిని పొందుటకు పాటించవలసిన నియమములను చెప్పిరి ప్రథమా ధ్యాయమున, అష్టమాధ్యాయమున ఈ విధులు చెప్పబడెను. అట్లే అష్టమాధ్యాయమున పద దేవతలను, ఋషులను, గోత్రములను కూడ వివరించిరి.

దేశ కాల భోజన నియములు :

1. పఠిత వేదాధ్యయనము ప్రారంభించుటకు ముందుగ పాదప్రక్షాళనము, ఆచమనము చేసికొని, కూర్చుండవలెను. (అ 1 సూ 20; అ 8 సూ 27)

2. పరిశుద్ధమగు స్థలము నందు అధ్యయనము చేయవలెను. (అ 1 సూ 21; అ 8 సూ 28).

3 ఆసనము సుఖకరముగ నుండవలెను. అనగ శరీరము క్లేశమును పొందకుండునట్లు సుఖాసనమున గ్రహించవలెను. (అ 1 సూ 22)

4. హేమంత ఋతువునందు రాత్రి చతుర్థయామమున (ఉదయం సుమారు 3 గంటలకు 3 A. M.) స్నాన జపాదులను పూర్తి చేసుకొని, బాహ్యాభ్యంతరశుచియై వేదాధ్యయనమును ప్రారంభించవలెను. (అ 1 సూ 23)

5 వేదాధ్యయన ప్రారంభ పరిసమాప్తులందును, అనువాక ప్రారంభ సమాప్తులందును ఓంకారోచ్చారణము చేయవలెను. (అ 1 సూ 16)

6. శూద్ర పతితజనుల సంచారములేని స్థలములందు, వేదపాఠము వారికి వినిపించకుండునట్లు వేదపఠనమును చేయవలెను. (అః సూ 29).

7. వేదాధ్యయనము చేయు స్థలము ఇంటి నుంచి ఒక యోజనము కంటె అధిక దూరమున ఉండరాదు. అనగ గృహము నుండి బిగ్గరగ పిలచినచో వినిపించునట్లుండవలెనని భావము. (అ 1 సూ 24).

8. వేదాధ్యయనము చేయు వ్యక్తి మధురము, స్నిగ్ధం కవోష్ణమునగు శాకాహారమునె గ్రహించవలెను. (అ 1 సూ 25)

X.1 వేదాధ్యయన ఫలము :

అర్థ జ్ఞాన పూర్వకముగ వేదాధ్యయనము చేయు వ్యక్తి మోక్షమును, స్వర్గమును, యశస్సును, దీర్ఘాయువును పొందును. (అ 8 సూ 31-34)

ఫలశ్రుతిగ కాత్యాయనులు వేదమును చదివినవారు, వినిన వారు, వేదమందు వర్ణాక్షర విభక్తి పదార్థ జ్ఞానము కల్గిన వారు పుణ్యమునొంది గొప్ప ధర్మాత్ములు కాగలరని చెప్పిరి. (అ 4సూ37)

వేదస్యాధ్యయనాద్ధర్మః సమ్ప్రదానాత్తథాశ్రుతేః ।
వర్ణశోఽక్షరశో జ్ఞానా ద్విభక్తి పదశోఽపిచ ॥

ఈ విధముగ వేదాధ్యయనాధ్యాపనములందు వ్యక్తులకు అభిలాషను అభిమతాభినివేశములను ఆచార్యుల వారు కల్గించు చున్నారు.

ఇంతవరకు శుక్లయజుర్వేద ప్రాతిశాఖ్య యందలి విషయ మును తెలిసికొంటిమి. ఇక నీ గ్రంథమునకు గల వాఖ్యానములు, పరిశిష్ట గ్రంథములు, గ్రంథప్రకాశనాది విషయములను చెప్పు చున్నాము.

XI. ప్రాతిశాఖ్య వ్యాఖ్యానములు-వ్యాఖ్యాతలు :

IX-1. మాతృమోదము :ఉవటాచార్యులు :

శుక్లయజుర్వేద ప్రాతిశాఖ్యయగు కాత్యాయన ప్రాతి శాఖ్యకు ఉవటాచార్యులవారు "మాతృమోదము" అను భాష్య మును సంస్కృతమున వ్రాసిరి. దీనికి భాష్యమనియె వైదిక లోక వ్యవహారము. ఈ భాష్యమును మూలముతో కూడ పరిష్కరించి, పలువురు భిన్న సంస్థల ద్వార ప్రకటించిరి.

ఉవట వ్యాఖ్య చాల వరకు సరళముగను, సహేతుకముగను ఉన్నది. ఈతను సూత్రములకిచ్చిన ఉదహారణలు చాలవరకు మాధ్యందిన సంహిత నుండియె ఇచ్చెను. దానిని బట్టి ఈతడు మాధ్యందిన శాఖీయుడని పండితలోకము భావించుచున్నది.

XI-2. పదార్థ ప్రకాశము : అనన్తభట్టు :

కాత్యాయన ప్రాతిశాఖ్యకు "అనన్తభట్టు" అను పండితుడు "పదార్థ ప్రకాశము" అను సంస్కృత వ్యాఖ్యను వ్రాసెను. ఈ వ్యాఖ్యానము చాలవరకు ఉవట వ్యాఖ్యానమునకు పునరుక్తియె. కాని కొన్ని సందర్భములలో ఉవటాచార్యుని కంటె నుత్తమమగు వివరణను ఇచ్చెను.

ఈతను చూపిన ఉదాహరణలను అనుసరించి ఈతను కాణ్వ శాఖీయుడని భావించుచున్నారు. ఈ రెండు వ్యాఖ్యానములు ప్రకటితములు.

XI-3. జ్యోత్స్న : శ్రీరామశర్మ :

ఈ శుక్లయజుర్వేద ప్రాతిశాఖ్యకు శ్రీరామశర్మయను పండితుడు "జ్యోత్స్న" యను వ్యాఖ్యను వ్రాసెను. ఈతడు 16వ శతాబ్దపు చివరి భాగముననో, 17వ శతాబ్దపు ప్రథమ భాగముననో ఉండును. ఈతని వ్యాఖ్యయు కాశీ విశ్వవిద్యాలయముచే ప్రకటించబడెను.

XI-4. ప్రాతిశాఖ్య దీపిక - రామాగ్నిహోత్రి :

కాత్యాయన ప్రాతిశాఖ్యకు "ప్రాతిశాఖ్యదీపిక" అను పేరిట రామాగ్నిహోత్రి" అను పండితుడు చక్కని వ్యాఖ్యను వ్రాసెను. ఈతనును పదునారవ శతాబ్దములోని వాడె. కాని ఈ వ్యాఖ్యానము ప్రకటితమైనట్లు లేదు. అయితే ఈ వ్యాఖ్యానములో నొక వైశిష్ట్యము కలదు. పూర్వపు వ్యాఖ్యానములన్నియు ప్రాతిశాఖ్య సూత్రములనదే క్రమములో వ్యాఖ్యానించినవి. కాని ఈతడు ప్రాతిశాఖ్య సూత్రములను ప్రకరణ విభాగము చేసి, వ్యాఖ్యానించెను.

XI-5. శివాఖ్య - శివరామ (చంద్రుడు)

ఈ ప్రాతిశాఖ్యకు గల వ్యాఖ్యానములలో "శివాఖ్య" అను నది మరియొకటి దీనిని శివరాముడో, శివరామచంద్రుడో వ్రాసెను. ఈ వ్యాఖ్య అముద్రితము.

XI-6. అజ్ఞాత వ్యాఖ్యానము :

ఈ ప్రాతిశాఖ్యకు పైన చెప్పిన వ్యాఖ్యానములేగాక వేరొక వ్యాఖ్యానముండెడిదని పరోక్షసాక్ష్యములచే తెలియు చున్నది. గ్రంథము అలభ్యము. గ్రంథకర్తయు అజ్ఞాతమే.

ఈ విధముగ ఈ శుక్లయజుర్వేద ప్రాతిశాఖ్యకు ఐదు వ్యాఖ్యానములు లభ్యమగుచున్నవి. అందు మూడు వ్యాఖ్యాన ములు ముద్రింపబడి ప్రకటింపబడెను. రెండు మాత్రము లిఖిత గ్రంథావస్థయందే ప్రాచీన పుస్తక భాండాగారములందున్నవి.

XI-7. ప్రాతిశాఖ్య పరిశిష్ట గ్రంథములు :

మహత్తర, విజ్ఞానభరితమగు ఈ కాత్యాయన ప్రాతిశాఖ్యకు "ప్రతిజ్ఞా సూత్రము, భాషిక సూత్రము" అను రెండు పరిశిష్ట గ్రంథములు (అనుబంధ గ్రంథములు) కలవు. ఈ రెండు గ్రంథము లను కూడ కాత్యాయన మహర్షియె వ్రాసెనని వైదిక పండిత నిశ్చితాభిప్రాయము.

అయితే ఇట్టి పరిశిష్ట గ్రంథరచనా వశ్యకతను గూర్చి ప్రతిజ్ఞా సూత్ర భాష్య కారులగు అనన్తదేవ యాజ్ఞికులు "ప్రాతిశాఖ్య కథనానన్తరంచ ఏతస్య అవసరో యతః, తన్ని రూపిత కర్మనియుక్త మన్త్రేషు స్వర సంస్కార నియమావశ్యం భావతయా అనుపదిష్ట స్వర సంస్థాన సంస్కారాకాంక్షా । ఏతదర్థమయ మారంభః"- అని చెప్పిరి.

ఈ రెండు గ్రంథములకు అనన్తదేవ యాజ్ఞికులె వ్యాఖ్యను కూడ వ్రాసిరి.

XII. ప్రాతిశాఖ్య ప్రకాశనము :

ఈ కాత్యాయన ప్రాతిశాఖ్యను ప్రప్రథమముగ భారత దేశమున క్రీ. శ. 1888 సంవత్సరమున కాశీ నుండి "జుగల్ కిశోర్ శర్మ" అను మహాపండితుడు ఉవట వ్యాఖ్యానముతోను, పరిశిష్ట గ్రంథములగు ప్రతిజ్ఞా సూత్ర, భాషిక సూత్రములతో కలపి ప్రకటించెను.

పిదప "జీవానంద విద్యాసాగర్" అను వంగ పండితుడు క్రీ.శ. 1893 లో కలకత్తా నుండి ప్రకటించెను. తదుపరి "చౌకాంబా" సంస్థవారు ఈ గ్రంథమును ఉవటవ్యాఖ్యతోను, అనన్తభట్టు వ్యాఖ్య తోను వేర్వేరుగ ప్రకటించిరి. అట్లే మద్రాసు నుండి వి వెంకట రామశర్మ గారి సంపాదకత్వముతో గ్రంథమును 1935లో ప్రకటించిరి. ఇట్లే 1967లో ఆంగ్లానువాదముతోను, వ్యాఖ్యతోను రెండు ప్రకటనలు వచ్చినవి. మరియు 1975లో డా॥ వీరేంద్ర కుమార్ వర్మ గారి హిందీ వ్యాఖ్యతో ఈ ప్రాతిశాఖ్య నిశితముగ పరిశీలింపబడి, శుద్ధ సంస్కరణముతో వారాణసి నుంచి ప్రకటింప బడినది.

కాగ, ఈనాడు శుక్లయజుర్వేదీయములగు పదునైదు శాఖా సంహితలయందలి స్వర సంస్కారములను శాసించు ఏకైక ప్రాతి శాఖ్య ఈ కాత్యాయన ప్రాతిశాఖ్య యొక్కటియె.

అట్టి మహత్వ పూర్ణమైన, శుక్లయజుర్వేద శాఖలకు ఏకైక ప్రాతిశాఖ్యమైన కాత్యాయన ప్రాతిశాఖ్యకు ఆంధ్రమున ఈ "పరిమళ" నామక వివరణమె ప్రప్రథమ వ్యాఖ్యా గ్రంథముగు చున్నది.

ఇతి శమ్

శుక్లయజుర్వేద ప్రాతిశాఖ్య

ప్రథమాధ్యాయము సూత్రములు 169

ఇష్టదేవతా ప్రార్థన :

హరిః ఓమ్

1. మాతరం చ రమాం వాణీం తాతపాదాన్గురూంస్తథా ।
ఆదిదేవం గణేశానం వందేఽభీష్టార్థ సిద్ధయే ॥

2. మాతా కామేశ్వరీ సాధ్వీ - పితా కామేశ్వర స్సుధీః ।
లలితాంబా చ మే జాయా - జ్ఞాన విజ్ఞాన దాయినః ॥

3. పేరూర్ద్రావిడ శాఖీయః - వేదులాన్వయ సంభవః ।
కృష్ణావధానినః పౌత్రః - సుబ్రహ్మణ్య స్సుధీరహమ్ ॥

4 కాత్యాయనర్షిణా ప్రోక్తం, శుక్ల యాజుష ముత్తమమ్ ।
నామ్నా వాజసనేయీతి, ప్రసిద్ధం ప్రాతిశాఖ్యకమ్ ॥

5. భాష్య ద్వయాను సారేణ, శాస్త్రాన్తర నిరీక్షయా ।
బాలానాం సుఖబోధాయ, త్రైలింగ్యాం
వివృణోమ్యహమ్ ॥

6. నామ్నా పరిమళేతీయం, శుద్ధా వృత్తిః కృతామయా ।
పరీక్షన్తు బుధాస్సదా, ఋజుదృష్టి పరాస్తథా ॥

సూత్రము : స్వరసంస్కారయో శ్ఛందసి నియమః ॥

పరిమళ వ్యాఖ్య :

స్వరసంస్కారయోః । ఛందసి । నియమః ॥

ఇది ప్రతిజ్ఞా సూత్రము. అనగ ఈ శాస్త్రము ఎందులకు చెప్పబడుచున్నదో ఆ లక్ష్యమును తెలియచేయు సూత్రము. ఈ శాస్త్రము. ఛందసి = వేదమందలి, స్వరసంస్కారయోః = స్వర, సంస్కారముల యొక్క, నియమః = నియమము గూర్చి చెప్పునని వాక్యశేషము.

స్వరమనగ ఉదాత్త, అనుదాత్త, స్వరిత, ప్రచయాదులు. సంస్కారమనగ రెండు పదములు కలియునపుడు, లేదా సంహితా, పద, క్రమపాఠములందు కల్గు వర్ణాగమ, వర్ణలోప, వర్ణవ్యత్యయ, వర్ణవైవిధ్య, ప్రకృతి భావాది మార్పులు. ఛందస్సు అనగ వేదము. కాగ "ఈ శాస్త్రము వేదమునకు సంబంధించిన స్వర, సంస్కారముల యొక్క నియమములను చెప్పును"- అని సూత్రభావము. దీనిని అధికార సూత్రముగ కూడ చెప్పవచ్చును. [1]

సూత్రము : లౌకికానామర్థ పూర్వకత్వాత్ ॥

పరిమళ : లౌకికానామ్ । అర్థపూర్వకత్వాత్ ॥

లోకమందు సామాన్యజనులచే వారి వాడుక భాషలో ప్రయోగింపబడు పదములను, వాక్యములను లౌకికము లందురు. అట్టివానికి ఈ స్వరసంస్కారనియమములు అక్కరలేదు. ఏలయన వాని యొక్క అర్థము అందరకు తెలియుచున్నది. ఈ సూత్రము లోనికి తర్వాత సూత్రమందలి నిషేధవాచకమగు "న" గ్రహింపబడును. కాగ అపుడు "లౌకికానాం స్వరసంస్కారయోః నియమః న, అర్థ పూర్వకత్వాత్ ॥" అని అగును. [2]

సూత్రము : న సమత్వాత్ ॥

పరిమళ : న । సమత్వాత్ ॥

ఈ సూత్రముచే పూర్వ సూత్రభావమును తిరస్కరించుచున్నారు. లౌకికములకు కూడ స్వర సంస్కారనియమములను చెప్పవలెను. ఏలననగ వైదిక, లౌకికభాషయందలి పదములు సమానములు, అవే పదములు, అదే అర్థమందు వైదిక లౌకిక భాషలందు ప్రయోగింపబడుచున్నవి. ఉదాహరణ :

అగ్నిః । ఇన్ద్రః । వాయుః । అగ్నిః । యజామహే ॥ మొదలగునవి. ఇది యొక వాదము. దీనికి సమాధానము తర్వాత సూత్రమున చెప్పబడినది. [3]

సూత్రము : స్యాద్వాఽమ్నాయ ధర్మిత్వా చ్ఛందసి నియమః ॥

పరిమళ : స్యాత్ । వా । ఆమ్నాయధర్మిత్వాత్ । ఛందసి । నియమః ॥

స్యాత్ వా = అవవచ్చు; కాని; ఛందసి = వేదమందు, ఆమ్నాయ ధర్మిత్వాత్ = శ్రుతినియమముండుటచే, నియమః = స్వర సంస్కారనియమము. దానిని చెప్పవలెను అని భావము.

ఆమ్నాయమనగ వేదము దాని ధర్మము ఆమ్నాయ ధర్మము. ఇట్టి ధర్మము కల్గినది ఆమ్నాయధర్మి. తద్భావము ఆమ్నాయ ధర్మిత్వము. వేదమందలి శబ్దములు ఇట్టి ధర్మమును కల్గియున్నవి. మరియు వేదమందలి మంత్రములు యజ్ఞయాగాది క్రియా నిర్వహణకై యున్నవి. కావున వానిని ఉచ్చరించుటయందు స్వర్ణవర దోషము లుండరాదు. అట్టి దోషభూయిష్ఠమగు మంత్ర

ములచే సత్ఫలితములు రావు. పైగ కీడు కూడ కల్గును. కనుక ఆ దోషనివారణకై, స్వరసంస్కారనియమము వైదిక పదములకు ముఖ్యము. ఈ సందర్భంలో "మంత్రోహీనః స్వరతో వర్ణతో వా మిథ్యాప్రయుక్తో న తమర్థమాహ। స వాగ్వజ్రో యజమానం హినస్తి యథేన్ద్రశత్రుః స్వరతోఽపరాధాత్॥; ఏకః శబ్దః సమ్యక్ జ్ఞాతః శాస్త్రాన్వితః సుప్రయుక్తః స్వర్గే లోకే కామధుక్ భవతి" అను మహాభాష్య వాక్యములు ప్రమాణములుగ నున్నవి. అట్లే "అహరహః స్వాధ్యాయ మధీయీత" అని శ్రుతి చెప్పుచున్నది. కావున స్వరసంస్కారములయొక్క నియమము వైదిక పదములకు అవసరము. కనుక అట్టి నియమములను చెప్పుటకు ఈ శాస్త్రమారంభించ బడినదని భావము. [4]

సూత్రము : యత్తన్న ॥

పరిమళ : యత్ । తత్ । న ॥

ఇందు యత్, తత్, న – అను మూడు పదములున్నవి.

ఏది తెలియదో (యత్ న జ్ఞాయతే), దానిని (తత్), చెప్పుచున్నాము. సర్వశబ్దములు ఎట్లు ఉత్పన్నమగుచున్నవియో సామాన్యముగ అనేకమందికి తెలియదు. మరియు స్వర సంస్కార స్వరూపము తెలియదు. అట్లు తెలియని అనేక విషయములను చెప్పెదము అని భావము.

[యత్ నజ్ఞాయతే శబ్దస్య కారణభూతం తత్ వక్ష్యామః ఇతి సూత్రశేషః – ఉవట వ్యాఖ్య] [5]

సూత్రము : వాయుః ఖాత్ ॥

పరిమళ : ఖాత్ = ఆకాశమునుండి, వాయుః = వాయువు (వచ్చుచున్నది). శబ్దమునకు మూల కారణము వాయువు. అది ఆకాశము నుండి ఉత్పన్నమగుచున్నది. "ఆకాశాద్వాయుః" ఇతి శ్రుతిః । [6]

సూత్రము : శబ్దస్తత్ ॥

పరిమళ : శబ్దః । తత్ ॥

తత్ = ఆ వాయువు, శబ్దః = శబ్దముగ మారుచున్నదని భావము. ఆకాశము నుంచి పుట్టుచున్న వాయువె శబ్దముగ మారుచున్నది. [7]

సూత్రము : సఙ్కారో పహితః ॥

పరిమళ : సఙ్కారైః ఉపహితః = సఙ్కారోపహితః ॥

అనువగు సాధనములతో కూడి ఆ వాయువు శబ్దముగ మారుచున్నది.

వాయువు సర్వత్రియున్నను, దానిని శబ్దముగ మార్చు సాధనములున్నపుడు మాత్రమె, ఆ వాయువు ధ్వని రూపము పొందును. ఉదాహరణమున కట్టి సాధనములు మురళి, శంఖము, బాజా మొదలగునవి.

[కరణాని కరాః, సమీచీనా కరాః సఙ్కారాః । సమ్యక్ కరణై రుపహితో వాయుః వేణు శబ్దాదిభిః శబ్దీభవతి॥ అనంతభట్టు వ్యాఖ్యా] [8]

సూత్రము : స సంఘాతాదీన్ వాక్ ॥

పరిమళ : సః । సంఘాతాదీన్ । వాక్ ॥

సః = ఆ వాయువు, సంఘాతాదీన్ = పురుష ప్రియత్నములను పొంది, వాక్ = వ్యక్తవాక్కు (అగుచున్నది అని భావము.)

ఆకాశము నుండి పుట్టుచున్న వాయువు సఙ్కారోపహితమై ధ్వనిగ మారుచున్నది. ఆ వాయువే పురుషప్రియత్నములను

(సంఘాతః = పురుష ప్రయత్నః) అనుసరించి భిన్నవర్ణములుగ మారుచున్నది. [9]

సర్వత్ర వ్యాపించి యుండు వాయువు మన గర్భకుహర మందు గూడ కలదు. అది పురుష ప్రయత్నముచే ప్రేరేపింపబడి, నాభిస్థానము ద్వార ఉరస్సు, కంఠము, మూర్ధ్న అను మూడు స్థానములద్వార ప్రయాణించును. అట్లు పయనించు వాయువు క్రమముగ నాదముగ (ధ్వని) మారి, కంఠములో నుండి బయట పడుచు, ముఖగోళమందు భిన్న స్థానములందు పతనమై, పరావర్తనము చెంది భిన్నధ్వనులుగ బయల్వెడలుచున్నది. దానినే మనము వాక్ (వర్ణము) అని అనుచున్నాము. స్థాన కరణ ప్రయత్న భేదముచే వర్ణ భేదము కల్గుచున్నది. సంఘాత మనగ పురుష ప్రయత్నమని చెప్పితిమికద అట్టి ప్రయత్నము: ఆభ్యంతరము, బాహ్యమని రెండు విధములు. మరల ఆభ్యంతరము నాల్గు విధములు బాహ్యము పదనొకండు విధములు ఇట్టి. ప్రయత్న భేదముచే వర్ణ భేదము కలుగుచున్నది.

సూత్రము : త్రీణి స్థానాని ॥

పరిమళ : త్రీణి । స్థానాని ॥ మూడుస్థానములు.

వాయువు వర్ణములుగ మారుటకు మన శరీరమున మూడు స్థానములు కలవు. అవి ఉరస్సు, కంఠము, మూర్ధ్న (శిరస్సు) [10]

సూత్రము : ద్వే కరణే ॥

పరిమళ : సంవృతము, వివృతము అని కరణములు రెండు విధములు [11]

సూత్రము : శరీరాత్ ॥

పరిమళ : "శరీరము నుండి" అనగ పూర్వమందు చెప్పిన స్థానత్రయము నుండి కరణద్వయముచే బయల్వెడలగొట్టబడిన వాయువు శరీరము నుండి బహిర్గతమగుచు, వర్ణధ్వనులుగ మారుచున్నది. [12]

ఇంత వరకు వాయువు ధ్వనిగ మారుటను స్థూలముగ చెప్పిరి. ఇక మీదట ముఖగోళము నుండి బయటపడు ధన్వులు బిన్న వర్ణములుగ మారుటకు కారణ భూతములగు స్థాన కరణ ప్రయత్న ములను వివరించెదరు. వీనికి ముఖగోళమె స్థావరమగుచున్నదని తెలియవలెను.

సూత్రము : శరీరమ్ ॥

పరిమళ : ఇచట "శరీరము". అనగ కకారాది వర్ణస్వరూపము. కాగ పూర్వమందు చెప్పినట్లు వాయువు నాభికుహరము నుండి బయట పడునపుడు అకారాది వర్ణ స్వరూపము (వర్ణశరీరము) పొందు చున్నది. [13]

సూత్రము : శరీరే ॥

పరిమళ : "శరీరమందు" ఇచట "శరీర" శబ్దముచే దేహమందలి ఏకదేశియగు "ముఖగోళము". గ్రహింపబడును.

నాభిస్థానము నుండి బయల్వెడలిన వాయువు, వర్ణములుగ మారి బయటకు వచ్చుచున్నదా ? లేదు. నాభి స్థానము నుండి బయల్వెడలిన వాయువు హృదయ (ఉరస్సు) యందు ధ్వనిగ మారి గళబిలము చేరి, అచట స్పష్టతనొంది, ముఖగోళమునందు భిన్న స్థానములందు పతనమై, పరావర్తనచెంది వర్ణత్వము పొందుచున్నది. కనుక వాయువు ధ్వనిగమారి శరీరే = ముఖగోళమందె వర్ణములుగ మారుచున్నది ధ్వని భిన్న స్థానములందు పడుటయందు ప్రయత్న, కరణములు కారణమగుచున్నవి.

క శరీరే శరీరైకదేశే ముఖే ప్రాప్తో వాయుః తాల్వాది స్థానేషు నివర్త్తః కరణేన విశేషవ్యక్తిరూపేణ వర్ణత్వ మాపద్యతే ॥ ఇతి ఉవటవ్యాఖ్యా [14]

సూత్రము : తేషాం సమూహాత్ స ఉదయ స్త్రైకాల్యమ్ ॥

పరిమళ : తేషామ్ । సమూహాత్ । సః। ఉదయస్ । త్రైకాల్యమ్॥ తేషామ్ = స్థాన కరణ ప్రయత్నాదుల యొక్క, సమూహాత్ = సముదాయము నుండి, సః = (ఉరస్సు, కంఠముల ద్వార శబ్ద రూపముగ వచ్చు) ఆ వాయువు, ఉదయస్ = (ముఖగోళము నుండి) బహిర్గతమగుచు, త్రైకాల్యమ్ = భూతభవిష్యద్వర్తమాన రూపమగు త్రికాలత్వమును పొందుచున్నది.

నాభి నుండి బయల్దేరిన వాయువు ఉరస్సు, కంఠద్వారముల నుండి శబ్దరూపమున ముఖగోళమును ప్రవేశించును. అట్లు ప్రవేశించు నపుడు పురుష ప్రయత్నములు ద్వార (స్థాన కరణ ప్రయత్నములు) భిన్న వర్ణత్వము నొందుచున్నది. అట్లు వర్ణ, పద, వాక్యము రూపము నొందిన ఆ వాయువు త్రికాలములందు (భూత భవిష్యత్ వర్తమానములందు) వ్యవహరింపబడుచున్నది. ఈ వాయువే మంత్రములుగ మారుచున్నది. కనుకనే "వాయోరియం విభూతిర్యా త్రయీ విద్యా" అని శ్రుతి చెప్పుచున్నది. [15]

సూత్రము : ఓఙ్కారః స్వాధ్యాయాదౌ ॥

పరిమళ : ఓఙ్కారః । స్వాధ్యాయాదౌ। స్వాధ్యాయమనగ స్వీయ వైదికశాఖ. అట్టి వేదపారాయణకు ముందుగ (అధ్యయనమునకు ప్రారంభమున) ఓఙ్కారమును చెప్పవలెను. అనగ వేదాధ్యయనమును ఓంకారోచ్చారణతో ప్రారంభించవలెను. అట్లే ఓంకారోచ్చారణముతోనే ముగించవలెను.

బ్రహ్మణః ప్రణవం కుర్యాదాదావన్తే చ సర్వదా ।
క్షరత్యనోంకృతం పూర్వం పరస్తాచ్చ విశీర్యతే ॥
(మనుస్మృతి 2-74)

సూత్రమందు "ఆదౌ" అనుదానిచేతనే "అన్తే చ" అని గూడ గ్రహించవలెను. [16]

సూత్రము : ఓంకా రాథకారౌ ॥

పరిమళ : ఓంకారము, అథకారము (ఓమ్; అథ) ఓంకారము, అథ శబ్దము కూడ మంగళవాచకములు. అథ శబ్దమునకు కూడ ఓంకారముతో సమాన ప్రతిభా శక్తి వ్యుత్పత్తులు కలవు – అని సూతార్థము.

ఓంకారశ్చాథ శబ్దశ్చ ద్వావేతౌ బ్రహ్మణః పురా ।
కంఠం భిత్వా వినిర్యాతౌ తేనేమౌ మాంగలికావుభౌ ॥

అని స్మృతి చెప్పుచున్నది. [17]

సూత్రము : ఓ ఙ్కారం వేదేషు ॥

పరిమళ : ఓంకారమ్ । వేదేషు ॥

ఓంకారమును వేదాధ్యయన కాలమందు, అనగ ప్రారంభమందు సమాప్తియందును ఉచ్చరించవలెను. [18]

సూత్రము : అథకారం భాష్యేషు ॥

పరిమళ : అథకారమ్ । భాష్యేషు ॥

మంత్రసంహితాభిన్నములగు భాష్యాది వ్యాఖ్యాసూత్రగ్రంథములను (ఇతర గ్రంథములను) ప్రారంభించునపుడు అథశబ్దముతో ప్రారంభించవలెను. ఉదాహరణ : అథ శబ్దానుశాసనమ్ (వ్యాకరణ మహాభాష్యం) అథాతో బ్రహ్మజిజ్ఞాసా (బ్రహ్మ సూత్రములు), అథ వర్ణ సమామ్నాయః (తైత్తిరీయ ప్రాతిశాఖ్య). [19]

ఇకనిపుడు వేదాధ్యయనము చేయు వ్యక్తి ఎట్లుండవలెనో చెప్పుచున్నారు.

సూత్రము : ప్రయతః ॥

పరిమళ : ప్రయతః = శుచిః ॥ వేదాధ్యయనము చేయు వ్యక్తి స్నానధ్యానాదులనాచరించి, పాదప్రక్షాళనాదికముగావించి, ఆచమనము చేసికొని బాహ్యాభ్యంతరములందు శుచియై యుండవలెను. [20]

సూత్రము : శుచౌ ॥

పరిమళ : శుచౌ = శుభ్రమగు ప్రదేశమునందు కూర్చుండి వేదాధ్యయనము చేయవలెనని సూత్రార్థము శారీరకముగ బాహ్యాభ్యంతర శుచిత్వమునొంది, పాఠకుడు తను కూర్చుండు ప్రదేశమును కూడ శుచిగనుంచుకొనవలెను.

ద్వావేవ వర్జయేన్నిత్యమన్యథా యే ప్రయత్నతః ॥
స్వాధ్యాయ భూమించా, శుద్ధామాత్మానంచా శుచిం ద్విజః ॥

అని స్మృతి వచనము. [21]

సూత్రము : ఇష్టమ్ ॥

పరిమళ : ఇష్టమ్ = తనకు ఇష్టమగునట్టి ఆసనము వేసికొని అధ్యయనము చేయవలెనని సూత్రార్థము [22]

సూత్రము : ఋతుం ప్రాప్య ॥

పరిమళ : ఋతుం = కాలమును, ప్రాప్య = పొంది.

అనుకూలమగు కాలమందు, తన కనువగు సమయమున వేదాధ్యయనము ప్రారంభించవలెను. భాష్యకర్తలగు ఉవట, అనంతభట్టులు "హేమంత ఋతువునందు రాత్రి నాల్గవజామున వేదాధ్యయనము చేయవలెనని వ్యాఖ్యానించిరి. [హేమన్తమృతుం ప్రాప్య రాత్రేః చతుర్థ ప్రహరేఽధీయీత] ॥ [23]

సూత్రము : యోజనాన్నపరమ్ ॥

పరిమళ : యోజనాత్ । న । పరమ్ ॥

అధ్యయన స్థానము గృహము నుండి యోజనదూరమును మించి యుండరాదు. ఇచట యోజన శబ్దము ఉపలక్షణము. అనతిదూరమని భావము. విద్యాస్థానము ఇంటికి మిక్కిలి దగ్గరగ నున్నచో యింటి యందలి ధ్వనులతో ఏకాగ్రతకుదరదు. మిక్కిలి దూరముగ నున్నచో ఇంటివారు అత్యవసరముగ పిల్చిన వినబడకుండును. కనుక విద్యాస్థానము ఇంటికి అనతి దూరమున నుండవలెను. [24]

సూత్రము : భోజనం మధురం స్నిగ్ధమ్ ॥

పరిమళ : భోజనమ్ । మధురమ్ । స్నిగ్ధమ్ ॥

వేదాధ్యయనము చేయు వ్యక్తి మధురమైనట్టి, ఘృతప్రాయమునగు ఆహారమును స్వీకరించవలెను. స్నిగ్ధములనగ నెయ్యి, నూనె మొదలగునవి.

వేదాధ్యయనము చేయు వ్యక్తి రాగద్వేషములకు, కామక్రోధాది అరిషడ్వర్గమునకు దూరముగ నుండవలెను. అట్టి శక్తి సాత్త్వికాహారము నందే కలదు. సూత్రమందలి మధుర, స్నిగ్ధ పదములు సాత్త్వికాహారమునకు సంకేతము. ఇక సాత్త్వికాహారమనగ నెట్లుండునో చెప్పుచున్నారు-

> ఆయుః సత్త్వబలారోగ్య సుఖప్రీతి వివర్ధనాః ।
> రస్యాః స్నిగ్ధాః స్థిరాహృద్యా ఆహారాః సాత్త్వికప్రియాః॥
> (భగవద్గీత 17-8)

వేదాధ్యయనము చేయువ్యక్తి అట్టి ఆహారమును గ్రహించవలెను. [25]

సూత్రము : వర్ణదోష వివేకార్థమ్ ॥

పరిపూర్ణ : వేదాధ్యయనము చేయువ్యక్తి ఎట్లుండవలెనో సూత్రము 20 నుండి 25 వరకు చెప్పబడెను. ఇట్టి నియమములన్నియు ఎందు కొరకు-అనుప్రశ్నకు సమాధానము ఈ సూత్రము.

"వేదాధ్యయనమందు వచ్చు వర్ణ స్వర మాత్రాది దోషములను గుర్తించుటకొరకు" అని సూత్రార్థము. అనగ దోషముల గుర్తించి వానిని పరిహరించుటకు పూర్వ సూత్రము లందు సూచించిన విధముగ వేదాధ్యయనము చేయు వ్యక్తి ఆత్మ శౌచము, స్థలశౌచము, సుఖాసనము, అనువగు ఋతుకాలములను. స్థాన నిర్దేశము, మధురాహారము మున్నగు నియమములను పాటించవలెను.

స్థిరమగు, ప్రశాంతమగు మనస్సును కలిగి ఏకాగ్రతతో గానముచేయు వేదమంత్రములను వినుచు, వానియందు దోష మున్నచో దానిని తక్షణమే గుర్తించి సరిదిద్దుకొను అవకాశము పై నియమములను పాటించిననె సిద్ధించును. [26]

ఈ వర్ణ దోషములు స్థూలముగ ఆయు, అపాయు, వ్యథనములని మూడు విధములు. మరల నివి అనేక అవాంతర భేదములు కల్గి యుండును. ఆయుమనగ పదమందులేని వర్ణమునుచ్చరించుట. అపాయమనగ పదమందున్న వర్ణమును ఉచ్చారణయందు వదలి పల్కుట. వ్యథనమనగ పదమందున్న వర్ణస్థానమునందు వేరొక వర్ణమునుచ్చరించుట. ఇవి గాక ఇంకను అనేక దోషములు కలవు.

గ్రస్తం నిరస్తమ విలంబితం హతమంబూకృతం ధ్మాత మథో వికంపితమ్ । సందష్టమేణీకృతమర్ధకం ద్రుతం వికీర్ణమేతాః స్వరదోషభావనాః ॥

[ఇంకను వివరములకు ఋక్ప్రాతిశాఖ్య - 14వ పటలము నందు (దోష పటలమును) చూడుడు.]

సూత్రము : తిఙ్ కృత్త ద్ధిత చతుష్టయ సమాసాః శబ్దమయమ్ ॥

లౌకికమందైనను, వైదికమందైనను భాషలో గల పదములు, నన్నిటిని తిఙన్తము, కృదంతము, తద్ధితాన్తము, సమాసపదము అని నాల్గు విధములుగ విభజించిరి. శబ్దమయమ్= శబ్ద రాశి, తిఙ్ = తిఙన్తములు (క్రియాపదములు), కృత్ =కృత్ ప్రత్యయాన్తములు, తద్ధిత=తద్ధిత ప్రత్యయాన్తములు, చతుష్టయ సమాసాః = నాల్గు విధములగు సమాస పదములుగ నున్నవని సూత్రార్థము.

తిఙన్తములు : గచ్ఛతి, పచతి । ఏధతే మొదలగునవి.

కృదన్తములు : కర్తా, కర్మ, అంశభాక్, కామదుఘా మొదలగునవి.

తద్ధితాన్తములు : ఆగ్నేయః, సారస్వతః మొదలగునవి.

ఇక చతుర్విధ సమాసములు :

1. అవ్యయీ భావము–సమంభావి, ఉపరినాభి మొదలగునవి.

2. తత్పురుష–ప్రజాపతిః, రామభక్తః మొదలగునవి.

2. ద్వన్ద్వసమాసము–ఇంద్రాగ్నీ,మిత్రావరుణౌ మొదలగునవి

4. బహువ్రీహి–శుద్ధబాలః, సర్వశుద్ధబాలః పినాకపాణిః మొదలగునవి.

ఇట్లు పద సముదాయము నాల్గువిధములుగ విభజించబడినది.

సూత్రము : తాం వాచమో ఙ్కారం పృచ్ఛామః ॥

పరిమళ : తామ్ వాచమ్ = తిఙ్కృత్తద్ధిత సమాసరూప చతుర్విధ మగు వాక్కును గురించి, ఓఙ్కారమ్ = ఓంకారమును, ప్రణవ మును, పృచ్ఛామః = అడుగుచున్నాము.

ఓంకారము వాక్కు యొక్క పుత్రుడు. కనుక అతనిని అడిగినచో వాక్ స్వరూప స్వభావములు స్పష్టముగ తెలియగలవు. కనుకనె వేదాధ్యయనమునకు ప్రారంభమందు, అంతమందును ఓంకారముచ్చరించవలెను. అట్లు చేయుటచే వాక్కు వేదార్థమును అర్థతః, గ్రన్థతః కూడ మనకు తెలియచెప్పును. [28]

సూత్రము : అథ శిక్షా విహితాః ॥

పరిమళ : అథ । శిక్షావిహితాః॥ అథ అనునది అధికారవాచకము. శిక్షా గ్రన్థేషు విహితాః = శిక్షా విహితాః। శిక్షా గ్రంథములందు చెప్పబడిన విషయములను ఈ క్రింది సూత్రములలో చెప్పుదురు. శిక్షా గ్రంథములందు ధ్వని ఉత్పత్తి, వర్ణోత్పత్తి, స్థానకరణ ప్రయత్నాదులు చెప్పబడినవి. వానినే ఇక వివరించెదరు. ఈ చెప్ప బోవు సూత్రములలోనికి స్వర సంస్కారయోః...,శిక్షావిహితాః అను రెండు అధికార సూత్రములు ప్రవర్తించును.

[... । ఇత ఉత్తరమధికార ద్వయాను వృత్తి ర్ద్రష్టవ్యా । స్వర సంస్కారాను వృత్తిః, శిక్షావిహితాను వృత్తిశ్చ ॥ ఇతి ఉవట వ్యాఖ్యా] [29]

సూత్రము : సవన క్రమేణోరః కంఠభ్రూమధ్యాని ॥

పరిమళ : సవనక్రమేణ । ఉరః కంఠభ్రూమధ్యాని ॥

సమస్తమగు వర్ణరాశి శబ్దాత్మకము. అట్టి శబ్దము నాభిదేశము నుండి, హృదయ కుహరముద్వార బయటకు వచ్చు చున్నది. అట్లు బహిర్గతమగు వాయువు మూడు స్థానములుదాటి (ఉరస్సు, కంఠము, శిరస్సు – చూడుము సూత్రము 10) వచ్చు చున్నది. అట్లు వచ్చు ధ్వని ఎట్లుండుననిన సవనక్రమము ననుసరించి యుండునని చెప్పుచున్నారు. ఇది భంగ్యన్తర వివరణము. ఉరః

కుహరమందున్నపుడు శబ్దము ప్రాతస్సవనమందలి వేదవాక్కువలె ధ్వనించును అట్లే కంఠస్థానమందలి వాక్కు మధ్యాహ్న సవనమందలి వేదవాక్కువలె స్ఫుటముగ నుండును. ముఖగోళము (భ్రూమధ్య స్థానమున) ననుండు వాక్కు తృతీయ సవనకాలమందలి వేదవాక్కువలె నుంకును. [30]

సూత్రము : ఆయామ మార్దవాభిఘాతాః ॥

పరిమళ : పూర్వ సూత్రమున చెప్పినట్లుగ, ఉరః కంఠ భ్రూమధ్య ములద్వార శబ్దము బహిర్గతమగునపుడు శరీరమున క్రమముగ ఆయామ, మార్దవ, అభిఘాత వికారములు కలుగును.

ఆయామమనగ శరీరమునకూర్ధ్వ గమనము. మార్దవ మనగ శరీరము యొక్క అధో గమనము. అభిఘాతమనగ తిర్యగ్గమనము

[ఆయామో నామ ఊర్ధ్వగమనం శరీరస్య । మార్దవో నామ అధోగమనం గాత్రాణామ్ । అభిఘాతః తిర్యగ్గమనం గాత్రాణామ్]
[31]

సూత్రము : ఉచ్చ నీచ విశేషాః ॥

పరిమళ : పూర్వ సూత్రమందు చెప్పిన అభిఘాతమును వివరించుచున్నారు అభిఘాతమనగ ఉచ్చనీచ (ఆయామ, మార్దవము) ల యొక్క సమ్మేళనము. ఈ స్వరమునే స్వరిత మందురు. కాగ, ఆయామ, మార్దవ, అభిఘాత స్థాయీలలో వెలువడు ధ్వనులకే క్రమముగ ఉదాత్త, అనుదాత్త, స్వరిత సంజ్ఞలను తరువాత సూత్రములలో (108, 109, 110) చెప్పుచున్నారు. [32]

సూత్రము : అథాఖ్యాః సమామ్నాయాధికాః పాగ్రఘితాత్ ॥

పరిమళ : అథ। ఆఖ్యాః। సమామ్నాయాధికాః। ప్రాక్। రఘితాత్ ॥

అథ శబ్దము మంగళవాచకము. ఆఖ్యాః = చెప్పబడినవి. సమామ్నాయాధికాః = అథ వర్ణ సమామ్నాయం వ్యాఖ్యాస్యామః అని అధ్యాయము 8 యందు చెప్పెను. కనుక అచట చెప్పిన వానికంటె అధికమగు విషయములు, సంజ్ఞలు ఈ అధ్యాయమున, ప్రాక్ రిఫితాత్ = విసర్జనీయో రిఫితః (సూ 160) అను సూత్రమునకు పూర్వమందు చెప్పబడినవి- అని భావము.

మంగళవాచకమగు "అథ" శబ్దమును గ్రంథమధ్యను ప్రయోగించుట ఆచార్య శైలి. "మంగళాదీని, మంగళమధ్యాని, మంగళాన్తాని హి శాస్త్రాణి ప్రథన్తే, వీరపురుషకాణి చ భవన్తి, ఆయుష్మత్పురుషాణి, చాధ్యేతారశ్చ మంగళయుక్తా యథాస్యుః" అని భగవాన్ పతంజలి వాక్యం. (మహాభాష్యం-P 1-3-1 భూవాదయో ధాతవః సూత్రి భాష్యము) [33]

సూత్రము : ఉపదిష్టా వర్ణాః ॥

పరిమళ : ఉపదిష్టాః । వర్ణాః ॥ వర్ణములు ఉపదేశింపబడెను.

నిజమునకింత వరకు చెప్పిన గ్రంథములో నెచటను వర్ణ సమామ్నాయము చెప్పబడలేదు. కాని లౌకిక వ్యవహారమందలి వర్ణ సమామ్నాయము, వేదమందలి వర్ణ సమామ్నాయము ఒకటియె కనుక (సుమారుగ రెండును సమానమె), వానినుపదేశించి నట్లుగనె భావించి, "ఉపదిష్టాః వర్ణాః" అని చెప్పిరి.

వర్ణ సమామ్నాయము అష్టమాధ్యాయమున చెప్పబడినది.

స్వరో వర్ణోఽక్షరం మాత్రా తత్ప్రయోగార్థ ఏవ చ ।
మన్త్రం జిజ్ఞాసమానేన వేదితవ్యం పదే పదే ॥ అని స్మృతివాక్యం.
[34]

సూత్రము : అన్త్యాద్వర్ణాత్పూర్వ ఉపధా ॥

పరిమళ : అన్త్యాత్ । వర్ణాత్ । పూర్వః । ఉపధా ॥

ఇది సంజ్ఞా సూత్రము "ఉపధ" సంజ్ఞను చెప్పుచున్నది. పదమందు చివరి వర్ణము కంటె పూర్వమందున్న వర్ణమునకు "ఉపధ" అని పేరు. ఉదాహరణ : మహతా-ఇచట చివరనున్న ఆకారము కంటె పూర్వమందున్న తకారము ఉపధయగును. [35]

సూత్రము : నిర్దేశ ఇతినా ॥

పరిమళ : నిర్దేశః । ఇతినా ॥

వర్ణము కంటె (వ్యంజనము కంటె) ఇతి అను పదమును చేర్చి ఆ వర్ణమును చెప్పుదురు (నిర్దేశింతురు). ఉదాహరణ : క్ (క కారము) అని చెప్పుటకు క్ + ఇతి = కితి. ఇట్లే గితియనిన గ కారము, డితి-డ కారము. ఈ సూత్రము వ్యంజనముల విషయముననే సాధువగును. [36]

సూత్రము : కారేణ చ ॥

పరిమళ : కారేణ । చ ॥

వర్ణము కంటె "కార" ప్రత్యయమును చేర్చి కూడ, ఆ వర్ణమును చెప్పవచ్చును. అ + కార = అకారము. అనగ "అ" వర్ణము. ఇట్లే ఇకార, ఉకార, ఏకారము ఇత్యాదులు. ఈ సూత్రము స్వరములకే (అచ్చులకే) సాధువగును. "కార, ఇతి" అనునవి ప్రత్యయములు. [37]

సూత్రము : అవ్యవహితేన వ్యంజనస్య ॥

పరిమళ : అవ్యవహితేన । వ్యంజనస్య ।

కార ప్రత్యయమును చేర్చి వ్యంజనముల నెట్లు పలుకవలెనో చెప్పుచున్నారు. పూర్వ సూత్రము అచ్చులను నిర్దేశించుటకే సాధువగుచున్నది. కనుక వ్యంజనములకెట్లు చెప్పవలెనో ఈ సూత్రము చెప్పును. వ్యంజనమునకు కార ప్రత్యయమునకు మధ్య

అకారమును చేర్చి నిర్దేశించవలెను. అని భావము. అనగ క్ + అ + కార = క కారము అట్లే గకార, యకారములు మొదలగునవి. [అకారేణ వ్యవహితేన అవ్యవహితేన। అకార వ్యవహితేన కార ప్రత్యయేన వ్యంజనస్య నిర్దేశః క్రియతే॥ అని ఉవట భాష్యము] [38]

సూత్రము : ర ఏఫేన ॥

పరిమళ : రః । ఏఫేన ॥

ర (ర్) - వర్ణ నిర్దేశము చేయునపుడు 'కార' ప్రత్యయము నుపయోగించరాదు. ఏఫ ప్రత్యయమును చేర్చి చెప్పవలెను. అనగ రకారము - అని పలుకరాదు ర్ + ఏఫ = రేఫ యని చెప్పవలెను. [39]

సూత్రము : స్వరైరపి ॥

పరిమళ : స్వరైః । అపి ॥

వ్యంజన నిర్దేశము స్వరమును (అచ్చును - ముఖ్యముగ అకారమును) చేర్చి చేయవచ్చును. క్ + అ = క, గ, ఇట్లే న్ + ఉ = ను అనగ నకారమని గ్రహించవలెను. ఇట్లే కొంత మంది ఇకారమును చేర్చి చెప్పుదురు. చూడుము 8-12. అయితే సంప్రదాయమందు అకారమును మాత్రమే చేర్చుచున్నారు. [40]

సూత్రము : నానుస్వార యమ విసర్జనీయ ।
జిహ్వామూలీ యోపధ్మానీయాః ॥

పరిమళ : న । అనుస్వార-యమ-విసర్జనీయ-జిహ్వామూలీయో-పధ్మానీయాః ॥

అనుస్వార యమ, విసర్గలు, జిహ్వామూలీయము, ఉపధ్మానీయము వీనికంటె కార ప్రత్యయమును చేర్చి నిర్దేశించకుండదు. [41]

సూత్రము : దన్త్యస్య మూర్ధన్యాపత్తిర్నతిః ॥

పరిమళ : దన్త్యస్య । మూర్ధన్యాపత్తిః । నతిః ॥

ఇది సంజ్ఞా సూత్రము. "నతి" సంజ్ఞను చెప్పుచున్నారు. దన్త్యవర్ణములు మూర్ధన్య భావము నొందుటను "నతి" అందురు. ల, స, తవర్గాక్షరములు, షకార, ట వర్గాక్షరములుగ మారుట. పరి + సించతి → పరిషించతి. ఇచట స → ష — గ మారినది. [42]

సూత్రము : సమాన స్థాన కరణాస్య ప్రయత్నః సవర్ణః ।

పరిమళ : సమాన-స్థాన-కరణ-ఆస్య ప్రయత్నః । సవర్ణః ॥

ఇది "సవర్ణ" సంజ్ఞా విధాయక సూత్రము రెండు వర్ణముల యొక్క ఉత్పత్తి స్థానము, కరణము, ఆస్యప్రయత్నములు సమానములైనచో, ఆ రెండు వర్ణములు పరస్పరము సవర్ణము లగును. అట్టి వర్ణములకు సవర్ణ సంజ్ఞ వచ్చును. తుల్యాస్య ప్రయత్నం సవర్ణం అని పాణిని సూత్రము. [43]

సూత్రము : సిమాదితోఽష్టౌ స్వరాణామ్ ॥

పరిమళ : సిమ్ । ఆదితః । అష్టౌ । స్వరాణామ్ ॥

స్వరములలో మొదటనున్న ఎనిమిది వర్ణములు "సిమ్" అని చెప్పబడును. ఇది "సిమ్" సంజ్ఞా విధాయక సూత్రము. "సిమ్" అని చెప్పినచో అఆ, ఇఈ, ఉఊ, ఋ, ౠ – ఈ వర్ణములు గ్రహింపబడును. సంజ్ఞా ప్రయోజనము : సిమ్ సవర్ణే దీర్ఘమ్ ॥ (4–52) ఇత్యాది సూత్రములలో గలదు. ప్లుత వర్ణముతో సంధి కార్యములు జరుగపుటనుక, వానికి "సిమ్" సంజ్ఞ అక్కరలేదు. వర్తించదు. [44]

సూత్రము : సంధ్యక్షరం పరమ్ ॥

పరిమళ : సంధ్యక్షరమ్ । పరమ్ ॥

ఇదియును సంజ్ఞావిధాయక సూత్రమే. ఇది "సంధ్యక్షర" సంజ్ఞను విధించుచున్నది. పరమ్=తర్వాత నున్నవి-అనగ స్వరము లలో "సిమ్" సంజ్ఞక వర్ణములకంటె పరమందున్నవి సంధ్యక్షరం= సంధ్యక్షర మనబడును ఏ ఓ ఐ ఔ - ఇవి సంధ్యక్షరములు. వీని ప్రయోజనము సూ 4-48 యందు తెలియనగును. [45]

సూత్రము : అకంఠ్యో భావి ॥

పరిమళ : అకంఠ్యః । భావీ ॥

ఇదియు సంజ్ఞా సూత్రమె । కంఠ్య వర్ణము కంటె భిన్నమగు స్వరములకు "భావి" సంజ్ఞ చెప్పబడెను. అఆ - ఇవి కంఠ్యములు. ఇవి కానివి - అనగ ఇఈ, ఉఊ, ఋౠ, ఏఐ, ఓఔ ఌౡ ఇవి "భావి" సంజ్ఞచే చెప్పబడును. సంజ్ఞా ప్రయోజనము 4-35 సూత్రమున తెలియును. [46]

ఈ విధముగ నింతవరకు స్వరములు (అచ్చులు) గూర్చి చెప్పిరి. ఇకనిపుడు వ్యంజనముల గూర్చి చెప్పుచున్నారు.

సూత్రము : వ్యఞ్జనం కాది ॥

పరిమళ : వ్యఞ్జనమ్ । కాది ॥

వర్ణ సమామ్నాయమందు కకారము మొదలుగనున్న వర్ణములకు "వ్యంజనములు" అని సంజ్ఞ. కాగ స్వరములకంటె భిన్నమగు వర్ణములన్నియు వ్యంజనము లనబడును. సంజ్ఞా ప్రయో జనము 1-59వ సూత్రమున చూడనగును. [47]

సూత్రము : అనన్తరం సంయోగః ॥

పరిమళ : అనన్తరమ్ । సంయోగః ॥

అనన్తరం=అనగ స్వరముతో వ్యవధానములేనట్టి వ్యంజన సముదాయము, సంయోగః=సంయోగ సంజ్ఞయగును. ఉదా : క్ష్,

శ్చ్, మ్న ఇత్యాదులు. సంజ్ఞా ప్రయోజనము సూత్రము 1-101 యందు తెలియనగును. [48]

సూత్రము : స్పర్శేష్వేవ సంఖ్యా ॥

పరిమళ : స్పర్శేషు । ఏవ । సంఖ్యా ॥

ఉత్తరోత్తర సూత్రములందు సంఖ్యా వాచకమును చెప్పినచో అది ఆ వర్గయొక్క అన్నవ సంఖ్యగల స్పర్శ వర్ణమునె చెప్పునని గ్రహించవలెను.

స్పర్శాక్షరములు కకారాదిగ మకారాన్తము వరకు గలవి. ఇవి ఐదేసిచొప్పున ఐదువర్గలు. కాగ

ప్రథమః అనినచో అది ఆ వర్గయొక్క ప్రథమాక్షరమునె చెప్పును. ద్వితీయః అనినచో అది ఆ వర్గ యొక్క ద్వితీయాక్షరము నెచెప్పును. ఇట్లే తృతీయ, చతుర్థ, పంచమ వర్ణములను గ్రహించవలెను. ఈ సూత్ర ప్రయోజనము 4-122, 4-123 సూత్రములలో తెలియును. [49]

సూత్రము : ద్వౌ ద్వౌ ప్రథమౌ జిత్ ॥

పరిమళ : ద్వౌద్వౌ । ప్రథమౌ । జిత్ ॥

ఇది "జిత్" సంజ్ఞావిధాయక సూత్రము. ప్రతి వర్గయందలి మొదటి రెండు వర్ణములకు "జిత్" అని సంజ్ఞ. కాగ కఖ, చఛ, టఠ, తథ, పఫ ఇవి జిత్ సంజ్ఞచే గ్రహింపబడును. సూత్రప్రయోజనము 3-13 వ సూత్రమున చూడనగును. [50]

వర్ణ సమామ్నాయమందలి వ్యంజనములలో నింతవరకు స్పర్శ వర్ణములగురించి చెప్పబడినది ఇకనిపుడు-

సూత్రము : ఊష్మాణశ్చ హవర్జమ్ ॥

పరిమళ : ఊష్మాణః । చ । హావర్జమ్ ॥

ఈ సూత్రముచే ఊష్మలకు గూడజిత్ సఙ్ఞ చెప్పుచున్నారు. కాగ ఊష్మ వర్ణములగు శ, ష స, హ వర్ణములలో హకారము మినహా మిగిలిన శ, ష, స వర్ణములకు కూడ (చ) జిత్ సంజ్ఞ వచ్చును. సూత్ర మందలి "చ" కారము పూర్వ సూత్రము నుండి "జిత్" అను దానిని ఈ సూత్రములోనికి తెచ్చును.

ఈ విధముగ స్పర్శ వర్ణములలో పదివర్ణములు, ఊష్మలందు మూడు వర్ణములు "జిత్" సంజ్ఞచే గ్రహింపబడును. [51]

సూత్రము : ముచ్చ ॥

పరిమళ : ముత్ । చ॥

ఇది "ముత్" సంజ్ఞా విధాయక సూత్రము. పూర్వ సూత్ర మందు చెప్పిన శ, ష, స వర్ణములకు "ముత్" అను సంజ్ఞ కూడ చెప్పబడినది. కాగ ఈ ఊష్మ వర్ణములకు రెండు సంజ్ఞలు జిత్, ముత్, కలవు. సూత్రప్రయోజనము సూ 3-13న చూడనగును. [52]

సూత్రము : ధి శేషః ॥

పరిమళ : ధి ॥ శేషః ॥

ఇది "ధి" సంజ్ఞా విధాయక సూత్రము. శేషించిన వర్ణములు "ధి" సంజ్ఞకములు. ఇంతకు పూర్వము వ్యంజనములలోని కొన్ని వర్ణములకు వేర్వేరు సంజ్ఞలు చెప్పబడినవి. అట్లు సంజ్ఞలు విధించగ మిగిలిన వర్ణములు - అనగ వర్గలలో తృతీయ, చతుర్థ పంచమ వర్ణములు (15) అంతస్థలు య, ర, ల, వ (4), ఊష్మలలో "హ"

కారము (1) – మొత్తం ఈ ఇరువది వర్ణములకు "ధి" యని సంజ్ఞ. సంజ్ఞా ప్రయోజనము 4-37 వ సూత్రమున గలదు. [53]

సూత్రము : ద్వితీయ చతుర్థః సోష్మాణః ॥

పరిమళ : ద్వితీయ చతుర్థాః । సోష్మాణః ॥

స్పర్శల యొక్క పంచవర్గలలోని ద్వితీయ చతుర్థ వర్ణములు సోష్మములు ఖ, ఛ, ఠ, థ, ఫ, ఘ, ఝ, ఢ, ధ, భ ఈ పదింటికి సోష్మ సంజ్ఞ చెప్పబడెను. నిజమునకిది సంజ్ఞకాదు. ఆయా వర్ణముల స్వభావమును చెప్పటయె. ఊష్మయనగ వాయువు. వానితో కూడియున్నవి ఊష్మ సంజ్ఞక వర్ణములు. సోష్మకములు. వీనికె మహాప్రాణులని వ్యవహారము.

[...... । యద్వా నైవ సంజ్ఞా । కిన్తర్హి । వర్ణ స్వరూప మనేన సూత్రేణ కథ్యతే । ఊష్మా వాయుః । ఊష్మణా సహ వర్తన్త ఇతి సోష్మాణః, ఇతి ఉవటః ॥ [54]

సూత్రము : అమాత్ర స్వరో హ్రస్వః ॥

పరిమళ : అమాత్రస్వరః । హ్రస్వః ॥

"అ" కారమునుచ్చరించుటకు పట్టెడి ఏకమాత్రోచ్చారణ కాలమును కలిగిన స్వరములు హ్రస్వములనబడును. ఇది హ్రస్వ సంజ్ఞా విధాయక సూత్రము. సంజ్ఞా ప్రయోజనము సూ 4-150లో చూడనగును. [55]

సూత్రము : మాత్రా చ॥

పరిమళ : మాత్రా । చ ॥

"అ" వర్ణము పల్కుటకు పట్టుకాలమును "మాత్ర" అని అందుర. కాగ ఏకమాత్రోచ్చారణా కాలికమగు వర్ణము హ్రస్వము. [56]

సూత్రము : ద్విస్తావాన్ దీర్ఘః ॥

పరిమళ : ద్విః । తావాన్ । దీర్ఘః ॥

ఉచ్చారణయందు ద్విమాత్రా కాలికమగు స్వర వర్ణమునకు "దీర్ఘ" సంజ్ఞ చెప్పఁబడినది. [57]

[హ్రస్వాత్ ద్విగుణోచ్చారణకాల స్వరః దీర్ఘ సంజ్ఞః స్యాత్-ఉవట వ్యాఖ్య]

సూత్రము : ప్లుతస్త్రిః ॥

పరిమళ : ప్లుతః । త్రిః ॥

త్రిమాత్రా కాలికోచ్చారణము కల్గిన స్వరమునకు ప్లుతమని సంజ్ఞ. ఇది ప్లుత సంజ్ఞా విధాయక సూత్రము. [58]

సూత్రము : వ్యఞ్జనమర్ధమాత్రా ॥

పరిమళ : వ్యఞ్జనమ్ అర్థమాత్రా ॥

వ్యంజనము అర్థమాత్రా కాలికము. అనగ వ్యంజనోచ్చారణకు అర్థమాత్రా కాలము పట్టును. [59]

సూత్రము : తదర్ధమణు ॥

పరిమళ : తదర్థమ్ । అణు ॥

అర్థమాత్రా కాలములో సగము (అర్థ) ను "అణు" వందురు. అణు వనగ మాత్రాకాలమున నాల్గవ భాగము. సంజ్ఞా ప్రయోజనము సూ 4-149లో చూడనగును. [60]

సూత్రము : పరమాణ్వర్ధాణు మాత్రా ॥

పరిమళ : పరమ ణు । అర్థాణుమాత్రా॥

అణుమాత్రా కాలములో సగము, అనగ మాత్రా కాలములో ఎనిమిదవ భాగము (1/8), పరమాణు వనబడును. [61]

సూత్రము : స్థానే ॥

పరిమళ : "స్థానే" – "తత్ స్థానమందు"–ఇది అధికార వచనము. వర్ణమున కధికరణము స్థాన శబ్దముచే చెప్పబడును. ఇటుపై చెప్ప బోవు సూత్రములలోనికి "స్థానే" అనునది అనువర్తించును.
[అధికరణం వర్ణానాం స్థాన శబ్దేనోచ్యతే। యది తమను క్రమిష్యామః స్థానే ఇత్యేవం తదోధితవ్యమ్ ॥ – ఇతి ఉవట వ్యాఖ్యా] [62]

సూత్రము : హ్రస్వగ్రహణే దీర్ఘప్లుతౌ ప్రతీయాత్ ॥
పరిమళ : హ్రస్వగ్రహణే । దీర్ఘ పుతౌ । ప్రతీయాత్ ॥

ఇది పరిభాషా సూత్రము. ఈ శాస్త్రమందు హ్రస్వమును చెప్పినపుడు, అచట కేవలము హ్రస్వము నేకాక, దాని యొక్క దీర్ఘ ప్లుతములను కూడ గ్రహించవలెనని సూత్ర భావము.
[65, 66, 67 ఇత్యాది సూత్ర వ్యాఖ్యానములో ప్రస్తుత సూత్రము స్పష్టము కాగలదు] [63]

సూత్రము : ప్రథమ గ్రహణే వర్గమ్ ॥
పరిమళ : ప్రథమ గ్రహణే । వర్గమ్ ॥

సూత్రములలో వర్గలయొక్క ప్రథమాక్షరమును చెప్పినచో దానిచే ఆ వర్గనంతను గ్రహించవలెను. క అనగ క వర్గ అని భావము. ఇట్లే చ, ట, త, ప అనునవి ఆయా వర్గలకు సంకేతములు. [64]

సూత్రము : ఋ క్ క జిహ్వామూలే ॥
పరిమళ : ఋ, క, క, । జిహ్వామూలే ॥

ఋ అను హ్రస్వముచే దీర్ఘ ప్లుతములను కూడ గ్రహించవలెను. క - ఇది జిహ్వామూలీయము. క - ఇది క వర్గకు సంకేతము. కాగ ఋ, ౠ, ౠ౩ (ఋ కారము) క జిహ్వామూలీయము, క వర్గ (క ఖ గ ఘ ఙ) ఇవి అన్నియు జిహ్వామూలము నందు ఉత్పన్నమగుచున్నవి. అనగ ఈ వర్ణములకు జిహ్వామూలము స్థానము. [65]

సూత్రము : ఇచశేయా స్తాలౌ ॥

పరిమళ : ఇ, చ, శ్, ఏయాః । తాలౌ ॥

ఇకారము (ఇ,ఈ,ఈ౩, చ వర్గ (చ ఛ జ ఝ ఞ), శకారము, ఏకారము, యకారము - ఇవి యన్నియు తాలు స్థానీయములు ఇ ఈ ఈ౩ , చవర్గ, శకార, ఏకార, యకారములకు తాలువు స్థానము. [66]

సూత్రము : షటౌ మూర్ధని ॥

పరిమళ : షట్ మూర్ధని ॥

ష, ట వర్గా క్షరములు మూర్ధ్ని యందుత్పన్నమగును. అనగ ష, ట ఠ డ ఢ ణ వీనికి మూర్ధ స్థానము. [67]

సూత్రము : రో దన్తమూలే ॥

పరిమళ : రః । దన్తమూలే ॥ రేఫ దన్తమూలమునందు ఉత్పన్నమగును. రేఫకు దన్తమూలము స్థానము. [68]

సూత్రము : ఌ లసితా దన్తే ॥

పరిమళ : ఌ లసితాః । దన్తే ॥

ఌకారము (ఌ ౡ ౡ౩) లకారము, సి (సకారము) తవర్గ- వీనికి దన్తములు స్థానము. ఇచట సకార నిర్దేశమును "ఇ" అను స్వరముతో చేసెను. ఇందుకు "స్వరైరపి"-అను సూత్రము (40) ప్రమాణము. [69]

సూత్రము : ఉ వో ప్వౌ ఓష్ఠే ॥

ఉ + వ్, ఓ, ప, ప - ఇవి ఓష్ఠమందు త్పన్నమగును. ఉ = ఉ, ఊ, ఊ౩, వకారము, ఓకారము ప (ఉపధ్మానీయము), ప (ప ఫ బ భ మ - ప వర్గాక్షరములు) వీనియన్నిటికి ఓష్ఠము స్థానము. [70]

సూత్రము : అ హ విసర్జనీయాః కంఠే ॥

పరిమళ : అ హ విసర్జనీయాః । కంఠే ॥

అ (అ ఆ ఆ౩) హకారము, విసర్గ వీనికి కంఠము స్థానము. [71]

ఈ విధముగ నింతవరకు స్వర, వ్యంజనముల యొక్క ఉత్పత్తి స్థానములు (అధికరణములు) చెప్పబడినవి. ఇకనిపుడు వాని కరణ ప్రయత్నములు చెప్పబడును. ముందుగ వర్ణ సావర్ణ్యము వివరించి, తరువాత కరణాదికములు చెప్పచున్నారు.

సూత్రము : సవర్ణవచ్చ ॥

పరిమళ : సవర్ణవత్ । చ ॥

ఈ సూత్రముచే హ్రస్వ, దీర్ఘ, ప్లుతములకు సావర్ణ్యము విధించుచున్నారు.

హ్రస్వ దీర్ఘ ప్లుతములగు అకారమునకు కంఠము స్థానము. అట్లే వీనికి జిహ్వామధ్యము కరణమని చెప్పచున్నారు. (సూ 84). ఇక ప్రయత్నమన్నచో హ్రస్వమునకు (అ) సంవృతము ప్రయత్నము. దీర్ఘ ప్లుతములకు (ఆ, ఆ౩) వివృతము ప్రయత్నము. కనుక వీనికి స్థాన కరణములు సమానమైనను, ప్రయత్న భేదముండుటచే సావర్ణ్యము సిద్ధించుటలేదు. (చూడుము సూత్రము 1-43). కనుక

వానికి ఈ సూత్రముచే ప్రత్యేకముగ సావర్ణ్యము విధించుచున్నారు. కనుక సవర్ణ దీర్ఘాది కార్యములు వీనినడుమ జరుగునవి భావము.

[43-వ సూత్రమున చెప్పిన ఆస్యప్రయత్నము స్వరూపమెట్టిది-? సంవృత, వివృత, అస్పృష్ట, ఈషత్ స్పృష్ట, అర్థస్పృష్ట, స్పృష్టమని ప్రయత్న షడ్విధములు. అందు సంవృతాస్య ప్రయత్నముకలది. "అ" (హ్రస్వము). మిగిలిన స్వరము లన్నియు వివృతాస్య ప్రయత్నములు గలవి. అట్లే అస్పృష్ట ప్రయత్నము గలవి స్వరములు స్పర్శలు స్పృష్ట ప్రయత్నము గలవి. ఈషత్ స్పృష్టములు అంతస్థలు; అర్థ స్పృష్టములు ఊష్మలు, అనుస్వార. ఈ విధముగ వర్ణములకు ప్రయత్న భేదమును తెలియవలెను] [72]

సూత్రము : ఐకారౌకారయోః కంఠ్యా పూర్వామాత్రా
తాల్వోష్ఠయోః ఉత్తరా ॥

పరిమళ : ఐకారౌకారయోః । కంఠ్యా । పూర్వామాత్రా ।
తాల్వోష్ఠయోః । ఉత్తరా ॥

ఐకార, ఔకారములు దీర్ఘములు అనగ ద్విమాత్రా కాలిక ములు. కాగ వీని యొక్క ఉచ్చారణయందు మొదటి సగమునకు కంఠము స్థానము. అచట మాత్రా కాలిక ధ్వని పుట్టు చున్నది. ఇక మిగిలిన ధ్వని (ఉత్తరా) ఐకారమునకు తాలువునందును, ఔకార మునకు ఓష్ఠమందును పుట్టుచున్నది. కాగ ఇవి ద్విస్థానీయములు ఐకారమునకు-కంఠ తాలువులు; ఔకారమునకు కంఠ ఓష్ఠములు స్థానములు. ఇది కాత్యాయన సిద్ధాంతము. కాని కొన్ని ఇతర శిక్షా గ్రంథములందు కంఠ స్థానమున అర్థమాత్రా కాలిక ధ్వనియె పుట్టుచున్నది తాలువు, ఓష్ఠములందు మిగిలిన (1[1]) ఒకటిన్నరమాత్రా కాలిక ధ్వని నిష్పన్నమగుచున్నదని చెప్పిరి. "అర్థమాత్రాతు కంఠ్యస్య ఐకారౌకారయోర్భవేత్ ॥ అనియు,

ఇట్లే వేరొకచోట "అర్ధమాత్రాతు కంఠ్యస్య ద్వయోరర్ధ్యర్ధ మాత్రతా" అని చెప్పబడినది" అ+ఏ=ఐ; అ+ఓ=ఔ॥ [73]

సూత్రము : యమానుస్వారనాసిక్యానాం నాసికే ॥

పరిమళ : యమానుస్వార నాసిక్యానామ్ । నాసికే ॥

యమ వర్ణములు, అనుస్వార, నాసిక్యము - వీనికి నాసిక స్థానము. [74]

సూత్రము : ముఖనాసికా కరణోఽను నాసికః ॥

పరిమళ : ముఖనాసికాకరణః । అనునాసికః ॥

అనునాసికకు, ముఖము, నాసికయును స్థానములెయగును. [ముఖ సహిత నాసికయా క్రియత ఉచ్చార్యత ఇతి ముఖ నాసికా కరణః] [75]

ఇక కరణమును వివరింతురు.

సూత్రము : దన్త్య జిహ్వాగ్ర కరణాః ॥

పరిమళ : దన్త్యాః । జిహ్వాగ్రకరణాః ॥

దన్త్య వర్ణములనుచ్చరించుటందు జిహ్వాగ్రి భాగము కరణమగుచున్నది ౡ ఌకారె, ల, స, తవర్గ - ఇవి దన్త్యములు. [76]

సూత్రము : రశ్చ ॥

పరిమళ : రః । చ ॥

రేఫ కూడ జిహ్వాగ్రమునె కరణముగ గల్గినది. రేఫకు కరణము జిహ్వాగ్రము. [77]

సూత్రము : మూర్ధన్యాః ప్రతివేష్ట్యాగ్రమ్ ॥

పరిమళ : మూర్ధన్యాః । ప్రతివేష్ట్య । అగ్రమ్ ॥

మూర్ధన్యాః=మూర్ధను స్థానముగ గల్గిన వర్ణములు షకార, టవ లు, అగ్రిమ్=జిహ్వాగ్రిమును. ప్రతివేష్ట్య=వెనుకకు త్రిప్పి కరణముగ గల్గియున్నవి అనగ వీని ఉచ్చారణకొరకు జిహాగ్రిమును వెనుకకు సుడిగ త్రిప్పి, మూర్ధను స్పృశించవలెను. అట్లు వెనుకకు ప్రతివేష్టితమగు జిహాగ్రిమే షకార, ట వర్గంకు కరణము. [78]

సూత్రము : తాలు స్థానా మధ్యేన ॥
పరిమళ : తాలు స్థానాః । మధ్యేన ॥

తాలుస్థానీయములు (ఇ, శ, య, ఏ, చవర్గా క్షరములు) జిహ్వామధ్యముతో తాలువును స్పృశించగ ఉత్పన్న మగుచున్నవి. కనుక వీనికి జిహ్వామధ్యము కరణము.

సూత్రము : సమాన స్థానకరణా నాసిక్యోష్ఠ్యాః ॥
పరిమళ : సమాన స్థానకరణాః । నాసిక్య ఓష్ఠ్యాః ॥

"హుం" ఇది నాసిక్యము. ఇక ఉ, వ, ఓ, ప వర్గాక్షరములు, ఉపధ్మానీయము-ఇవి అన్నియు ఓష్ఠ్యములు. (సూ 1-70). కాగ వీని అన్నింటికి స్థాన కరణములు సమానమె. అనగ ఓష్ఠములు. అయితే పెదిమలు రెండుగద. అందు కదులు చుండెడి క్రింది పెదవి కరణము. స్థిరముగ నుండి పై పెదవి స్థానము.

[ముఖగోళమందు కదిలెడి అవయవభాగమును కరణముగను. స్థిరముగ నుండు భాగమును స్థానముగ చెప్పుదురు.] [80]

సూత్రము : వో దన్తాగ్రైః ॥
పరిమళ : వః । దన్తాగ్రైః ॥

పూర్వ సూత్రమునందు ఓష్ఠవర్ణములకు కరణము చెప్పబడినది. వకారము ఓష్ఠ్యమైనను దానికి కరణము క్రింది పెదవికాదు. కనుక దాని యొక్క కరణమును ప్రత్యేక సూత్రముచె చెప్పు

చున్నారు. వః=వకారము, దన్తాగ్రైః=దన్తాగ్రములచే ఉచ్చరింపబడును. అనగ వకారమునకు దన్తాగ్రములు కరణము. [81]

సూత్రము : నాసికామూలేన యమాః ॥

పరిమళ : నాసికా మూలేన । యమాః ॥

యమ సంజ్ఞక వర్ణములు నాలుగు. అవి నాసికామూలము చే ఉచ్చరింపబడును. కనుక నాసికామూలము వానికి కరణము. [82]

సూత్రము : జిహ్వామూలీయానుస్వారా హనుమూలేన ॥

పరిమళ : జిహ్వామూలీయానుస్వారాః । హనుమూలేన ॥

జిహ్వామూలీయము (క) అనుస్వార – వీంకి హనుమూలము కరణము. [83]

సూత్రము : కంఠ్యా మధ్యేన ॥

పరిమళ : కంఠ్యాః । మధ్యేన ॥

కంఠ్యములు – అనగ అకార, హకార, విసర్జనీయములు. (సూ 1-71). వీనికి హనుమధ్యము కరణము [84]

ఇంతవరకు వర్ణముల యొక్క స్థానకరణములు వివరముగ చెప్పబడెను. ప్రయత్నముల గురించి శిక్షా గ్రంథమునుండి తెలుసుకొనవలెనని భాష్యకారులు. (ప్రయత్నముల కొరకు 1-72 సూత్ర వివరణము చూడుడు).

ఇకనిపుడు పదాన్తమున ఉండెడి వర్ణములు, ఉండని వర్ణములను చెప్పెదరు. ఇట్టి జ్ఞానమున్నచో పద క్రమపాఠములందు పదాన్తమున దుష్టవర్ణోచ్చారణయున్నచో, దానిని సరిదిద్దుకొందురు.

సూత్రము : ప్రథమోత్తమాః పదాన్తీయాః అఞ్చౌ ॥

పరిమళ : చ్ చ+ఞ్ చ=ఞ్చౌ న ఞ్చౌ=అఞ్చౌ

న చ్ ఞా = అచ్ ఞా ॥ చకార, ఞకార భిన్నములగు, ప్రథమోత్తమాః = వర్గ యొక్క ప్రథమ, పంచమాక్షరములు పదాన్తీయాః=పదాన్తమున ఉండును. "క, ట, త, ప" ఇవియును ఙ, ణ, న, మ ఇవియును పదాన్తమున నుండు వర్ణములు పదాన్తమందు ణకారము రావణ : మొదలగు కొద్ది స్థలములందే కలదు. [85]

సూత్రము : విసర్జనీయః ॥

పరిమళ : విసర్గ పదాన్తమందుండు వర్ణము. [86]

సూత్రము : స్వరాశ్చ ఌకార వర్జమ్ ॥

పరిమళ : స్వరాః । చ । ఌకార వర్జమ్ ॥

అచ్చులలో ఌకారము మినహా మిగిలిన స్వరములు పదాన్త వర్ణములుగ నుండును. [87]

సూత్రము : ఋకారర్కారావవగ్రహే ॥

పరిమళ : ఋకారర్కారౌ । అవగ్రహే ॥

ఋకార, ఋకారములు సమాసమున పూర్వపదాన్త వర్ణములుగ నుండును. సమాసమున పూర్వపదమునకు "అవగ్రహ" అని పేరు.

అయితే సూత్రము 1-85 చేత ఋకారమునకు, సూత్రం 1-87 చేత ఋకారమునకు పదాన్త వర్ణత్వము సిద్ధించుచుండగ, ఈ సూత్రము ఆపదాన్తత్వము ఈ వర్ణములకు అవగ్రహయందే అని నియమనము చేయుచున్నది. [88]

ఇక్కడితో పదాన్త వర్ణత్వ వివరణము ముగిసినది.

సూత్రము : అనునాసికాశ్చోత్తమాః ॥
పరిమళ : అనునాసికాః । చ । ఉత్తమాః ॥

ఉత్తమాః = వర్గపంచమాక్షరములు, అనునాసికాః చ = అనునాసికను కూడ స్థానముగ కల్గియుండును.

కాంగ ఇవి ఇయా వర్గ వర్ణ స్థానమును, అనునాసికను కూడ స్థానముగ కల్గియుండును. [89]

సూత్రము : స్పర్శాన్తస్య స్థానకరణ విమోక్షః ॥
పరిమళ : స్పర్శాన్తస్య । స్థానకరణ విమోక్షః ॥

స్పర్శాన్తస్య=స్పర్శవర్ణము అంతమందు గల పదమునకు స్థానకరణ విమోక్షః (కర్తవ్యః)=స్థానకరణ విమోచనము చేయవలెను. స్థానకరణ విమోక్షమనగ పదోచ్చారణమున అట్టి పదము ప్రక్క పదముతో కలుపకుండ వదలి, ప్రక్క పదము నుచ్చరించుటకు వేరొక ప్రయత్నము చేయవలెనని భావము.

[స్థానకరణ విమోక్షః కర్తవ్యః । అన్యేన ప్రయత్నేన అన్యత్పద మారబ్ధవ్యమ్ । అన్యథా పదాదేర్ద్విత్వం భవతి ॥ ఇతి ఉవట వ్యాఖ్యా] తత్ నః=తన్నః ఇత్యాది. [90]

స్థానకరణ విమోక్షః అనునది ఒక సాంకేతికపదము. దీని భావము ప్రక్క పదముతో పూర్వపదమును కలుపరాదు. సంధి కార్యములు చేయరాదని అభిప్రాయము.

సూత్రము : అవసానే చ ॥
పరిమళ : అవసానే । చ ॥

అర్ధర్చాది సమాప్తియందు, పదాన్తమున స్పర్శ వర్ణములున్నను, వానికి స్థానకరణ విమోచనము చేయవలెను. [91]

సూత్రము : ప్రగృహ్యమ్ ॥

పరిమళ : ప్రగృహ్యమ్ ॥

'ప్రగృహ్యమ్' అను ఈ సూత్రము అధికార సూత్రము. ఈ క్రింది చెప్పబోవు సూత్రములలోనికి "ప్రగృహ్యం" అనునది అనువృత్తి వచ్చును. "ప్రగృహ్యం" అని సంజ్ఞ. ఈ సంజ్ఞ కల్గిన వర్ణమునకు ప్రక్కనుండు (పదముతో) వర్ణముతో సంధి కార్యములు జరుగవు. [92]

సూత్రము : ఏకారేకారోకారా ద్వివచనాన్తాః ॥

పరిమళ : ఏకార-ఇకార-ఉకారాః । ద్వివచనాన్తాః ॥

పదముయొక్క ద్వివచన రూపాన్తమందుండు ఇకార, ఉకార, ఏకారములు ప్రగృహ్యములు. వీనికి ప్రక్కనుండు స్వరముతో సంధి జరుగదు. [93]

సూత్రము : ఓకారశ్చ పదాన్తేఽనవగ్రహః ॥

పరిమళ : ఓకారః । చ । పదాన్తే । అనవగ్రహః ॥

అనవగ్రహః=అవగ్రహ కానట్టి,పదాన్తే= పదాన్తమందున్న ఓకారః చ=ఓకారము కూడ ప్రగృహ్య సంజ్ఞ పొందును. ఉదాహరణ : అధ్వర్యో అద్రిభిః (సం॥20/31) చిత్రభానో ఇతి [94]

సూత్రము : ఉకారోఽపృక్తః ॥

పరిమళ : ఉకారః । అపృక్తః ॥

పదత్వము నొందిన శుద్ధ ఉకారము కూడ ప్రగృహ్యమగును. అపృక్తమనగ ఏకాక్షరపదము. ఆ పదము 'ఉ' ఐనచో దానికి ఈ సంజ్ఞవచ్చును. నవా ఉ ఏతత్ (సం॥ 23/16) [95]

సూత్రము : చమూ అస్మే త్వే ॥

పరిమళ : చమూ అస్మే త్వే ॥

చమూ, అస్మే, త్వే ఈ పదాన్తమందలి ఊకార, ఏకారములు ప్రగృహ్యాములు.

చమూ, అస్మే, త్వే-ఈ పదములు ద్వివచనాంతములు కావు. కనుక వీనికి సూ 1-93 చే ప్రగృహ్యా సంజ్ఞ సిద్ధించదు. కనుకనె వాని కొరకు ప్రత్యేక సూత్రమును చెప్పిరి. [96]

సూత్రము : మే ఉదాత్తమ్ ॥

పరిమళ : మే । ఉదాత్తమ్ ॥

ఉదాత్తమైనచో "మే" లోని ఏకారము కూడ ప్రగృహ్యా సంజ్ఞను పొందును. "మే" అనునది పదమై యుండవలెను. పదైక దేశముకారాదు. మరియు ఉదాత్త స్వరము గల్గియుండవలెను. ఉదాహరణ : మే రాయో మా వయమ్ (సం॥ 4/22) [97]

సూత్రము : అమీ పదమ్ ॥

పరిమళ : అమీ । పదమ్ ॥

"అమీ" అనునది స్వతంత్ర పదమగుచో, అందలి ఈ కారమునకు ప్రగృహ్యా సంజ్ఞ వచ్చును. పదైక దేశమగుచో అనగ అమీవాంలోని అమీ-దీనికి ప్రగృహ్యా సంజ్ఞ రాదు [98]

సూత్రము : స్వరోఽక్షరమ్ ॥

పరిమళ : స్వరః । అక్షరమ్ ॥

ఈ సూత్రముచే స్వరమునకు అక్షర సంజ్ఞ చెప్పుచున్నారు. ఈ సంజ్ఞా ప్రయోజనము సూ 4/132 నందు గలదు. [99]

సూత్రము : సహాద్యై ర్వ్యంజనైః ॥

పరిమళ : సహ । ఆద్యైః । వ్యంజనైః । [స్వరోఽక్షరమ్]

పూర్వమందున్న వ్యంజనముతో కూడియున్న స్వరము గూడ అక్షర మనబడును. కనుక నె మ, చ, వా ఇత్యాదులన్నియు వ్యంజన స్వరసముదాయములైనను అక్షరమని పిలవబడుచున్నది. కేవల వ్యంజనమునకు ఈ అక్షర సంజ్ఞ లేదు. [100]

సూత్రము : ఉత్తరై శ్చావసితైః

పరిమళ : ఉత్తరైః । చ । అవసితైః ।

పదాన్తమందున్న వ్యంజనముతో సహా పూర్వమందున్న స్వరమునకు అక్షర సంజ్ఞ వచ్చును. కాగ ఈ అచ్చునకు పూర్వోత్తరములందు వ్యంజనములుండును. అట్టి మొత్తము సముదాయమును అక్షరమందురు. ఉదా : రామాన్‌లోని "మాన్" అంతెయు ఒకే అక్షరము. అట్లే "వాక్" ఒకే అక్షరము. అట్లే ప్రాక్. పకార రేఫ కకార సహిత ఆకారమునకు అక్షర సంజ్ఞ వచ్చును. [101]

సవ్యంజనః సానుస్వారః శుద్ధో వాపి స్వరోఽక్షరమ్–అని ఋక్ప్రాతిశాఖ్య (ఋ. ప్రా. 18-32).

ఇంతటితో అక్షర సంజ్ఞా విధానము ముగిసినది. ఇక వ్యంజనములకు అంగత్వ నిరూపణము చెప్పుచున్నారు. ఇకనిపుడు స్వరాంగత్వమును చెప్పుచున్నారు.

సూత్రము : సంయోగాదిః పూర్వస్య ॥

పరిమళ : సంయోగాదిః । పూర్వస్య ।

సాధారణముగ వ్యంజనము, తర్వాతనున్న స్వరమునకు అంగమగును. కాని సంయోగాక్షరమందు (సంయుక్తాక్షరము) పూర్వమందు ఉన్న వ్యంజనము దాని కంటె పూర్వమందున్న స్వరము (అచ్చు)నకు అంగమగును. ఉదాహరణ : అశ్వః । ఇక్కడ శకారవకార- అకారములు కలసియున్నవి. వీనిలో ఆది యందున్న శకారము తత్పూర్వమందున్న అకారమునకు అంగమగును. ఇట్లే హావ్యమ్ అనుపదమున రెండువకారములు, యకారము అకారము కలసి "వ్వ్య" అని సంయుక్తాక్షరమైనది. ఇందులో ముందున్న వకారము తత్పూర్వమందున్న హకారముతో కూడియున్న అకారమునకు అంగమగును. [102]

సూత్రము : యమశ్చ ।

పరిమళ : యమః । చ॥

యమ సంజ్ఞకవర్ణములు కూడ తత్పూర్వమందున్న స్వరము యొక్క అంగములగును. [103]

రుక్క్మమ్ । యజ్ఞమ్ ॥

సూత్రము : క్రమజం చ॥

పరిమళ · క్రమజమ్ । చ॥

క్రమమనగ ద్విత్వము. అట్లు ద్విత్వముచేయుటచే అధికముగవచ్చు వ్యంజనము క్రమజము. అది సహజమగు వ్యంజనమునకు పూర్వమందుండును. అది తత్పూర్వమందున్న స్వరమునకు అంగమగును. ఉదాహరణ : వర్ష్యాయ – ఈ పదములో "రేఫ" పూర్వ స్వరాంగమగును. షకారయకారము ఉత్తర స్వరాంగములగును. ఇపుడు షకారమునకు ద్విరుక్తి రాగ, (సూ 4–102) వర్ష్ష్యాయ- అని అగును. ఇందులో మొదటి షకారమునకు పూర్వ స్వరాంగ

త్వము సూ 102 చే సిద్ధించుటలేదు. (ఇది సంయోగాది కాదు). కనుక ద్విత్వము చేయుటచే అధికముగ వచ్చిన వ్యంజనము తత్పూర్వ స్వరాంగమగునని ఈ సూత్రముచే చెప్పబడెను. [104]

సూత్రము : తస్మాచ్చోత్తరం స్పర్శే ॥
పరిమళ : తస్మాత్ । చ । ఉత్తరమ్ । స్పర్శే ॥

తస్మాత్ = క్రమజము కంటె, ఉత్తరం – తర్వాతనున్న వ్యంజనము కంటె, స్పర్శే = స్పర్శవర్ణము పరముగనున్నచో, ఆ సహజ వ్యంజనము క్రమజముతో కూడి పూర్వ స్వరాంగమగును.

క్రమజము కంటె తర్వాతనున్న సహజ వ్యంజనముకు స్పర్శ వర్ణము పరముగనున్నచో, ఆ క్రమజ, సహజ వ్యంజనములు రెండును పూర్వ స్వరాంగములెయగును. అశ్నోతి ఇచట 'శ' కు ద్విత్వము చేయగ "అశ్శ్నోతి" అగును. ఇపుడు రెండవ శకారము కంటె స్పర్శ (నకారము) వర్ణము పరముగ నున్నది కనుక, ఆ రెండు శకారములు కూడ పూర్వ స్వరాంగములే యగును. [105]

సూత్రము : అవసితం చ ॥
పరిమళ : అవసితమ్ । చ ॥

అవసితమనగ అవసానమందున్న వర్ణము. పదావసానమందున్న వ్యంజనము తత్పూర్వమందుండు స్వరమునకే అంగమగును. [106]

ఇంతటితో వ్యంజనమునకు స్వరాంగత్వమును చెప్పుటయినది. అయితే ఇట్టి అంగ నిర్ణయ ప్రయోజనమును గూర్చి ఈ క్రింది సూత్రములో చెప్పుచున్నారు.

సూత్రము : వ్యంజనం స్వరేణ సస్వరమ్ ॥
పరిమళ : వ్యంజనమ్ । స్వరేణ । సస్వరమ్ ॥

పదమందు ఏ వ్యంజనము ఏ అచ్చు (స్వరము) నకు అంగమగునో, ఆ వ్యంజనము ఆ అచ్చుయొక్క ఉదాత్తాది స్వరమును కూడి యుండును. ఈ సందర్భంలో -

"స్వరశ్ఉచ్చైః స్వరో నీచః స్వరః స్వరిత ఏవ చ ।
స్వరప్రధానం త్రై స్వర్యం, వ్యంజనం తేన సస్వరమ్ ॥ అను శిక్షా వచనము ప్రమాణము. [107]

అథ శిక్షా విహితాః (1-29) అను సూత్రముతో ప్రారంభించి ఉరఃకంఠ భ్రూమధ్యాని (1-30) ప్రాతస్సవన, మాధ్యందిన సవన, తృతీయ సవనములందు యథా క్రమముగ స్థాన నిర్ణయము చెప్పిరి. అట్టి ఒక్కొక్క స్థానమందు వర్ణోచ్చారణ చేయుచుండగ దేహమందు ఆయామ మార్దవ అభిఘాతములనెడి వికారములు శరీరమున కల్గునని చెప్పబడెను. (సూ 1-31). ఇపుడు ఆయా వికారములు కలుగునపుడు పుట్టు ఉదాత్తాది స్వరముల గూర్చి చెప్పుచున్నారు.

సూత్రము : ఉచ్చైరుదాత్తః ॥

పరిమళ : ఉచ్చైః । ఉదాత్తః ॥

ఉచ్చైః = ఆయామముచే - అనగ దేహమందలి గాత్రావయవములకూర్ధ్వగతి కల్గుచుండగ, ఏ స్వరము వినిపించునో అది ఉదాత్తః = ఉదాత్తస్వరము. అనగ ఆ స్వరమునకు ఉదాత్తమని సంజ్ఞ. [108]

సూత్రము : నీచైరనుదాత్తః

పరిమళ : నీచైః । అనుదాత్తః ॥

నీచైః = మార్దవముచే-అనగ అధోగమనము గల్గిన గాత్రావయవములగుండ - ఎట్టి స్వరము వచ్చునో దానికి "అనుదాత్తము" అని సంజ్ఞ. అనుదాత్త స్వరము చెప్పునపుడు కంఠమందలి నరములు బిగువు సడలి వాని యథాస్థితికి వచ్చుచుండును. అట్టి స్వరతంతువుల నుండి వెలువడు స్వరము అనుదాత్త మనబడును. [109]

సూత్రము : ఉభయవాన్ స్వరితః ॥

పరిమళ : ఉభయవాన్ । స్వరితః ॥

ఉభయవాన్ = ఉదాత్తానుదాత్తముల రెండింటిని గల్గి యున్న స్వరమునకు, స్వరితః = స్వరితమని సంజ్ఞ. పాణిని "సమాహారః స్వరితః" అనిచెప్పెను. [110]

ఇకనిపుడు స్వరితమందలి భేదములను చెప్పెదరు.

సూత్రము : ఏకపదే నీచపూర్వః సయవో జాత్యః ॥

పరిమళ : ఏకపదే । నీచపూర్వః । సయవః । జాత్యః ॥

ఒకే పదమందు, అనుదాత్తమును పూర్వమందుగల్గి, యకారముతోగాని, వకారముతోగాని కూడియున్న స్వరిత స్వరమునకు జాత్యస్వరిత స్వరమనిపేరు. సూత్రమందలి "నీచపూర్వః" అను విశేషణముచే, స్వరితమునకు పూర్వమునందున్న స్వరము అనుదాత్తమైననే, ఈ స్వరితమునకు జాత్యి సంజ్ఞ వచ్చును. మరియు ఈ స్వరితము "య," వ - లలో దేనితో నైనకూడి యుండవలెను.

పదాదియందున్న యకారము, లేదా, వకారముతో కూడి యున్న స్వరితము కూడా జాత్యస్వరితమె యగును. ఆ పదమందు అంతకంటె పూర్వమున వేరొకస్వరము ఉండుఅవకాశము లేదుకద.

ఈ సూత్రము జాత్యస్వరిత సంజ్ఞా సూత్రము.

[111]

సూత్రము : ఉదాత్తాదయః పరే సప్త ॥

పరిమళ : ఉదాత్తాదయః । పరే । సప్త ॥

పరే = మిగిలిన, సప్త = ఏడుస్వరితములు, ఉదాత్తాదయః = ఉదాత్తమును ఆదియందు కల్గినవి.

జాత్య స్వరితము కంటె భిన్నమగు సప్త స్వరితములకు – "అభినిహిత, క్షైప్ర, ప్రశ్లిష్ట, తైరోవ్యంజన, తైరో విరామ, పాద వృత్త, తాథాభావ్య" మను ఈ ఏడింటికి – పూర్వ మందు ఉదాత్త స్వరము ఉండును. అనగ ఉదాత్త స్వరమును గల్గిన వర్ణము పూర్వమందుండును. [112]

సూత్రము : త్రయో నీచస్వరపరాః ॥

పరిమళ : త్రయః । నీచస్వర పరాః ॥

అభినిహిత, క్షైప్ర, ప్రశ్లిష్టమును ఈ మూడు స్వరితములకు పరమందు అనుదాత్తముండును. [113]

సూత్రము : ఏదో ద్భ్యామకారో లుగభినిహితః ॥

పరిమళ : ఏదోద్భ్యామ్ । అకారః । లుక్ । అభినిహితః ॥

ఉదాత్తమగు ఏకారము, లేక, ఓ కారము కంటె పరమం దుండు అనుదాత్తమగు అకారము లోపించగ ఏర్పడు స్వరితమును అభినిహిత స్వరిత స్వరమందురు. ఉదాత్తములగు ఏకార, ఓకార ములు సంహితములో స్వరితముగ మారును.

తే అవన్తు = తేఽవన్తు ॥ వేదో అసి – వేదోఽసి ॥ [114]

సూత్రము : యువర్ణౌ యవౌ క్షైప్రః ॥

పరిమళ : యువర్ణౌ । యవౌ । క్షైప్రః ॥

పూర్వపదాన్తమందు ఉదాత్తమగు ఇకారము (ఇ ఈ) గాని, ఉకారము (ఉ, ఊ) గాని యుండి, ఉత్తరపదాది యందు అను దాత్త మగు స్వరమున్నచో, సంహితయందు సంధి కార్యములు జరిగి ఆ

ఇకార, ఉకారములు క్రమముగ యకార వకారములుగ మారి నపుడు, పూర్వపరమందున్న ఉదాత్త స్వరస్థానమున స్వరిత స్వరము ఏకాదేశముగ వచ్చును. అట్టి స్వరితమును క్షైప్ర స్వరితమందురు.

ఉదాహరణ :

త్రి అమ్బకం → త్ర్యమ్బకం ॥ (వా 3/60) వాజీ అర్వాన్ → వాజ్యర్వాన్ ॥

(వా 11/44) ॥ ను ఇన్ద్ర → యోజా న్విన్ద్ర (వా 3/51), దుర్ అన్నః → ద్రున్నః సర్ప (వా 11/70) ॥ [115]

సూత్రము : ఇవర్ణ ఉభయతో హ్రస్వః ప్రశ్లిష్టః ॥

పరిమళ : ఇవర్ణః । ఉభయతః । హ్రస్వః । ప్రశ్లిష్టః ॥

ఉదాత్తానుదాత్తములగు హ్రస్వ ఇకారముల కలయికచే ఏర్పడు దీర్ఘ ఈ కారము స్వరిత స్వరము నొందును. అట్టి స్వరితమును ప్రశ్లిష్ట స్వరితమందురు.

అభి ఇన్ధతాం → అభీన్ధతామ్. (వా 11/61) [116]

సూత్రము : స్వరో వ్యంజనయుత స్తైరోవ్యంజనః ।

పరిమళ : స్వరః । వ్యంజనయుతః ॥ తైరోవ్యంజనః ॥

పదమునందు ఉదాత్తమును పూర్వమందుకలిగి, వ్యంజనయుత మగు స్వరితమును "తైరోవ్యంజన" మందురు.

ఇడే; రన్తే [117]

సూత్రము : ఉదవగ్రహ స్తైరో విరామః ॥

పరిమళ : ఉదవగ్రహః । తైరో విరామః ॥

సావగ్రహమగు పదమందు, పూర్వపదాన్తమున ఉదాత్తముండి, దానికంటె పరముగ స్వరితమున్నచో, ఆ స్వరితమును తైరో విరామ స్వరితమందురు.

గో - పతే ॥ (వా 1/1) [118]

సూత్రము : వివృత్తి లక్షణః పాదవృత్తః ॥

పరిమళ : వివృత్తి లక్షణః । పాదవృత్తః ॥

వివృత్తి యనగ రెండు పదములు సంధికార్యము పొందకుండ వ్యస్తముగ నుండుట అట్టి స్థితిలో పూర్వపదాన్తమందు ఉదాత్తము, ఉత్తర పదాదియందు స్వరితమున్నచో, అట్టిస్వరితమును "పాదవృత్త" స్వరితమందురు. కా ఈమరే (వా 23/55) ॥ [119]

సూత్రము : ఉదాద్యన్తో న్యవగ్రహస్తాథాభావ్యః ॥

పరిమళ : ఉదాద్యన్తః । ని - అవగ్రహః । తాథాభావ్యః ॥

సావగ్రహ పదమున పూర్వపదాన్తమున క్రమముగ ఉదాత్తానుదాత్తములుండవలెను. ఉత్తరపదాదియందు ఉదాత్తముండవలెను. అపుడు మధ్యనుండు అనుదాత్తము స్వరితముగ మారగ దానిని "తాథాభావ్య" స్వరిత మందురు.

తనూనప్త్రే ఇతి తనూ-నప్త్రే ॥ (వా 5/5).

[నిజమునకు మాధ్యందిన శాఖయందు తాథాభావ్యస్వరితము లేదు. ఇచట కంపము చెప్పబడినది. కనుక నే

అవగ్రిహోయదా నీచ ఉచ్చయోర్మధ్యతః క్వచిత్ ।
తాథాభావ్యోభవేత్కంపః తనూనప్త్రే నిదర్శనమ్ ॥
ఇతి వర్ణరత్నప్రదీప కాశికా - శిక్షా] [120]

ఇంతవరకు స్వరములలోని భేదములనుచెప్పిరి. ఇక నిపుడు వేదపారాయణందు వివిధస్వరములనెట్లు సూచించవలెనో చెప్పుచున్నారు.

సూత్రము : హస్తేన తే ॥
పరిమళ : హస్తేన । తే ।

అవి హస్తచాలన ద్వార సూచించబడును. అందు ఉదాత్తమును హస్తముయొక్క ఊర్ధ్వగమనము చేతను. అనుదాత్తమును అధోగమనము చేతను చూపవలెను. స్వరిత విషయమున మత భేదములు గలవు. స్వరితమును హస్తముయొక్క తిర్యగ్గమనము ద్వార చూపుదురు. కాని కొందరాచార్యులు - "తర్జనిని స్పృశించుటద్వార ఉదాత్తమును చూపవలెను. అనుదాత్తమును కనిష్ఠికను (చిటికెనవ్రేలు) స్పృశించుట ద్వారను, స్వరితమును అనామికాస్పర్శనము చేతను ప్రచయమును మధ్యమాంగుళీ స్పర్శనముతో చూపవలెను - అనిచెప్పుచున్నారు.

[ఉదాత్తే తర్జని స్పృశ్యాఽనుదాత్తేతు కనిష్ఠికా ।
స్వరితేఽనామికా స్పృశ్యా ప్రచయే మధ్యమా తథా ॥
అని శిక్షా గ్రంథము.] [121]

సూత్రము : చత్వార స్తిర్య క్స్వరితాః ॥
పరిమళ : చత్వారః । తిర్యక్ । స్వరితాః ॥

పూర్వమందు చెప్పిన సప్తస్వరితములలోను జాత్య, అభినిహిత, క్షైప్ర, ప్రశ్లిష్టమను నాలుగు స్వరితములను హస్తతిర్యగ్గమనము ద్వార సూచించవలెను. [122]

సూత్రము : అనుదాత్తం చేత్పూర్వం తిర్యజ్ నిహత్య కాణ్వస్య ॥
పరిమళ : అనుదాత్తమ్ చేత్ । పూర్వమ్ । తిర్యజ్ నిహత్య ।
కాణ్వస్య ॥

కాణ్వాచార్య మతమునకనుసరించి, పూర్వం చెప్పిన జాత్య, అభినిహిత, క్షైప్ర, ప్రశ్లిష్టములకు పూర్వమందు అనుదాత్తమున్న నే, వానిని హస్త తిర్యగ్గమనము ద్వార చూపవలెను । [123]

సూత్రము : ఋజున్నిహత్య ప్రణిహన్యతే ఉదాత్తే ॥
పరిమళ : ఋజుమ్ । నిహత్య । ప్రణిహన్యతే । ఉదాత్తే ।

జాత్య, అభినిహిత, క్షైప్ర, ప్రశ్లిష్ట స్వరములకంటె పరమాగు ఉదాత్త స్వరమున్నచో, చేతిని ప్రారంభమున కొంచము క్రిందకు దింపి తర్వాత పూర్తిగ దింపవలెను.

అనంతభట్టు వ్యాఖ్యననుసరించి, ఇది కాణ్వాచార్య మతమే. ఆపస్తంబీయులు పూర్వము చెప్పిన శ్లోకమందు సూచించినట్లు తర్జన్యాదులచే స్వరమును సూచింతురు. [124]

సూత్రము : తీక్ష్ణోఽభినిహితః పరమ్పరం మృదుస్త్వన్యః ॥
పరిమళ : తీక్ష్ణః । అభినిహితః । పరమ్పరమ్ । మృదుః । తు । అన్యః ।

ఆ స్వరితముల నుచ్చరించుటలో, అభినిహితము తీక్ష్ణముగ (రూక్షము, కఠినము) వినబడుచుండును. మిగిలినవి క్రమక్రమముగ మృదువుగ నుచ్చరింప బడును. అనగ వానినుచ్చరించుటలో మృదుత్వము భాసించును.

స్వరతీక్ష్ణోఽభినిహితః ప్రశ్లిష్టస్తదనన్తరమ్ ।
తతో మృదుతరౌ స్వారౌ జాత్య క్షైప్రావుభౌ స్మృతౌ ।

తతో మృదుతర స్వార స్తైరో వ్యంజన ఉచ్యతే ।
పాదవృత్తో మృదుతమ స్త్వేతత్ స్వారబలాబలమ్ ॥
అనిశిక్షాశాస్త్రము చెప్పుచున్నది. [125]

సూత్రము : తస్యాదిత ఉదాత్తం స్వరార్ధ మాత్రమ్ ॥
పదిమళ : తస్య । ఆదితః । ఉదాత్తమ్ । స్వరార్ధ మాత్రిమ్ ॥

స్వరితమందు మొదటి సగభాగము ఉదాత్తము. ఆ స్వరము అర్ధమాత్రాకాలికము. మరియు స్వరితము ద్విమాత్రాకాలికమైనను, త్రిమాత్రాకాలికమైనను పూర్వమందు అర్ధమాత్రాకాలిక ఉదాత్తమే ఉండును. మిగిలినదంతయు అనుదాత్తమని తెలియవలెను. [126]

సూత్రము : సప్త ॥
పరిమళ : సప్త ॥

సామవేదమునందు సప్తస్వరముల నుపయోగింతురు. షడ్జ, ఋషభ, గాంధార, మధ్యమ, పంచమ, ధైవత, నిషాదములు – అని వాని పేర్లు. యజుర్వేదీయుడగు హోతకు గూడ ఇవి తెలిసియుండవలెను. ఏలయన శతపథబ్రాహ్మణమున (9–12) అధ్వర్యువు అగ్నిహోత్రమున ఇష్టికలనుంచునపుడు సామ చెప్పవలెను. కనుక ప్రసంగవశమున ఆ స్వరమును కూడ చెప్పిరి. కాని తాథాభావ్యమును మినహాయించి, మిగిలిన జాత్యాది సప్త స్వరితములె. సామయందలి సప్తస్వరములని భావింతురు. [127]

సూత్రము : త్రీన్ ॥
పరిమళ : త్రీన్ ॥

యజుర్వేదమున ఉదాత్తానుదాత్త స్వరితములని మూడే స్వరములు. పూర్వమందు ఈ విషయమును చెప్పినను, మరల

చెప్పుటచే పరమతమును నిరాకరించి: స్వరములు నిశ్చయముగ మూడే యని ధృవీకరించబడినది. [128]

సూత్రము : ద్వౌ ॥

పరిమళ : ద్వౌ ॥

బ్రాహ్మణము (శతపథము) చదువునపుడు ఉదాత్తానుదాత్తములను రెండు స్వరములె యుండును. [129]

సూత్రము : ఏకమ్ ॥

పరిమళ : ఏకమ్ ॥

అయితే యజ్ఞకార్యనిర్వహణయందు తానము అను ఏక శ్రుతినె ఉపయోగింతురు. [130]

సూత్రము : సామజపన్యూఙ్ఖ వర్జమ్ ॥

పరిమళ : సామ – జప – న్యూఙ్ఖ – వర్జమ్ ॥

ప్రగీతమగు మంత్రమును "సామజ" మందురు. జపవిధి "జప" శబ్దముచే చెప్పబడెను. న్యూఙ్ఖ–ఋగ్వేదమున ఇది ప్రసిద్ధము. కనుక యజ్ఞములో, సామజవిధి, జపవిధి, న్యూఙ్ఖగానము – ఈ మూడింటిని మినహా, మిగిలినచోట్ల యజ్ఞమందు ఏకశృతి యను తానస్వరమునే ఉపయోగింతురు. [131]

సూత్రము : ప్రావచనో వా యజుషి ॥

పరిమళ : ప్రావచనః । వా । యజుషి ॥

ప్రవచనే భవః స్వరః = ప్రావచనః । యజుర్వేద ప్రవచన కాలమందు ఉదాత్తానుదాత్త స్వరితముల మూడింటిని స్పష్టముగ ప్రదర్శించవలెను. యజ్ఞమందు మాత్రము పూర్వము చెప్పినట్లు తానమునె ఉపయోగించవలెను. [132]

సూత్రము : తమితి వికారః ॥

పరిమళ : తమ్ । ఇతి । వికారః ॥

"తమ్" అనునది తచ్ఛబ్ద పుంలింగమందు ద్వితీయైకవచనము. అనగ ద్వితీయా విభక్తి ఏకవచనముచే నిర్దేశించిన కార్యము వికారమని గ్రహించవలెను. ఉదాహరణ : సః షమ్ (సూ 3/56). షమ్ అనునది ద్వితీయైకవచనం కనుక, ఇది వికారమును సూచించును. ఆ వికారము సకారమునకు వచ్చును. దాని స్వరూపము 'ష'త్వము. ఇక్లై అనుస్వారం మకారః → మకారమునకు అనుస్వార రూప వికారము వచ్చును. [133]

సూత్రము : తస్మిన్నితి నిర్దిష్టే పూర్వస్య ॥

పరిమళ : తస్మిన్ । ఇతి । నిర్దిష్టే । పూర్వస్య ॥

తస్మిన్ – సప్తమీ ఏకవచనము. కాగ సప్తమీ విభక్తిచే విధించు కార్యము అవ్యవహితముగ తత్పూర్వమందున్న వర్ణమునకు జరుగును. ఉదా : తథయోఃసమ్ । (కి–135సూ) త,థ,– వీనికంటె అవ్యవహితపూర్వమందున్న వర్ణమునకు సకార రూప వికారము కల్గును. ఆ వర్ణము సకారముగ మారును. [134]

సూత్రము : తస్మాదిత్యుత్తరస్యాదేః ॥

పరిమళ : తస్మాత్ । ఇతి । ఉత్తరస్య । ఆదేః ।

తస్మాత్ అనునది తచ్ఛబ్దముయొక్క పంచమీ ఏకవచనము. పంచమ్యన్త శబ్దముచే విధించు కార్యము, ఉద్దిష్ట వర్ణమునకు అవ్యవహితమగు పరమున కాదియందు జరుగును. ఉదా : పరేశ్చసించతేః (సూ 3-46) పరి సించతి → పరిషించతి । [135]

సూత్రము : షష్ఠీ స్థానే యోగా ॥

పరిమళ : షష్ఠి । స్థానే । యోగా ॥

షష్ఠీ నిర్దిష్టమగు కార్యము, ఉద్దిష్టస్థానమందే యగును.

సూత్రము : తేనేత్యాగమః ॥

పరిమళ : తేన । ఇతి । ఆగమః ॥

తేన – అనునది తృతీయైకవచనము. తృతీయాన్తపదముచే విధించుకార్యము ఉద్దిష్టమునకాగమముగ వచ్చును. ఉదా : జ్నౌ త్రాభ్యాం సకారే (సూ 4–15). జకార, నకారములకు సకారము పరముగ నున్నచో, క్రమముగ కకార, తకారములు ఆగమముగ (సకారమునకుముందుగ) అగును.
ప్రాజ్ సోమః → ప్రాజ్క్సోమః; త్రీన్ సముద్రాన్ → త్రీన్ త్సముద్రాన్ ॥ [137]

సూత్రము : అన్తరేణ పర్వణీ ॥

పరిమళ : అన్తరేణ । పర్వణీ ॥

పర్వయనగ రెండు పదముల కూడలి స్థానము. కాగపూర్వ సూత్రమున చెప్పిన ఆగమము రెండింటి (వర్ణములు లేక పదములు) మధ్యగ జరుగును. ఉదా : అస్మాన్ సీతే → అస్మాన్ త్ సీతే= అస్మాన్ త్సీతే ॥ [138]

సూత్రము : పర ఏకస్మాత్ ॥

పరిమళ : పరః । ఏకస్మాత్ ॥

ఆగమమును ఒకపదమునకే విధించినచో, అది ఆపదముకంటె పరముగ వచ్చును.

శీర్షే ఇతి శీర్షే - ఇచట (సూ 4-18)చే ఇతి ఆగమముగ వచ్చినది. [139]

సూత్రము : ఉభయోర్వికారః ॥

పరిమప : ఉభయోః । వికారః ॥

పూర్వము చెప్పినట్లు ద్వితీయా పదాన్తముచే విధింపబడు వికారము, పదాన్త పదాదియందున్న ఉభయ వర్ణములకగును. కొన్నిచోట్ల ఒక్కవర్ణమునకే వికారము వచ్చును.

ఇహ ఊర్జమ్→ ఇహోర్జమ్ ॥ సు సావః= సుషావః ॥

"ద్వితీయయా నిర్దిష్టో వికారః ఇత్యధస్తాదుక్తమ్ । స ఉభయోఃర్భవతి అన్తరేణ పర్వణీ చ, పదాన్తపదాద్యోరిత్యర్థః । ఏకస్య వా వర్ణస్య నిర్దిశ్యతే"। ఇతి ఉవటాచార్యవ్యాఖ్యా] [140]

సూత్రము : వర్ణస్యాదర్శనం లోపః ॥

పరిమళ : వర్ణస్య । అదర్శనం । లోపః ॥

అదర్శన మనగ వర్ణము యొక్క అనుపలబ్ధి. పూర్వముండెడి వర్ణము ఇపుడు లేనిచో దానినే లోపమందురు. [141]

సూత్రము : వికారీ యథాసన్నమ్ ॥

పరిమళ : వికారీ । యథా । ఆసన్నమ్ ॥

వికారము చెందినది "వికారి" అనబడును. ఆ వికారము ఏ వర్ణమునకు రావలెనో స్పష్టముగ చెప్పబడనిచో, స్థాన కరణ ప్రియత్న సామ్యములను బట్టి, వీనికి సన్నిహితముగనున్న వర్ణమునకు ఆ వికారము కల్గునని నిర్ణయించవలెను. [142]

సూత్రము : సంఖ్యాతానాం అనూద్దేశో యథా సంఖ్యమ్ ॥
పరిమళ : సంఖ్యాతానామ్ । అనూద్దేశః । యథాసంఖ్యమ్ ॥

ఉద్దేశ్య విధేయములు, విశేష్య విశేషణములు సమసంఖ్యలో నున్నచో, అవి యథా సంఖ్యముగనె అన్వయించును. [143]

సూత్రము : సన్నికష్టవిప్రకృష్టయోః సన్నికృష్టస్య ॥
పరిమళ : సన్నికృష్టవిప్రకృష్టయోః సన్నికృష్టస్య ॥

ఉదాహరణలు గ్రహించుటలో సంశయము కలిగినపుడు ఈ పరిభాష ప్రవర్తించి, సంశయ నివారణ జరుగును. ఒకసూత్రము నకు లక్ష్యములగు యోగ్యపదములు రెండున్నచో, అందు దేనిని గ్రహించవలెను అని సందేహమురాగ, ఆ రెండింటిలో ఏ పదము సూత్రమందు చెప్పిన ఇతర పదములకు సన్నిహితముగ నుండునో దానినె గ్రహించవలెను. దూరముగ నుండుపదమును గ్రహించ రాదు ఉదాహరణ : సూత్రము 4–40 లో సుషుదాశబ్దమును పరముగ గల్గిన "అసి" శబ్దము ఆద్యుదాత్తమని యున్నది. ఇపుడు శివా చాసి స్యోనాచాసి సుషుదా . . (వా 1–27) అనుమంత్రమును చూడుము. ఇచట సుషుదా శబ్దముకంటె పూర్వమందు రెండు "అసి" శబ్దములున్నవి. వీనిలో ఏ అసి శబ్దము ఆద్యుదాత్తగుమను ? అని సందేహము రాగా, సుషుదా శబ్దమునకు దగ్గరగ నున్న 'అసి' శబ్దమునే ఆద్యుదాత్తముగ గ్రహించవలెను. దూరముగనున్న (అసిస్యోనా) పదమును గ్రహించరాదు. [144]

సూత్రము : పూర్వోత్తర యోరుత్తరస్య ॥
పరిమళ : పూర్వోత్తరయోః । ఉత్తరస్య ॥

ఒక కార్యమును సాధించుటలో, పూర్వ, పర సూత్రములకు అవకాశమున్నచో పరసూత్రమునకే (ఉత్తరస్య) అవకాశము ఉండును. దీనికి అనువగు ఉదాహరణ శుక్లయాజుషమందు లేదు.

1–159 వ సూత్రము కూడ సుమారుగ ఇదే భావమును కల్గినది.
దానికి అ । చ । శాస్య । ఆ । చ ॥ (సం. 21/61)
ఇచట సూత్రములు 4–131; 4–132 ప్రవర్తించుట కవకాశముండగ
–132 సూత్రమే ప్రవర్తించును. [145]

సూత్రము : ద్విరుక్తమామ్రేడితం పదమ్ ॥
పరిమళ : ద్విరుక్తమ్ । ఆమ్రేడితమ్ । పదమ్ ॥

ఒకే పదమును రెండుసార్లు ఉచ్చరించినచో దానికి ఆమ్రేడిత సంజ్ఞవచ్చును. ఇది సంజ్ఞా సూత్రము. దీని ప్రయోజనము సూ 6–3 న గలదు. ఉదాహరణ : యజ్ఞాయజ్ఞా. [ఇచట రెండు పదములకు కలిపి ఆమ్రేడిత సంజ్ఞ విధింపబడినది. కాని "తస్యపర మామ్రేడితమ్" అని పాణిని. ద్విరుక్తమందు రెండవ పదమునకే ఆమ్రేడిత సంజ్ఞ విధించెను] [146]

సూత్రము : సంహితం స్థితోప స్థితమ్ ॥
పరిమళ . సంహితమ్ । స్థితోపస్థితమ్ ॥

ఈ సూత్రమునుండి పదసంహితకు సంబంధించిన విషయములను చెప్పుచున్నారు. ఈ సూత్రములోనికి పూర్వసూత్రము నుండి "ద్విరుక్తమ్" అనునది వచ్చును. కాగ ద్విరుక్తమగు పదమునకు మధ్యను ఇతి చేర్చుట ద్వార వచ్చు సముదాయమునకు "స్థితోఽప స్థితమని" సంజ్ఞ. కేవలపదమునకు (శుద్ధ) స్థితమని సంజ్ఞ. "ఇతి" తో కూడిన రెండవ భాగము "ఉపస్థితము". మొత్తము "స్థితోఽప స్థితము" ॥ ఈ విషయమున

"ఉపస్థితం సేతికారం కేవలం తు పదం స్థితమ్ ।
తత్ స్థితోఽపస్థితం నామ యత్రోఽభే ఆహ సంహితే ॥"

అను శ్లోకము ప్రమాణము [147]

సూత్రము : సంహితావదవగ్రహః స్వరవిధౌ పరం చ సర్వం చేదను దాత్తమ్ ॥

పరిమళ : సంహితావత్ । అవగ్రహః । స్వరవిధౌ ॥ పరమ్ । చ । సర్వమ్ । చేత్ । అనుదాత్తమ్ ॥

సమాసమున పూర్వపదము అవగ్రహ మనబడును. పద పాఠమున దీనిని ఇతి కరణముద్వార వివరించి చూపుదురు. అప్పుడు ఆ పద స్వరమును గూర్చి ఈ సూత్రము చెప్పుచున్నది. ఉత్తర పదము అంతయు అనుదాత్తమైనచో, "ఇతి" తో కూడిన పూర్వ పదమునకు సంహితాస్వరమే యుండును. అట్లుగాక ఉత్తరపదములో స్వరితముగాని, ఉదాత్తముగాని యున్నచో, పూర్వపదమునకు ప్రకృతి స్వరమెయుండును. (సంహితా స్వరమె యుండవలెనను నియమములేదు). ఉదా : వహ్నితమ మితి వహ్ని - తమమ్ గృహాపత ఇతి గృహ - పతే

పరం చ సర్వం చేదను దాత్తమ్ - అని ఎందుకు ? అట్లు కానిచో ప్రకృతి స్వరమే యుండును. ఊర్ణాసూత్రేణే త్యూర్ణా - సూత్రేణ । ఈ సూత్రము సర్వవిధి యందే (స్వరవిధౌ) అని చెప్పుటచే పదవిధియందు కాదని భావము. ఉదా : మహాద్భ్య ఇతి మహాత్ - భ్యః; ధావద్భ్య ఇతి ధావత్ - భ్యః ॥

(వా 16/23) [148]

సూత్రము : ఇతిపరస్తిర్యఙ్ నీచోఽన్తోదాత్తే మధ్యోదాత్తే పర్వణి కాణ్వస్య వా ॥

పరిమళ : ఇతిపరః । తిర్యఙ్ । నీచః । అన్తోదాత్తే । మధ్యోదాత్తే । పర్వణి । కాణ్వస్య । వా ।

[తిర్యఙ్ నీచః = అనుదాత్తము. ఇతిపరః తిర్యఙ్నీచః (భవతి) (యది) పర్వణి అన్తోదాత్తేమధ్యోదాత్తే భవతః । (తత్తు) కాణ్వస్య మతే । తదపి వికల్పేనైవ (వా) ॥]

పావగ్రహ పదముకంటె "ఇతి" చేర్చి, పదవిభజనను చూపుదుము కద. అప్పుడు రెండవపదము అన్తోదాత్తమును, లేక, మధ్యోదాత్తమును కల్గియున్నచో, పూర్వపదము వికల్పంగ అనుదాత్తమగును. ఉదా : ద్రోణకలశ ఇతిద్రోణ-కలశః. లేనిచో ధ్రోణకలశ పదమందు స్వరము ద్రోణకలశః ॥ [149]

సూత్రము : ఉదాత్తమయోఽన్యత్ర నీచ ఏవ ॥

పరిమళ : ఉదాత్తమయః । అన్యత్ర । నీచః । ఏవ ॥

ఈ సూత్రములోనికి "కాణ్వస్య" అని అనువృత్తి వచ్చును. పూర్వసూత్రమునందు చెప్పిన స్థలములలో మినహాయించి (అనగ అన్తోదాత్త, మధ్యోదాత్తములు కంటె భిన్నమగు స్థలమున ఇతి తర్వాతనున్న అనుదాత్తము ప్రచయస్వరము (ఉదాత్తమయము) నొందునని భావము.

ఉదాహరణ : పరిగ్రీతమమితి పరి - తమమ్ ॥ (వా 1/8)

సన్నితమమితి సన్ని - తమమ్ ॥ (వా 1/8)

ఈ సూత్రము కాణ్వశాఖయందె గాని, ఆపస్తంబ శాఖలో వర్తించదు ॥ [150]

సూత్రము : ఏకవర్ణః పదమపృక్తమ్ ॥

పరిమళ : ఏకవర్ణః । పదమ్ । అపృక్తమ్ ॥

ఇది సంజ్ఞావిధాయక సూత్రము పదత్వము గల్గిన ఏకాక్షరమునకు "అపృక్త" మని పేరు. ఆ పదమందు ఒకే అక్షర ముండును. ఉదా : ఆ (వా 1/1); ఉ (వా 7/41). సంజ్ఞాప్రయోజనము సూ. 4-184 తెలియనగును. [151]

సూత్రము : స ఏవాదిరన్తశ్చ ॥

పరిమళ : సః । ఏవ । ఆదిః । అన్తః । చ ॥

ఏకాక్షర పదమునకు ఆ వర్ణమే ఆది వర్ణము అదియె అన్త్య వర్ణము కూడ అగును ॥ [152]

సూత్రము : అవగ్రహః పదాన్తవత్ ॥

పరిమళ : అవగ్రహః । పదాన్తవత్ ॥

సమాసమున పూర్వపదమునకు "అవగ్రహ" అని పేరు. వర్ణ విధియందు ఆ అవగ్రహపదము పదాన్త సంబన్ధియగు కార్యమును (సూ 1-85) పొందును. అనగ పదాన్తమందు సంహితలోనున్న వర్గ తృతీయాక్షరము, అవగ్రహస్థితిలో ప్రథమాక్షరముగ మారును. భరద్వాజః ఇతి భరత్ - వాజః ॥ [153]

సూత్రము : నత్వితికరణమ్ ॥

పరిమళ : న । తు । ఇతికరణమ్ ॥

పూర్వసూత్రము "అవగ్రహః పదాన్తవత్" అని చెప్పుటచే ఇతికరణము గూడ వచ్చును. కనుక ఈ సూత్రము దానిని నిషేధించును. కాగ సావగ్రహపదమందలి, పూర్వపదమును ఇతికరణముచే చెప్పరాదు. అన్తఃశ్లేషః (వా 13/25) అనుదానిని అన్తఃశ్లేష ఇత్యన్తః - శ్లేషః అనియె చూపవలెను అంతేకాని, అన్తఃఇతి అన్తఃశ్లేషః అని చెప్పరాదు. ఈ సూత్రము మున్ముందు

అనగ 4/19 సూత్రముచే వచ్చు ఇతికరణమునుగూడ నిషేధించును.
అన్తశ్లేషఃఇతి అన్తః – శ్లేషః ॥ [154]

సూత్రము : పూర్వేణోత్తరః సంహితః ॥

పరిమళ : పూర్వేణ । ఉత్తరః ॥ సంహితః ॥

మున్ముందు పద, క్రమ సంహితలగూర్చి చెప్పెదరు. కనుక సంహితను నిర్వచించుచున్నారు. పూర్వ పదముతో తర్వాత పదము కలియుట సంహిత ॥ పదాన్త పదాది వర్ణ మేలనము సంహిత. ఇట్లు కలియునపుడు వర్ణములు మార్పుచెందవచ్చు. అట్లే స్వరము కూడ మారవచ్చు. ఈ రెండు విధములగు మార్పులు కూడ సంహితా కాలమున జరిగినచో దానిని ద్విపద సంహిత యందురు. [155]

సూత్రము : పదవిచ్ఛేదోఽసంహితః ॥

పరిమళ : పదవిచ్ఛేదః । అసంహితః ॥

సంహిత యందలి పదములను వేరుచేసి చూపుటకు "అసంహిత" అని సంజ్ఞ. కాగ పదములను కలపిచెప్పిన సంహిత। పదములను విడి విడిగ చెప్పిన అది అసంహిత యగును. పదపాఠము అసంహిత, క్రమ జటాది పాఠములు మంత్రపాఠము సంహితలు ॥ [156]

సూత్రము : ఏకపద ద్విపద త్రిపద చతుష్పదానేక పదాఃపాదాః ॥

పరిమళ : ఏకపద ద్విపద త్రిపద చతుష్పదానేక పదాః। పాదాః ॥

వేదమంత్రముల (ఋక్కు) పాదమునందు ఒకటిగాని, రెండు, మూడు, నాల్గు గాని అంతకంటె అధికముగ గాని పదములుండును. ఏక పద పాదమునకు ఉదా : "హృదిస్పృశమ్ (వా 15/44,) ద్విపద పాదమునకు "క్రతోఃభద్రస్య క్రతోర్భద్రస్య" (వా 15/45).

ఇవి ఉవటునిచే చూపబడెను [అవి లక్ష్య లక్షణ సమన్వయమున కుదురలేదని పించుచున్నది). ద్విపద పాదమునకు – మహీంగృణానా (వా 27-19) ఉదాహరణయగును. త్రిపదాది పదోహరణములు కొల్లలు. త్రిపద పాదము :- శివోనియుద్భిః శివాభిః (వా27-31) చతుష్పదపాదము : పథో అనక్తు మధ్వా ఘృతేన॥ (వా 27-12) బహుపదపాదము : సనో మనో మనసా సమ్ప్రాణః ప్రాణేన గచ్ఛతామ్ ॥ (వా 6-18) (157)

సూత్రము : వర్ణానామేక ప్రాణయోగః సంహితా ॥

పరిమళ : వర్ణానామ్ । ఏక ప్రాణయోగః । సంహితా ॥

పూర్వ సూత్రము ఋగ్వేద ఋక్కులకు సంబంధించినది. అచట వర్ణనియతి, పాదనియతి ఋక్కులకు గలదు కాని యజుస్సుల సందు అట్టి నియమము లేదు. కనుక చదువునపుడు ఎచటకు ఆప వలెను అను ప్రశ్నకు సమాధానము ఈ సూత్రము.

మంత్రమునందు అనేక పదములున్నపుడు, ఏకబిగిని ఎన్ని పదములను చెప్పగలమో అదియొక పాదమగును. అనగ ఊపిరి పీల్చిమరల ఊపిరిపీల్చు వరకు చెప్పగల్గిన భాగము "ప్రాణసంహిత" యందురు. ఊపిరిపీల్చుట పదమధ్యమందు వచ్చిననో, అంతకు పూర్వపదము తర్వాత ఆపవలెను. పదమధ్యములో ఆపరాదు. మంత్రావసానము నందు, పఠనము ఆపవలెను. [158]

సూత్రము : విప్రతిషేధ ఉత్తరం బలవదలోపే ॥

పరిమళ : విప్రతిషేధే । ఉత్తరమ్ । బలవత్ । అలోపే ।

ఒకే కార్య స్థలమందు రెండు సూత్రములకు ప్రవృత్తి (అవకాశము) ఉన్నచో, అచట ఉత్తర సూత్రమునే ప్రవర్తింప చేయవలెను. తుల్యబల విరోధమున్నచోట్ల ఉత్తర సూత్రము

బలీయము. కాని పూర్వసూత్రము లోప విధాయకమగుచో దానికే ఉత్తర సూత్రము కన్న బలమున్నది. అనగ అట్టి లోప విధాయక సూత్రమే బలవత్తరమగును.

ఉదాహరణ: రాత్ర్యా ఇన్ద్రవత్యా → ఇవుడు సంహితలో రాత్ర్యేన్ద్రవత్యా అగును. త్ర్యా – స్వరితము; "ఇ" ఉదాత్తము. వీని కలయికలో ఎట్టి స్వరము వచ్చును. ఇచట స్వరితవాన్ స్వరితః (4–133); ఉదాత్తవానుదాత్తః (4–134) సూత్రములకవకాశము కలదు కనుక ఉత్తర సూత్రమే బలీయము. ఫలితముగ ఉదాత్తము వచ్చును.

ఇక లోప సూత్ర విషయము. ఏషః స్యః రాథ్యః (వా 23–13). స్యః రాథ్య అనుచోట స్యఏష చ (3–17) అను సూత్రము, శేషే లుప్యతే దీర్ఘంచోపధా (4–36) అను సూత్రమునకు కూడ అవకాశము కలదు. కాని 3–17 కేవల లోప విధాయక సూత్రము కనుక దానికే బలము. కనుక ఏష స్య రాథ్యః అవియె వచ్చును. [159]

సూత్రము : విసర్జనీయో రిఫితః ॥

పరిమళ : విసర్జనీయః । రిఫితః ॥

అకార ఆకారములను ఉపధగ గల్గిన విసర్గకు "రిఫితము" అని సంజ్ఞ ఇది సామాన్య సంజ్ఞా సూత్రము. [160]

సూత్రము : కరనుదాత్తమ్ ॥

పరిమళ : కః ॥ అనుదాత్తమ్॥ కః అను పదము అనుదాత్తమైనప్పుడే రిఫిత్ సంజ్ఞమగును ఉదాత్తమగుచో ఈ సంజ్ఞరాదు. కో అస్య వేద (వా 23/59)

ఇచట కః ఉదాత్తము. ప...పూర్వాస్ం సధ్ర్యక్కః - ఇచట కః అనుదాత్తము. (వా 33-59) కనుక ఇచట విసర్గ రిఫితమగును. [161]

సూత్రము : అన్తరనాద్యుదాత్తమ్ ॥

పరిమళ : అన్తః । అనాద్యుదాత్తమ్ ॥

న ఆద్యుదాత్తమ్→అనాద్యుదాత్తమ్ ॥ అన్తః అనుశబ్దము ఆద్యుదాత్తము కానిచో విసర్గ రిఫిత సంజ్ఞకమగును. అన్తస్తే ద్యావా పృథివీ... (వా 7/5). ఇచట అన్తః ఆద్యనుదాత్తము. కనుక ఇచట విసర్గ రిఫితమగును. కాని...మధ్యం చాన్తరిక్షే... (వా 17-2); వేదిః పరో అన్తః (వా 23-62) ఇచట అన్తః ఆద్యుదాత్తము. కనుక విసర్గకు రిఫిత్ సంజ్ఞరాదు. [162]

సూత్రము : అహరభకారపరమ్ ॥

పరిమళ : అహః । అభకారపరమ్ ॥

భకారమును పరమందు లేని అహః శబ్దములోని విసర్గ రిఫిత సంజ్ఞ పొందును. ఉదా : అహరహార ప్రియావమ్ ॥ (వా 11-75). అభకారమని ఎందుకు ? శుమ్యతు శమహోభ్యః (వా 6-15). అహోభ్యః→అహః - భ్యః ఇచట అహః రిఫితముకాదు [163]

సూత్రము : ఆవర్వారితి సమానర్చి ॥

పరిమళ : ఆవః । వః । ఇతి । సమానర్చి ॥

ఒకే ఋక్కునందున్న ఆవః, వః అనుపదములు, రిఫిత సంజ్ఞకములగును. ఉదాహరణ : ...సురుచో వేన ఆవః, ... వినః (వా13-3) భిన్న మంత్రములందున్న ఆవః, వః అను పదములకు రిఫిత సంజ్ఞ రాదు. [164]

సూత్రము : స్తోతర్వ్యస్తః సనుతర భార్వార్ద్వాః ॥

పరిమళ : స్తోతః । వస్తః । సనుతః । అభాః । వాః । ద్వాః ॥

ఈ పదములందలి విసర్గ రఫిత సంజ్ఞకము.

ఉదా : ఏతం స్తోతరనేన (వా 23/7); దోషావస్తర్ధియా (వా3/22); సనుతర్యుయోతు (వా 20-52); ...... స్వేయోనా వభారుషా (వా 12-61); ఇదమ హన్తృప్తం వాభ్యపిర్ధా ... (వా 5/11) ద్వార్భ్యః సాత్రిమమ్ (వా 30/10). [165]

సూత్రము : స్వః పదమనరణే ॥

పరిమళ : స్వః । పదమ్ । అనరణే ॥

స్వః అనుపదము కంటె పరముంగ "అరణ" అనుపదము లేనిచో, స్వః అనుపదము రిఫిత సంజ్ఞకమగును. (న అరణే= అనరణే) స్వరభి విఖ్యేయమ్ (వా1/11) : స్వః పదమని చెప్పుటచె పదైక దేశ మందలి స్వః (రాజస్వ ఇతి రాజ-స్వః) అనుదానికి రిఫిత సంజ్ఞరాదు...స్వాహా రాజస్వః (వా 10/6). [166]

సూత్రము : పదాది శ్చాజిత్పరః ॥

పరిమళ : పదాదిః । చ । అజిత్ పరః ॥

ఈ సూత్రములోనికి "స్వః" అనునది అనువృత్తి వచ్చును.

పదాదియందున్న "స్వ"ః అనుపదము కంటె పరముగ "జిత్" వర్ణము లేనిచో, అప్పుడు స్వః "రిఫిత్" సంజ్ఞను పొందును. జిత్ అనగ వర్గ ప్రథమ ద్వితీయ వర్ణములు శ, ష, స, వర్ణములు. ఉదా : స్వర్గ్యాయ శక్త్యా ... (11/20 వా). పదాది యని ఎందుకు? పదాన్తమందున్న ఏక దేశికి ఈ సంజ్ఞ రారాదు ఉ : స్వాహా రాజస్వః (వా 10/) [167]

సూత్రము : హ్వోః సవితః పునస్త్వష్టర్నేష్ట రకర్హో తర్మాతః
ప్రాతర్జామాతరజీగః ప్రణేతరితి చ ॥

పరిమళ : హ్వోః, సవితః, పునః, త్వష్టః, నేష్టః, ... హోతః మాతః
ప్రాతః, జామాతః, అజీగః, ప్రణేతః – ఈ పదముల
యొక్క విసర్గ "రిఫిత్" సంజ్ఞకమగును. మా హ్వోర్మాతే
(వా 1/2) దేవ సవితః (వా 9/1), పునర్మనః (వా 4/15) దేవ
త్వష్టర్భూరి తే (వా 6/20), గ్నావో నేష్టః పిబ (వా 26/21); సరస్వతి
త్వమిహా ధాత వేరకః వా 38/5), సోమం హోతర్యజ (వా 23/64),
పృథివి మాతర్మా మా హింసీః (వా 10/23); ఇన్ద్ర ప్రాతర్జుషస్వనః
(వా 20/29), త్వష్టుర్జామాతరద్భుత (వా 27/34); ఆదిద్గ్రసిష్ఠ
ఓషధీరజీగః (వా 29/18); భగప్రణేతర్భగ సత్యరాధః (వా 34/36)
[168]

సూత్రము : వృద్ధం వృద్ధిః ॥

పరిమళ : వృద్ధమ్ వృద్ధిః ॥

ఈ శాస్త్రము మిక్కిలి శ్రేష్ఠమైనది. శిక్షా గ్రంథములను వ్యాకరణ శాస్త్రములను పరిశీలించి, వాని నుండి అవసరమగు విషయ సేకరణచేసి ఈ ప్రాతిశాఖ్య వ్రాయబడినది. ఆ విధముగ పరిపుష్టమైనది మరియు

జపాదౌ నాధికారోఽస్తి సమ్యక్స్వరమజానతః ।
ప్రాతిశాఖ్యమతో జ్ఞేయం సమ్యక్స్వరస్య సిద్ధయే ॥

మంత్రో హీనః స్వరతో వర్ణతో వా మిథ్యాప్రయుక్తో
న తమర్థమాహ ।
స వాగ్వజ్రో యజమానం హినస్తి యథేన్ద్ర శత్రుః
స్వరతోఽపరాధాత్ ॥

స్వరో వేదోఽక్షరం మాత్రా వినియోగోఽర్థ ఏవచ ।
మన్త్రం జిజ్ఞాసమానేన వేదితవ్యం పదే పదే ॥ – అని
చెప్పిరి.

మరియు సర్వ శుక్లయజుర్వేదశాఖలకు సమగ్రమగు ప్రాతిశాఖ్య ఇది యొక్కటియె. కనుక ఇది వృద్ధము. వృద్ధికరము. ఈ గ్రంథమును పఠించువారు, బోధించువారు, నేర్చుకొనువారు (అధ్యేతాధ్యేతౄణాం) శుభము, సంపద, వృద్ధి పొందుదురు.

ఇదం శాస్త్రం వ్యాకరణ శిక్షాగ్రన్థేభ్యః వృద్ధం భవతి.
అపిచ అస్య శాస్త్రస్య అధ్యయనాధ్యాపనాభ్యాం సర్వతో వృద్ధిః భవతి – అని భావము.

శుక్లయజుర్వేద ప్రాతిశాఖ్యాకు కావేశ్వరీపుత్రి వేదుల
సుబ్రహ్మణ్యముచే చేయబడిన త్రైలింగీయ
(ఆంధ్ర వివరణముచే) వ్యాఖ్యానమున
ప్రథమాధ్యాయము సమాప్తము.

—

ద్వితీయాధ్యాయము

స్వరవిధానము. **సూత్రములు 65.**

సూత్రము : స్వరితవర్జమేకోదాత్తం పదమ్ ॥

పరిమళ : స్వరితవర్జమ్ । ఏకోదాత్తమ్ । పదమ్ ॥

ప్రథమాధ్యాయమున ఈ శాస్త్ర సంబంధిత సంజ్ఞలు, పరిభాషలు చెప్పబడినవి అచట "స్వరసంస్కారయోశ్ఛందసి నియమః" (1-1) అని ప్రతిజ్ఞ చేయబడినది. అందును ముందుగ "స్వర"ము చెప్పబడెను. కనుక ఈ అధ్యాయమున స్వరమునకు సంబంధించిన విషయములు చర్చించబడును.

పదమునందు ఒక స్వరితమును విసర్జించగ, మిగిలిన ఒకటి ఉదాత్తమగును ఇతరములు అనుదాత్తములగును – అని సూత్రార్థము. వేదమందలి పదములు పదకొండు విధములుగ నున్నవి. 1. ఆదిస్వరితము 2. మధ్యస్వరితము 3. అంత్యస్వరితము 4. సర్వస్వరితము 5. ఆద్యుదాత్తము 6. మధ్యోదాత్తము 7. అంత్యోదాత్తము 8. సర్వోదాత్తము, ఈ ఎనిమిది విధములు ప్రధానముగ ఈ సూత్రముచే చెప్పబడును. ఇవిగాక ఇంకను ద్వ్యుదాత్త, త్ర్యుదాత్త సర్వానుదాత్తములు, మొత్తము పదకొండు రకములుగ నున్నవి.

సర్వ స్వరితము "స్వః", సర్వోదాత్తము : ప్రతత్; సర్వానుదాత్తము దదాతు. ఇవి ఈ విశేషపదముల కుదాహరణలు.

["స్వరితవర్జమ్=ఏకం స్వరితం ప్రథమం వర్జయిత్వా, ఏకోదాత్తం పదం భవతి । సర్వస్మిన్నేవ పదే ఏకమక్షరం స్వరితముదాత్తం చ భవతి । అన్యాన్యక్షరాణ్యనుదాత్తానీతి సూత్రార్థః" – ఇతి ఉవట, అనన్తభట్టు వ్యాఖ్యాద్వయమ్ ।] [1]

సూత్రము : అనుదాత్తమ్ ॥

పరిమళ : అనుదాత్తమ్ ॥

ఇది అధికార సూత్రము. పదమందు స్వరితోదాత్తవర్ణములను మినహాయించగ మిగిలినవి అనుదాత్తములు ఈ అనుదాత్తాధికారము ఈ క్రింద చెప్పబోవు సూత్రములలోనికి అనువర్తించును. [2]

సూత్రము : నో, నౌ, మే, మదర్థే త్రిద్వ్యేకే షు ॥

పరిమళ : నః । నౌ । మే । మదర్థే । త్రిద్వి – ఏకేషు ।

నః నౌ, మే అను ఈ మూడు పదములు క్రమముగ అస్మచ్ఛబ్దము యొక్క బహువచన, ద్వివచన, ఏకవచన రూపములగు నపుడు అవి అనుదాత్తములగును. ఉదా : స్వస్తి నః ఇంద్రః (వా 25/19) అథ్యూరి ణౌ గార్హపత్యాని ॥ (వా 2/27); ఇమా మే అగ్న ... (వా 17/2). [3]

సూత్రము : మా । చ ॥

పరిమళ : మా । చ ॥

అస్మదర్థీయమగు "మా" అను శబ్దము కూడ అనుదాత్తమే. ఆమాగన్తామ్పితరా ... (వా 9-19), అస్మదర్థీయమగు అని చెప్పుటచే నిషేధవాచకమగు "మా" అనుదాత్తము కాదని తెలియ వలెను. మా హింసీః (వా 6/22). [4]

సూత్రము : వో వాన్తే త్వదర్థే ॥
పరిమళ : వః । వామ్ । తే । త్వదర్థే ॥

వః, వామ్; తే అను ఈ మూడు పదములు యుష్మచ్ఛబ్దము యొక్క బహువచన, ద్వివచన, ఏకవచన పదములు అయినపుడు మాత్రమే అవి అనుదాత్తములగును. తం వో దస్మమ్ (వా 26/11); అయం వాంమిత్రా (వా 7/9) అయం తే యోనిః (వా 3/14). [5]

సూత్రము : త్వా చ ॥
పరిమళ : త్వా। చ॥

"త్వా" అనునది యుష్మచ్ఛబ్దీయమగు పదమైనచో అది యును అనుదాత్తము అగును. మా త్వాగ్నిర్ధ్వ (వా 25/37); [6]

సూత్రము : పూర్వవానను దేశః ॥
పరిమళ : పూర్వవాన్ । అనుదేశః ॥

పూర్వ వాక్యములందు చెప్పబడిన నామ పదములనుద్దేశించి తర్వాత వాక్యములందు ప్రయోగింపబడు సర్వనామ శబ్దములు "అను దేశములు" అనబడును. అట్టి పదములు అనుదాత్తములు. పూర్వవాన్ - అనుట ఎందుకు? అదే వాక్యము నందు నామ సర్వనామములుండరాదు. ఆసాం ప్రజానామేషాం పశూనాం. (వా 16/47) [7]

సూత్రము : అసి॥
పరిమళ : అసి॥

"అసి" అను క్రియాపదము అనుదాత్తము అగును. ఆఖ్యాత పదములన్నియు అనుదాత్తములె కద, మరి "అసి" అని ప్రత్యేకించి చెప్పుట ఎందుకు? ఆ విషయము తెలియని వారి కొరకు। [8]

సూత్రము : యథా గృభో భువోఽగ్నిభ్యః ॥
పరిమళ : యథా । గృభః । భువః । అగ్నిభ్యః ॥

గృభః, భువః, అగ్నిః వీనికంటె పరమందున్న "యథా" అనుశబ్దము అనుదాత్తము. ఉదా : పురో జీవ గృభో యథా ... (వా 12/85) ... అక్షిభువో యథా ... (వా 23/29); భ్రాజన్తో అగ్నయో యథా (వా 8/40). [9]

సూత్రము : గిర్వాణః ॥
పరిమళ : గిర్వణః ॥

"గిర్వణః" - అను ఈ పదము అనుదాత్తము. పరిత్వా గిర్వణో గిరః (వా 5/29). [10]

సూత్రము : అగ్నే ఘృతేనేతి చ॥
పరిమళ : అగ్నే । ఘృతేన । ఇతి । చ॥

అగ్నే అనుపదము కంటె పరమందున్న "ఘృతేన" అను పదము అనుదాత్తము. అగ్నే ఘృతేనాహుత, (వా 17/50). [11]

సూత్రము : ప్రచికితశ్చ ॥
పరిమళ : ప్ర। చికితః । చ ॥

ప్ర - అను దానిని పూర్వమందు గల్గిన "చికితః" అను పదము అనుదాత్తము. సోమ ప్రచికితో మనీషా (వా 19/52) [12]

సూత్రము : ఏనోఽపాపే ॥
పరిమళ : ఏనః । అపాపే ॥

పాపార్థ వాచకముకాని "ఏనః" అను శబ్దము అనుదాత్తము. సూత్రమున కేవల ప్రాతిపదికనే చెప్పిరి. అనగ ఇది మూడు

లింగములందు నుండవచ్చును. ఉదా : పుంలింగము – ఉదేనముత్త
రాన్నయ (వా 17/50); స్త్రీ లింగము–మైనాన్తపసా...(వా12/15)
నపుంసక లింగము : పుత్రి బిభృతా ప్స్వేనత్...(వా 12/35) [13]

సూత్రము : ఇహ పూర్వం శ్రుతమ్ ॥
పరిమళ : ఇహ పూర్వమ్ । శ్రితమ్ ॥

"ఇహ" అనుశబ్దమును పూర్వమందు గల్గిన "శ్రితమ్" అనుశబ్దము అనుదాత్తము మమేదిహ శ్రితం హావమ్...(వా 7/9). 'ఇహ' పూర్వమందు లేనిచో అనుదాత్తముకాదు. శ్రితం మే మిత్రావరుణా...(వా 21/9) [14]

సూత్రము : మన్యే పదపూర్వం సర్వత్ర ॥
పరిమళ : మన్యే । పదపూర్వమ్ । సర్వత్రి ॥

'మన్యే' అనుపదము కంటె పూర్వమందు వేరొక పదమున్నచో, 'మన్యే' అనునది అనుదాత్తమగును...హోతారం మన్యే దాస్వన్తం... (వా 15/47) [15]

[ఆఖ్యా తత్వాత్ ఆఖ్యాత వద్యద్యోగాదిభిః స్వరవికారోయః ప్రాప్తః సోఽనేన సర్వత్రిగ్రిహణేన నిషిధ్యతే । – ఇతి ఉవటః]

సూత్రము : వాచకము చిత్సమస్మాత్ ఘహస్మత్వా ఈమ్మర్యా అరే
స్విన్నిపాతాశ్చేత్ ॥

పరిమళ : వా, చ, కమ్, ఉ, చిత్, సముస్మాత్, ఘ, హా, స్మ, త్వాః, ఈమ్, మర్యా, అరే, స్విత్ – ఈ పదునాలుగును, నిపాతలగుచో సర్వానుదాత్తములగును. అర్రిష్యార్థ వాచకములు నిపాతలు. వా – వాతో వా మనో వా (వా 9/7); చ – అగ్నిశ్చ పృథివీచ (వా 26/1)

కం – ఇమాను కం భువనా (వా 25/46); ఉ – యు ఉ సంభూత్యాం (వా 40/9)

చిత్ – హృదయా విధశ్చిత్ (వా 8/23); సమస్మాత్ – (వా 3/26)

ఘ – ఆ ఘా యే – (వా 7/32; హ – దధే హ గర్భం (వా 23/63

స్మ – అస్తి హ స్మాతే (వా 3/46); త్వాత్వో–పీయతి త్వో అనుత్వో (వా 12/42)

ఈమ్ – క ఈమరే – (వా 23/55); మర్యాః – ఆవిర్మర్యా ఆవిత్తో (వా 10/9)

అరే – అజారే పిశంగిల (వా 23/56 ; స్విత్ – అధః స్విదాసీదు పరి (వా 33–74); నిపాతా ఇతి కిమ్ ? చిదసి మనోఽసి (వా 4/19) [16]

సూత్రము : పదపూర్వమా మంత్రితమనా నార్థేఽపాదాదౌ ॥

పరిమళ : పదపూర్వమ్ । ఆమంత్రితమ్ । అనానార్థే । అపాదాదౌ ॥

పదము కంటె పరముందున్న అట్టియు, నానార్థ వాచకము కానట్టి(అనగ ద్వివచ బహువచనన వాచకము కానట్టి,)ఆమన్త్రితము పాదాదియందు లేనిచో అనుదాత్తమగును. త్వ మగ్నే వ్రతపా... (వా 4/16) [17]

సూత్రము : తేనా నన్తరా షష్ఠ్యేక పదవత్ ॥

పరిమళ : తేన । అనన్తరా । షష్ఠీ । ఏకపదవత్ ॥

తేన=ఆ సంబోధ వాచక పదముతో (ఆమంత్రితములో) అనన్తరా=అవ్యవధానముగనున్నట్టి షష్ఠీ=షష్ఠ్యంత వాచకపదము ఏకపదవత్ =ఏకపదముగ భావింపబడి తత్స్వరమును పొందును.

అవ్యవధానము అనునది దేశకృతము (స్థాన సంబంధి) అర్థకృతమని రెండు రకములు. దేశ కృతమనగ షష్ఠ్యంతపదము ఆమన్త్రితమునకు పూర్వమందు లేక పరమందుండవలెను. మరియు అర్థకృతమనగ ఆ రెండు పదములకు అన్వయమందు ఏకార్థీభావముండవలెను. అనగ షష్ఠ్యంతపదము ఆ మంత్రితమునకు విశేషణమైయుండవలెను. ఇంకొక విశేషము. ఈ షష్ఠ్యంతపదము, వాక్యమునకు లేక పాదమునకు ప్రారంభమందు లేకుండ (ఉండకుండ) ఏదేని మరియొక పదమును పూర్వమందు కల్గియున్నచో, ఇదియును ఆమన్త్రితమువలె సర్వానుదాత్తమగును. అట్లుగాక పాదాదియందు, వాక్యాది యందున్నచో ఆద్యుదాత్తమగును.

ఉదాహరణలు : దేవీ రాపో అపాన్నపాత్ (వా6-27). కషిణాన్న పాదవృణీత (వా 21/61); విశ్వాసాం భువాం పతే (వా 37-18); ఇవి పాదాదియందు లేనట్టి షష్ఠ్యంత పదముల కుదాహరణలు. ఇక పాదాది యందున్నచో బ్రహ్మణస్పతే త్వమస్య - (వా 34-58). ఆద్యుదాత్తముగ "బ్రహ్మణః" నున్నది. [18]

సూత్రము : న పృథివి దేవయజన్యోషధ్యా దేవభూరేః పవిత్రపతే పవిత్ర పూతస్యా పాన్నపాన్నృణాన్నృపతే సోమాగ్నేః సోమేన్ద్రస్యసోమసు బీర్యస్య సోమ విశ్వేషాం దేవానాం ప్రజాపతే యస్య యస్య దేవాగ్నే తవాగ్నే వాజస్యాగ్నే వరుణస్యాపో అస్మాకమ్ ॥

పరిమళ : న। పృథివి దేవయజన్యోషధ్యాః । (వా 1-25) దేవ భూరేః । (వా 8-6) పవిత్రపతే పవిత్రపూతస్య । (వా 4-4) అపాం నపాత్ । (వా8-24) నృణాం నృపతే । (వా11-27) సోమాగ్నేః । (వా8-50) సోమేన్ద్రస్య । (వా8-50) సోమ సుషిత్యస్య । (వా7-14) సోమ విశ్వేషాం (వా 8-50)

దేవానామ్ ॥ (వా8-50) ప్రజాపతేయస్య ॥ (వా18-44) యస్య దేవ ॥ (వా 7-7) అగ్నే తవ ॥ (వా 12-106)

అగ్నే వాజస్య ॥ (వా 15-35) అగ్నే వరుణస్య॥ (వా 21-3) ఆపో అస్మాకమ్ ॥ (వా 4-12)

పైన పేర్కొన్న ఆమంత్రిత పదములకంటె నున్న షష్ఠ్యంత పదమునకు, ఆమంత్రితముతో ఏకార్థీ భావము లేనందున వీనికి ఏకపద స్వరత్వం సిద్ధించదు. [19]

సూత్రము : సుమఙ్గల సత్యరాజన్వికిరిద్ర విలోహిత దరిద్ర నీలలోహిత శ్రేయస్కర భూయస్కర కర్రాంచేఽమ్బికేఽమ్బాలికే శరవ్యే బ్రహ్మ సంశితే మరుతో అశ్వినా యవ్యే గవ్యే ద్యావా పృథివీ ఉరోఽగ్నావిహ పత్నీవల్లాజీన్ శాచీన్ మీఢుష్టమ శివతమ సహస్రాక్ష శతేషుధే వసుపతే వసుదావన్ ॥

పరిమళ : ఈ క్రింది చెప్పిన ఆమంత్రిత పదముల కంటె పూర్వమందు పదమున్నది. కనుక వీనికి సూత్రము పద పూర్వం... (17) ననుసరించి అనుదాత్తత్వము సిద్ధించుచుండగ ఈ సూత్రము దానిని నిషేధించుచున్నది (న). ఇది పూర్వ సూత్రము 17నకు అపవాద.

1. సుమఙ్గల సత్యరాజన్ (వా 20-4); 2. వికిరిద్ర విలోహిత (వా 16-52); 3. దరిద్ర నీలలోహిత (వా16-47); 4. శ్రేయస్కర. భూయస్కర (వా10-28); 5. అమ్బేఽమ్బికేఽమ్బాలికే (వా23-18) శరవ్యే బ్రహ్మసంశితే (వా17-45); మరుతో అశ్వినా (వా 33-47) యవ్యే గవ్యే (వా 23/8); ద్యావా, పృథివీ (వా 4-7); అగ్నావిహ పత్నీవన్ (వా 8-10); లాజీన్ శాచీన్ (వా 23/8); మీఢుష్టమ శివతమ (వా 16-51) సహస్రాక్ష శతేషుధే (వా16-13); వసుపతే వసుదావన్ (వా 12-43) [20]

సూత్రము : ఇడోత్తరాణి నవ, స్వానోత్తరాణి షట్,అగ్న్యుత్తరాణి చత్వారి, భగోత్తరాణి చేన్ద్రోత్తరమేకం సినీవాల్యుత్తరం చ ప్రజాపతయే బ్రహ్మన్నితి చ॥

పరిమళ : శుక్లయజుర్వేద వాజసనేయి సంహితిలోని, కొన్ని అధ్యాయములలో కొన్ని మంత్రములందున్న, ఈ దిగువ చెప్పిన ఆ మంత్రిత పదములను గ్రహించి వానికి ఆద్యుదాత్తమును ఈ సూత్రముచే విధించుచున్నారు.

1. ఇడోత్తరాణి నవ : అధ్యాయము 8, మంత్రము 43 నందు 'ఇడా' అను శబ్దము తర్వాతనున్న రన్తే, హవ్యే, కామ్యే, చన్ద్రే, జ్యోతే, అదితే సరస్వతి, మహి, విశ్రుతి – ఈ తొమ్మిది పదములు అద్యుదాత్తములు. అనంతభట్టు తన వ్యాఖ్యలో "పై పదములు మాధ్యందిన శాఖ ననుసరించి చెప్పబడినవి. కాణ్వమతమున హవ్యే కంటె పరముగనున్న పదములె ఆద్యుదాత్తములు. ఈ విషయము "న వ" (నవ–అనుదానిని రెండుగ చేసి) అని చెప్పుటచే ఈ విషయము సూచితమగుచున్నది" అని చెప్పిరి ఇట్లే వా. సం॥ 4–27లో స్వానోత్తరాణి షట్ స్వాన 11 భ్రాజ 12 అఙ్ఘారే 13 బమ్భారే 14 హస్త 15 సుహస్త 16 కృశానో ॥ అగ్న్యుత్తరాణి చత్వారిః వా. సం॥ 33–48 లో అగ్నే కంటె పరముగ నాల్గు ఆ మంత్రితములు అగ్నే 1ఇన్ద్ర 2 వరుణ 3 మిత్ర 4 దేవాః॥ భగోత్తరాణి చ. చకారముచే నాల్గు అని తెలియును. కాగ వా 34–36 లో భగ కంటె పరముగనున్న 1 ప్రణేతః 2 భగ 3 సత్యరాధః 4 భగ ॥; ఇన్ద్రోత్తరమేకం వా 26–4 నందు ఇన్ద్ర కంటె పరముగనున్న "గోమన్" అనునొక్కటియు; సినీవాల్యుత్తరం చ వా 34–10 లో సినీవాలి కంటె పరముగనున్న "పృథుష్టుకే" అనునొకటి (చకారముచే ఒకటి అని తెలియును); వా 22–4 లోనున్న ప్రజాపతయె తర్వాతనున్న బ్రహ్మన్ అనుపదము ఆద్యుదాత్తములు.

[21]

సూత్రము : భూతిరాద్యుదాత్తమ్ ॥

పరిమళ : భూతిః । ఆద్యుదాత్తము

పూర్వ సూత్రముతో అనుదాత్తాధికారమముగిసెను. అనుదాత్తమునకు అపవాదగ కొన్ని సూత్రములు చెప్పబడెను. ఇచట నుండి ఆద్యుదాత్త ప్రకరణము మొదలగు చున్నది.

భూతిః అనునది ఆద్యుదాత్తము. ఉదా : భూత్యై జాగరణమ్ (వా 30-17); నమో భూత్యై యేదమ్ (వా 12-65) [22]

సూత్రము : కదా నరిష్యేమ పూర్వమ్ ॥

పరిమళ : కదా । నరిష్యేమ । పూర్వమ్ ॥

నరిష్యేమ శబ్దమును పూర్వమందు గల్గిన "కదా" అనుశబ్దము ఆద్యుదాత్తమగును. "నరిష్యేమ కదా చన" (వా 34-41) [23]

సూత్రము : ఆమన్త్రితం చ ॥

పరిమళ : ఆమన్త్రితమ్ । చ ॥

సూత్రమందలి చకారముచే, ఆద్యుదాత్తము అనువృత్తమగును కాగ పదపూర్వము కానట్టియు పాదాదియందునగాని, వాక్యాదినగాని యున్నట్టి ఆమన్త్రితము ఆద్యుదాత్తమగును. అగ్నే గృహాపతే (వా 3-29). అగ్నయః సగరాః (వా 5-34).

సూత్రము : కృష్ణో మృగసంయోగే ॥

పరిమళ : కృష్ణః । మృగసంయోగే ॥

కృష్ణః అనుశబ్దము మృగవాచకమగుచో ఆద్యుదాత్తమగును.

కృష్ణోఽస్యాఖరేష్ఠః ॥ (వా 2-1); కృష్ణో రాత్ర్యా...(వా 24-36);
కృష్ణ శబ్దము వర్ణ (రంగు) వాచకముగుచో ఆద్యనుదాత్తమగును.
శ్యావ కృష్ణః ॥ నల్లని కుక్క ॥ [25]

సూత్రము : వ్యయవాం శ్చాన్తః ॥

పరిమళ : వ్యయవాన్ । చ । అన్తః ॥

వ్యయవాన్ అనగా విభక్తి ప్రత్యయములనొంది మార్పు చెందునది. అట్టి మార్పు లేనిది అవ్యయము. "సదృశం త్రిషు లింగేషు సర్వాసు చ విభక్తిషు । వచనేషు చ సర్వేషు యన్న వ్యేతి తదవ్యయమ్ ॥ కనుక ప్రకృతమున, అవ్యయము కానట్టి (నామవచకమగు) "అన్తః" శబ్దము ఆద్యుదాత్తము. సముద్రశ్చ మధ్యం చాన్తశ్చ (వా 17/2); పరో అన్తః పృథివ్యాః (వా23/62) అవ్యయమున కుదాహరణ అన్తర్యచ్ఛ మఘవన్ (వా 7/4); [26]

సూత్రము : పరః ప్రధానే ॥

పరిమళ : ప్రధానము (ముఖ్యము) అను అర్థమును కల్గిన "పరః" అను శబ్దము ఆద్యుదాత్తమగును. జాతః పరో అన్యో అస్తి ॥ (వా 8-36); ఇయం వేదిః పరః (వా 23/62) [27]

సూత్రము : మాత్రా చ పరిమాణే ॥

పరిమళ : పరిమాణ వాచకమగు (కొలతను సూచించు)"మాత్రా" శబ్దము ఆద్యుదాత్తమగును. కస్య మాత్రా న విద్యతే (వా23/47) గోస్తు మాత్రా న విద్యతే (వా 23-48) మాతృ శబ్దము తృతీయ కారాదు [28]

సూత్రము : దక్షిణా చ ॥

పరిమళ : దక్షిణా శబ్దముచే 'దక్షిణ' అను ప్రాతిపదికమున

గ్రహించవలెను. కనుక లింగత్రియ మందలి సర్వ విభక్తులయందు దక్షిణా శబ్దము ఆద్యుదాత్తమగును. దక్షిణా యజ్ఞః (వా 17-40); దక్షిణా అప్సరసః (వా 18-42); దక్షిణం పార్శ్వమ్ ॥ [29]

సూత్రము : న దశ విశ్వకర్మా నిషద్యే న్ద్రస్య పాతు సదః సద్భ్యేషు ॥

పరిమళ : ఈ సూత్రములోనికి "దక్షిణా" అనునది అను వృత్తి వచ్చును. కాగ దశ, విశ్వకర్మా, నిషద్య, ఇంద్రస్య, పాతు, సదః మరియు సద్భ్యః అను వానిలో ఏదియైనను దక్షిణా శబ్దమునకు పర్వమందున్నచో, దక్షిణా శబ్దము ఆద్యుదాత్తముకాదు (న) ॥ దశ దక్షిణా దశ... (వా 16-64); దక్షిణా విశ్వకర్మా (వా13/55) ...దక్షిణతో నిషద్య ... (వా 19-62);...దక్షిణత ఇన్ద్రస్య... (వా 37-12); ... దక్షిణత; పాతు ... (వా 5/11); యమనేత్రా దక్షిణా సదః (వా 9/36); ... దక్షిణా సద్భ్యః (వా 9-35); [30]

సూత్రము : కర్ణః స్వా జ్ఞే ॥

పరిమళ : మానవావయవ వాచకమగు "కర్ణః" శబ్దము ఆద్యుదాత్తము. భద్రం కర్ణేభిః (వా 25-21); మానవావయవ వాచకము కాని "కర్ణ" శబ్దము ఆద్యుదాత్తముకాదు. ... కర్ణో గర్దభః (వా 24-40] [31]

సూత్రము : శ్రవశ్చ ॥

పరిమళ : శ్రవః । చ ॥

చకారముచే 'నపుంసకే'అనునది ఇచట కను వృత్తి వచ్చును. నపుంసకలింగ వాచియగు "శ్రవః" అనునది ఆద్యుదాత్తమగును. అగ్నే తవ శ్రవో వయః (వా 12-106) నపుంసకము కానిచో

శ్రివః ఆద్యుదాత్తము కాదు శ్రివశ్చమే శుతిశ్చమే (వా 18-1) [33]

సూత్రము : అన్ధో వీర్యే ॥

పరిమళ : అన్ధః । వీర్యే ॥

వీర్యార్థకము (శక్తి వాచకము) అగు "అన్ధ" శబ్దము ఆద్యుదాత్తమగును. అనస్థా న్ధో వో భక్షీయ (వా 3/20) వీర్యార్థకమగు అని చెప్పటచే "చీకటి" అర్థము గల అన్ధః శబ్దము ఆద్యుదాత్తము కాద. అన్ధన్తమః ప్రవిశంతి (వా 40/9). [34]

సూత్రము : ఏతా వర్ణే ॥

పరిమళ : ఏతా । వర్ణే ॥

వర్ణ (రంగు) వాచకమగు "ఏతా" అను శబ్దము ఆద్యుదాత్తమగును. ఏతా ఐన్ద్రాగ్నాః (వా 24-8) ॥ ఈ ఏతా శబ్దము పూర్వపరామర్శార్థకమగుచో ఆద్యుదాత్తముకానేరదు. ఉదా: ఏతా మే అగ్నే ... (వా 17/2) [35]

సూత్రము : రోహితశ్చ కేవలః ॥

పరిమళ : రోహితః । చ । కేవలః ॥

సమాసమందు లేనట్టి శుద్ధ "రోహిత" శబ్దము వర్ణవాచకమగుచో ఆద్యుదాత్తమగును. రోహితో ధూమ్రరోహితః (వా 24/2). 'ధూమ్రరోహిత' యందు రోహిత పదము సమాసగ్రస్తము కనుక అది ఆది స్వరితమయ్యెను. ఆద్యుదాత్తము కాదాయెను. [36]

సూత్రము : యన్త్రీ రాట్ ॥

పరిమళ : యన్త్రీ । రాట్ ॥

'రాట్' శబ్దమును పరమందు గల్గిన 'యన్త్రీ' శబ్దము ఆద్యుదాత్తమగును. యన్త్రీ రాట్ (వా 14/22) రాట్ పరమందు లేనిచో యన్త్రీ ఆద్యుదాత్తము కాదు. యన్త్ర్యసి యమనీ (వా 14/22). [37]

సూత్రము : ఓషధీ రనామన్త్రితే ॥

పరిమళ : ఓషధీః । అనామన్త్రితే ॥

అనామన్త్రితమగు (సంబోధ వాచకము కాని) "ఓషధీః" శబ్దము ఆద్యుదాత్తమగును. యా ఓషధీః పూర్వా...(వా 12-75) [38]

సూత్రము : సర్వ, విశ్వ మానుషాశాః స్వాహా వాజః పయో నమః ॥

పరిమళ : సర్వ, విశ్వ, మానుషా, ఆశాః, స్వాహా, వాజః, పయః మరియు నమః - అను ఈ శబ్దములు త్రిలింగము లందును ఆద్యుదాత్తములు. ఉదాహరణలు క్రమముగ సర్వే నిమేషా జజ్ఞిరే (వా 32-2); యత్ర విశ్వం భవత్యేక ... (వా 32-8); దైవ్యం మానుషా యుగా ...(వా 12-111): విశ్వా ఆశాః ప్రముంచన్... (వా 27-7); హింకారాయ స్వాహా వాజశ్చమే (వా 18-1) పయః పృథివ్యామ్ ... (వా 18-36); నమో హిరణ్య బాహవే ... (వా 16-17) ॥ [39]

సూత్రము : అసి, శివా సుషుదా పయస్వతీ యత్తే మధుమతీ ర్వర్చ స్వానోజిష్ఠో భ్రాజిష్ఠః శుష్మిణీ భద్రవాచ్యాయ, వర్ద్యేమేధ్యో యమాది త్యస్త్రితః సోమేన స్వసేత్యేతేషు ॥

పరిమళ : శివా, సుషదా, పయస్వతీ, యత్తే, మధుమతీః, వర్చస్వాన్, ఓజిష్ఠః, భ్రాజిష్ఠః, శుష్మిణీ, భద్రవాచ్యాయ, వస్వ్యః, మేధ్యః, యమః, ఆదిత్యః, త్రితః, సోమేన, స్వసా - అను ఈ పదములను పరమందున్నచో "అసి" అనునది ఆద్యుదాత్తమగును. పూర్వమందు "అసి" (సూ. 8) అనుదాత్తమని సామాన్యముగ చెప్పబడెను. దానికిది అపవాదము. ఉదాహరణలు క్రమముగ సుష్మాచాసి శివా ... (వా 1-27); ... చాసి సుషదా ... (వా 1-17); చాసి పయస్వతీ చ ... (వా 1-27); పృథివ్యామసి యత్తే ... (వా 5-9); భాగోఽసి మధుమతీః (వా 7-1); అసి వర్చస్వాన్ ... (వా 8-38); దేవేష్వ స్యోజిష్ఠః (వా 8-39); ... అసిభ్రాజిష్ఠః... (వా 8-40); త్వమసి శుష్మిణీ (వా 19-7); హోతరసి భద్రవాచ్యాయ (వా 21-61); చాసి వస్వ్యః (వా 29-3); ... చాసి మేధ్యశ్చ (వా 29-3); అసియమః (వా 29-14); అస్యాదిత్యో... (వా 29-14); అసిత్రితో (వా 29/14); అసిసోమేన (వా 29-14); దేవానమసి స్వసా ... (వా 34-10). [40]

సూత్రము : ధనదా రత్నధాభ్యాం చ ॥

పరిమళ : ధనదా రత్నధాభ్యామ్ । చ ॥

ధనదా, రత్నధా శబ్దములు పూర్వమందున్నచో "అసి" ఆద్యుదాత్తమగును. త్వం హి ధనదా అసి ... (వా 9-28); త్వం హి రత్నధా అసి (వా 26-21). [41]

సూత్రము : రాయోఽపోషే ॥
పరిమళ : రాయః । అపోషే ॥

అపోషే అనగ పోషశబ్దము కానటువంటి అని భావము. పోషశబ్దము పరమందు లేనిచో "రాయః" అనునది ఆద్యుదాత్త మగును. త్వే రాయోమే ...(వా 4-22); అపోషే అని చెప్పుటచే పోష శబ్దము పరమందున్నచో 'రాయ' శబ్దము ఆద్యుదాత్తము కానేరదు. ఉదా : ... రాయస్పోషేణ (వా 4-22) [42]

సూత్రము : న భాగమి శిషయోః ॥
పరిమళ : న । భాగమ్ - ఈ శిషయోః ॥

భాగమ్, ఈశిషే - అనుపదములు పరమందున్నచో పూర్వ మందున్న 'రాయ' శబ్దము ఆద్యుదాత్తము కాదు రాయో భాగం ...(వా 34 23); రాయ ఈశిషే (వా 17-71). [43]

సూత్రము : త్రిధా బద్ధహితయోః ॥
పరిమళ : త్రిధా । బద్ధ హితయోః ॥

బద్ధ, హిత శబ్దములను పరమందు గల్గిన "త్రిధా" శబ్దము ఆద్యుదాత్తమగును. త్రిధా బద్ధో వృషభో రో రవీతి (వా 17-91); త్రిధా హితం పణిభి ... (వా 17-92). [44]

సూత్రము : సుకృతమ్భూతే ॥
పరిమళ : సుకృతమ్ । భూతే ॥

భూతకాలార్థ వాచకమగు "సుకృత" శబ్దము ఆద్యుదాత్తము సుకృతః కర్తృభిర్భూత్ ॥ (వా 7-39); పుణ్యము అను అర్థమున

సుకృత శబ్దము ఆద్యుదాత్తము కాదు. ఉదా : సూక్తం చమే సుకృతం చ ... (వా 18-5) ॥ [45]

సూత్రము : ద్విరుదాత్తాని ॥

పరిమళ : ద్విః । ఉదాత్తాని ॥

వాక్యమందుగాని, మంత్రమందుగాని ద్వ్యుదాత్తమగు పదము (ఉదాత్త వర్ణములు రెండున్న పదము) ఆద్యుదాత్తమగును. అవి ఏవి అనినచో చెప్పదున్నారు. ఇది అధికార సూత్రము. క్రింది సూత్రములో చెప్పబోవు పదములు ద్విరుదాత్తములు. [46]

సూత్రము : బృహస్పతి ర్వనస్పతి ర్నరాశంసస్త నూనప్త్రే తనునపాన్నక్తో షా సోషాసా నక్తా ద్యావాపృథివీ ద్యావాక్షామాక్రతూ దక్షా భ్యామేతవా అన్వేతవా ఇతి చ ॥

పరిమళ : బృహస్పతిః (వా 17-40); వనస్పతిః (వా 20-45); నరాశం సః (వా 20-37); తనూనప్త్రే (వా 5-5); తనూనపాత్ (వా 20-37) నక్తోషాసా (వా 12-2); ఉషాసానక్తా (వా 20-41); ద్యావా పృథివీ (వా 17/20) ద్యావా క్షామా (వా 12-2); క్రతూదక్షా భ్యామ్ (వా 7-27); ఏతవై (వా 17-97); అన్వేతవై (వా 8-23) - ఈ పండ్రెండు పదములు అనామంత్రితములగునేని ఆద్యుదాత్తములు. ఇతరమగు అన్ని విభక్తులందున్న ఈ పదములు అవిశేషముగ ఆద్యుదాత్తములు. ఉత్తర సూత్రమందలి "చ" శబ్దముచే ఆ భావము తెలియును.

తనూనపాత్ శబ్దము కంటె "పథ" శబ్దము పరమందున్నచో తనూనపాత్ శబ్దము ఆద్యుదాత్తముకాదు. (అనంతభట్టు వ్యాఖ్య). ఉదా : తనూనపాత్పథ ఋతస్య ॥ (వా 29-26) [47]

సూత్రము : దేవతా ద్వన్ద్వాని చానామన్త్రితాని ॥

పరిమళ : దేవతాద్వన్ద్వాని । చ । అనామన్త్రితాని ॥

సంబోధనా వాచకములు (ఆమంత్రిణ పదములు) కానటువంటి దేవతా ద్వంద్వ వాచక పదములు ద్విరుదాత్తములు. సూత్రమందలి "చ" శబ్దము "పూర్వ సూత్ర విహితములగు శబ్దములు అనామంత్రితములగు నపుడే ద్విరుదాత్తములగును" - అని సూచించును. ఉదాహరణలు అగ్నీషోమాభ్యాం (వా 1/10); మిత్రావరుణాభ్యాం ... (వా 7-23). దేవతా ద్వంద్వములు కానిచో ఆ పదములు ద్వ్యుదాత్తములుకావు ఋక్సామయోః శిల్పే ... (వా 4/9); దీక్షా తపసోః ... (వా 4/2) అనున్త్రితము దేవతాద్వన్ద్వములు ద్విరుదాత్తములుకావు. ఉదా : ధేనుం మిత్రావరుణా ... (వా 7-70) ఆమన్త్రితములగు దేవతాద్వన్ద్వములకు ఆమన్త్రితస్వరమె యుండును. [48]

సూత్రము : ఇంద్రాబృహస్పతి భ్యామిన్ద్రాబృహస్పతీ ఇతితీ్రణి ॥

పరిమళ : ఇంద్రాబృహస్పతి భ్యామ్; ఇన్ద్రాబృహస్పతీ - అను ఈ రెండు పదములందు మూడు ఉదాత్తములు ఉండును. ఇంద్రాబృహస్పతి భ్యాం...(వా 7-23); ఇంద్రాబృహస్పతీ ఊరుభ్యామ్ (వా 25/6) [49]

సూత్రము : సర్వమగ్నా౩ ఇ లాజీ౩ ఞ్ఛా౩నితి త్రిమాత్రాణి చ ॥

పరిమళ : సర్వమ్ । అగ్నా౩ఇ । లాజీ౩న్ । శాచీ౩న్ । ఇతి ।

త్రిమాత్రాణి । చ ॥

అగ్నా౩ఇ, (వా 7-10) లాజీ౩న్, వా (23-8) శాచీ౩న్ (వా 23-8) ఈ పదములు ద్విరుదాత్తములు (సర్వోదాత్తములు). మరియు వీనియందలి ఆకార, ఈ కారములు త్రిమాత్రాకాలికములు. [50]

సూత్రము : ప్రణవశ్చ ॥

పరిమళ : ప్రణవః । చ ॥

"ఓమ్" అను ప్రణవము సర్వోదాత్తము. త్రిమాత్రాకాలికము. ఓం ఖం బ్రహ్మ...(వా 40-17)॥ [51]

సూత్రము : వివేశా౩ ఇతి చానుదాత్తమ్ ॥

పరిమళ : వివేశా౩ ఇతి చ అనుదాత్తమ్ ॥

అంత్యవర్ణము త్రిమాత్రాకాలికము (ప్లుతము) అయినపుడు వివేశా అనుపదము సర్వానుదాత్తమగును. భువన మా వివేశా౩ (వా 23-49) [52]

[నిజమునకి చట "అనుదాత్తమ్" అని చెప్పనక్కరలేదు. ఆఖ్యాత పదము సర్వానుదాత్తమని సూ 6-1 యందు చెప్పబడినది. కనుక వివేశా౩ యందలి అంత్యవర్ణము ప్లుతమగును అని చెప్పినచాలును]

సూత్రము : ఆసీ౩దితి చోత్తరం విచారే ॥

పరిమళ : ఆసీ౩త్ । ఇతి । చ । ఉత్తరమ్ । విచారే ॥ [53]

సూత్రము : పూర్వమన్తో దాత్తమ్ ॥

పరిమళ : పూర్వమ్ । అన్తోదాత్తమ్ ॥

పై రెండు సూత్రములను కలిపి వివరించుచుంటిమి. "వాక్యమందుగాని, పాదమందుగాని విచారార్థకమగు "ఆసీత్" అను పదము రెండుమార్లు ఉన్నచో, అందు పూర్వమందున్న ఆసీౣత్ అన్తోదాత్తమగును. తర్వాత నున్నది సర్వానుదాత్తమగును. అట్లే రెండింటియందు అంత్యవర్ణము త్రిమాత్రా కాలికము సంహితలో 33–74 మంత్రము నందు రెండు ఆసీత్ పదములున్నవి. రశ్మిరేషా మధః స్విదాసీౣ దుపరి స్విదాసీౣత్ ॥ (వా 33-74) [53, 54]

సూత్రము : ద్వన్ద్వం చేన్ద్రసోమ పూర్వం పూషాగ్ని వాయుషు ॥

పరిమళ : ద్వన్ద్వమ్ । చ । ఇన్ద్ర-సోమ-పూర్వమ్ । పూష-అగ్ని-వాయుషు ॥

దేవతా ద్వన్ద్వ సమాసమున పూర్వపదము ఇంద్ర సోమ పదములలో నొకటి యగుచు, ఉత్తర పదముగ పూష, అగ్ని, వాయు పదములలో నేవియున్నను, ఆ సమాసము అన్తోదాత్తమగును. ఇంద్రాపూష్ణోః ప్రియమప్యేతి...వా(25-25); ఇంద్రాగ్నీ గోష్యైః... (వా 2/15); ఇంద్ర వాయుభ్యాస్ ... (వా 7/8); బాహ్వోః సోమాపౌష్ణః...(వా 24/1). ఇట్లే మిగిలిన ఉదాహరణలను యథా సంభవముగ గ్రహించవలెను. [55]

సూత్రము : అగ్నిశ్చేన్ద్రే ॥

పరిమళ : అగ్నిః । చ । ఇన్ద్రే ।

దేవతా ద్వన్ద్వమందు అగ్ని పూర్వపదము, ఇంద్ర పదము

ఉత్తరపదమైనను, ఆ సమాసము అన్తోదాత్తమగును. ఉదా : అగ్నీ

న్ద్రాభ్యాం...(వా 7-32) [56]

సూత్రము : ఋక్సామ్ని చ ॥

పరిమళ : ఋక్ । సామ్ని । చ ॥

ద్వన్ద్వ సమాసమున పూర్వపదము 'ఋక్' ఉత్తర పదము సామ అయినచో, ఆ సమాసము అన్తోదాత్తమగును. ఉదా: ఋక్సా

మాభ్యాం సన్తరన్తః (వా 4-1) [57]

సూత్రము : యతో గతౌ ॥

పరిమళ : గత్యర్థకమగు "ఇణ్" ధాతు రూపమగు "యతః" అను పదము అన్తోదాత్తమగును. స్వర్యతో ధియా దివమ్ ..(వా 11/3). గత్యర్థకమనుటచే అవ్యయము యతః (ఎంగుండి) అనునది అన్తో దాత్తముకాదు యతో జాతః ప్రజాపతిః ..(వా 23-63) [58]

సూత్రము : పాయోర్విశః ॥

పరిమళ : పాయోః । విశః ॥

"పాయు" శబ్దము కంటె పరమందున్న "విశః" అనునది అన్తోదాత్తమగును. పాయుర్విశో అస్యా...(వా 13-11) [59]

సూత్రము : ఆయురర్యమోర్వ్వశ్యస్తిభ్యః ॥

పరిమళ : ఆయుః । అర్యమ ఊర్వశీ అస్తి భ్యః ॥

అర్యమ, ఊర్వశీ, అస్తి – వీనిలో నేదే నొక దాని కంటె పరమాగ నున్న "ఆయుః" శబ్దము అంతోదాత్తమగును....వరుణో అర్యమాయుః (వా 25-24); ఉర్వశ్యస్యాయురసి...(వా5-2)... కృష్ణమస్తి । ఆయోష్ట్వా...(వా 15-62-63).

ఈ ఆయుః అనుపదము అర్యమాదులకంటె అవ్యవధానముగ పరమందుండవలెనను నియమము లేదు. ఉదాహరణలలో ఇది స్పష్టమగుచున్నది. [60]

సూత్రము : అస్య రోచనా సౌ బోధా మే పారమ్పుర ఏతారో దివః కోఽహన్త్వమ్మహీం య ఈశ ఈనేనేభ్యః ॥

పరిమళ : అస్య అనుపదము ఈ క్రింద చెప్పిన రీతిలో దేనికంటె పరముగనున్నను, అది అన్తోదాత్తమగును. రోచనా, అసౌ, బోధా మే; పారమ్, పురఏతారః; దివః; కః, అహమ్, త్వమ్, మహీమ్, య ఈశే; ఈశానమ్ । రోచనా స్య (వా 3-7); అసావ్యస్య పితా ... (వా 10/20); బోధామే అస్య (వా 12-42); తమ స స్పారమస్య ...(వా 12/73); పురఏతారో అస్య (వా 17-14) దివో అస్య పృష్ఠమ్ (వా 23-50); కో అస్య వేద (వా 23-59); వేదాహమస్య (వా 13-60); ... త్వమస్య యన్తా (వా 34-58); ... మహో మహీమస్య (వా 33-29); ఈశే అస్య ద్విపదః (వా 23/3;) ఈశానమస్యజగతః (వా 27-35). [61]

సూత్రము : ప్రత్నాం యజ్ఞస్య హవిషః పాహీత్పాతం మధ్వో యజమానస్య హోతురజరాస్లో లోకేషు చ ॥

పరిమళ : ప్రత్నామ్, యజ్ఞస్య, హవిషః, పాహి, ఇత్, పాతమ్, మధ్వః, యజమానస్య; హోతుః; అజరాసః; లోకః – ఈ పదనొ

కందు పదములలో దేనినైనను పరమందు గల్గిన "అస్య" అను పదము అన్తోదాత్తమగును. అస్య ప్రత్నామ్ (వా 3/6); అస్య యజ్ఞస్య (వా 4/10); అస్య హవిషః (వా 6/11); అస్య పాహి (వా 26/23), అస్యేదిన్ద్రో వావృధే (వా 33/97); (ఈ రెండు మాధ్యందిన శాఖీయోదాహరణములు); అస్యపాతం (వా 7/31) అస్య మధ్వః (వా 9/18), అస్య యజమానస్య 22/22 అస్యహోతుః (వా 29/36); అస్యాజరాసః (వా 33/1); అస్యలోకః (వా 35/1) [62]

సూత్రము : అనుదాత్తమన్యత్ ॥
పరిమళ : అనుదాత్తమ్ । అన్యత్ ॥

పై రెండు సూత్రములందు చెప్పిన రీతిలోగాక, అన్య విధముగ నుండు "అస్య" అనుపదము సర్వానుదాత్తమగును. అద్యాతమస్య (వా 33/97); షడస్య వష్టిః ॥ నిహితాగుహాస్య ॥ [63]

సూత్రము : పక్తిహ్వసయోరన్త ఉదాత్త ఆదిర్వా ॥
పరిమళ : పక్తిః । హసయోః । అన్తః । ఉదాత్తః । ఆదిః । వా ॥

పక్తిః, హస - ఈ పదములలో ఒక వర్ణము ఉదాత్తము. ఉదాత్తము మొదటి యక్షరముపైన, లేక రెండవ అక్షరముపైన గాని ఉండవచ్చునని భావము. పచన్ పక్తిః; (వా 21/59); పుశ్చలూం హసాయ (వా 30/20); ఇవియె రెండింటికి ఉదాహరణలు. [64]

సూత్రము : వృద్ధం వృద్ధిః ॥
పరిమళ : సూత్రము 1-169 వ్యాఖ్యచూడుము. [65]

ద్వితీయాధ్యాయము సమాప్తము.

అధ్యాయము - 3

సూత్రములు 151. సంస్కార విధులు.

ఈ గ్రంథం "స్వర సంస్కారయోః ఛందసి నియమః" అనే ప్రతిజ్ఞతో ప్రారంభమయింది. కనుక స్వర సంస్కార సూత్రములకు అవసరమగు సంజ్ఞ పరిభాషలను చాల వరకు ప్రథమాధ్యాయమున చెప్పిరి. ప్రతిజ్ఞా వాక్యమున ఆరంభమందు "స్వర"ము చెప్పబడినది. అందుచే రెండవ అధ్యాయమున స్వర సంబంధమగు వివరములు చెప్పబడినవి. ఇక మిగిలినది "సంస్కారము". దీనికి సంబంధించిన సూత్రములు ఏడవ అధ్యాయాంతము వరకు చెప్పబడును.

పదపాఠము నుండి సంహితా పాఠమును కూర్చునపుడు భిన్న పదములు కలయును. అట్టి కలయికలో పూర్వపదాన్తము ఉత్తర పదాది వర్ణముల మేళనములో కలుగు మార్పులకు సంస్కారమని పేరు. ఈ మార్పులు సాధారణముగ వర్ణాగమ, వర్ణలోప, వర్ణ వికార ప్రకృతి భావములు; వర్ణాదేశ, వర్ణ వ్యత్యయములు. కాగ ఇకనీ చెప్పబోవు ఐదు అధ్యాయములలో వీనిని గురించిన చర్చ జరుగును. ఈ ప్రాథమికావగాహనతో ఈ అధ్యాయమును వివరించెదము.

సూత్రము : సంహితాయామ్ ॥

పరిమళ : "సంహితయందు" – ఇది అధికార సూత్రము. ఏడవ అధ్యాయము చివరి వరకు ఈ అధికారము వచ్చును. కాగ ఈ క్రింద చెప్పబోవు సంస్కారములు సంహితయందు జరుగును అని భావము.

సూత్రము : అర్థః పదమ్ ॥

పరిమళ : అర్థః । పదమ్ ॥

అర్థవంతమగు వర్ణ సముదాయమునకే పదమని సంజ్ఞ వచ్చును. అర్థమునకే పదమని పేరు. కాని వ్యవహారంలో వర్ణ సముదాయమునె పదమను చున్నారు. [2]

భాషయందలి శబ్దరాశి నంతటిని నాల్గు విధములగు పద సముదాయముగ విభజించిరి. వానినె నామ, ఆఖ్యాత, ఉపసర్గ నిపాతలుగ (సూ 8-53) చెప్పిరి. నిపాతలకర్థమున్నను, లేకున్నను, వానికి పాదపురణమందు ప్రయోజనమున్నది. కనుక వీనికి పదసంజ్ఞ సిద్ధించినది కనుకనె

క్రియా వాచకమాఖ్యాతముపసర్గో, విశేషకృత్ ।
సత్వాభిధాయకం నామ నిపాతః పాదపూరణః ॥ అను వ్యవహారము ప్రసిద్ధమైనది.

సూత్రము : పదాన్త పదాద్యోః సన్ధిః ॥

పరిమళ : పదాన్త పదాద్యోః । సన్ధిః ॥

ఈ సూత్రముచే "సంధి" అనగనేమొ చెప్పుచున్నారు. పూర్వపదాన్త వర్ణమునకు ఉత్తర పదాది వర్ణముతో, సంహితా పాఠమున, కలుగు మార్పు "సంధి" అనబడును. ఇది పరిభాషా సూత్రము. [3]

ఈ సంధి నాల్గు విధములు. 1. కేవలము స్వరముల మధ్య జరుగునది. ఉదా: ఆ + ఇదమ్ = ఏదమ్ ॥ వరుణ + ఇహ = వరుణేహ ॥ 2. కేవలము వ్యంజనముల మధ్య జరుగునది. ఉదా : సమ్ + యామి = సయ్యామి ॥ సమ్ + వపామి = సఀవపామి ॥ 3. స్వర

వ్యంజనములమధ్య జరుగునవి. ఉదా : ఇషే+త్వా=ఇషేత్వా ॥ ఊర్జే+త్వా=ఊర్జేత్వా ॥ 4. వ్యంజన స్వరముల మధ్య జరుగునవి. ఉదా : ఉత్ + ఏనమ్=ఉదేనమ్ ॥ ఇట్లు సంధి నాల్గు విధములు.

సూత్రము : న పరకాలః పూర్వకాలే పునః ॥

పరిమళ : న । పరకాలః । పూర్వకాలే । పునః ॥

ఉత్తర సూత్రము ప్రవర్తించిన తర్వాత, పూర్వ సూత్రమున కవకాశము వచ్చినను, తిరిగి పూర్వ సూత్రము ప్రవర్తించదు. కాలశబ్దము స్థాన వాచకము.

యాః ఓషధీః అని యుండగ, యాః కంటెనున్న విసర్గ సూ 4-38 చే యకారముగమారినది. యాయ్ ఓషధీః ఇపుడు సూ 4-127 చే యకారమునకు లోపము వచ్చును. కాగ యా ఓషధీః అని ఉండును. ఇపుడు సూ 4-58 ననుసరించి ఆకార ఓకారములకు సంధి చేయరాదు. 4-127 కంటె 4-58 పూర్వమందున్నది పర సూత్రము ప్రవర్తించిన తర్వాత అచట పూర్వ సూత్రము ప్రవర్తించదు. అవకాశమున్నచో ఇంకను ఉత్తర సూత్రము ప్రవర్తించ వచ్చును. [4]

[హ్యన్తరా కాలాః (3-5) ఇతి వక్ష్యతి । తత్రయః పరకాలః సన్ధిః పూర్వకాలే సన్ధౌ సతి పునః ప్రాప్తవన్న భవతి ॥ (ఉవటః) ॥]

సూత్రము : హ్యన్తరాః కాలాః ॥

పరిమళ : హి । అన్తరాః । కాలాః ॥

సంధికార్యములలో ప్రవర్తించుటయందు సూత్రములు పూర్వోత్తర పౌర్వా పర్యనియతములు. పూర్వ సూత్రము ప్రవర్తించిన తర్వాత, అంతకంటె ఉత్తర సూత్రము ప్రవర్తించవచ్చును. కాని అంతకంటె పూర్వమందున్న సూత్రము ప్రవర్తించరాదు. అని భావము.

[కాలాధికారః హిః అన్తరా యేషాం సంధికాలానాం తేహ్యన్తరాః కాలాః। కాలశబ్దః స్థాన పర్యాయః। ఉక్తముదాహరణమ్ ॥ (ఉవటః) ఇత హి శబ్దః ఉత్తరః యేషాం సంధికాలానాం తే హ్యన్తరాకాలాః। కాల శబ్దోఽత్ర స్థాన పర్యాయః ॥ (అనంతభట్టు)]

సూత్రము : విసర్జనీయః ॥

పరిమళ : ఇది అధికార సూత్రము. ఈ క్రింది సూత్రములచే చెప్పబడు కార్యములు విసర్గకు జరుగును. అని భావము. [6]

సూత్రము : చఛయోః శమ్ ॥

పరిమళ : పదాన్త విసర్గకంటె చకార, ఛకారములు పరమందున్నచో, ఆ విసర్గ శకారముగమారును. వాచఃచమే=వాచశ్చమే (వా 18-1) అగ్నిస్త్రీవయః ఛన్దః=అగ్నిస్త్రీవయశ్ఛన్దః ॥ (వా 14-18) [7]

సూత్రము : తథయోః సమ్ ॥

పరిమళ : పదాన్త విసర్గకంటె తకారముగాని, థకారముగాని పరమందున్నచో ఆ విసర్గ సకారముగమారును. ఆఖుః తే పశుః ఆఖుస్తేపశుః (వా 3-57), నమః తే నమస్తే ॥ (వా 16-1)

ఇక విసర్గకంటె పరమందు థకారమున్న పదము సంహిత యందులేదు. కనుక రూపోదాహరణము (లౌకికోదాహరణము) చూపుచుంటిమి. కః థకారః=క స్థకారః ॥ [8]

సూత్రము : ప్రత్యయ సవర్ణం ముది శాకటాయనః ॥

పరిమళ : ప్రత్యయ సవర్ణమ్ । ముది । శాకటాయనః ॥

శాకటాయనాచార్యుల మతమున, విసర్గకంటె పరముగ "ముత్" సంజ్ఞక వర్ణములు (శ, ష, స) ఉన్నచో, ఆ విసర్గ పర సవర్ణముగ మారును. అనగ క్రమముగ శ, ష, స – గమారును.

ఆశుః శిశానః→ఆశుశ్శిశానః (వా 17-33); అదితః షోడశాక్షరేణ→అదితి ష్షోడశాక్షరేణ (వా 9-34), దేవో వః సవితా→దేవోవ స్సవితా...(వా 1/1). [9]

సూత్రము : అవికారం శాకల్యః శషసేషు ॥
పరిమళ : అవికారమ్ । శాకల్యః । శషసేషు ॥

శాకల్యాచార్యమతమున, విసర్గకంటె శ, ష, స పరముగ నున్నచో, విసర్గ మార్పుచెందదు.

ఆశుః శిశానః→ఆశుః శిశానః; అదితిః షోడశాక్షరేణ→అదితిః షోడశాక్షరేణ; దేవోవః సవితా = దేవోవః సవితా. [10]

సూత్రము : ప్రకృత్యా కఖయోః పఫయోశ్చ ॥
పరిమళ : ప్రకృత్యా । కఖయోః । పఫయోః । చ ॥

సూత్రమందలి "చ" కారము పూర్వ సూత్రము నుండి శాకల్యః అనుపదమును ఈ సూత్రములోనికి అనువృత్తి చేయును. కాగ శాకల్యమతాను సారము, పదాన్త విసర్గకంటె క, ఖ, ప, ఫ వర్ణములున్నచో, విసర్గమార్పు చెందదు. విష్ణోః క్రమః→విష్ణోః క్రమః (వా 12-5); తతః ఖనేమ→తతః ఖనేమ (వా 11/22); సవితః ప్రసువ→సవితః ప్రసువ (వా 9/1); యాః ఫలినీః→యాః ఫలినీః (వా 12/89); [11]

సూత్రము : జిహ్వామూలీయోపధ్మానీయౌ శాకటాయనః ॥
పరిమళ : శాకటాయనాచార్యమతము ననుసరించి, విసర్గకంటె పరముగ కఖలున్నచో విసర్గ జిహ్వామూలీయముగను, ఫఫలున్నచో ఆ విసర్గ ఉపధ్మానీయముగను మారును; ఉదా : తతః ఖనేమ→తత≍ఖనేమ; విష్ణోః క్రమః→విష్ణో≍క్రమః । వసోః పవిత్రమ్→వసో≍పవిత్రమ్; యాః ఫలినీః→యా≍ఫలినీః ॥ [12]

సూత్రము : లుఙ్ముది జిత్పరే ॥

పరిమళ : లుఙ్ । ముది । జిత్పరే ॥

శ, ష, స వర్ణములు "ముత్" సంజ్ఞకములు. వర్గ ప్రథమ ద్వితీయాక్షరములు "జిత్" సంజ్ఞకములు. శ, ష, సలు కూడ జిత్ వర్ణములైనను పూర్వము చెప్పిన 9వ సూత్రములో వాని వినియోగము చూపబడినది. కనుక మిగిలిన 10 వర్ణములనే ఇచట గ్రహించవలెను. కాగ పదాన్త విసర్గకంటె ముద్వర్ణము (శ ష స) దానికంటె పరముగ జిత్ (కఖ, చఛ, టఠ, తథ పఫ) వర్ణమున్నచో ఆ విసర్గ సంహితయందు లోపించును. లుక్ అనగ లోపించుట అన్నః స్థః → అన్న స్థః (వా 3/20); స్థాలీభిః స్థాలీః → స్థాలీభిస్థాలీ (వా 19/27). [13]

సూత్రము : ఉపవసనే పీవః ॥

పరిమళ : పీవః అనుపదముకంటె, ఉపవసన శబ్దము పరముగ నున్నచో, పీవః యందలి విసర్గ లోపించును. పీవః ఉపవసనానాం→ పీవోపవసనానామ్ ... (వా 21-43); ఉపవసనేకిమ్ ? పీవో అన్నానామ్. [14]

సూత్రము : స ఓషధీమయోః ॥

పరిమళ : సః । ఓషధీ-ఇమయోః ॥

సః అనుదానికంటె ఓషధీ; ఇమ అనువానిలో ఏది పరమందున్నను, విసర్గ లోపించును. సః ఓషధీః→సౌషధీః (వా 12/36); సః ఇమామ్→సేమామ్ (వా 29-54).

విశేషము :

సః ఓషధీః అని ఉన్నపుడు, ఈ ప్రస్తుత సూత్రం (3-15) లేకపోయినచో, సః యందలి విసర్గకు లోపమురాదు. సూ 4-38

ననుసరించి విసర్గ యకారమగును. మరల సూ 4-127 ననుసరించి ఆ యకారము లోపించును. కాగ స ఓషధీః అనియెయుండును. అపుడు సూ 4-58 ప్రవర్తించదు. అట్లు ప్రవర్తించుటను సూ 3-4 నిషేధించుచున్నది. కాని సౌషధీః, సేమామ్ అను ప్రయోగము లున్నవి. కనుక వానిని సాధించుటకు ఈ సూత్రము (4-15) స సః లోని విసర్గకు యకారము నిషేధించి, లోపమును చెప్పిరి. కనుక ఇచట యకారలోపమును చెప్పు సూ 4-127 ప్రవర్తించుట కవకాశములేదు. కనుక సూ 4-58 ప్రవర్తించును. ఇపుడు సూ 3-4 చే నిషేధము లేదు కనుక స ఓషధీః=సౌషధీః, అనియు, అట్లే సూ 4-54 ప్రవర్తించగ స + ఇమామ్ =సేమామ్ అను రూపమును సిద్ధించును.

ఈ సూత్రము (3-15) చెప్పబోవు సూ 4-38 కి అపవాద మగును. ఇట్లు సాధారణ సూత్రమును చెప్పుటకు పూర్వమె దాని అపవాదను చెప్పుటను ప్రతి ప్రసవముందురు.

[మాధ్యందినా నాముదాహరణమ్। అత్రకంఠ్యపూర్వో... (4-38) ఇతి యకారే కృతే, యవయోః పదాన్తయోః (4-127) ఇతి లోపే, యద్యపి రూపం సిద్ధ్యతి (4-158) తథాపి న పరకాలః పూర్వకాలే పునః (3-4 సూ) ఇతి సిద్ధి నిషేధాత్ అయమారంభః ప్రతి ప్రసవార్థమ్...ఇతి అనంతభట్టః]

సూత్రము : వ్య ఞ్జనే చ ॥

పరిమళ : సః యొక్క విసర్గ కంటె వ్యంజనము పరముగనున్నను, విసర్గలోపించును. సః నః → స నః (వా 3/26) సః జాయసే = స జాయసే (వా 15/28) ॥ [16]

సూత్రము : స్య ఏష చ ॥

పరిమళ : స్యః, ఏషః వీని విసర్గ కంటె వ్యంజనము

కంటె వ్యంజనము పరముగ నున్నచో, విసర్గ లోపించును. స్యాః రాథ్యః → స్య రాథ్యో (వా 23-13); స్యాః వాజీ → స్య వాజీ (వా9–14); ఏషః చ్ఛాగః=ఏషచ్ఛాగః (వా 25-26)॥ [17]

సూత్రము : ని శబ్దో బహులమ్ ॥

పరిమళ : పదాన్త్యయమగు "ని" శబ్దము (పదావయవో ని శబ్దః) బహుళముగ లోపించును. చత్వారి శృంగా త్రయో... (వా 17/91) (శృంగాణి త్రియః); పదా విచక్రమే (పదాని విచక్రమే) (వా 34/43). బహుళమని చెప్పుటచే కొన్ని స్థలములలో లోపించదు. అఘ్న్యా నామాని (వా 8/43); కొన్నిచోట్ల కేవలము ఇకారమాత్రమే లోపించును. ఏమన్త్సాదయామి=ఏమని సాదయామి. (వా 13/53). కొన్ని స్థలములందు నకారములోపించి ఇకారము మిగిలును. ఇష్కర్తార మధ్వరస్య (నిష్కర్తారమ్ అధ్వరస్య) (వా 12-110). ఇచట పదాది యందున్న నకారమాత్రము లోపించినది. బహుళమని చెప్పుటచేతనే ఈ విధమగు మార్పుల నూహించనగును. అని వైయాకరణులు "బహుళ" పదమును నిర్వచించిరి. [18]

సూత్రము : అనితావధ్యాయే ॥

పరిమళ : న ఇతౌ = అనితౌ । అధ్యాయే ॥

ఇచట నుండి ఈ అధ్యాయములో కొన్ని ఆగమ, వికారాది అంతః పదకార్యముల చెప్పబడుచున్నవి. "ఇతి" ని పరమందు గల్గిన పదమునందు మాత్రము ఆ కార్యములు ప్రవర్తింపవు శ్రేయః కరః శ్రేయస్కర అని అగును. కాని ఇతి తర్వాతనున్నచో విసర్గ సకారముగమారదు. శ్రేయస్కరేతి ॥ (వా 10/28); చతుష్పాః చతుస్పా ఇతి (వా 2-16); స్వర్ణామ్ స్వః సామితి (వా 34-20). ధూర్షాహే - ధూః సహే ఇతి (4-33) దూడభః-

దుర్ధభ ఇతి (వా 3/36) వః ర్షదః - వనసద ఇతి (వా 33/1) అవరస్పరాయ - అవరఃపరాయ ఇతి (వా 3/19)

ఇచట నుండి ఈ అధ్యాయమున అని (అధ్యాయ శేషమని) చెప్పుటచే గత సూత్రములచే విధించు కార్యములకు ఈ నిషేధము వర్తించదు. కనుకనె తవః తరమ్ ఇతి = తవస్తరమితి ॥ ఇచట సూత్రము 3-8 చే విసర్గ సకారముగ మారెను. ఆ సూత్రము ఈ సూత్రము కంటె పూర్వమందున్నది. కనుక నిషేధము వర్తించదు. (అతేరితికరణో పరత్రావస్థితేఽపి సకారో విద్యత ఏవ, అస్యావధేః ప్రాగ్భూతత్వాత్ ॥ [19]

సూత్రము : ఇతివచ్చర్చాయామ్ ॥

పరిమళ : ఇతివత్ । చర్చాయామ్ ॥

ఒక పదమును రెండుసార్లు పలుకుచు, వానిని "ఇతి"తో వేఱు చేసినచో, ఆ రెండవమారు చెప్పబడిన పదమునకు "చర్చా" పదమని సంజ్ఞ. అట్టి చర్చాపదమునందు కూడ, పూర్వ సూత్రమున ఇతి విషయమున చెప్పినట్లే, లోపాగమవికారాది అంతః పదకార్యములు జరుగవు. శ్రేయస్కరః ఇతి శ్రేయః కరః; (వా 10-28) చతుష్పాః ఇతి చతుః పాః (వా 2/16). స్వర్షామ్ ఇతి స్వః సామ్ (వా 34/20) సుశ్చన్ద్రః ఇతి సు చన్ద్రః (వా 15/43) మొదలగునవి

లోపాగమవికారాః స్యుర్నైవేతికరణే యథా ।

అవగ్రహస్తు చర్చాయామితినా చోపదిశ్యతే॥ అనిఅభియుక్తిః.

[ఇతి శబ్దే పరే యథా లోపాగమాదివికారా న భవన్తి తథా చర్చా సంజ్ఞాయామపి న భవన్తి ఇత్యుపదిశ్యతే । అవగ్రహస్తు భవత్యేవ ॥] [20]

సూత్రము : కకారపకారయోః సకారమ్ ॥

పరిమళ : "విసర్జనీయమునకు" అని అధికార సూత్రము నుండి వచ్చును. కకార, పకారములు పరముగ నున్నచో పూర్వపదాన్త విసర్గ సకారముగ మారును. ఇదియును అధికార సూత్రము. వాస్తవమునకు కంఠ్యస్వరోపధయగు విసర్గకు సకారము వచ్చును. అకంఠ్యస్వరోపధయగు విసర్గకు షత్వము వచ్చును. ఈ వివరములను తర్వాతి సూత్రములందు సోదాహరణముగ చెప్పుచున్నారు. [21]

సూత్రము : భావ్యుపధః షకారమ్ ॥

పరిమళ : భావి అనగ అకంఠ్యస్వరములు. వీనిని ఉపధగ గల్గిన పదాన్త విసర్గకంటె కకార, పకారములలో నేదియైన పరమందున్నచో, ఆ విసర్గ షకారముగ మారును. ఇదియును అధికార సూత్రమే. కనుక ఉదాహరణలు తర్వాతి సూత్రములలో చూడవలెను. [22]

సూత్రము : ఆవిర్నిరిడ ఇడాయా వసతిర్వరివః ॥

పరిమ : ఆవిః, నిః, ఇడః, ఇడాయాః, వసతిః, వరివః–ఈ పదముల యొక్క విసర్గకంటె కకార, పకారములు పరముగనున్నచో, పూర్వ సూత్రములందు చెప్పినట్లు ఆ విసర్గ సకారముగగాని, షకారముగ గాని మారును. ఆవిః కృణుష్వ→ఆవిష్కృణుష్వ (వా 13/13); నిః పరః – నిష్పరః (వా 6–36); ఇడః పదే→ ఇడస్పదే (వా 15/30); ఇడాయాః పదమసి – ఇడాయాస్పదమసి (వా 4/22); వసతిః కృతా→వసతిష్కృతా (వా 12/79) వరివః కృణోతు→వరివస్కృణోతు (వా 5/37). [23]

సూత్రము : దివోఽకకుత్పృథివ్యోః ॥

పరిమళ : దివః । అకకుత్పృథివ్యోః ॥

దివః అనుశబ్దము తర్వాత, కకుత్, పృథివీ శబ్దములు కంటె భిన్నములగు వానికి పూర్వమందున్న కకార, పకారాది పదములు పరముగనున్నచో వానికి పూర్వమందున్న విసర్గ సకారముగ మారును. దివః పుత్రియ → దివస్పుత్రియ (వా 4/35); దివస్పృష్ఠే ... (వా 15-64); పాక్షికమగు ఈ సూత్రము పూర్వము చెప్పిన 3-21 నకు అపవాదము. దివః కకుత్ → దివః కకుత్ (వా 3-12); దివః పృథివ్యాః → దివః పృథివ్యాః పరియోజః (వా 29/53) [24]

సూత్రము : రాయః సహసః పోషపుత్రయోః ॥

పరిమళ : రాయః, సహసః పదములకంటె క్రమముగ పోష, పుత్ర శబ్దములు పరమగుచో పూర్వమందున్న విసర్గ సకారమగును. రాయస్పోషేణ (వా 4/22); సహసస్పుత్రః (వా 11/70) [25]

సూత్రము : తమసోఽపరస్తాత్ ॥

పరిమళ : తమసః కంటె "పరస్తాత్" శబ్దమును మినహాయించి, మిగిలిన పకారాది పదములుండినచో, తమసః యొక్క విసర్గ సకారముగమారును. తమసః పృథివ్యామ్ → తమసస్పృథివ్యామ్ (37/16) [27]

సూత్రము : అధ్వనో రజసో రిషః స్పృశస్పాతౌ ॥

పరిమళ : అధ్వనః, రజసః, రిషః, స్పృశః – ఈ శబ్దముల విసర్గకు "పా" ధాతు శబ్దము పరముగనున్నచో విసర్గ సకారమగును. అధ్వనస్పాతు (వా 4-19); రజసస్పాతు (వా 17/60); రిషస్పాతు (వా 18/73) రిషస్పాహి (వా 3/48); సంస్పృశస్పాహి (వా37/11) [28]

సూత్రము : అధ్వనస్కుర్వతి చ ॥

పరిమళ : అధ్వనః । కురు । ఇతి । చ ॥

అధ్వనః అనుపదము కంటె "కురు" అనుపదము పరముగ నున్నచో పూర్వమందున్న విసర్గకు సకారము వచ్చును. అధ్వనః కురు → అధ్వన స్కురు (వా 26/1) [29]

సూత్రము : సమాన పదే చ ॥

పరిమళ : ఏకపద మందున్న విసర్గ సకారముగగాని, షకారముగ గాని కకార పకార సాన్నిహిత్యమున యథాక్రమముగ మారును. శ్రేయస్కరః (వా 10-28); భూయస్కరః (వా 10-28) ఆయుష్పాః (వా 22-1) [30]

సూత్రము : పరావవసానే ॥

పరిమళ : పాదాంతమందున (వాక్యాంతమున) "పరి" అను పదమున్నచో, దానికి పూర్వమందుండు విసర్గకు సకారము వచ్చును. దివ ఓషధయస్పరి ॥ (వా 12-91). ఇందు పరిపాదాన్తమందున్నది. అట్లు పాదాన్తమున లేనిచో విసర్గ సకారముగమారదు. తమగ్నే హేడః పరితే వృణక్తు ॥ (వా 13-45) [31]

సూత్రము : కవిష్కరత్కృధిషు ॥

పరిమళ : కవిః, కరత్, కృధి – ఈ పదములకు పూర్వమందున్న విసర్గ సకార, షకారములను (యథాయోగం) నొందును. వసుః కవిః – వసుష్కవిః (వా 15-36); వస్యసః కరత్ – వస్యసస్కరత్ (వా 3-58) పునః కృధి → పునస్కృధి (వా 4-14) ॥ [32]

సూత్రము : కృషీశ్చ కృధౌ సకారమ్ ॥

పరిమళ : కృషీః । చ । కృధౌ । సకారమ్ ॥

కృషీః అనుపదము కంటె కృధౌ అనుపదము పరముగ నున్నచో, పూర్వముదలి విసర్గ సకారము నొందును. కృషీః కృధి→ కృషీస్కృధి (వా 4-10). ఇచట విసర్గ ధావ్యవధ యగుటచే

షకారము ప్రాప్తించుచుండగ దానిని వారించి సకారము విధింప బడెను. [33]

సూత్రము : సదో ద్యోర్నమస్కృతం పితాపథేషు ॥

పరిమళ : సదః, ద్యోః, నమః – ఈ పదముల కంటె క్రమముగ కృతమ్, పితా, పథ. శబ్దములు పరమగుచో పూర్వముదున్న విసర్గకు సత్వ, షత్వములు యథాయోగముగ నగును. సదః కృతమ్→ సదస్కృతం (వా 13-8); ద్యోష్పితా (వా 2-11); నమస్పథే (వా 18-54). [34]

సూత్రము : పత్యౌ తాలవ్య స్వరోదయే ॥

పరిమళ : పత్యౌ। తాలవ్య స్వరోదయే ॥

పతి శబ్దమందలి చివరి స్వరము తాలవ్యమగుచో (ఇ, ఈ, ఏ) ఆ పదమునకు పూర్వముందున్న విసర్గ సకారముగ మారును. వాచస్పతిమ్ (వా 8-45); బ్రహ్మణస్పతే (వా 34-58); వాచస్పతయే (వా 7-1). [35]

సూత్రము : పదే చ ॥

పరిమళ : పూర్వ సూత్రమందు చెప్పిన పతి శబ్దము వ్యస్తపదమై యుండవలెను. అప్పుడె పూర్వ సూత్రము వర్తించును. పదైక దేశమగుచో వర్తించదు ఉదా : జాతః ప్రజాపతిః → జాతః ప్రజాపతిః (వా 23-63). [36]

సూత్రము : న పరుషః పరుషి ॥

పరిమళ : న । పరుషః । పరుషి ॥

పరుషః శబ్దము కంటె పరుష పదము పరమగుచో పూర్వ మందున్న విసర్గకు సత్వము రాదు. (ప్రకృతి భావమె యుండును).

పరుషః పరుషస్పరి (వా 13/20). ఇది సమాన పదే (3–30) సూత్రమున కపవాదము. [37]

సూత్రము : వాజపతిర్వాస ఏదధిషు రన్తః పర్మవ్యేనాన్తః పార్శ్వ్యమితి॥

పరిమళ : వాజపతిః, వాసః, ఏదధిషుః, అన్తః పర్మవ్యేన, అన్తః పార్శ్వ్యమ్ – అను ఈ పదముల విసర్గకు కకారపకారములు పరమందున్నను సత్వ, షత్వములు రావు పూర్వ సూత్రమందలి నిషేధవాచకమగు నకారము ఇందులోనికి అనువృత్తి వచ్చును. వాజపతిః కవిః (వా 11–25); వాసః పల్పూలీమ్ (వా 30–12) ఏదిధిషుః పతిమ్ (వా 30–9); అన్తః పర్మవ్యేన (వా 39–8), అన్తః పార్శ్వ్యం (వా 39–9). ఇందు మొదటి పదమునకు సూ 3–32 చేతను, మిగిలిన వానికి 3–30 చేతను సత్వషత్వములు రావలసి యుండగ ఈ సూత్రము నిషేధించును. [38]

సూత్రము : అహః పతౌరేఫమ్ ॥

పరిమళ : పతి శబ్దమును పరమందు గల్గిన అహః శబ్ద విసర్గకు రేఫయగును. అహః పతయే – అహర్పతయే స్వాహా (వా 9–20) 3–30 చే సత్వము. కాని ఈ సూత్రంచే సత్వము నిషేధింపబడి రేఫ విధించబడినది. [39]

సూత్రము : పరశ్చ మూర్ధన్యమ్ ॥

పరిమళ : ఇది అధికార సూత్రము. ఈ క్రింద చెప్పబోవు సూత్రముల చే విధింపబడు లోపాగమాది వికారములతోపాటు, విసర్గకు పరమందున్న దన్త్యవర్ణము మూర్ధన్య వర్ణముగ మారును. [40]

సూత్రము : స్వర్ధూః సాంసహయోః ॥

పరిమళ : పూర్వ సూత్రమందున్న (3–39) "రేఫమ్" అనునది ఇచటకు అనువృత్తి వచ్చును. కాగ స్వః, ధూః ఈ పదముల కంటె

క్రమముగ సామ్, సహ అనుపదములు పరముగనున్నచో, తత్పూర్వ మందున్న విసర్గకు రేఫయగును. మరియు పరమందున్న దన్త్యము (సకారము) మూర్ధన్యము (షకారము) అగును. స్వః సామ్→ స్వర్షామ్ (వా34-20) ఘృః సాహా→ఘృర్షాహా (వా4-33) [41]

సూత్రము : ఉకారం దుర్దే ॥

పరిమళ : (ఉకారమ్। దుః । దే) దుః అనుశబ్దము కంటె పరముగ దకారమున్నచో, విసర్గ ఉకారముగను, దన్త్యదకారము (పరమందున్నది) మూర్ధన్యడకారముగ మారును. దుః దభః → దూడభో రథ (వా 3/36) కొందరి మతమున "డఢౌ" ళళ్హా వేకేషామ్ అను (4-146) సూత్రముచే "దూళభోరథః" అనియు అగును. [42]

సూత్రము : నాశే చ ॥

పరిమళ : చకారముచే పూర్వ సూత్రము నుండి గుః అనునది, ఉకారమున్ను, ఇందులోనికి వచ్చును. దుః శంబె పరముగ "నాశ" పదము పరముగ నున్నచో విసర్గకు ఉకారము, నకారమునకు మూర్ధన్యణత్వమును వచ్చును. దుః నాశః → దూణాశః ఇది లౌకికోదాహరణము. మాధ్యందిన, కాణ్వశాఖలందు ఉదాహరణము దొరకుట లేదు. [43]

సూత్రము : పురో దాశే ॥

పరిమళ : పురః శబ్దము కంటె పరముగ నున్న "దాశే" శబ్దము లోని దకారమునకు డత్వము, తత్పూర్వమందున్న విసర్గకు ఉత్వము వచ్చును. పురః దాశః → పుర ఉడాశః→పురోడాశః (వా19-20); సూ 4-55. [44]

సూత్రము : అనసో వాహౌ సకారో డకారమ్ ॥

పరిమళ : సకారాన్త 'అనస్' శబ్దము కంటె 'వాహ' అనుపదము పరముగనున్నచో, పూర్వమందున్న సకారము డకారమగును. అనస్ వాహ→అనడ్వాహమారభామహే (వా 35-13) [45]

సూత్రము : ఓకారమతః సిఞ్చతౌ సోపధః ॥

పరిమళ : ఇతః అనుపదము కంటె పరముగ "సిఞ్చ" అను పదము న్నచో, పూర్వమందున్న అకార విసర్గలకు (సోపధముగ)

ఓకారమును, సకారమునకు షత్వమును వచ్చును. (సు 3-40)
ఇతః సించతి → ఇతో౽షించతి ॥ (వా 19-2) [46]

సూత్రము : షడ్ఢశ దన్తయోః సంఖ్యా వయో౽ర్థయోశ్చ ॥

పరిమళ : షట్ । దశదన్తయోః । సంఖ్యా వయోః । అర్థయోః । చ ॥ షట్ అనుపదము కంటె క్రమముగ సంఖ్యా, వయోవాచకము లగు దశ, దంత్య పదములు పరమగుచో, షట్‌లోని సోపాధిక టకారము ఓకారముగును. పరమందున్న దన్త్యదకారము మూర్ధన్య డ కారమగును. షట్ దశ → షోడశ చ మే (వా 18-15); షట్ దన్తాః అస్య అనే అర్థంలో షట్ దన్తా → షోడన్తః అని అగును. వయోవాచకమునకు సంహితలో ఉదాహరణ లేదు. [47]

సూత్రము : త ఆఘాదనాడమ్బరాత్ ॥

పరిమళ : త । ఆఘాత్ । అనాడమ్బరాత్ ॥

ఆడమ్బర శబ్దమును పూర్వమందు కలిగియుండనట్టి ఆఘాత శబ్దము యొక్క దన్త్య "త" కారము మూర్ధన్య 'ట' కారమగును. దారు ఆఘాతః → దార్వాఘాటః (వా 24-35) ఆడమ్బర పదము పూర్వమున్నచో "ఆడమ్బరా ఘాతమ్ (వా 30-19) [48]

సూత్రము : వన సదే౽వేటో రేఫేణ ॥

పరిమళ : వనః । సదే । అవేటః । రేఫేణ ॥

వేట్ శబ్దము కంటె పరమందు లేనటువంటి వన శబ్దమునకు సదశబ్దము పరముగనున్నచో, వన సద శబ్దముల మధ్య రే ఫాగమమును, సకారమునకు షత్వమును అగును ॥ వన సదః → వనర్షదో వాయవో ... (వా 33-1); అవేట్ అని చెప్పుటచే వేట్ శబ్దము పూర్వమందున్నచో పైన చెప్పిన మార్పులు రావు. వేడ్వనసదే... (వా 17-12). [49]

సూత్రము : పత్యౌచ సకారేణ ॥

పరిమళ : పత్యౌ । చ । సకారేణ ॥

సూత్రమందలి చకారముచే పూర్వ సూత్రము నుండి 'వనః' అనునది అనువృత్తి వచ్చును. కాగ వన శబ్దము కంటె పతి శబ్దము పరమగుచో ఆ రెండింటి మధ్య (పకార పూర్వమందు) సకారము ఆగమముగ వచ్చును. వన పతిః → వనస్పతిః (వా 29-35). [50]

సూత్రము : ఋతావరౌ చ పతిపరయోః ॥

పరిమళ : ఋత, అవర శబ్దములకంటె పతి, పర అనునవి క్రమముగ పరమందున్నచో, పకారమునకు పూర్వమందు సకారాగమమగును. ఋత పతే→ఋతస్పతే (వా 27-34) అవర పరాయ→అవరస్పరాయ (వా 30-19) [51]

సూత్రము : తద్బృహతౌ కరపత్యోస్తలోపశ్చ ॥

పరిమళ : తత్, బృహత్ అనుశబ్దములకంటె క్రమముగ కర, పతి శబ్దములు పరమగుచో, వీనికి పూర్వమందు సకారము ఆగమముగ వచ్చును. మరియు సకారమునకు పూర్వమందున్న తకారము లోపించును. తత్ కరాన్ → తత్ స్ కరాన్ → తస్కరాన్ (వా 11-78); బృహత్ పతిః → బృహత్ స్ పతిః→ బృహస్పతిః (వా 25-19). [52]

సూత్రము : పరి కృతే షకారేణ ॥

పరిమళ : "పరి" శబ్దము కంటె కృధాతురూపము (పదము) పరమగుచో, క కారమునకు పూర్వమందు షకారము ఆగమముగ వచ్చును. పరికృతాః → పరిష్కృతాః ... (వా 21-42) [53]

సూత్రము : చన్ద్రే సు శకారేణ ॥

పరిమళ : "సు" అనుపదము కంటె "చంద్ర" అనుపదము పరమ

గుచో చకారమునకు పూర్వమందు, శకారము ఆగమముగవచ్చును.
సు చన్ద్రి → సుశ్చన్ద్రి సర్పిషః (వా 5-43) [54]

సూత్రము : దుధుక్షన్ ధో దకారమ్ ॥

పరిమళ : "దుధుక్షన్" శబ్దములోని "ధ" కారము సంహితలో దకారముగ (చతుర్థాక్షరము తృతీయాక్షరముగ) మారును.
సహస్రధారాం బృహతీన్దుదుక్షన్ ... (వా 33-28) [55]

సూత్రము : భావిభ్యః సః షం సమానపదే ॥

పరిమళ : "భావి"-అ కంఠ్యస్వరములు. (సూత్రం 1-46) వదాన్త మందలి భావి వర్ణములకంటె పరముగు సకారము సమాన పదమందు షత్వము పొందును. గోస్థానమ్ (వా 1-25) పరమే స్థి→పరమేష్ఠి (వా 8-54); సు సావ→సుషావ (వా 19-2) సీ సధామ→సీషధామ (వా 25-46); ప్రత్యుదాహరణలు - ధ్రువసదః - ధ్రువసదః (వా 9-2); విసీమతః సురుచః (వా 13-3).

సూత్రము : అనుస్వారాచ్చ తత్పూర్వాత్ ॥

పరిమళ : సమానపదే అనునది ఈ సూత్రములోనికి అనువృత్తిగ ఇచటకు వచ్చును కాగ సమాన పదమందలి భావి స్వరమును పూర్వమందు గల్గిన అనుస్వారము కంటె పరముగనున్న సకారమునకు షత్వము వచ్చును. తపూంషు (వా 13-10); హవీంషి ... (వా 19-20). తత్పూర్వాదితికిమ్? భావి స్వరము పూర్వమందు లేనిచో అనగ అ, ఆలు ఉన్నచో సకారమునకు షత్వమురాదు. మనాంసి । (వా 17-41) [57]

సూత్రము : కరేఫాభ్యాం చ ॥

పరిమళ : ఈ సూత్రములోనికి కూడ "సమానపదే" అనునది అనువృత్తిగ వచ్చును. అకంఠ్యస్వరముల నుపధగ గల్గిన సమాన

పదమందు, కకార రేఫల కంటె పరమగు సకారము షకారముగ మారును. దిక్ సు → దిక్షు ... (వా 16-6); ఋక్షు, గీర్షు, ధూర్షు ఇత్యాదులుదాహరణలు. [58]

సూత్రము : నే సీదతేః ॥

పరిమళ : "ని" కంటె పరమగు సీదధాతు రూపమందలి సకారమునకు షత్వమగును. ని సీదత → నిషీదత (వా 7-34). [59]

సూత్రము : ససాద చ ॥

పరిమళ : 'ని' కంటె పరమగు 'ససాద' లోని సకారమునకు కూడ షత్వమగును. ని ససాద → నిషసాద ధృతవ్రతః (వా 10-27) [60]

సూత్రము : ఓకారాత్సు ॥

పరిమళ : పదాన్త ఓకారము కంటె పరమగు "సు"లోని సకారము షత్వము నొందును. మో సు నః → మో షు ణః (వా 3-46). [61]

సూత్రము : ఊశ్చాపృక్తమ్ ॥

పరిమళ : ఏకవర్ణః పద మపృక్తమ్ (సూ 1-151); అపృక్తమగు ఊకారము కంటె పరమగు "సు" యొక్క సకారమునకు షత్వము వచ్చును. ఊర్ధ్వ ఊ షు ణః (వా 11-42). [62]

సూత్రము : అభేశ్చ ॥

పరిమళ : "అభి" అనుదాని కంటె పరమగు సకారమునకు షత్వమగును. అభిసించామి → అభిషించామి (వా 9-30) [63]

సూత్రము : పరేశ్చ సించతేః ॥

పరిమళ : ఉపసర్గయగు "పరి" అనుదాని కంటె పరమగు సించధాతువు యొక్క సకారమునకు షత్వమగును. పరి సించతి → పరి షించతి ॥ (వా 20-28) [64]

సూత్రము : అవ్యవహితేఽపి ॥

పరిమళ : అకారవ్యవహితము (అవ్యవహితము) ఐనను, అభికంటె పరమగు సించధాతు సకారమునకు షత్వము వచ్చును. అభి అసించన్ → అభ్యషించన్ (వా 10/1). [65]

సూత్రము : వేర్యుదయః ॥

పరిమళ : "వి" అను ఉపసర్గను పూర్వమందు గల్గి, యకారమును పరమందు గల్గిన "స" కారమునకు షత్వము వచ్చును. వి స్యామి→ విష్యామి (ఆయుషో...) (వా 12-65)। యకారము పరమందు లేనిచో షత్వమురాదు. విస్వః పశ్య (వా 7/45) [66]

సూత్రము : హేర్మథోదయః ॥

పరిమళ : హేః, మథః ఉదయః హి కంటె పరమగు సకారమునకు పరముగ మ థ వర్ణములున్నచో అట్టి సకారమునకు షత్వము వచ్చును. హి స్మ → హి ష్మా తే ... (వా 3-46); హి స్థ → ఆపో హి ష్ఠా మయో ... (వా 11-50). [67]

సూత్రము : ద్యవేశ్చ ॥

పరిమళ : సూత్రమందలి "చ" కారముచే స్మ-స్థలు అనువృత్తములగును. ద్యవి కంటె పరమగు స్మ, స్థలలోని సకారమునకు షత్వమగును. ద్యవి స్థ → ద్యవిష్ఠ (వా 33-53) స్మకు ఉదాహరణమృగ్యము. [68]

సూత్రము : నేః స్త్యాస్తనోః ॥

పరిమళ : 'ని'ః అను ఉపసర్గ కంటె పరమగు స్త్యా, స్తన్ ధాతువుల సకారమునకు షత్వమగును. నిః స్త్యాయతామ్ → నిష్ట్యాయతామ్ (వా 6-15); నిస్తనిహి → నిష్టనిహి దురితా (వా 29-56) [69]

సూత్రము : తతక్షే ॥

పరిమళ : "తతక్షుః" అనుదానిని ఉత్తర పదముగ గల్గిన "నిర్" ఉపసర్గ సంబంధియగు విసర్గకు సకార, షత్వములు వచ్చును. నిస్, (నిర్) + తతక్షుః → నిః తతక్షుః → నిస్తతక్షుః → నిష్టతక్షుః ॥ (వా 17-92). [70]

సూత్రము : అనోః స్తువన్త్యామ్ ॥

పరిమళ : "అను" - ఈ ఉపసర్గ కంటె పరముగనున్న "స్తువన్తి" లోని సకారమునకు షత్వము వచ్చును. అను స్తువన్తి → అనుష్టు వన్తి పూర్వథా" (వా 33-97); [71]

సూత్రము : దుః ష్వప్న్యమ్ ॥

పరిమళ : దుః అను ఉపసర్గ కంటె పరముగనున్న స్వప్న్యమ్‌లోని సకారమునకు షత్వము వచ్చును దుః స్వప్న్యమ్ → దుః ష్వప్న్యం సువ ... (వా 35-11); ఇచట షత్వము నిపతించబడెను. సూత్రము 3-56 ఇచట ప్రవర్తించదు. సకారమునకు విసర్గ వ్యవధానమున్నది. కనుక ఈ సూత్రించే షత్వం నిపతించబడెను. [72]

సూత్రము : వన్దారుర్మాకిః ॥

పరిమళ : వన్దారుః, మాకిః అనుపదముల విసర్గకు తథయోః సమ్ (3-8) అను సూత్రముచే ప్రాప్తించు సకారమునకు షత్వము వచ్చును. వన్దారుః తే → వన్దారుస్తే → వన్దారుష్టే (వా 12-42); మాకిః తే → మాకిస్తే → మాకిష్టే (వా 13-11) [73]

సూత్రము : సహేః పృతనాయాః ॥

పరిమళ : "పృతనా" శబ్దము కంటె పరమగు 'సహే' శబ్దము యొక్క సకారమునకు షత్వము నిపతించబడెను. ఇచట సకారము అభావి వర్ణము కంటె పరమగుటచే సూత్రం 3-56 వర్తించదు. పృతనా సాహ్యాయ → పృతనా షాహ్యాయ (వా 18-68). [74]

సూత్రము : సఖిరం శురదితిః ॥

పరిమళ : సఖిః అంశుః అదితిః వీని విసర్గకు తథయోః సమ్ సూ (3-8) అను సూత్రముచే సత్వము ప్రాప్తించగ, ఆ సకారము నకు "ష" త్వము వచ్చును. సఖిః తవ → సఖిష్టవ (వా 12-36) అంశుః తే → అంశుష్టే (వా 5-7); అదితిః త్వా → అదితిష్ట్వా దేవీ (వా 11-61). [75]

సూత్రము : వాయు రగ్నిరగ్నే రేకాక్షరే ॥

పరిమళ : వాయుః, అగ్నిః, అగ్నేః, వీని విసర్గ సకారమునకు ఏకాక్షర పదము పరమగుచో, సకారము షకారముగ మారును. విసర్గ సకారముగ మారుటకు సూ 3-8 ప్రవర్తించవలెను. అది 'ష' కారమగుటకు తకారాదియగు ఏకాక్షర వర్ణమై యుండవలెను. వాయుః తే → వాయుష్టే (వా 14-14); అగ్నిష్టే (వా 13/24); అగ్నేః త్వా → అగ్నేష్ట్వా (వా/2-11) ॥ ఏకాక్షరమనుటచే అగ్నేః తనూః → అగ్నేస్తనూః (వా 1-15) అనియె యుండును. షత్వ టత్వములురావు. [76]

సూత్రము : సకార పరే చ ॥

పరిమళ : ఏకాక్షర పదము కంటె సకారము పరముగ నున్నచో ఆ ఏకాక్షర పదమునకు పూర్వమందున్న విసర్జనీయ సకారమునకు షత్వము వచ్చును. బృహస్పతిః త్వా సుమ్నే → బృహస్పతిష్ట్వా సుమ్నే (వా 4-21), ప్రజాపతిష్ట్వా సాదయతు (వా 13-17); సకారపర ఇతి కిమ్ ? విష్ణుస్త్వా క్రమతామ్ (వా 1-9); సవితుస్త్వా ప్రసవే ॥ (వా 1-31). [77]

సూత్రము : మాతృభిరర్చిభిః పాయుభిర్వరుత్రీః ॥

పరిమళ : మాతృభిః, అర్చిభిః, పాయుభిః, వరుత్రీః – ఈ పదముల యొక్క విసర్గకు సూ3-8 చే సకారము ప్రాప్తించగ ఆ సకారము

షత్వము నొందును. మాతృభిః త్వా→మాతృభిష్ట్వా (వా 12-38); అర్చిభిః త్వమ్ → అర్చిభిష్ట్వమ్ (వా 12-32); పాయుభిష్ట్వమ్ (వా 33-84); వరుత్రీః త్వా → వరుత్రీష్ట్వా దేవీః (వా 11-61) [78]

సూత్రము : షాత్తథౌ మూర్ధన్యమ్ ॥

పరిమళ : షకారము కంటె పరమగు తకార, థకారములు క్రమముగ మూర్ధన్యములుగ (ట, ఠ) మారును. పూర్వ సూత్రము లందు చూపిన ఉదాహరణలను గ్రహించవచ్చును. వరుత్రీష్ట్వా. [79]

సూత్రము : ప్రకృత్యా నానాపదస్థే తకారే ॥

పరిమళ : ఈ క్రింద చెప్పబోవు స్థలములలో (పదములలో) సకారము సమాన పదస్థమగు సకారము కంటె పరముగ తకారము న్నచో, ఆ సకారము కూడ ప్రకృతి భావమునె పొందును. అనగ పూర్వ సూత్రములచే ప్రాప్తించు షత్వాదికములు రావని భావము. కనుక నిది పూర్వ సూత్రముల కపవాదము. [80]

సూత్రము : అనుసన్తనోతు, బృహస్పతిసుతస్య సుసమిద్ధాయ సుసందృశమ భిసత్వాభి సంవిశన్తు సుసస్యా అతి స్థూలమ్ముసతే పత్నీసంయాజాన్ క్రతుస్థలాజ్ఞిసక్థో దివిస్పృహా హృదిస్పృశా హృదిస్పృశం హింసీర్వ్రక్సామయోర్వృక్సామాభ్యాం తిత్తిరిః సీసేన సీసాః సీసమ్వృశుసని గోసని ప్రతిస దృజ్ ప్రతి సదృక్షాసరచతుస్త్రింశత్ ॥

పరిమళ : ఈ దిగువ చెప్పిన 26 పదములలో సకారమునకు సూ 3-56, 57, 58, 76, 77, 80 త్రములచే యోగ్యతానుసారముగ షత్వము రావలసియుండగ, ఈ సూత్రము షత్వమును నిషేధించి (వారించి) ప్రకృతి భావమునె విధించు చున్నది-

1. అనుసన్తనోతు 2. బృహస్పతి సుతస్య (వా 8-9); 3. సుసమిద్ధాయ (వా 3-2) 4. సుసన్దృశం (వా 3/52) 5 అభిసత్వా

(వా 17-37); 6. అభిసంవిశస్తు (వా 13-25) 7. సుసస్యాః (వా 4-10) 8. అతి స్థూలం (వా 30-22) 9 ముసలే 10. పత్నీ సంయాజాన్ (వా 19-29); 11. క్రతుస్థలా (వా 15/15); 12. అక్ష్ణ స్తోకః (వా 24/4) 13. దివిస్పృశా (వా 15/27) 14. హృదిస్పృశం (వా 15-44). ఈ పదువాల్గింటికి సూత్రం 3-56 భావ్యపథయగుటచే సకారమునకు షత్వము రావలసియుండగ ఈ సూత్రము నిషేధించినది. 15. హింసీః (వా 8/1). దీనికి అనుస్వారాచ్చతత్పూర్వాత్" (3-57 సూత్రం) చే సకారమునకు షత్వము వచ్చును. దానిని ఈ సూత్రము వారించినది. 16. ఋక్సామయోః (వా4-9); 17.ఋక్సామాభ్యాం (వా 4/1) ఈ రెండింటికి కరేఫాభ్యాం చ (సూ3-58) చే సకారమునకు షత్వప్రాప్తి. కాని ఈ సూత్రంచే నిషేధము. 18. తిత్తిరిః (వా 24/36) (తిత్తిరిస్తే సర్వాణామ్). ఇచట తిత్తిరి విసర్గకు ఈ ఉదాహరణలో సూ 3-76, 3-77; 3-80 లచే విసర్గకు సత్వము సత్వమునకు షత్వము ప్రాప్తించగ, దానిని నిషేధించినది. 19. సీసేన (వా 19-80); 20. సీసాః (వా 23/37); 21. సీసం (వా 18-13) 22. వశుసని (వా 19-48); 23 గోసని (వా 8-12) 24. ప్రతి సద్వృజ్ (వా 17-81) 25. ప్రతి సదృక్షాసః (వా 17-84) 26. చతుస్త్రింశత్ ... (వా 25-41) ఇందుగల 19-25 పదములలో భావ్యపథచే షత్వప్రాప్తి. కాని దీనిచే నిషేధము. 26వ పదమున భావ్యపదకు విసర్గ వ్యవధానమున్నది. నిజమే తపతమున చతుః శబ్ద సంబంధి పదములన్నిటి యందును షత్వము వచ్చుచున్నది. కాని ఈ పదమందు షత్వమురాదని చెప్పుటకే ఇచట పఠింపబడెను. [81]

సూత్రము : ఋకార రేఫారుదయ శ్చ ॥

పరిమళ : సకారము కంటె పరముగ ఋకారముగాని, రేఫగాని, అర్ గాని యున్నచో ఆ సకారమునకు ప్రకృతి భావమెదుగును.

తిసృభిః (వా 14-28); తిస్రశ్చ (వా 18-24) విసర్జనమ్ (వా 1-15) ఇవి క్రమముగ ఋ, రేఫ, అర్ లకు దాహరణలు. [82]

సూత్రము : పృథివి దివ్యుపరిచర్షణి శకుని యాసిభ్యః ॥

పరిమళ : పృథివి, దివి, ఉపరి, చర్షణి, శకుని, యాసి – ఈ పదముల కంటె పరమగు సకారమునకు సూ 3-56 చే షత్వము ప్రాప్తించు చుండగ, ఈ సూత్రము షత్వమును నిషేధించుచున్నది. కావున ప్రకృతి భావమెయుండును. ఉదా : పృథివి సదన్త్వా (వా 9-2); దివి సదం (వా 9-2); ఉపరి సదో (వా 9-36); చర్షణీ సహాం (వా 28-1, శకుని సాదనే (వా 25-3); అవయాసిసీష్ఠాః (వా21-3) [83]

అవతారిక :- ఇంత వరకు విసర్గకు సత్వప్రాప్తి, సకారమునకు షత్వ ప్రాప్తి, తన్నిషేధములు వివరింపబడినవి. ఇకనిపుడు నకారము ణకారముగ మారుటను చెప్పుచున్నారు

సూత్రము : ఋషరేఫేభ్యో నకారో ణకారం సమానపదే ॥

ఏకపదమందు ఋకార, రేఫ, షకారము వీనిలో దేని కంటె నైనను నకారము పరముగనున్నచో, ఆ నకారము ణకారముగ మారును. నృణామ్ (వా 11-27). పూష్ణః (వా 1-10); పూర్ణా

సూత్రము : స్వరయువహ కపైశ్చ ॥

పరిమళ : స్వరము (అచ్చు), య, వ, హ, కవర్గ, పవర్గ వర్ణము లతో వ్యవధానమున్నను పూర్వ సూత్రమున చెప్పిన ఋ, రేఫ, ష కారముల తర్వాతనున్న న కారమునకు ణత్వము వచ్చును. నృమనాః → నృమణాః (వా 12-18) ఇచట ఋ కార నకారము

లకు పవర్గీయమకారం, అకారములతో వ్యవధానమున్నను. నకారమునకు ణత్వము వచ్చినది. ఇట్లే పురీషవాహనః → పురీషవాహణః (వా 11-44); ప్రవాహనః → ప్రవాహణః (వా 5-31);

పూర్వ సూత్రమున ఋ, ష, రేఫ లని చెప్పుటచే హవ్యవాహనః (వా 5-31) అనుచోటు నకారమునకు ణత్వములేదు. సమానపదే అని చెప్పుటచే ప్రనో యచ్ఛతు (వా 9-29) అనుచోట నకారమునకు ణత్వము వారింపబడెను. [85]

సూత్రము : నిషణ్ణాయ, రథవాహణమిన్ద్ర ఏణమ్పరిణీయతే సమిన్ద్రణ ఉరుష్యా ణో రక్షా ణః ఘా ణః పుణః షు ణా సత్యా స్వర్ణారి ణౌ ప్రణ ఆయూంషి ॥

పరిభాష : ఈ క్రింది పదములలోని నకారమునకు ణత్వము నిపతించుచున్నారు. సూ 3-84, 85 లచే ణత్వము సిద్ధించుటలేదు. కనుక ప్రత్యేకముగ విధించవలసి వచ్చెను.

1. నిషణ్ణాయ (నిషన్నాయ) ఇచట రెండు నకారము లున్నవి. అందు మొదటి నకారమునకు ణత్వము వక్ష్యమాణ సూత్రము "తవర్గేచ" (4-93) చే నిషేధము. ఇక రెండవదానికి నకార వ్యవధానముచే ణత్వము సిద్ధించుటలేదు. కనుక ఈ రెండింటికి ఈ సూత్రముచే ణత్వము నిపతించబడినది. నిషణ్ణాయ స్వాహా (వా 22-8). ఇట్లే రథవాహనం ఇచట రేఫ నకారముల మధ్య థ కారముతో వ్యవధానమున్నది. కనుక ణత్వము రాదు. అందుచే ఈ సూత్రము ఆ ణత్వమును విధించినది రథవాహణం (వా29-45).

ఇక మిగిలిన ఈ పదములు అసమాన పదములు కనుక వీని యందలి నకారమునకు ణత్వము సిద్ధించదు. అందుచే ణత్వనిపతనము చేసిరి. ఇన్ద్ర ఏణమ్ (వా 29-13); పరిణీయతే (వా 33-75);

సమిద్ధ్రో (వా 8-15); ఉపహ్వానః (3-26); రక్షాణః (వా 3-30); షూ ణః (వా 3/46); షుణః (వా 27-41); షు ణ సఖ్యా (వా 20-81); స్వః న → స్వర్ణః → స్వర్ణః (వా 18-50); అస్థూరి ణో (వా 2-27); ప్రణ ఆయూంషి (వా 23-32). ఈ పదములు ఈ క్రమములోనున్నపుడే అందలి న కారమునకు ణత్వము నిపతించ బడినది లేనిచో ణత్వము రాదు. ఉదా : భగ ప్ర నో జనయ... (వా 34-36). [86]

సూత్రము : పరి ణో ఇతి శాకటాయనః ॥

పరిమళ : శాకటాయనాచార్యమతాను సారము పరి కంటె పర మందున్న "నః" అనుదానికి ణత్వము వచ్చును. (ఇచట సమాన పదము కానందున ణత్వము వచ్చుటలేదు. కనుక నిపతనము) ఈ ణత్వపాఠము శాకటాయన, కాణ్వశాఖలందె కలదు. మాధ్యందిన శాఖ యందు లేదు. పరిణో రుద్రస్య (వా 16-50). మాధ్యందిన శాఖలో "పరి నో రుద్రస్య" అని యుండును. [87]

సూత్రము : ప్ర నేతి నుదాతి హినో మినామ్ ॥

పరిమళ : నేతి, నుదాతి – ఇవి తిపానిర్దేశములు. అనగ నీ, నుద ధాతువులు. హినోమి వికరణ ప్రత్యయ సహిత రూపము. కనుక "హిన్" ధాతువు యొక్క వికరణ ప్రత్యయ సహిత రూపములనే గ్రహించవలెనని సూచించబడెను. కాగ

ప్రపూర్వమందుగల నీ, నుద, వికరణ ప్రత్యయ సహిత హిన్ ధాతు రూపముల, నకారమునకు ణత్వమువచ్చును. అసమాన పదములగుటచే 4-84 సూత్రముచే ణత్వము సిద్ధించుటలేదు. కనుక నిపాతనము చెప్పబడెను.

1. ప్రనుదా నః → ప్రణుదా నః సపత్నాన్ (వా 15-1).
2. ప్రనయ → ప్రణయ దేవావ్యమ్ (వా 11-8).
3. ప్రహినోమి → ప్రహిణోమి దూరం (వా 35-19). [88]

సూత్రము : ప్రకృత్యా పదాన్తీయః ॥

పరిమళ : పదాన్తమందున్న నకారమునకు ప్రకృతి భావమె యుండును. సూ 3-84 చే ణత్వము సిద్ధించుట కవకాశమున్నను ఈ సూత్రము ణత్వసిద్ధిని నిషేధించుచున్నది

పితౄన్ (వా 19-70); పూషన్ (వా 34-41); అగ్నిన్ (వా3-47) [89]

సూత్రము : ని వని నసః ప్రపీనమ్ ॥

పరిమళ : ఈ సూత్రములోనికి పూర్వసూత్రమునుండి ప్రకృత్యా అనునది అనువృత్తి వచ్చును కాగ, ని, వని, నసః, ప్రపీనమ్-

ఈ పదములలోని నకారమునకు సూత్రము 3-84చే ణత్వమున కవకాశమునన్న, ఈ సూత్రము ణత్వమును నిషేధించి, ప్రకృతి భావమునె విధించుచున్నది నకారమునకు ప్రకృతి భావమె అగును.

నీకాశాః (వా 24-18); క్షత్రవని (వా 1-17); వార్ధ్రీనసస్తే (వా 24-39) అపాం ప్రపీనమగ్నే (వా 17-87) [90]

సూత్రము : శ్రీమనా ఇత్యేకే ॥

పరిమళ : కొందరి మతమున "శ్రీమనాః" శబ్దములోని నకారమునకు కూడ ప్రకృతి భావమెయుండును. ణత్వము రాదు. మాధ్యందిన మతమున ప్రకృతి భావమెవచ్చును. శ్రీమనాః శతపయాః (వా 17-56); కాని కాణ్వమతమున ణత్వము ప్రాప్తించును.

శ్రీమణాః శతపయాః [91]

సూత్రము : ఇంద్రాగ్నీ, చిత్రభానో వార్త్రఘ్నం దుఃష్వప్న్యం ధ్రువ యోనిః, పురోఽనువాక్యాభిః, పురోఽనువాక్యశ్చర్మమ్నమ్ ॥

పరిమళ : ఈ దిగువ చెప్పిన ఎనిమిది పదములలోని నకారమునకు ణత్వమును నిషేధించి, ప్రకృతి భావమునె నిపతించిరి. 1. ఇంద్రాగ్నీ ఇంద్రాగ్నోర్వ్యృగుజ్జిమ్ (వా 2-15) ; 2. చిత్రభానో వా (20-87);

3. వార్త్రఘ్నం .. (వా 10-8); 4. దుఃష్వప్న్యం .. (వా35-11); 5. ధ్రువయోనిః ... (వా14-1); 6. పురోఽనువాక్యాభిః... (వా 20-12); 7. పురోఽనువాక్యాః ... (వా 20-12); 8. చర్మమ్నం...(వా 30-15). [92]

సూత్రము : తవర్గే చ ॥

పరిమళ : 3-84 సూత్రముచే ణత్వము ప్రాప్తించుట కవకాశమున్న నకారమునకంటె తవర్గీయ వర్ణము పరమందున్నచో, ఆ నకారమునకు ప్రకృతి భావమె యగును. ణత్వము రాదు. తృమ్పన్తు హోత్రాః (వా 8-15); ఆక్రన్దదగ్నిః; అవక్రన్దేన... (వా 25-1) [93]

సూత్రము : పాదనన్తర ఋకారే ॥

పరిమళ : "ష" కంటె పరముగనున్న నకారము, ఋకారమును పరమందు గల్గియున్నచో ప్రకృతి భావమునె కల్గియుండును. ఉగ్రస్త్వేషన్నృమ్ణః...(వా 33-80) [94]

సూత్రము : శిలిసి వర్గమధ్యమ వ్యవహితేఽపి ॥

పరిమళ : శి, లి, సి అనగ శకార, లకార, సకారములు ఇచట వర్ణ నిర్దేశము ఇకారము చేర్చి చేయబడినవి (సూ 1-40). వర్గ మధ్యమనగ క చ ట త ప-వీనిలో మధ్యవి అనగ చవర్గ, టవర్గ, తవర్గలు. కాగ "ఋషురేఫేభ్యో నకారో ణకారం..." (3-84) అను సూత్రముచే నకారమునకు ణత్వము చెప్పబడినది. కాని ఆ ఋకార, రేఫ, షకారములకు నకారమునకు మధ్య శ, ల, స వర్ణములుగాని, చవర్గ, టవర్గ, తవర్గాక్షరములుగాని యున్నచో ఆ నకారమునకు "ణ"త్వము రాదు. ప్రకృతి భావమేయుండును.

శకార వ్యవధానము : దృశానః (వా 12-1); కృశానుః (వా 5-32) లకార వ్యవధానము. నిరృతిః క్లేత్యేన (వా 25-2) (నిర్జ్జల్త్యేన) సకారవ్యవధానము : రసేన (వా 19-94) ; చవర్గ వ్యవధానము :-

ప్రాచీనం జ్యోతి : (వా 20-42); రోచనా (వా 3-7); టవర్గ వ్యవధానము -త్రైష్టుభేన (వా 11-9); అనుష్టుభేన (వా 11-11): తవర్గ వ్యవధానము-రథినో (వా 29-57); ఆర్త్నీ ఇమే (వా 29-41)

సూత్రము 3-85 నందు వ్యవధానముండదగు వర్ణములు చెప్పబడినవి తద్భిన్నవర్ణములచే వ్యవధానమున్నచో నకారమునకు ణత్వము సిద్ధించునని తెలియుచున్నను, ఈ సూత్రము స్పష్ట ప్రతిపత్తి కొరకు చెప్పబడినది.

[95]

ఇంతటితో నకారమునకు ణత్వము విధి నిషేధములను చెప్పుట యైనది. ఇక నిపుడు క్రొత్త విషయమును ప్రారంభించుచున్నారు.

సూత్రము : దీర్ఘమ్ ॥

పరిమళ : ఇది అధికారసూత్రము. ఈ పద పాఠమున కొన్ని పదములు హ్రస్వాంతములుగ నుండును. అనగ పదాన్త వర్ణములు హ్రస్వములుగ నుండును. కాని అవియే సంహితయందు దీర్ఘాంతములగును. అనగ దీర్ఘములగును. అట్టి దీర్ఘవిధానము ఈ క్రింది సూత్రములలో చెప్పబడుచున్నది. [96]

సూత్రము : అశ్వరశ్మిమతిసుమతి శ్వసుతచారయఘృణి సేదిమేన్ద్రియ ధారయ చిత్రభజ్ గురవయునాశ్వస్యహృదయ ఘుష్యర్తాభ్యవతాధ్వర్చ శక్తిపురుశచి వకారే ॥

పరిమళ : ఈ దిగువ చెప్పిన 25 పదములకంటె వకారము పరముందున్నచో ఆ పదాన్త స్వరమునకు సంహితలో దీర్ఘమగును.

1. అశ్వ-అశ్వావతీ (వా 12-81); 2. రశ్మి-రశ్మీవతీ (వా 15-63)
3. మతి-మతీవిదే (వా 21-12); సుమతి-సుమతీవృధః (వా 21-12);
5. శ్వ-శ్వావిద్వ్యామీ (వా24-33); 6 సుత-సుతావతః (వా20-88).
7. చారయ-చారయావృషన్ (వా 23-21); ఘృణి-ఘృణీవాన్

(వా 24-39) 9. సేదిమ-సేదిమావయమ్ (వా 25-15); ఇన్ద్రియ-ఇన్ద్రియావాన్ (వా 6-27) 11. ధారయ - ధారయావసూని (వా 6-8); చిత్రి-చిత్రావసో (వా 3-18) 13. భంగుర-భంగురావతామ్ (వా 11-26); వయున - వయునావిదేక; (వా 5-14) 15. అశ్వస్య-అశ్వస్యావిశస్తా (వా 25-42); 16. హృదయ - హృదయావిధిః (వా 18-23) 17. ఘుష్య - ఘుష్యావిశస్త (వా 25-41); ఋత - ఋతావాన్మహిమం (వా 12-111) 19. అభి-అభీవర్తః (వా 14-23); ఆవత - ప్రావతావచః (వా 12-88) 21. అధి-అధీవాసంయా (వా 25-39); అర్చ-అర్చావిశ్వానరాయ (వా 33-23) 23 శక్తి-శక్తీవన్తో (వా 29-46); పురు-పురూవసో (వా 33-81) 25 శచి-శచీవసో (ఇతర శాఖలలోనిదీయుదాహరణ) [97]

సూత్రము : నాశ్వవద్ధిరణ్యాత్ ॥

పరిమళ : న। అశ్వవత్ । హిరణ్యాత్ ॥

హిరణ్యశబ్దముకంటె పరముగనున్న అశ్వవత్ శబ్దమునందలి శ్వవర్ణమునకు దీర్ఘము రాదు. హిరణ్యవదశ్వవత్ (వా 8/63) "ఇదియు పరశాఖీయులకు సంబంధించినదియె." అని అనన్తభట్టు వ్యాఖ్య. [98]

సూత్రము : అభివిఖ్యేషం వీర విశ్వ వత్స వృత్ర వాజయన్తేషు ॥

పరిమళ : ఈ సూత్రములోనికి పూర్వసూత్రమునుండి "న" (నిషేధవాచకము) అనువృత్తి వచ్చును "అభి" అను పదముకంటె విఖ్యేషం, వీర, విశ్వ, వత్స, వృత్రి, వాజయన్త అను పదములలో నేది పరముగ నున్నను, అభి దీర్ఘాంతముగ మారదు.

అభిఖ్యేషం (వా 1-11); అభివీరో (వా 17-37); అభివిశ్వే (వా 2-18) అభివత్స (వా 26-11); అభివృత్రం (వా 18-69);

అభివాజయన్తః (వా 18-74); సూ 3-97 చే "అభి"కి దీర్ఘం ప్రాప్తించుచుండగ ఈ సూత్రముచే నిషేధమీస్థలములందు మాత్రం చెప్పబడెను. [99]

సూత్రము : అశ్వస్య వాజన ఇతి చ ॥

పరిమళ : అశ్వస్య శబ్దముకంటె వాజిన శబ్దము పరముగనున్నచో అశ్వస్యకు దీర్ఘముురాదు. అశ్వస్యవాజినస్త్వచి (వా 23-37) [100]

సూత్రము : విశ్వ సహ భువ పుషవసుషు ॥

పరిమళ : "విశ్వ" శబ్దముకంటె సహ, భువ, పుష, వసు – ఈశబ్దములలోనేది పరముగనున్నను, విశ్వా యని దీర్ఘము వచ్చును. విశ్వాసహాఃవసే (వా 7-36); విశ్వాభువే (వా 33-23) విశ్వాపుషం (వా 35-45); విశ్వావసుః (వా 2-3) [101]

సూత్రము : నర హ మిత్రేషు చ ॥

పరిమళ : ఈ సూత్రములోని చకారముచే పూర్వసూత్రమందలి "విశ్వ" అనునది ఇచటకనువృత్తి వచ్చును. 'విశ్వ' కంటె నర, హా, మిత్ర శబ్దములు పరముగనున్నచో 'విశ్వా' యని దీర్ఘమగును. విశ్వానరాయ (వా 33-23), విశ్వాహా శర్మ (వా 17-48); విశ్వామిత్ర ఋషిః (వా 13-57) [102]

సూత్రము : తిష్ఠాద్యుదాత్తమ్ ॥

పరిమళ : 'తిష్ఠ' అను పదము అద్యుదాత్తమగునేని. సంహితయందు దీర్ఘమునొందును. తిష్ఠారథమధి... (వా 10-22), అద్యుదాత్తము కానిచో దీర్ఘమురాదు. ఆతిష్ఠ వృత్రహన్... (వా 8-33) [103]

సూత్రము : ప్ర వణ శృంగ యా సేషు ॥

పరిమళ : "ప్రి" కంటె పరమందు వన, శృంగ, యాస పదములు ఉన్నచో ప్రి దీర్ఘము నొందును. ప్రావణేభిః (వా 12-50) ప్రా శృంగా మాహేన్ద్రాః (వా 24-17); ప్రాయాసాయ (వా 40-11) [104]

సూత్రము : ని వారహారయో రనవగ్రహే ॥

పరిమళ : ని । వారహారయోః । అనవగ్రహే ॥ 'ని' అను ఉపసర్గ కంటె అనవగ్రహయగు వార, హార శబ్దరూపములు పరమగుచో ఉపసర్గ (ని) కు దీర్ఘము వచ్చును. నీవారాశ్చ...(వా 18-12); నీహారేణ.. (వా 17-31) [105]

సూత్రము : నావ నయామి ॥

పరిమళ : న। అవ। నయామి ॥

నయామి అనుపదము పరముగనున్నచో, అవ లోని అంతిమ స్వరము దీర్ఘము చెందదు. తర్వాత సూత్రమందు నకారమును పరమందు గల్గిన అవ శబ్దమందలి అంతిమ స్వరమునకు దీర్ఘము చెప్పిరి. కాని అవ కంటె నయామి శబ్దము పరమందున్నచో ఆ దీర్ఘము రాదని పురస్తాదపవాదగ ఇచట నిషేధము చెప్పిరి. అవనయామి... (వా 5/25) [106]

సూత్రము :ధారయామ యోజావ సచస్వ నుద మోషు జయతో రుష్య రక్ష యజ యచ్ఛ ష్వత్స్థ పిపృత గాయతాఽతుయేన నకారే ॥

పరిమళ : ఈ క్రింద చెప్పిన పదములకంటె సంహితా పాఠమున నకారము పరమందున్నచో, ఆ పదముల అంత్యస్వరమునకు, (చివరి అచ్చునకు) దీర్ఘము అగును.

1. ధారయామ - ధారయామా నమోభిః (వా 17-90). 2. యోజ - యోజాన్విన్ద్ర... (వా 3-52); 3. అవ - అవానో

(వా11-41), 4. సచస్వ - సచస్వానః (వా 3-24); సుద - ప్రిసుదాసః (వా 15/1); 6 మోషు-మోషూణ... (వా 3/46) "షు"కు పూర్వమందు 'మో' అనియున్ననే షు కు దీర్ఘము వచ్చును. లేనిచో ఉషుణ (వా 11-42) యందువలె హ్రస్వమె యుండును. 7. జయత - జయతానరః (వా 17-46); 8. ఉరుష్య-ఉరుష్యాణో...(వా 3-26); 9. రక్ష-రక్షాణో...(వా3-30); 10. యజ-యజానో ... (వా 33-3). 11. యచ్ఛ → యచ్ఛానః శర్మ (వా 36-13) 12. మత్సథ-మత్సథానః (వా 33-34); 13 పిపృత-పిపృతా నిరవద్యాత్...(వా 33-42; 14. గాయత-గాయతానరః (వా 33-62); 15. ఆ తు→ ఆ తూన ఇన్ద్ర ... (వా 33-65); 16. యేన - యేనా నః...(వా 34-17) [107]

సూత్రము : భవ చ ॥

పరిమళ : నకారమును పరమందు గల్గిన "భవ" యొక్క అంత్య స్వరమునకు దీర్ఘము వచ్చును. భవానః (వా 12/114) [108]
ఈ పదమును ప్రత్యేకముగ చెప్పుట, ఉత్తర సూత్రానువృత్తి కొరకు.
సూత్రము : సచా వరూథ్య వాజస్య పాయుషు చ ॥

పరిమళ : "భవ" అను పదముకంటె సచా, వరూథ్య, వాజస్య పాయుః అను పదములలో ఏది పరముగనున్నను, "భవ" యందలి అంత్యస్వరమునకు దీర్ఘమగును.

1. ప్రశూర్భవా సచా...(వా34-56); భవా వరూథ్య... (వా 3-25); భవా వాజస్య సంగథే... (వా 12-112); భవా పాయుర్విశో అస్యా...వా (13-11) 109]

సూత్రము : అపృక్తె సౌ ॥

పరిమళ : అపృక్తమనగ పదమగు ఉకారము. (ఉ). ఇట్టి అపృక్త "ఉ" కంటె "సు" పరమందున్నచో ఉకారమునకు దీర్ఘము వచ్చును.

ఊషుణః... (వా 11-42); గోమ దూంషుణారత్యా...(వా 20-81)
[110]

సూత్రము : రథి తకార నకారయోః ॥

పరిమళ : తకారముగాని, నకారముగాని పరమందున్నచో 'రథి' లోని అంత్యస్వరము దీర్ఘము పొందును.

రథీతమం । రథీనామ్...(వా 12/56) [111]

సూత్రము : శ్రిథోదారిథ శోచపనయ సాదయర్జు వృషశత్రు సలక్ష్మ ఘూఘారాత్యృత భవత యకారే ॥

పరిమళ : ఈ దిగువ చెప్పిన పదునాల్గు పదములకు పరముగ యకారమున్నచో, ఆ పదముల అంత్యస్వరమునకు దీర్ఘమగును. 1. శ్రిథ ← శ్రిథాయ (వా 12-12): 2 ఉదారిథ ఉదారిథాయజే (వా17-75) 3. శోచ-శోచా యవిష్ఠ్య (వా 3-3) 4 పనయ→పనయా యజం ...(వా 19-64): 5 సాదయ – సాదయా యజ్ఞం .. (వా 11-35) 6. ఋజు-ఋజూయతాం...(వా 25-15); 7. వృష – వృషాయమాణో...(వా 20-46) శత్రు – శత్రూయతో ... (వా 12-5) 9. సలక్ష్మ – సలక్ష్మా యద్విషు... (వా 6-20) 10. ఘు-అఘూయే (వా 7-32): 11. అఘు-అఘూయతః (వా 3-26); 12. అరాతి← అరాతీయతో ... (వా12-5). ఋత -వా తా ఋతాయతే... (వా 13-37) 14. భవత – భవతాయజతాః (వా 33-51)
[112]

సూత్రము : వ వృధ వృజోః ॥

పరిమళ : వృధ, వృజ శబ్దములను పరమందు గల్గిన "వ" దీర్ఘాన్తమగును. అస్మద్వృగ్ వావృధే (వా 7-39): ప్రావృజే... [113]

సూత్రము : అద్య తంహకార చకార భవత వృణీమహే దేవేషు ॥

పరిమళ : తమ్.హ (కారము) చ (కారము) భవత, వృణీమహే. దేవ- ఈ పదములను, వర్ణములను పరమందు గల్గిన "అద్య" శబ్దము దీర్ఘాంతమగును.

1 తమ్ – అద్యా తమస్య...వా 33-97); 2. హాకారము– అద్యా హు వేమ...(వా 8-45); 3 చకారము–అద్యా చ మృడయ (వా 21-1); 4. భవత – అద్యా భవతా యజతాః (వా 33-51) 5. వృణీమహే – అద్యావృణీమహే...(33-17); 6. దేవ–అద్యా దేవాః...(వా 33-42) [114]

సూత్రము : న హోతరి

పరిమళ : "అద్య" శబ్దముతోటె పరముగ హోతృ" పదమున్నచో అద్య దీర్ఘాంతముగ మారదు. తమద్య హోతరి వ్యత (వా 29-34) ఇది పై సూత్రమందు చెప్పిన హాకారవిధికి అపవాదము, [115]

సూత్రము : శృణుత, త్వాపి ధ్రిజి భవత పిబేత స్మ తిష్ఠ రక్షా మకారే ॥

పరిమళ : మకారముమ పరమందు గల్గిన శృణుత, త్వాపి ధ్రిజి. భవత, పిబ, ఇత, స్మ, తిష్ఠ, రక్ష – అను ఈ తొమ్మిది పదములు దీర్ఘాంతములగును.

1 శృణుత–శృణుతా మ ఇమం... (వా 7-34); 2 త్వాపి– త్వాపీమతే...(వా 16-17); 3. ధ్రిజి–ధ్రిజీమాన్ (వా 29-22), 4. భవత–భవతా మృతయన్తః ... (వా 8-4); 5 పిబ–పిబా మిత్రస్య...(వా 33-20); 6. ఇత – ఇతా మరుతో (వా 33-47) 7. స్మ – హి ష్మా మనవే ... (వా 33-94); 8. తిష్ఠ – తిష్ఠా మహాంసి...(వా 33-12); 9 రక్ష–రక్షామాకిర్నో... (వా 29-47) (116)

సూత్రము : విశ్వదేవ్యసోమౌ వత్యామ్ ॥

పరిమళ : "వతీ" శబ్దమును పరమందు గల్గిన విశ్వదేవ్య, సోమ శబ్దములు దీర్ఘాన్తములగును. విశ్వదేవ్యావతి ... (వా 11-61);

సోమ–సోమావతీమ్ (వా 12-81) "వతీ" అని చెప్పటచే, సోమ వతామ్ అనుచోట సోమ పదము దీర్ఘాన్తము కాదు. [17]

సూత్రము : ఉష మహోభిర్నక్తమీకారైకారౌకారనకారేభ్యః ॥

పరిమళ : మహోభిః, నక్త, ఈమ్, ఈకార, ఏకార, ఔకార, నకారముల కంటె పరమందున్న "ఉష" శబ్దము సంహితయందు దీర్ఘాంతమగును. 1. మహోభిః–మహోభిః ఉషాసానక్తా–(వా20–40/41) 2. నక్త – నక్తోషాసా ... (వా 12–2); 3 ఈమ్ – ధేన మివా. యతీముషాసం (వా 16–24); 4. ఈకారము; దేవీ ఉషాసానక్తా... (వా 28–14); 5. ఏకారము – ఉపాకే ఉషాసానక్తా (వా 29–31); ఔకారము – యోనా ఉషాసానక్తా (వా 27–17) [యోనౌ ఉషా → యోనావ్ ఉషా → యోనా ఉషా...] 7 నకారము– ... గోమతీర్న ఉషాసః (వా 34–40); వీని కంటె అని చెప్పటచె ఇతర పదముల తర్వాత నున్న 'ఉష' దీర్ఘా తము కాదు. ఉదా : సమిద్ధ ఇన్ద్రే ఉషసామ్ ... (వా 20–36) [118]

సూత్రము : పూరుషోఽవసానే ॥

పరిమళ : పాదాన్త మందున్న "పురుష" శబ్దమందలి తొలి ఉకారము దీర్ఘాన్తమగును. న సరిష్యాతి పూరుషః – (వా 12–91) అవసానమందున్న అని చెప్పటచే తత్పూర్వమందున్న పురుషలోని ఆది ఉకారమునకు దీర్ఘము రాదు పురుష ఏవ ... (వా 31–2) [119]

సూత్రము : పూష్ణో జహీమస్తేష్వత్ర ॥

పరిమళ : పూష్ణః, జహీమః, తే – అను పదములను పరముగ గల్గిన "అత్ర" శబ్దము దీర్ఘాన్తమగును. అత్రా పూష్ణః ... (25–27); అత్రా జహీమోఽశివా... (వా 35–10) అత్రా తే రూపముత్తమమ్॥ (వా 29–18). [120]

సూత్రము : నరస్సప్త్ఋషీన్సత ఆహుర్నియుద్భిష్షు యత్ర ॥

పరిమళ : నరః సప్తఋషీన్, సః, త ఆహుః, నియుద్భిః - ఈ పదములను పరమందు గల్గిన "యత్ర" అను శబ్దము దీర్ఘాన్తమగును. 1. యత్రా నరః సశ్చ ... (వా 29-48); యత్రా సప్తఋషీన్ పరః ... (వా 17-26); 3. యత్రా సశ్చరా ... (వా 25-21) యత్రా త ఆహుః పరమం ... (వా 29-15); 5. యత్రా నియుద్భిః సచసే ... (వా 13-15). [121]

సూత్రము : అభిమాతి పృతనాసు సపత్న దూర్విశ్వ సమత్సు, పృతనా, వ్రాతేభ్యః సహేః ॥

పరిమళ : అభిమాతి, పృతనాసు, సపత్న, ధూః, విశ్వ, సమత్సు, పృతనా, వ్రాత - ఈ శబ్దముల కంటె పరమగు "సహ" అను శబ్దములోని "స" వర్ణము దీర్ఘాన్తమగును. 1. అభిమాతి-అభిమాతి షాహః...(వా 12-113); 2. పృతనాసు-పృతనాసు సాసహిమ్... (వా 11-76); 3. సపత్న-సపత్న సాహీ ... (వా 5-10); 4. ధూః - ధూర్షాహౌ...(వా 4-33); 5. విశ్వ - విశ్వా సాహా వసే ... (వా 7-36): 6. సమత్సు - సమత్సు సాసహః ... (వా 15-40) 7. పృతనా - పృతనాషాహ్యాయ చ (వా 18-68); వ్రాత-వ్రాత సాహః ... (వా 29-46). [122]

సూత్రము : ఉక్థాచ్ఛ శసేః ॥

పరిమళ : "ఉక్థ" అనుదాని కంటె పరముగనున్న "శస్" ధాతువందలి స్వరము దీర్ఘమగును. అనగ, శస్, శాస్-గ మారును. ఉక్థాశాస శ్చరన్తి ... (వా 17-31); [123]

సూత్రము : ఏవాచ్ఛ చకృమాథ ॥

పరిమళ : ఏవ, అచ్ఛ చకృమ, అథ - ఈ పదముల కంటె వ్యంజనము పరముగనున్నచో, వీని అంత్యస్వరము దీర్ఘాన్తమగును.

ఏవా నో దూర్వే ... (వా 13-20); అచ్ఛావదామసి ... (వా 16-4); చకృమా వయం ... (వా 3-45); అథా మన్దస్వ... ...(వా 26-24).

ఇక్కడొక విశేషం ఉంది. "ఏవ" పాదాది యందున్న ఏవ విషయంలోనె ఈ సూత్రం వర్తిస్తుంది. లేదా ఇవార్థ వాచకమగు ఏవ-పాదమధ్య మందున్నను - ఈ సూత్రము వర్తించును. ఈ విషయము సూత్రాది యందు ఏవను చెప్పటచే తెలియుచున్నదని అనంతభట్టు వివరణ। [124]

సూత్రము : విద్మా సౌత్రామణ్యామ్ ॥

పరిమళ : విద్మ అసౌత్రామణ్యామ్ ।

"సౌత్రామణి" మంత్రమునందు గాక, అన్యత్ర విద్మ అను శబ్దము దీర్ఘాన్తముగ నుండును. ఉదా : విద్మా తే అగ్నే (వా 12-19). సౌత్రామణి మంత్రములలో విద్మహ్రస్వాంతము. యాశ్చ విద్మ యాఁ ఉ ... (వా 19-67) [125]

సూత్రము : అథాయత్స్మగ్నావాయుషు ॥

పరిమళ : అథ । అయత్స్మగ్నా వాయుషు ।

యత్, స్మ, గ్నా, వాయుః ఇవి పరమందు లేనిచో "అథ" శబ్దము దీర్ఘాన్తమగును. ఇవి పరమందున్నచో అథ హ్రస్వాంతము గనె యుండును ఉదా : దీర్ఘాన్తము - అథా సపత్నాన్ ... (వా 17-64). అథాయథానః ... (వా 19-69). హ్రస్వాన్తము ఉదా : భూయా దధ యద్యమస్య ... (వా 27-9); స్మ - అథ స్మాతే ... (వా 15-62). గ్నా - ఇన్ద్రో అథ గ్నాః (వా 33-48) వాయు - అథ వాయుం నియుతః (వా 27-24). [126]

సూత్రము : పూర్వో ద్వన్ద్వేష్వ వాయుషు ॥

పరిమళ : "వాయు" శబ్దములేనట్టి ద్వన్ద్వ సమాసమున పూర్వ పదము దీర్ఘాన్తముగ నుండును. అగ్నీషోమా (వా 2-15); మిత్రా వరుణౌ (వా 2-3) ఇన్ద్రాబృహస్పతీ (వా 25-6); వాయు పదము న్నచో - ఇంద్రవాయుభ్యాం ... (వా 7-8); [127]

సూత్రము : హరి శయేత్యేకే ॥

పరిమళ : కొంతమంది ఆచార్యులు "శయ" అనునది పరముగ నున్నచో "హరి" దీర్ఘాన్తమగునని చెప్పుచున్నారు. హారీశయా (వా 5-8); ఏకే ఇతికిం ? యాతే అగ్నే హారిశయా ... (వా 5-8) ఈ సూత్రము మాధ్యందిన శాఖకు వర్తించదు. [128]

సూత్రము : 1 పిబా సోమ, పిబా సుతస్య, స్థా మయోభువః,
4 నూ రణే; శమీష్వ, మామహానః, మామహన్తామ్; అశీతమ,
9 రీరిషః, రీరిషత, యామయన్తి, హి ష్మాతే, వర్ధయా రయిమ్;
14 శ్రుధీ హవమ్; చరా సోమ; సూయవసినీ; శ్రోతాగ్రావాణః;
18 ధర్తామానుషః, పాథా దివః; యుక్ష్వా హి; గమయాతమః;
22 సిఞ్చతా సుతమ్, పరీవాపః; ఉక్థా శస్త్రాణి; అత్తాహవీంషి;
26 అచ్ఛా జాను; ఊమారేరిహత్; ఊమా భిన్దన్తః; రుహేమా
32 స్వస్తయే; జనయథా చ; ధారయామయి; తరామృధః;
33 బోధామే; విచృతా బన్ధమ్; అవతా హవేము; శృణధి గిరః;
37 రక్షాతోకమ్, చర్షణీ సహామ్; చర్షణీ ధృతః, యేనా సమత్సు;
41 వనేమాతే; బుధ్యామాతే. శిక్షా సఖిభ్యః, తత్రా రథమ్;
45 దీయా రథేన, ఇతా ఊయుత, వర్ధయా త్వామ్ ప్రబ్రవామా;
51 ఘృతస్య; ఆజగన్తా పరస్యాః; రరిమా హి; పురీతతా;
56 ప్లీహాకర్ణః శుణ్ఠాకర్ణః; నీకాశాః; అనూకాశేన; చక్రాజరసం;
57 మిథూ కః, తరతా సఖాయః; సాసహ్వాన్, అపామార్గః;
61 ఉభయావతః, బుతీషహమ్, అభీషు, సుష్టరీమా జషాణా;
65 యజాదేవాన్, యేనాపాపక, అశ్వాయన్తః, యదీ సరమా,

69 స్వదయా సుజహ్వ, నిషద్యా దధిష్వ; సదతనా రణిష్టన;
72 భరా చికిత్వాన్, చికిత్సా గవిష్ఠా, అవా దదత్; రక్షా చ;
76 ఆయునక్; 77 సృజా రరాణః; 78 సాదన్య మితి చ ॥

పరిమళ : ఈ సూత్రములో, కొన్ని వర్ణములకు సంహితా పాఠంలో దీర్ఘం వచ్చిన విధానములనిచ్చిరి. కొన్ని పదములలో ఆది స్వరమునకు, కొన్నిటియందు మధ్య స్వరమునకు, కొన్నిటి యందు అంత్య స్వరములకు, కొన్ని పదములకు ఆ తర్వాతి సూత్రములో చెప్పిన పదములున్నపుడే దీర్ఘము వచ్చును. కనుక వానిని ఉదాహరణలను జాగ్రత్తగ పరిశీలించి గ్రహించవలెను.

1. పిబ సోమం - పిబా సోమం (వా 7-38);
2. పిబ సుతస్య - పిబా సుతస్య (వా 33-70); 3. స్థ మయోభువః- స్థా మయోభువః (వా11-50); 4 ను రణే - నూ రణే (వా17-10) 5. శమిష్వ - శమీష్వ (వా 1-15); 6 మమహానః-మామహానః (వా 17-55); 7. మమ హన్తాం - మామహన్తాం (వా 33-42); 8. అశితమ - అశీతమ (వా 2-20); 9. రిరిషః-రీరిషః (వా 16-16); 10. రిరిషత - రీరిషత (వా 25-22); 11. యమయన్ని - యామయన్ని (వా 25-39); 12. హి స్మతే - హి ష్మా తే (వా 3-46); 13. వర్ధయ రయిం - వర్ధయా రయిం (వా 3-14); 14 శుధి హవం - శుధీహవం (21-1 వా); 15 చర సోమ - పరిచరా సోమ (వా 4-37); 16. సూయవసిని - సూయవసినీ. 17. శ్రోత గ్రావాణః- (వా 6-26); 18 ధర్ష మానుషః - ధర్షా మానుషః (వా 6-8); 19. పాథదివః - పాథాదివః (వా 8-31); 20. యుక్ష్వ హి - యుక్ష్వా హి (వా 8-34); 21. గమయ తమః - గమయాతమః (వా 8-44); 22. సిఞ్చత - సిఞ్చతా ... (వా 19-2); 23 పరివాపః - పరీవాపః (వా 19-21); 24. ఉక్థ శస్త్రాణి - ఉక్థా శస్త్రాణి (వా 19-28); 25. అత్ర హావీంషి - అత్రా హావీంషి

(వా 19-55); 26. ఆచ్యజాను - ఆచ్యాజాను (వా 19-62); 27. తూమ రేవహాత్ - తూమా రేరిహాత్ (వా 12-6); 28. తూమ భిన్నస్త్ర - తూమా భిన్నస్త్ర (వా 19-69); 29 రుహేమ స్వస్తయే- రుహేమా స్వస్తయే (వా 21-6); 30 జనయథ చ నః-జనయథా చనః; 31. ధారయమయి - ధారయామయి (వా 11-58); 32. తరమృదః - తరామృదః (వా 11/72). 33. బోధమే - బోధామే (వా 12-42); 34 విచృత బన్ధం - విచృతా బన్ధం (వా 12-63); 35. అవత హవేషు - అవతా హవేషు (వా 17-43); 36. శృణుధి గిరః - శృణుధీ గిరః (వా 13-52) 37 రక్ష తోకం-రక్షా తోకం (వా 13-52); చర్షణి సహం చర్షణీ సహం (వా 28-1); చర్షణి ధృతః - చర్షణీ ధృతః (వా 7-33); 40 యేన సముత్సు - యేనా సముత్సు (వా 15-40); 41 వనేమ తే - వనేమా తే (వా 15-40); 42. బుధ్యామ తే - బుధ్యామా తే (వా 15-44); 43. శిక్ష సఖిభ్య - శిక్షా సఖిభ్యో (వా 17-21); 44 తత్రిరథం - తత్రా రథం (వా 29-45); 45 దీయ రథేన-పరిదీయా రథేన (వా 17-36) 46. ఇతజయత - ప్రేతాజయతా (వా 17-46); 47. వర్ధయ త్వం- వర్ధయా త్వం (వా 17-52); 48. ప్రిబ్రివామ ఘృతస్య - ప్రిబ్రి వామా ఘృతస్య (వా 17-90); 49. జగన్ధ పరస్యాః - ఆజగన్ధా పరస్యాః (వా 18-71); 50. రరిమహి కామం - రరిమాహి కామమ్ (వా 18-75); 51. పురితతా - పురీతతా (వా 25-8); 52. ప్లీహా కర్ణః 53. శుణ్ఠా కర్ణః (వా 24-4); 54. నికాశాః - నీకాశాః (వా 24-18); 55. అనుకాశేన - అనూకాశేన (వా 25-2); 56. చక్రిజరసం - చక్రాజరసం (వా 25-22) 57. మిథునః - మిథూనః (వా 25-43); 58. తరత సఖాయః-ప్రతరతా సఖాయః (వా 35-10); 59. సహస్వాన్ - సాసహ్వాన్ (వా 39-7); 60. అపమార్గ - అపామార్గ (వా 35-11); 61. ఉభయదతః-ఉభయాదతః (వా 31-8); 62. ఋతివహాం - ఋతీవహామ్ (వా 26-11); 63.

అభిసు-అభీషుణః (వా 36-6); 64 సుష్టరీమ జుషాణా - సుష్టరీమా జుషాణ (వా 29-4); 65 యజదేవాన్ - యజాదేవాన్ (వా 33-3); 66. యేన పావక - యేనా పావక (వా 33-32); 67. అశ్వాయన్తః - అశ్వాయన్తో (వా 27-36); 68. యది సరమా - విదద్యదీ సరమా (వా 33/59); 69. స్వదయ సుజిహ్వ - స్వదయా సుజిహ్వ ... (వా 29-26); 70. నిషద్య దధిష్వ-నిషద్యా దధిష్వ (వా 26-23); 71 సదతిన రణిష్టన-సదతనా రణిష్టనా (వా26-24); 72. భర చకిత్వాన్ - భరా చకిత్వాన్ (వా 34-14); 73 చికిత్స గవిష్టౌ - ప్రచికిత్సా గవిష్టౌ (వా 34-23); 74. అవ దదత్ - అవాదదన్నః (వా34-36); 75. రక్ష చ-రక్షా చ నో (వా 34-27); 76. అయునక్ - ఆయునక్ (వా 29-13); 77 సృజ రరాణః - సృజా రరాణః (వా 27-21); 78 సదన్యం-సాదన్యం (వా34-21)

విశేషాంశములు : (1) కాణ్వ సంహితలో "అశీతమ" అనే పదము పదపాఠమున కూడ అశీతమ అనియే ఉంది (2) కాణ్వ సంహితలో "ధర్షాన్" అని పదము. "ధర్షా" అని కాదు. (3) తత్రా రథము పశగ్ధం ... పరకీయమేతత్ । (4) పురీతతా అను పదము ఉపలక్షకము. కనుక పురితత్ - పశుపతే పురీతత్ (వా 39-9) ను కూడ గ్రహించవలెను. (5) ప్లీహాకర్ణః శుణ్ఠాకర్ణః ఇవి పద, సంహితల రెంటియందు ఒకే విధముగ నుండును (6) నిషద్యా దధిష్వా - పరకీయమేతత్ । సదతనా రణిష్టన-ఇదమపి పరకీయమ్ ॥

అనంతభట్టు తన వ్యాఖ్యానంలో ప్లీహాకర్ణః శుణ్ఠాకర్ణః - అనునవి హ్రస్వరూపంలో ప్లీహకర్ణః, శుణ్ఠకర్ణః అని పదపాఠ స్థాయిలో కొన్ని శాఖాంతరములలో ఉన్నట్లు చెప్పారు. [129]

సూత్రము : అనునాసికముపధా ప్రాగన్త స్థాయాః ॥

పరిమళ : ఇది అధికార సూత్రము ఈ సూత్రము ఉపధకు అను నాసికత్వము విధించును. ఈ సూత్రము 4-10 "అన స్థా మన స్థా

స్వానునాసికాం పరస్స్థానమ్" వరకు ప్రవర్తించును. కాగ "ఈ క్రింది సూత్రములచే విధింపబడు అనునాసికత్వము ఉపధా స్వరము నకగును" అని సూత్రార్థము.

అనునాసిక్యము స్వరమునకగు వికారము. ఏలయన వర్ణము నకు దీర్ఘము వచ్చును. అది అనునాసిక ధర్మము కలిగి యుండును. అని చెప్పుచున్నారు. దీర్ఘము, హ్రస్వము, ప్లుతము, ఉదాత్తాను దాత్త స్వరితములు సానునాసిక నిరను నాసికములు స్వరము (అచ్చు) యొక్క లక్షణములు.

ఇంకొక్క విశేషము : ఎచ్చటైతే నకార, మకారములు వికారము చెందినప్పుడు మాత్రమే ఉపధాఽనునాసిక్యము వచ్చును. మకార, నకారములకు లోపమో, ప్రకృతి భావమో యగుచో ఉపధా స్వరమునకు అనునాసిక్యము రాదు. [130]

సూత్రము : స్వర ఔపశవిః ॥

పరిమళ : ఆచార్య "ఔపశవి" మతాను సారము అనునాసిక మారు వర్ణము (నకార మకారములు) కంటె పరమందు స్వరము న్ననే ఉపధా స్వరము ఆనునాసిక్య ధర్మము నొందును. వ్యంజనము న్నచో ఉపధా స్వరమునకు అనునాసిక్య ధర్మము పట్టదు ఉదా : మహాన్ ఇన్ద్ర → మహాఁ ఇంద్ర; (వా 26-10); స్యాన్ అహమ్ → స్యాఁ అహమ్ (వా 11-82); శత్రూన్ అవ → శత్రూఁరవ (వా 7-37). ప్రత్యుదాహరణాః అస్మాన్ సీతే → అస్మాన్ సీతే ॥ [131]

సూత్రము : అను స్వారేణ వ్యఞ్జనే ॥

పరిమళ : వికారము చెందు నకారముకంటె వ్యంజనము పరమగుచో, ఆ వ్యంజనము ఉపధాఽనుస్వారములచే వ్యవధి కలిగియుండును.

అనగ నకారమునకు సకార, శకారములు విధింపబడినపుడు, అచట పూర్వమందు ఉపధాను స్వారముండునని తాత్పర్యము. ఇది ఆచార్య ఔపశవి అభిప్రాయము. [132]

సూత్రము : నః ॥

పరిమళ : నః అనగ నకారమునకు సంజ్ఞ. ఇది అధికార సూత్రము ఈ క్రింది సూత్రములచే విధించు కార్యములు నకారమునకు అగును. [133]

సూత్రము : చఛయోః శమ్ ॥

పరిమళ : పదాన్త నకారమునకంటె చకార, ఛకారములు పరముగ నున్నచో, ఆనకారము శకారముగ మారును. ఉపధా స్వరమునకు అనునాసికమునగును. అహీన్ చ → అహీం్శ్చ (వా 16-5); ప్లుషీన్ చక్షుషే → ప్లుషీం్శ్చక్షుషే (వా 24-29); ఛకారమునకు ఉదాహరణము లేదు. లౌకికోదాహరణము; విద్వాన్ ఛకారః → విద్వాం్శ్ఛకారః [134)

సూత్రము : తథయోః సమ్ ॥

పరిమళ : పదాన్త నకారమునకు, తకార థకారములు పరముగ నున్నచో నకారము సకారమగును. ఉపధా స్వరమునకు అనునాసికమునగును. గవయాన్ త్వష్ట్రే→గవయాం్స్త్వష్ట్రే (వా 24-28) అన్యాన్ తే → అన్యాం్స్తే (వా 17-11); థకారమునకు సంహిత యందు ఉదాహరణ లేదు. కనుక లౌకికోదాహరణము. విద్వాన్ థకారః → విద్వాం్స్థకారః [135]

సూత్రము : దధన్వాన్, స్వవాన్, యకారే లోపమ్ ॥

పరిమళ : దధన్వాన్, స్వవాన్ అనుపదములకు యకారము పరమందున్నచో, పదాన్త నకారము లోపించును. నకారము

లోపించుచున్నది కనుక ఉపధాను నాసిక్యము రాదు.

స్వరాణా మానునాసిక్యం ప్రతిజానన్తి సర్వదా ।
వర్జయిత్వా తమాకారం యత్రలోపో విధీయతే ॥

అని సిద్ధాన్తము.

ఉదాహరణలుః దధన్వాన్ యః→దధన్వా యో...(వా19-2) స్వవాన్ యాతు→స్వవా యాతు ... (వా 34-26). [136]

సూత్రము : రయివృధే చ ॥

పరిమళ : పదాన్త నకారము కంటె "రయివృధ" శబ్దము పరముగ నున్నను, ఆ నకారము లోపించును. ఉపధానునాసిక్యము రాదు. అన్నాన్ రయివృధః → అన్నా రయివృధః (వా 27-23). [137]

సూత్రము : నపుంసకాదికారస్య ॥

పరిమళ : నపుంసక లింగపదాన్త మందలి "ని" అను అక్షరములోని "ఇ" కారము లోపించును. ఉదా:ఏమని భస్మని→ఏమన్ సాదయామి భస్మన్ సాదయామి (వా 13-53); అశ్మని ఊర్జమ్ → అశ్మన్నూర్జమ్ (వా 17/1) ఉపధాను నాసిక్యముండదు. [138]

సూత్రము : న సప్తమ్యామన్త్రితయోః ॥

పరిమళ : సప్తమీ విభక్తి యందలి పదాన్త ఇకారము, ఆమన్త్రిత పదాన్త ఇకారములూ లోపించవు ఇది మూడు లింగమందలి శబ్దములకు వర్తించును. పూర్వ సూత్రమునకు ఇది పాక్షికాప వాదము. అపాన్త్వా సధిషి (వా 23-53); అపాన్త్వాపాథసి (వా 23-53) హేపృథివి (వా 1-25). అనకారాద్యోఽయమారంభః [139]

సూత్రము : నౄన్ పకారే విసర్జనీయమ్ ॥

పరిమళ : నౄన్-శబ్దము కంటె పకారము పరమగుచో, పదాన్త

నకారము విసర్గగ మారును. ఉపధానను నాసిక్యమునగును, నౄన్ పాహి → నౄఀః పాహి శృణుధీగిరః (వా 13-52); [140]

సూత్రము : శతూంన్ పరిధీన్ క్రతూన్ వనస్పతీన్ స్వరే రేఫమ్ ॥

పరిమళ : శతూంన్, పరిధీన్, క్రతూన్, వనస్పతీన్ – ఈ పదముల పదాన్త నకారము కంటె స్వరము పరమగునేని, ఆ నకారము రేఫగ మారును. ఉపధాను నాసిక్యము గూడ నగును. శతూంన్ అప → శతూంఀరప మృధః (వా 7-37); పరిధీన్ అపః → పరిధీఀరపః (వా 19-53); క్రతూన్ అను → క్రతూఀరను (వా 19-40) వనస్పతీన్ అను → వనస్పతీఀరను. [141]

సూత్రము : అకారోపధో యకారమ్ ॥

పరిమళ : "అకారమును ఉపధగ గల్గిన పదాన్త నకారము కంటె స్వరము పరమగుచో ఆనకారము యకారముగ మారును. ఉపధాను నాసిక్యము గూడ నగును." – ఇది సూత్రార్థము.

అయితే రెండు స్వరముల మధ్య నుండు పదాన్త యకార, వకారములు లోపించును (సూ 4-127) అను సూత్రముచే ఈ పదాన్త యకారము లోపించును.

శంక (సందేహము) : యకారము లోపించింది అంటె నకారం లోపించినట్లేకద. నకార, మకారములు లోపించినచో ఉపధాను నాసిక్యం రాదుకద. మరి ఇచట ఉపధాను నాసిక్యం ఎలా వస్తుంది ?

సమాధానము : నకార, మకారములు అట్లే లోపించినచో ఉపధాను నాసిక్యంరాదు. కాని అవి వర్ణాంతరత్వము పొంది ఇతర కారణములచే లోపించినచో ఆ సిద్ధాంతము వర్తించదు. అనగ ఉపధాను నాసిక్యము అగును. ఈ సూత్రము నకారమునకు యకార

త్వము చెప్పుచున్నది. యకారము సహజమైనదికాదు మరియు యకారము లోపించిన ఉపధా స్వరము రాదని చెప్పలేదు. ఆ విధానము కేవలము పదాన్త నకార, మకారములకే వర్తించును.

మహాన్ ఇన్ద్రః → మహాఀయ్ ఇన్ద్రః → మహాఀఇంద్రః (వా 7-40).

వృష్టిమాన్ ఇవ → వృష్టిమాఀ య్ ఇవ → వృష్టిమాఀ ఇవ (వా 7-40). [142]

సూత్రము : న తమే ॥

పరిమళ : పదాన్త నకారము కంటె పరముగ "తమ" వర్ణములు న్నచో, నకారమునకు ప్రకృతి భావమె యుండును. అనగ లోపవికారముల నొందదు. కనుక ఉపధాను స్వారము కూడ ఉండదు. ఈ సూత్రము తథయోః సమ్ (3-135) నకు అపవాదము. మథిన్ తమానాం → మథిన్తమానాన్త్వా ... (వా 8-48). మధున్ తమానాం – మదున్తమానాం ... (వా 8-48). [143]

సూత్రము : నిర్జగన్వాన్ తమసి ॥

పరిమళ : తమస్ శబ్దమును పరమందు గల్గిన నిర్జగన్వాన్ పదము లోని అంత్యనకారమున ప్రకృతి భావమె యుండును. ఉపధాను నాసిక్యమును ఉండదు. నిర్జగన్వాన్ తమసః → నిర్జగన్వాన్తమసః (వా 12-13) [144]

సూత్రము : ధామఞ్ఛత్రూ ఞ్చికిత్వాన్త్వం పూషన్నర్వన్నితి చ ॥

పరిమళ : ధామన్, శత్రూన్, పూషన్, అర్వన్ ఈ పదాన్తమందలి నకారమునకు వికారము లేదు మరియు "చికిత్వాన్" కంటె "త్వం" పరముగనున్నచో నకారమునకు ప్రకృతిభావమె యుండును.

1. ధామన్తే విశ్వం (వా 17-69); 2. శత్రూన్ తాఢి...(వా 18-71)
3. చికిత్వాన్తమ్ (వా 29-25); 4 పూషన్తవవ్రతే...(వా 34-41)
5. ఉర్వన్తవ ... (వా 7-15).

సూత్రమందలి "ఇతి చ" అనుదానిచే పూర్వ సూత్రములందువలె తకారాది పదము పరమగుచో" అని తెలియచేయును. అనగ ధామనిత్యాది పదముల అంత్యనకారము కంటె తకారాది పదం పరముగనున్ననే అచట ప్రకృతిభావయని తెలియవలెను. [145]

సూత్రము : అశ్వాదౌ చాధ్యాయే ॥

పరిమళ : శుక్లయజుర్వేదీయ చతుర్వింశోఽధ్యాయమునకు (అధ్యాయము-24) సంబంధించినదీ సూత్రము ఆకార ఉపధ. స్వర పరత్వములు ఇందులోనికి వచ్చును. కాగ.

అశ్వస్తూపరే గోమృగస్తే...ఇత్యాది మంత్రముతో ప్రారంభమగు 24-వ అధ్యాయములో, ఆకారోపధ గల్గిన పదాన్త నకారము కంటె స్వరము పరమందున్నచో, ఆ పదాన్త నకారమునకు ప్రకృతి భావమె యుండును. మార్పు చెందదు. అనగ నకారమునకు పూర్వమందు ఆకారము, పరమందు స్వరము. ఈ రెండు నియమములున్నచో నకారమునకు వికారముండదు. కనుక ఉపధాను నాసిక్యమును ఉండదు. ఆకారోపధో యకారమ్ (3-141) సూత్రమునకిది అపవాద. శిశుమారాన్ ఆలభతే - శిశుమారానాలభతే । (వా 24-21). మణ్డూకాన్ అద్భ్యః - మండూకానద్భ్యః (వా 24-28) [146]

సూత్రము : మనుష్యాంస్తాంల్లోకానమిత్రానుది ॥

పరిమళ : మనుష్యాన్, తాన్, లోకాన్, అమిత్రాన్ - ఈ పదములకంటె పరమందు "ఉత్" అను ఉపసర్గయున్నచో పదాన్త

నకారమునకు ప్రకృతి భావమెయగును. ఉపధాను నాసిక్యము కూడ రాదు మనుష్యాన్ ఉత్ - మనుష్యానుదజయతాం (వా 9-31). తాన్ ఉత్ - తానుజ్జేషమ్ (వా 9-31); లోకాన్ ఉత్ - లోకానుదజయతామ్ (వా 9-31); అమిత్రాన్నున్నయామి (వా 11-82). [147]

సూత్రము : ఆప్నోతీత్యోశ్చ ॥

పరిమళ : ఆప్నోతీత్యోః । చ ॥ పదాన్త నకారము కంటె ఆప్నోతి, యనిగాని, "ఇతి" అనిగాని పరమందున్నచో, నకారమునకు ప్రకృతి భావమె యుండును. భద్రాన్ + ఆప్నోతి - భద్రానాప్నోతి (వా 19-29) క్షుపయాన్ ఇతి - క్షుపయానితి (వా 11-59) [148]

సూత్రము : సంక్రమేచ వైష్ణవాన్ ॥

పరిమళ : సంక్రమే । చ । వైష్ణవాన్ ॥

సంక్రమే = క్రమ సంహితయందు వైష్ణవాన్ శబ్దము కంటె స్వరము పరముగనున్నచో, ఆ పదాన్త నకారము ప్రకృతి భావము నొందును మార్పు చెందదు. ఉపధాను నాసిక్యము నుండదు. వైష్ణవాన్ అవ - వైష్ణవానవ ॥ (వా 5-25). [149]

సూత్రము : గృహానైమి గృహానుపహ్వయామహే, వర్చస్వా నహమ్మనుష్యానన్తరిక్ష మగ్నిస్వాత్తాన్నృతుమతః పయస్వానగ్నే తానశ్వినా పతంగానసన్దితః స్వర్గానపాం పతిః సపత్నానిన్ద్రః సపత్నానిన్ద్రాగ్నీ నభస్వానార్ద్రదానుర్విద్వానగ్నేర్దేవా నస్త్రేధ తానద్వానాశురథై తానష్టా విరూపానాలభత ఏతా వాన స్వాయు ష్మానగ్నే వాయవ్యానారణ్యాః ప్రవిద్వానగ్నినానడ్వా నథోరామౌ శతూనను యం యాతుధానానష్టా దస్మానరిష్టేఽబిరితి ॥

పరిమళ : ఈ దిగువ చూపిన 25, ద్విపదములందు పూర్వపదాన్త నకారము కంటె స్వరము పరమందున్నను ప్రకృతి భావమునె కల్గి

యుండును. "శతూన్ అను యః" అను దగ్గర పదాన్త నకారము రేఫగ మారుసవకాశము 3-141 సూత్రముచే కలదు. మిగిలిన పద ద్వంద్వములందు పదాన్త నకారము యకారముగ 3-142 సూత్రముచే మారు నవకాశము గలదు. కనుక ఈ సూత్రము అట్టి వికారమును నిషేధించుచున్నది. పూర్వపదం తర్వాత, ఈ సూత్రములో చూపిన విధముగనదే క్రమములో ఆ పదములె నుండవలెను.

1 గృహాన్ ఐమి - గృహానైమి (వా 3-41); 2 గృహాన్ ఉపహ్వయామహే - గృహానుపహ్వయామహే (వా 3-42); 3 వర్చస్వాన్ అహం - వర్చస్వానహం (వా 8-38); 4 మనుష్వాన్ అన్తరిక్షమ్-మనుష్వానన్తరిక్షముగన్ (వా8-60) 5 అగ్నిష్వాత్తాన్ ఋతుమతః-అగ్నిష్వాత్తానృతుమతః (వా 19-61) పయస్వాన్ అగ్నే - పయస్వానగ్నే (వా 20-22); 7 తాన్ అశ్వినా - తానశ్వినా (వా 21-42); 8 పతంగాన్ అసన్దితః - పతంగా నసన్దితః (వా 13-17); 9 స్వర్గాన్ అపాంపతిః-స్వర్గానపాంపతిః (వా13-31); 10 సపత్నాన్ ఇన్ద్రః=సపత్నానిన్ద్రః 11 సపత్నాన్ ఇంద్రాగ్నీ-సపత్నానిన్ద్రాగ్నీ (వా 17-64); 12 నభస్వాన్ ఆర్ద్రదానుః - నభస్వానార్ద్రదానుః (వా 18-45); 13 విద్వాన్ అగ్నేః - విద్వానగ్నేః (వా 17-66); 14 దేవాన్ అస్త్రేధతాం - దేవానస్త్రేధతాం (వా 18-75); 15 అనడ్వాన్ ఆనశుః - అనడ్వానానశుః (వా 22-22); 16 అష్ఠైతాన్ అష్టౌ - అష్ఠైతానష్టౌ (వా 30-22) 17 విరూపాన్ ఆలభతే - విరూపానాలభతే (వా 30-22) 18 ఏతావాన్ అస్య-ఏతావానస్య మహిమా (వా 31-3); 19 ఆయుష్మాన్ అగ్నే - ఆయుష్మానగ్నే (వా 35-17); 20 వాయవ్యాన్ ఆరణ్యాన్ - వాయవ్యానారణ్యాన్ (వా 31-6); 21 ప్రవిద్వాన్ అగ్నినా - ప్రవిద్వానగ్నినా (పరశా

షీయము). 22 అనడ్వాన్ అధోరామా – అనడ్వానధోరామా (వా 29-59); 23 శతూన్ అనుయం – శతూననుయం (వా 33-80); 24 యాతుధానాన్ అస్థాత్ – యాతుధానానస్థాత్ (వా 34-26); 25 అస్మాన్ అరిషేభిః – అస్మానరిష్టేభిః (వా 34-30) ॥ [150]

సూత్రము : వృద్ధం వృద్ధిః ॥

పరిమళ : ప్రథమాధ్యాయాంతిమ సూత్ర వ్యాఖ్యను గ్రహించునది॥ [151]

మూడవ అధ్యాయము సమాప్తము.

—*—

అధ్యాయము - 4

సూత్రములు 198. సంస్కార విధులు.

అవతారిక :

అనితా వధ్యాయే (3-19) సూత్రముచే చెప్పబడిన అవధి ముగిసినది. పదాన్త నకారము పొందెడి కొన్ని మార్పులను మూడవ అధ్యాయమున చివరి భాగంలో చెప్పిరి

ఈ నాల్గవ అధ్యాయమున పదమధ్యమందు మకార నకారములకగు వికారములు, సంధినియమములు, పదపాఠమందలి నియమములు, క్రమ పాఠమందలి నియమములు మొదలగునవి చెప్పబడుచున్నవి.

సూత్రము : అనుస్వారం రోష్మసు మకారః ॥

పరిమళ : అనుస్వారమ్ । రోష్మసు । మకారః ॥

పదాన్త మకారముకంటె రేఫగాని, ఊష్మ వర్ణముగాని పరమగుచో ఆ పదాన్త మకారము అనుస్వారగ మారును.

ర+ఊష్మసు=రోష్మసు. ఊష్మవర్ణములు శ ష స హ; ఉదాహరణ: అపామ్ రసేన → అపాం రసేన (వా 19-94); త్వామ్ + శశ్వన్తః → త్వాం శశ్వన్తః (వా 17-76); దేవమ్ సవితారం → దేవం సవితారమ్ (వా 4/25) తవ్యామ్ షి → తవ్యాంషి (వా 13-10); ఉరుమ్ హి → ఉరుం హి (వా 8/23);

అనితావత్యాయ ఇతి కృతం సూత్రం యతః పురా ।
అతస్తదవధి జ్ఞప్తిః క్రియతేఽధ్యాయ సంఖ్యయా ॥
అత్రావధి సమాధీతం పదమన్తర్వికారి యత్ ।
ఆచార్యేణోచ్యతే తస్య ప్రాగుక్త్యాది ప్రయోజనమ్ ॥

అని ఉవటాచార్య వ్యాఖ్య । [1]

సూత్రము : నశ్చాన్తఃపదేఽరేఫే ॥

పరిమళ : నః । చ । అన్తఃపదే । అరేఫే

సూత్రమందలి చకారము పూర్వ సూత్రము నుండి "అనుస్వారం, ఊష్మసు, మకారః అనువానిని ఈ సూత్రములోనికి అనువృత్తి చేయును. కాగ" పదమధ్యయందైనను (అన్తఃపదే) రేఫకంటె భిన్నమగు (అరేఫే) ఊష్మ వర్ణమును పరమందు గల్గిన, నకార,మకారములు అనుస్వారగ మారును. జక్షివాన్ సః–జక్షివాంసః, పపివాన్ సః – పపివాంసః (వా 8–19); తపూన్ షి–తపూంషి (వా 13–10); హవీన్ షి – హవీంషి ॥ (వా 17–75). మకారమునకు దాహరణలు; అంశుః; కిం శిలాయ ॥ [2]

సూత్రము : వంశ ॥

పరిమళ : వన్, వమ్ అనునవి రెండు ధాతువులు. వీనికంటె "శ" అను ఉణాది ప్రత్యయము చేరగ, ఆ నకార, మకారములు అనుస్వారగమారెను. కాగ "వంశ" అనుపద మేర్పడెను. ఈ వంశ అనుపదము పూర్వ సూత్రముచేతన, సిద్ధించు చుండగ, మరల నిచట స్పష్ట ప్రతిపత్త్యర్థం, సందేహాని వృత్త్యర్థమును చెప్పబడినది. వన్ + శ = వంశ వమ్ + శ = వంశ.

సూత్రము : అనునాసికా చోపధా ॥

పరిమళ : అనునాసికా । చ । ఉపధా ॥

ఇది అధికార సూత్రము. పదాన్త నకార, మకారములు అనుస్వారగమారినచో ఉపధా స్వరమునకు అనునాసిక్యము సిద్ధించును.

అయితే ఈ ఉపధానునాసిక్యవిధి "అనునాసిక ముపధా ప్రాగనుస్వారాః" (3-130) అను సూత్రముచే సిద్ధించుచుండగ మరల ఈ సూత్ర మెందుకని సందేహము, నిజమె కాని అచట (సూ 3-130) ఉవట భాష్యరీత్యా "ఎచట నకార మకారములకు ప్రకృతి భావముగాని, లోపముగాని యుండదో, అచట మాత్రమె ఉపధానునాసిక్యము" అని చెప్పబడినది. ఆ సూత్రము 4-10 వరకు వచ్చును.

కాని ఈ సూత్రము మకార నకారములకు లోపాగమాది వికారములు ఉన్నను, లేకున్నను ఉపధా అనాసిక్యమును ఉత్తర సూత్రములందు విధించు అధికార సూత్రము కనుక ఇది సూ 3-130 కు అపవాదము. [భాష్యము : సూ 3-130. యత్ర నకార మకారావేవ పరభూతే తయోశ్చ వికారే సతి స్వరస్య వికారః । యత్రతు తయోః ప్రకృతి భావో వా లోపో వా తత్ర స్వరస్యాపి వికారో న భవతి ॥ సూ 4-4: ఏవం తర్హి వ్యవస్థార్థం వచనమ్ । యస్మిన్ పక్షే అనుస్వారో న భవిష్యతి, తస్మిన్పక్షే ఉపధాయా అనునాసిక్యం భవిష్యతి । అధికారార్థోఽయమారంభః]

[4]

సూత్రము : లోపం కాశ్యప శాకటాయనౌ ॥

పరిమళ : లోపమ్ । కాశ్యప శాకటాయనౌ ॥

పూర్వ సూత్రమందు (సూ 4-2) చెప్పిన పదాన్త నకార మకారములకు రేఫోష్మలు పరమగుచో, కాశ్యప శాకటాయనా చార్యమతములలో లోపము వచ్చును. అట్లు నకార మకారములు లోపించినను, ఉపధా స్వరానునాసిక్యము మాత్రము అధికార

సూత్రబలమున సిద్ధించును. కాగ ఈ లోపము వికల్పము. అపామ్ రసేన – అపాం రసేన లేక – అపాఁ రసేన । (వా 19–94) త్వాం శశ్వన్తః లేక త్వాఁ శశ్వన్తః (వా 17–76); ఇట్లే పూర్వోదాహరణముల నన్వయము చేసికొనవలెను. [5]

సూత్రము : ప్రకృత్యా సమ్రాట్ సామ్రాజి ॥

పరిమళ : ప్రకృత్యా । సమ్రాట్ । సామ్రాజి ॥

సమ్రాట్ (సమ్‌రాట్) సామ్రాజ్ (సామ్‌రాజ్)పదములలో మకారము కంటె రేఫ పరముగనున్నను, మకారము ప్రకృతి భావము నొందును. ఇది సూ 4–1 అపవాదము. కనుక అనునాసిక్యమును ఉండదు. సమ్‌రాట్ – సమ్రాట్ (వా 20–5); సామ్‌రాజ్యేన – సామ్రాజ్యేన ... (వా 18–37) [సమ్, సామ్ లకంటె రాజ్ పరముగనున్నచో మకారమునకు ప్రకృతి భావమగును. సామ్రాట్.] [6]

సూత్రము : శం చే పకారాదుకారోదయాత్ ॥

పరిమళ : శమ్ । చే । పకారాత్ । ఉకారోదయాత్ ॥

పకార ఉకారములకంటె (పు) పరమగు మకారమునకు చకారము పరమగుచో,మకార చకారముల మధ్యన శకారాగమము మగ వచ్చును. పుమ్ చలీ–పుమ్‌శ్ చలీ–పుఁశ్చలీ ॥ (వా 30–22) ఇచట మకారమున కనుస్వార, ఉపధాఽనునాసిక్యములు కలుగును. [7]

సూత్రము : సమన్తః పదే కఖపఫేష్వనూష్మపరేషు ॥

పరిమళ : సమ్ । అన్తః పదే । కఖ పఫేషు । అనూష్మపరేషు ॥

ఊష్మ వర్ణములను పరమందు కలిగియుండని క, ఖ, ప, ఫ, వర్ణముల కంటె పూర్వమందున్న, సమ్ పుమ్ యొక్క మకారము

నకు సకారము వచ్చును. ఉపధాను నాసిక్యమునగును. పుమ్ కోకిలః-పుం్స్కోకిలః, సమ్ కృతిః - సంస్కృతిః (వా 7-14); పుమ్ ఖాతాః - పుంస్ఖాతాః ఇత్యాది. [8]

సూత్రము : నశ్చామ్రేడితే ॥

పరిమళ : నః । చ । ఆమ్రేడితే ।

ద్విరుక్తమగు పదము ఆమ్రేడితము. ఆమ్రేడిత పదమందలి పూర్వపదాన్తనకారము తనకంటె పరముగ అనూష్మ పరములగు క, ఖ, ప, ఫ వర్ణములను కలిగియున్నచో, ఆ నకారము సకారమగును. ఉపధాను నాసిక్యమునగును. కాన్ కాన్ ఆమన్త్రియతి-కాంస్కానామన్త్రియతి. ఇది పర కీయోదాహరణము. ఈ ప్రాతిశాఖ్య ప్రధానముగ మాధ్యందిన శాఖనుద్దేశించిన దైనను, సందర్భానుసారము, ప్రసంగవశమున శాఖాంతర విషయములను చెప్పుట జరుగును. అట్లు చెప్పుట దోషము కాదు. కనుక నె కొన్ని ఉదాహరణములకు సంహితా సంఖ్యను చెప్పుట కుదరకున్నది. [9]

సూత్రము : అన్తస్థా మన్తస్థా స్వనునాసికం పరసస్థానమ్ ॥

పరిమళ : అన్తస్థామ్ । అన్తస్థాసు । అనునాసికమ్। పరసస్థానమ్ ॥

పూర్వపదాన్త మకారము కంటె అంతస్థ వర్ణము పరముగ నున్నచో, ఆ మకారము అనునాసిక ధర్మము గల్గిన అదే అన్తస్థగ (పరసస్థానమ్) మారును. సమ్ యామి - సయ్ంయామి-సంయ్యామి (వా 1-22); రాసభమ్ యువమ్ - రాసభంయ్ యువమ్ (వా 11-13) సమ్ వయామి - సంవ్వయామి (వా 1-21); తమ్ లోకమ్ - తంల్లోకమ్ ॥ (వా 20-25). [రేఫోఽను స్వారో విహితః] [10]

సూత్రము : హిః ॥

పరిమళ : హిః ॥ ఈ సూత్రముచే నపరకాలః పూర్వకాలే ప్రునః

(సూ 3-4) అను సూత్రముచే చెప్పబడిన విధి ఇంతటితో నివృత్త మయ్యెనని గ్రహించవలెను. [ఇచట ఉవట, అనన్త భట్టు వ్యాఖ్యలు : వ్యాన్తరాః కాలాః (సూ 3-5) ఇత్యుక్తమ్ । అతస్తత్కాలావధి ద్యోతనార్థం హి శబ్దః ॥ (ఉవటః) ॥ హ్యాన్తరా కాలాః ఇత్యుక్తమ్। అతస్తత్కాలా వధిత్వేనాయం హి శబ్దః । అతః పరం "నపరకాలః పూర్వకాలే పునః" ఇతి నివృత్తమ్ ॥ అనంతభట్టు ॥] [11]

సూత్రము : స్పర్శే పర పంచమమ్ ॥

పరిమళ : స్పర్శే । పర పంచమమ్ ॥

పదాన్త మకారము కంటె స్పర్శ వర్ణము పరముగనున్నచో మకారము ఆ స్పర్శవర్గ పంచమాక్షరముగ మారును. వ్రతమ్ కృణుత – వ్రత ఙ్కృణుత (వా 4-11). వ్రతమ్ చరిష్యామి – వ్రతఞ్ చరిష్యామి (వ్రతఞ్చరిష్యామి) వా 1-5) ఏతమ్ తే–ఏతన్తే (వా 2-12); ఇదమ్ పితృభ్యః - ఇదమ్పితృభ్య ... (వా 19-68); సమ్ జ్ఞానమసి – సఞ్ జ్ఞానమసి (వా 12-46). [ఇదం వ్యాకరణే "వాపదాన్తస్య" ఇతి పదాన్తే వికల్పేనోక్తమ్ । తథాప్యత్ర ఆచార్యేణ పదాన్తాపదాన్త సాధారణ్యేన ఉక్తమిత్యవధేయమ్ ॥ –ఇతి అనన్తభట్ట వ్యాఖ్యా] [12]

సూత్రము : తకారో లే లమ్ ॥

పరిమళ : తకారః । లే । లమ్ ॥

పదాన్త తకారము కంటె లకారము పరమగుచో, ఆ తకారము లకారమగును ఆసీత్ లోకమ్–ఆసీల్లోకమ్ (వా 14-31); పరిచిత్ లోకం – పరిచిల్లోకమ్ ... (వా 12-53). [13]

సూత్రము : నశ్చానునాసికమ్ ॥

పరిమళ : నః । చ । అనునాసికమ్ ।

పదాన్త నకారము కంటె లకారము పరమగుచో ఆ నకారము అనునాసిక లకారముగ మారును. అస్మిన్ లోకే - అస్మిఀల్లోకే - అస్మిఀల్లోకే ... (వా 3-21); త్రీన్ లోకాన్ త్రీల్ఀలోకాన్ (త్రీఀల్లోఀకాన్) (వా 9-31). [14]

సూత్రము : జ్నౌ క్తాభ్యాం సకారే ॥

పరిమళ : జ్నౌక్తాభ్యామ్ । సకారే ।

పదాన్త జకార, నకారముల కంటె సకారము పరమయ్యేనేని ఆ జకార సకారముల మధ్య కకారము, నకార సకారముల మధ్య తకారము ఆగమముగ వచ్చును. ప్రాఙ్ సోమః - ప్రాఙ్క్సోమః (వా 19-3); ప్రత్యఙ్ సోమః - ప్రత్యఙ్క్సోమః (వా 19-3); త్రీన్ సముద్రాన్ - త్రీన్ త్సముద్రాన్ (వా 13-31); అస్మాన్ సీతే - అస్మాన్త్సీతే (వా 12-70). [15]

సూత్రము : న దాల్భ్యస్య ॥

పరిమళ : న । దాల్భ్యస్య ।

దాల్భ్యుడను పేరు గల్గిన వ్యాకరణ పండితుని (లాక్షణికుని) మతమున పై సూత్రమందు చెప్పిన కకార, తకారాగమములు రావు. ఉదా : ప్రాఙ్సోమః; ప్రత్యఙ్సోమః; త్రీన్సముద్రాన్; అస్మాన్సీతే । [16]

సూత్రము : రలావృౢ వర్ణాభ్యామూష్మణి స్వరోదయే సర్వత్ర ॥

రలౌ । ఋ ౢ వర్ణాభ్యామ్ । ఊష్మణి । స్వరోదయే । సర్వత్ర ।

పరిమళ : రేఫ లకారముల కంటె ఊష్మ వర్ణము పరముగ నుండి దాని కంటె స్వరమున్నచో, ఊష్మ వర్ణమునకు పూర్వమందున్న రేఫ లకారములకు క్రమముగ ఋకార ౢకారములను పోలిన శ్రుతి (ఉచ్చారణ) గల్గిన వర్ణము ఆగమముగ వచ్చును. ఈ ఆగమము

శ్రుతి మాత్రగోచరము. (లేఖనమున నుండదు). ఈ శ్రుత వర్ణమునే శాస్త్రాంతరము లందు "స్వరభక్తి" అని అనుచున్నారు.

ఈ ఆగమ వర్ణ శ్రుతి స్వరములను పోలియున్నది గనుక ఇది స్వరమగునా ? స్వరముకాదు. ఏలనన ఆగమవర్ణము అర్థ కాలికా మాత్రము. కనుక దీనిని వ్యంజనముగనె భావింతురు.

అటులైనచో, రేఫలకారములకు ఊష్మలకు నడుమ నీ వర్ణము వచ్చుటచే, రేఫోష్మకు, లేదా, లకారోష్మలకు సంయోగ విఘాతము ఉండదా ? సంయోగ విఘాత ముండదు. ఎందుకుండదు అని ప్రశ్నించి ఉవటా చార్యులవారు ప్రమాణముగ శౌనకుని ఋక్ప్రాతిశాఖ్య యందలి సూత్రమును "న సంయోగం స్వర భక్తిర్వ్యహన్తి" (ఋ ప్రా 6-35) ఉట్టంకించిరి. కనుక నిచట వ్యవధాన కృత సంయోగ విఘాతముండదు.

ఉదా : గార్హపత్యః (వా3-39); అర్మస ఉపచితామసి (వా12-97); శతవల్మః (వా 5-43); ఉపవల్హామసి (వా 23-51); ఇట్లె పదమధ్య మందును. వేర్హోత్రమ్ (వా 2-9); సవితుర్వ్హవామహే... (వా22/11) "ఊష్మకు పరముగ స్వరమున్నచో" అని చెప్పుటచే పార్శ్వతః (వా 21-43) అనుచోట ఋకార సదృశ శ్రుతి రాదు. ఇట్లే దివోవర్ష్మన్, బర్హైర్న్వః ... (వా 25-1); అశ్రిభిర్హ్రాదునీః (వా 25/9) వీనియందు స్వరభక్తిరాదు.

సూత్రమందు "సర్వత్ర" అని చెప్పుటచే ఈ సూత్రము సంహితయందు, పదపాఠమందు, అన్తః పదమందు, నానాపదమందు గూడ వర్తించును. [17]

సూత్రము : ప్రగృహ్యం చర్చాయామితినా పదేషు ॥

పరిమళ : ప్రగృహ్యమ్ । చర్చాయామ్ । ఇతినా । పదేషు ।

ఇచట నుండి పదాధికారము (పదపాఠ విధులు) ప్రారంభమగును. ఇది అధికార సూత్రము. పదేషు (పదపాఠము నందు) అనునది తర్వాత సూత్రములలోనికి వచ్చును.

పదపాఠము నందు ప్రగృహ్య పదము ద్విరుక్తమగునపుడు "ఇతి" తో ద్విరుక్త పదములకు వ్యవధానము కలుగును. (అనగ ప్రగృహ్య పదము ద్విరుక్తముకాగ మొదటి పదము తరువాత "ఇతి" అను పదము ఆగమముగ వచ్చును. ఉదా : ద్వే ఇతి ద్వే; (వా 17-91). శ్రీశ్రే ఇతి శ్రీశ్రే (వా 17-91) అస్మే ఇత్యస్మే (వా 4-22); త్వే ఇతి త్వే ... (వా 4-22). ఇతి కంటె పరమగు పదమునకు చర్చ అని సంజ్ఞ. [18]

సూత్రము : రిఫితం చ సంహితా యామనిరుక్తమ్ ॥

పరిమళ : రిఫితమ్ । చ । సంహితాయామ్ । అనిరుక్తమ్ ॥

రిఫితమనగ రేఫగ మారిన విసర్గ. నిరుక్తమ్ = స్పష్టముగ చెప్పబడినది. అనిరుక్తమ్ = స్పష్టీకరింపబడనిది. చకారము పూర్వ సూత్రము నుండి "ఇతి" శబ్దమును అనువృత్తము చేయును. "పదేషు" అనునది అధికార సూత్రము నుండి వచ్చును. కాగ

సంహితా పాఠ మందలి రేఫను పదపాఠమున చెప్పునపుడు, ఆ రేఫ రిఫితమగుచో దానిని ఇతి శబ్ద ప్రయోగముతో చూపవలెను. ఉదా : పునర్మనః ఇది పదపాఠంలో పునరితి పునః (వా 4-15); స్వరితి స్వః (వా 3-37). సంహితయందు అస్పష్టముగనున్నచో అని చెప్పుటచే పునర్మనః; హృద్యన్తరాయుషు, సవితర్యజ్ఞమ్ ఇత్యాదులందలి రేఫ సంహితా పాఠమున స్పష్టముగ నుండుటచే పదపాఠమున ఇతికరణము ద్వార చూపనక్కర లేదు. [19]

సూత్రము : పదావృత్తౌ చాన్తరేణ ॥

పరిమళ : పదావృత్తౌ । చ । అన్తరేణ ॥

పదముల యొక్క ఆవృత్తి పదావృత్తి । ఆవృత్తియనగ ద్విరుక్తి. కాగ పదపాఠమున పదము ద్విరుక్తమగునేని ఆ ద్విరుక్తి ఆగమమగు "ఇతి" చే వ్యవధానము కలిగి యుండును" – అని సూత్రార్థము. ఈ విషయం తర్వాత సూత్రములలో స్పష్టమగును [20]

సూత్రము : క్రమోక్తా వృత్తిః పదేషు ॥

పరిమళ : క్రమ + ఉక్త + ఆవృత్తిః । పదేషు ॥

క్రమ పాఠమున చెప్పిన ఆవృత్తి విధానమును, పదేషు = పాదపాఠమున గూడ గ్రహించవలెనని సూత్రార్థము.

క్రమ (సంహితయందు) పాఠమున ఎట్టి పదములను ఆవృత్తి చేయవలెనని చెప్పిరో, అట్టి పదములను పద సంహితయందు గూడ (పద పాఠమున) ఆవృత్తి చేయవలెనని భావము.

క్రమ పాఠ విషయమున "స్థితోపస్థిత మవ గృహ్యార్థ్య, (సూ 4–190); అన్తః పద దీర్ఘ భావే (సూ 4–192); వినామే (4–193), ప్రగృహ్యే (4–194); రిఫితేఽనిరుక్తే (సూ 4–195) అను ఐదు సూత్రములచే పదమున కావృత్తి చెప్పబడినది. కనుక ఆ సూత్ర పరిధిలోనికి వచ్చు పదములకు పద పాఠమున కూడ ఆ వృత్తి చెప్పవలెను. ఉదా : ప్రజాపతిః । ప్రజాపతి రితి ప్రజా–పతిః (వా 1–1); (సూ 4–190) 2. మామహానః । మమహాన ఇతి మమహానః (వా 17–55); (సూ 4–192) 3. సుషావ । సూసావ ఇతి సు–సావ (వా 19–2) (సూ 4–193) 4 ఇంద్రాగ్నీతి ఇంద్రాగ్నీ (వా 3–13); (సూ 4–194) 5. పునరితి పునః (వా 4–15); (సూ 4–195). పై ఐదు ఉదాహరణలు క్రమముగ అవగ్రహ, అన్తః పద దీర్ఘ భావము, వినామము, ప్రగృహ్య, అనిరుక్త రిఫితముల చెప్పను. [21]

సూత్రము : సుపదావసాన వర్జమ్ ॥

పరిమళ : సు, పద + అవసాన వర్జమ్ ॥

పూర్వ సూత్రమందు, క్రమ పాఠమున చెప్పిన ఆవృత్తి విధానమును పద పాఠమున పాటించవలెనని చెప్పిరి. కాని "సు" అనుపదమునకు, అవసానమందున్న పదమునకు మాత్రము పద పాఠమున ఆవృత్తి రాదు.

సంహితా పాఠమున అవసానమందున్న పదమునకు క్రమ పాఠమున ఆవృత్తిని సర్వశాఖీయులు నంగీకరించిరి. కాని సంహితా పాఠమందున్న "సు" అను పదమునకు క్రమ పాఠమున ఆవృత్తిని శాకటాయనాచార్యులు మాత్రము చెప్పిరి. కనుక పద పాఠమున కూడ ఆ రెంటింటికి పూర్వ సూత్రముచే ఆవృత్తి సిద్ధించుచుండగ, దానిని ఈ సూత్రముచే నిషేధించుచున్నారు. [22]

సూత్రము : అనితావన్తర్వికారాగమం ప్రాగుక్త్వా ॥

పరిమళ : అనితౌ । అన్తర్వికారాగమమ్ । ప్రాక్ ఉక్త్వా ॥

అనితౌ – "అనితావధ్యాయే" అని మూడవ అధ్యాయమున (సూ 3–19) చెప్పిన సూత్రము నుంచి ఆ అధ్యాయ పరిసమాప్తి వరకు చెప్పిన సూత్రములచే విధింపబడిన, అన్తర్వికారాగమం = పద మధ్య మందు వచ్చు ఆగమాదేశలోపాది వికారములను ప్రాగుక్త్వా = ముందుగ యథాతథముగ చెప్పి, ఆ తర్వాత వికారము లేని స్థితిలో పదమును చూపి 'ఇతి'ని" చేర్చి పదపాఠము చెప్పవలెను. ఉదాహరణ : శ్రేయస్కరః–ఇది సంహితా పాఠము. వికారము చెందినది. ఇది వికారము చెందని స్థితిలో శ్రేయః కరః అని చూపి, తర్వాత 'ఇతి' చేర్చి శ్రేయః కరః ఇతి శ్రేయః – కరః అని పద పాఠమున చూపవలెను. ఇట్లే ఇతరత్ర గ్రహించవలెను.

2. సుషావ । సుసావేతి సు-సావ (వా 19-2). 3. పరమేష్ఠీ । పరమేష్ఠీతి పరమే-స్థీ (వా 8-54). 4. వృష్టిమా ఇవ । వృష్టిమానివ ఇతి వృష్టిమాన్-ఇవ (వా 7-40) ॥

ఈ సూత్రము మూడవ అధ్యాయమున 19-వ సూత్రము మొదలుంగ ఆ అధ్యాయాన్తము వరకు చెప్పిన వికారములు గల్గిన పదములకే వర్తించును. తద్భిన్న సూత్రములచే విధించబడిన వికారమును కల్గిన పదములకు వర్తించదు. ఉదా : 1. దుశ్చ్యవనః (దుః చ్యవనః) ఇచట విసర్గకు శకారము సూత్రము 3-6, 7 లచే వచ్చినది. అట్లే తవస్తరమ్ (తవః తరమ్) సకారము సూ 3-8 చే వచ్చినది. కనుక ఈ పదములను పదపాఠమున చూపునపుడు వికారము చెందని స్థితిలో వీనిని ప్రదర్శించ నక్కర లేదు. దుశ్చ్యవనః ఇతి దుః - చ్యవనః (వా 17-36); తవస్తరమితి తవః తరమ్ (వా 11-14); ఇట్లే సంసమ్ (వా 15-30); పపివాంసః (వా 8-19); సంస్కృతిః (వా 7-14). వీనికి వికారములు క్రమముగ సూ 4-1; 4-2 చే వచ్చినవి. కనుక పదపాఠమున వీని యొక్క అవికార స్థితిని చూపనక్కర లేదు. [23]

సూత్రము : విశ్వతీవేతి చ ॥

పరిమళ : విశ్వతీవ । ఇతి । చ ॥

సంహితా పాఠమున "విశ్వతీవ" అను పదమును అవికార స్థితిలోనె పద పాఠమున చూపి పద విభజన చూపవలెను. (విశ్వతీవ అనుదానిని ముందుగ చెప్పి తదనంతరము పదావృత్తి చూపవలెను). విశ్వతీ । విశ్వతీవేతి విశ్వతీ-ఇవ (వా 33-44)

ఈ పదము సూ 4-23 పరిధిలోకి రాదు. ఇచట పదమందలి వికారము సవర్ణ దీర్ఘము ఇది 3-19 నుంచి 151 వరకు చెప్పిన సూత్రములలో లేదు. కనుక ప్రత్యేక సూత్రము ఈ పదము కొరకు చెప్పవలసి వచ్చినది. [24]

ఇంతటితో ఆవృత్తి ప్రయుక్త సూత్రవివరణము ముగిసినది. ఇక నిపుడు ఛకారాగమము గూర్చి చెప్పచున్నారు.

సూత్రము : స్వరశ్ఛకారే చకారేణ సర్వత్ర ॥

పదములు : స్వరః । ఛకారే । చకారేణ । సర్వత్ర ॥

స్వరము (అచ్చు) తర్వాత ఛకారమున్నచో, ఆ రెండింటికి నడుమ చకారము ఆగమముగ (అధికముగ) వచ్చును.

సూత్రమున "సర్వత్ర" అని చెప్పుటచే, పదమధ్యయం దైనను, సంహితా, క్రమ, పదపాఠములు అన్నిటియందును ఈ సూత్రము వర్తించును. పదమధ్యమందు "అచ్ఛా" (వా 16-4); యచ్ఛా (వా 35-21). సంహితలో అచ్ఛచ్ఛన్దః, ప్రచ్ఛచ్ఛన్దః (వా 15-5); వర్మణాచ్ఛాద యామసి (వా 17-49);

స్వరము తర్వాత ఛకారమనుటచే కకుప్ఛందః అనుచోట (కకుప్ ఛందః) చకారాగమము లేదు.

పదాధికారము 4-34 సూత్రము వరకే వచ్చుచున్నది. సర్వత్రయని లేనిచో ఈ సూత్రము పదపాఠమునకే పరిమిత మగును. కనుక దానిని వారించుటకై సర్వత్ర అని చెప్పబడినది. [25]

సూత్రము : యస్యాతిహాయ సహేతి న ॥

పదములు : యస్య । అతిహాయ । సహ । ఇతి । న ॥

యస్య, అతిహాయ, సహ – ఈ పదముల కంటె పరముగ నున్న ఛకారమునకు పూర్వమందు చకారాగమము రాదు. పూర్వ సూత్రాపవాదము. యస్య ఛాయా (వా 25-13); అతిహాయ ఛిద్రా (వా 25-43); సహ ఛందాః (వా 34-49). [26]

సూత్రము : విశ్వా ఊష్మాన్తం పరి ద్విషత్త్వాం త్వాం యదజయో విరాజత్యనిరా అభీవృధన్ పరిష్ఠాః సుక్షితయు ఆశా ఓషధీరాభాహ్యమివా హి మాయాస్తేఽసీత్యేతేషు ॥

పరిముఖ : పరిద్విషః, త్వమ్, త్వామ్, యదజయః, విరాజతి, అనిరాః, అభీవృధన్, పరిస్థాః, సుక్షితయః, ఆశాః, ఓషధీః, ఆభాహి, అమీవాః, హిమాయాః, తే, అసి – సంహితా పాఠమున ఈ పదములకు పూర్వమందున్న "విశ్వా" అను పదము పద పాఠమున ఊష్మాన్తముగ (విసర్గగ) అనగ "విశ్వాః" అని యుండును.

1. యేన విశ్వావరిద్విషః (వా 4–29). యేన । విశ్వాః । పరి । ద్విషః ॥ 2. విశ్వాస్త్వం ప్రజా (వా 6–26). విశ్వాః । త్వమ్ । ప్రజాః 3. విశ్వాస్త్వాం (వా 6-26). విశ్వాః । త్వామ్। 4. విశ్వా యదజయః (వా 19–71) విశ్వాః । యత్ । అజయః । 5. విశ్వా విరాజతి (వా 20–86). విశ్వాః । విరాజతీ । 6. వ్యవ్యాశ్వా అనిరాః (వా 11–47). విశాః । అనిరా: । 7. ఇంద్రో విశ్వా అభీవృధన్ (వా 12–56) విశ్వాః । అభీవృధన్. 8. అతి విశ్వాః పరిస్థా (వా 17–84) విశ్వాః । పరిస్థాః । 9 విశ్వా స్వాక్షితయః (వా 12–116). విశ్వాః । సుక్షితయః ॥ 10 విశ్వా ఆశాః (వా 27–7) విశ్వాః । ఆశాః । 11. విశ్వా ఓషధీ రావివేశ (వా18–73) విశ్వాః । ఓషధీః । 12. విశ్వా ఆభాహి (వా 27–1). విశ్వాః । ఆభాహి । 13. విశ్వా అమీవాః (వా 18–16 కాణ్వ సంహిత), విశ్వాః । అమీవాః । 14. విశ్వా హిమాయా (వా 4-15) కాణ్వ సంహిత); విశ్వాః । హి । మాయాః 15. విశ్వాస్తే స్పృధః (వా 33–67); విశ్వాః । తే । 16. అభి విశ్వా అని (వా 33–66); అభి । విశ్వాః । అని ।...

పైన చెప్పిన ఈ 16 పదముల కంటె భిన్నమగు పదములు సంహితలో 'విశ్వా' కంటె పరముగ నున్నచో, 'విశ్వా' అనునది పదపాఠములో స్వరాన్తముగనే (విశ్వా) యుండును.

ఉదా : విశ్వా రూపాణి (వా 12-3); విశ్వా । రూపాణి ।
విశ్వా భువనాని (వా 17-17) విశ్వా । భువనాని ।

సందేహము : స్వర సంస్కారయోశ్ఛందసి – అని కద ప్రతిజ్ఞ. ఇప్పుడు చెప్పినది స్వర విషయము కాదు, సంస్కార విషయము కాదు. కేవలము ఈ పదము దీర్ఘాన్తము హ్రస్వాన్తము, విసర్గాన్తము అని చెప్పుటయె కద. మరి ఈ చెప్పుట అప్రస్తుతము కద ? అట్లన రాదు. ఎచ్చట సందేహమున కవకాశముండునో, దానిని తొలగించుటయెం కద లక్షణగ్రంథము యొక్క ఆశయము. కనుక సందేహ నివృత్తి కొరకు ఈ విషయములు సందర్భాను సారము చెప్పబడును. [27]

సూత్రము : పృథివ్యా స్వరాన్తం సమ్భవ శుక్రో మన్థి పృథివీం పరో దేవేభి రిత్యేతేషు ॥

పరిమళ : "పృథివ్యా" అను స్వరాన్తమగు పదము సంహితలో 1. సంభవ 2. శుక్రః 3 మన్థీ 4 పృథివీమ్, 5. పరో దేవేభిః – అను వానిలో దేనినైనను పరమందు గల్గియున్నచో, ఆ 'పృథివ్యా' అను పదము పదపాఠము నందు కూడ స్వరాన్తముగనె (పృథివ్యా) ఉండును.

1. సంభవ – పృథివ్యా । సంభవః ... (వా 4–13).
2. శుక్రః – పృథివ్యా । శుక్రః ... (వా 7–13).
3. మన్థీ – పృథివ్యా । మన్థీ । ... (వా 7–18).
4. పృథివీమ్ – పృథివ్యా । పృథివీమ్ ... (వా 15–6).
5. పరో దేవేభి – పృథివ్యా । పరో దేవేభిః । ... (వా 17–29).

సహజముగ ఈ పదము ఊష్మాన్తము "పృథివ్యాః" అని ఉండును. కాని పై ఐదు పదములు పరమందున్నపుడు, సంహితలో పదపాఠమందును కూడ నిది స్వరాన్తముగనె ఉండును. [28]

సూత్రము : చవిశ్వావో బ్రహ్మవిశ్వాహరీ యుక్తాస్తే శఫానాం జజానను
కమిత్యే తేష్వివమా ॥

పరిమళ : "ఇమాః" అనుపదము సంహితలో చవిశ్వా, వః బ్రహ్మ, విశ్వా, హరీ, యుక్తాః, తే, శఫానామ్, జజాన, నుకమ్ - ఈ పదములలో దేనినైనను పరమందు గల్గియున్నచో ఆ పదము స్వరాన్తముగ నుండును. పద పాఠమున కూడ ఆ పదము స్వరాన్తముగనె యుండును. విసర్గ యుండదు. ఉదా :

1. చవిశ్వా - ఇమా చ విశ్వా భువనాని (వా 9-24); ఇమా । చ ।... 2. వో - ఇమా వో హావ్యా ... (వా 19-55); ఇమా । వః ।... 3. బ్రహ్మ - ఇమా బ్రహ్మ పీ పి హి (వా14-2) ఇమా । బ్రహ్మ ।... 4. విశ్వా-యు ఇమా విశ్వా భువనాని (వా 17-17); ఇమా । విశ్వా । 5. హరీ - ఇమా హరీ వహాతః (వా 33-78); ఇమా । హరీ । వహాతః । ... 6. యుక్తా - సవేనా కృతేమా యుక్తా (వా 34-19) ... కృతా । ఇమా । యుక్తా ... 7. తే- ఇమా తే వాజిన్ (వా 29-16); ... ఇమా । తే । వాజిన్ ।

8. శఫా - ఇమా శఫానాం ... (వా 29-16) ఇమా । శఫానామ్ । 9. జజాన - య ఇమా జజాన ... (వా 17-31) యః । ఇమా । జజాన । 10. నుకమ్ - ఇమా ను కం భువనా (వా 25-46); ఇమా । ను । కమ్ ॥ [29]

సూత్రము : హవేమో తేమా ॥

పరిమళ : హవేమా । ఉతేమా ॥

హవ, ఉత అను పదములను పూర్వమందు గల్గిన "ఇమాః" అను పదము సంహితా, పదపాఠములందు స్వరాన్తముగ నుండును. విసర్గయుండదు.

1. మిత్రావరుణా హవేమా ... (వా 21-9; హవ । ఇమా ।
2. విశ్వకర్మన్ను తేమా ... (వా 17-21); ఉత । ఇమా । [30]

సూత్రము : విష్ణో తే బభూవ నాసత్యా భిషజా న ఆవోఢం యాదేవా హవిషో నో మృడాతో నో అచ్ఛ విముం చేత్యేతేషు తా ॥

పరిమళ : "తాః" అనుపదము కంటె విష్ణో; తే, బభూవ... మొదలగు పదకొండు పదములలో ఏది పరముగనున్నను, ఆ 'తాః' అనుపదము సంహితా, పద పాఠములందు స్వరాన్తముగనె యుండును. అనగ విసర్గ లోపించును.

1. విష్ణో - తా విష్ణో పాహి (వా 2-6); 2. తే - తా తే బ్రహ్మణా (వా 25/40); 3. బభూవ - పరి తా బభూవ (వా 10-20); 4. నాసత్యా - తా నాసత్యా సుపేశసా (వా 20-74); 5. భిషజా- తా భిషజా సుకర్మణా (వా 20-75); 6. న ఆవోఢం - తాన ఆవోఢమశ్వినా (వా 20/83) 7. యాదేవాః - ఇతి తా యాదేవా దేవదానాని (వా 21-61) 8 హవిషః - స్రుచేవ తా హవిషో (వా 25-40); 9. నో మృడాతః - తా నో మృడాత ఈ దృశే (వా 33-61); 10 నో అచ్ఛ - వహాతస్తా నో అచ్ఛ (వా 33-78); 11. విముంచ - తా విముంచ (వా 27-33). [31]

సూత్రము : తా తా చ ॥
పరిమళ : తాతా । చ ॥

తాతా పదములు సంహితయందువలె, పదపాఠమున కూడ స్వరాన్తముగ ఉండును. తాతా పిండానాం ప్రజుహోమ్యగ్నౌ... (వా 25-42) పదపాఠములో తాతేతి తా తా । పిండానామ్ । ప్ర । జుహోమి ।... [32]

సూత్రము : హవి ర్దమ్భుత్యోః సాధ్యా దా ॥
పరిమళ : సంహితా పాఠమున సాధ్యాః దా పదముల కంటె

క్రియముగ హవిః, దమ్పతీ శబ్దములు పరముగనున్నచో, సాధ్వా। దా శబ్దములు పద పాఠమున స్వరాన్తముగ నుండును.

1. యాహి సాధ్వా హవి రదన్తు ... (వా 29-11); సాధ్వా। హవిః। అదన్తు। 2. యదాశీర్దా దమ్పతీ ... (వా 8-5); ఆశీః। దా। దమ్పతీ।... [33]

ఈ సూత్రము (శ్రీ) యుగల్ కిశోర్ పథక్ గారి సంపాదించి, (1833-వ సంవత్సరమున) ప్రకటించిన గ్రంథములో లేదు.

సూత్రము : ధిష్ణయా పరివోవిదం ధిష్ణయా యువమితి చ ॥

పరిమళ : సంహితా పాఠమున "ధిష్ణయా" అను పదము కంటె, పరివోవిదం, యువమ్ అను వానిలో ఏది పరముగనున్నను,

'ధిష్ణయా' శబ్దము పద పాఠమున కూడ స్వరాన్తముగనె యుండును.
1. ధిష్ణయా పరివోవిదం...(వా 20-86); ధిష్ణయా। పరివోవిదమితి పరివః - విదమ్ ॥ 2. ధిష్ణయా యువమ్...(వా 25-17); ధిష్ణయా। యువమ్ ॥

సూత్రమందలి "ఇతి" శబ్దము ప్రకరణముగ సిద్ధించిన పదాధికారము ఇంతటితో ముగిసినదని జ్ఞాపకము చేయును. ఈ అధ్యాయములో ప్రకరణక పదాధికారము సూత్రము-18 నుంచి ప్రారంభమగును. అది ఇంతటితో (సూత్రము 34 తో) ముగిసినది. [34]

సూత్రము : భావ్యుపధశ్చ రిద్విసర్జనీయః ॥

పరిమళ : భావి। ఉపధః। చ। రిద్విసర్జనీయః ॥

"భావి" అనగ అ, ఆలకంటె భిన్నమగు స్వరములు. ఇఈ, ఉఊ, ఋౠ, ఏఐ, ఓఔ - ఇవి భావి సంజ్ఞక వర్ణములు. వీనిని ఉపధగ గల్గిన విసర్గయు, రిఫిత్ సంజ్ఞకమగు (సూ 1-160)

విసర్గయు నీ రెండను ఈ చెప్పబోవు సూత్రములందు ఉద్దేశింప బడినవి. ఇది అధికార సూత్రము. [35]

సూత్రము : రేఫే లుప్యతే దీర్ఘం చోపధా ॥

పరిమళ : రేఫే । లుప్యతే । దీర్ఘమ్ । చ । ఉపధా ॥

భావ్యుపధయగు విసర్గ కంటెను, లేదా, రిఫిత్ సంజ్ఞక విసర్గ కంటెను రేఫ పరముగనున్నచో, ఆ విసర్గ లోపించును విసర్గకు పూర్వముందున్న (ఉపధా) స్వరమునకు దీర్ఘము నగును. భావ్యుపధకుదాహరణ – రురుః రోద్రీః → రరూ రోద్రీః క్వాయి (వా 24-39) మణిభిః రిహన్తి → మణిభీ రిహన్తి (వా 7-16) రిఫిద్వి సర్జనీయ ఉదాహరణలు : ప్రాతః రాత్రిః → ప్రాతా రాత్రిః । పునః రక్తం → పునా రక్తమ్ ఈ రెండును లౌకికోదాహరణలు.

సందేహము–రిఫిద్వి సర్జనీయమునకు సంహితలో అవకాశము లేనిచో, వానిని శాసించు సూత్రము అనవసరము కద ? అట్లు కాదు. మున్ముందు చెప్పబోవు సూత్రములందు ప్రయోజనమున్నది. [36]

సూత్రము : రేఫం స్వరధౌ ॥

పరిమళ : రేఫమ్ । స్వరధౌ ॥

స్వరమునుగాని, ధిసంజ్ఞక వ్యంజనములను గాని పరమందు గల్గిన విసర్గ రేఫగ మారును. ఉదా : అగ్నిః ఏకాక్షరేణ → అగ్ని రేకాక్షరేణ (వా 9-31); ప్రాతః అగ్నిం → ప్రాతరగ్నిమ్ (వా 34-34) సవితః వామమ్ = సవితర్వామమ్ (వా 8-6)

ఈ సూత్రములోనికి అధికార సూత్రము 4-35 నుండి భావ్యుపధ రిఫిద్వి సర్జనీయము, (ఈ రెండు వసర్జనీయములకు) సంబంధించినది. కనుక అభావి స్వరము ఉపధగనున్నచో విసర్గ రేఫగ మారదు. దివః మూర్ధా → దివో మూర్ధా ... (వా 18-54). [37]

సూత్రము : కంఠ్య పూర్వో యకార మరిఫితః ॥
పరిమళ : కంఠ్య పూర్వః । యకారమ్ । అరిఫితః ॥

అకారమును (అ,ఆ) పూర్వమందును, స్వరమును పరమందు కల్గిన రిఫిత్ సంజ్ఞకము కాని విసర్గ సంహితా పాఠమున యకారముగ మారును. ఉదాహరణలు : శివతిః ఆదిత్యానామ్→శివతియ్ ఆదిత్యానాం. ఈ స్థితిలో సూ 4-127 చే పదాన్త యకారమునకు లోపము రాగ శివతి ఆదిత్యానాం ... (వా 24-31) అని యగును. ఇట్లే ఇన్ద్రిః ఏకమ్ → ఇన్ద్రి ఏకమ్ (వా 17-92); యాః ఓషధీః → యా ఓషధీః (వా 12-75); యాః అఫలాః → యా అఫలా అపుష్పా ... (వా 12-89). [38]

సూత్రము : లోపన్ధౌ ॥
పరిమళ : లోపమ్ । ధౌ ॥

ఈ సూత్రములోనికి పూర్వ సూత్రము నుండి "అరిఫితః" అనునది వచ్చును.

కంఠ్య పూర్వకమైనట్టియు, రిఫిత సంజ్ఞకము కానట్టి విసర్గ కంటె ధి సంజ్ఞక వర్ణము పరముగనున్నచో, సంహిత యందు ఆ విసర్గ లోపించును.

అయక్ష్మాః మా → అయక్ష్మా మా ... (వా 1-1);
శతతేజాః వాయుః → శతతేజా వాయుః (వా 1-24).

అరిఫితమని ఎందుకు ? రిఫిద్విసర్జనీయమగుచో, దాని కంటె ధి సంజ్ఞక వర్ణము పరమగునపుడు ఆ విసర్గ రేఫగ మారును కద. (సూ 4-37). కనుక దానిని వారించుటకై "రిఫిద్విసర్జనీయము కానటు వంటి" అని చెప్పిరి.

ఉదా : మాహ్వార్మా తే యజ్ఞపతిః । (వా 1-2).

సూత్రము : భూమే శ్చాకారేఽపృక్తే ॥

పరిమళ : భూమేః । చ । ఆకారే । అపృక్తే ॥

అపృక్తమగు ఆకారమును పరమందు గల్గిన "భూమిః" పదమందలి విసర్గ లోపించును.

భూమిః ఆదదే → భూమి ఆదదే → భూమ్యాదదే (వా 26–16); (భూమిః – ఆ – దదే). పృక్త అకారమున్నచో విసర్గ రేఫగ మారును. భూభిరావసనమ్మహత్ ... (వా 23–10) [భూమిః । ఆ వసనమిత్యా వసనమ్ । మహత్] [40]

సూత్రము : యకారాకారయోర్జాస్పత్యే పదే ॥

పరిమళ : యకారాకారయోః । జాస్పత్యే । పదే ॥

జాయాస్పత్యమ్ (జాయాః పత్యమ్) అనుపదములోని యకార ఆకారములు లోపించును. కాగ "జాస్పత్యం" అని ఏర్పడును. సజ్జా స్పత్యం సుయమమాకృణుష్వ ... (వా 33–12). [41]

సూత్రము : అలోపో మాంస్పచన్యాః ॥

పరిమళ : అలోపః । మాంస్పచన్యాః ॥

మాంసపచనీ యందు స లోని అకారము లోపించును.మాంసం పచ తీతి → మాంసపచనీ తస్యాః మాంసపచన్యాః అని అసలు రూపము. ఇపుడు ఈ పదములో (మాంసపచన్యాః) సకారముపై నున్న అకారమునకు లోపము విధించబడినది. మాంస్పచన్యా... (వా 25–36). [42]

సూత్రము : సర్వో అః కార ఓకారమ్ ॥

పరిమళ : సర్వః । అఃకారః । ఓకారమ్ ॥

పదాన్తమందున్న "అః" (సోపధిక విసర్గ) కంటె ధి సంజ్ఞక వ్యంజనము పరమగుచో ఆ "అః" అంతయు ఓకారముగ మారును. అఘశంసః ధ్రువాః → అఘశంసో ధ్రువాః (వా 1-1); మాతరి శ్వనః ఘర్మః → మాతరశ్వనో ఘర్మః (వా 1-2).

ఈ విసర్గ గిఫిత్ సంజ్ఞకము కారాదు. అట్లు రిఫిద్విసర్జనీయ మగుచో కేవలము విసర్గ యొక్కటి రేఫగ మారును (సూ 4-35). పునః మనః → పునర్మనః ... (వా 4-15) [43]

సూత్రము : అకారే చ ॥

పరిమళ : అకారే । చ ॥

పదాన్తమందున్న అకారోపధయగు అరిఫి ద్విసర్జనీయము కంటె అకారము పరముగ నున్నచో ఆ విసర్గ సోపధికముగ ఓకారమగును. అగ్నే గువః అగ్నే → ఆగ్నే గువోఽగ్నే గువః (వా 1-12) [44]

సూత్రము : ఏషో హ చ ॥

పరిమళ : ఏషః । హ । చ ॥

హకారమును పరమందు గల్గిన ఏషః శబ్దములోని సోపధిక మగు విసర్గ ఓకారముగ మారును.

ఏషః హ → ఏషో హ దేవః ... (వా 32-4). ఈ సూత్రము 3-17 సూత్రమున కపవాదము. అచట "ఏషః అనుదాని కంటె వ్యంజనము పరమగుచో, విసర్గ లోపించును"- అని చెప్పబడినది. ఏషః తే → ఏష తే రుద్రభాగః ... (వా 3-57).

ఆ వ్యంజనము హకారమగుచో విసర్గ లోపించదు కాని సోపధికముగనది ఓకారముగ మారును అని ఈ సూత్రము. [45]

సూత్రము : స్వోరుహా వహశ్చ రాత్ర్యామ్ ॥

పరిమళ : స్వః । రుహా । అహః । చ । రాత్ర్యామ్ ॥

స్వః, అహః – ఈ శబ్దముల కంటె క్రమముగ రుహా, రాత్రి శబ్దములు పరముగ నున్నచో, స్వః, అహః లోని "అః" (సోపాధిక మగు విసర్గ) ఓకారముగ మారును.

స్వః రుహాణాః → స్వో రుహాణాః ... (వా 11-22)

అహః రాత్రౌ → అహో రాత్రౌ... (వా 31-22, 18-23)

సంహితా పాఠమున "స్వః" కంటె "రుహా" శబ్దము, "అహః" కంటె రాత్రి శబ్దము పరముగ నున్నచో, సోపాధికమగు విసర్గ ఓకారముగ మారును – అని భావము. [46]

సూత్రము : స్వరే భావ్యన్త స్థామ్ ॥

పరిమళ : స్వరే । భావి । అన్త స్థామ్ ॥

పదాన్త మందలి భావి సంజ్ఞక స్వరము కంటె అసవర్ణ స్వరము పరమగుచో, ఈ భావి స్వరము తదను గుణమగు (సవర్గీయు) అంతస్థ వర్ణముగ మారును. పాణినీయమున "ఇకోయ ణచి") త్రి అమ్బకమ్ → త్ర్యమ్బకం ... (వా 3-60); వాజీ అర్వాన్ → వాజ్యర్వాన్...(వా 11-44); దు అన్నః → ద్వన్నః (వా 11-70), వీడు అఙ్గః → వీడ్వంగః ... (వా 11-44). అసవర్ణ మని ఎందుకు. అను ఉత్ → అనూత్ ॥ [47]

సూత్రము : సన్ధ్య క్షరమయ వాయావమ్ ॥

పరిమళ : సన్ధ్య క్షరమ్ । అయవాయావమ్ ॥

పదాన్త మందలి సన్ధ్యక్షరము (ఏ ఓ ఐ ఔ) కంటె, స్వరము పరమగుచో, సంధ్యక్షరములు క్రమముగ అయ్, అవ్, ఆయ్, ఆవ్-లుగ మారును.

1. ఇడే ఏహి → ఇడయ్ ఏహి → ఇడ ఏహి ... (వా 3-27).
2. కృశానో ఏతే→కృశానవ్ ఏతే→కృశాన వేతే... (వా 4-27).
3. సరస్వత్యై అగ్రిజిహ్వామ్→సరస్వత్యా అగ్రిజిహ్వామ్ (వా 25-1).
4 హిరణ్యరూపౌ ఉషసః → హిరణ్యరూపా ఉషసః (వా 10-16).

సాధారణముగ పదాన్త మందలి యకార, వకారములు "యవయోః పదాన్తయోః" (సూ 4-127) అను సూత్రముచే లోపించును కాని "న వకారస్య అసస్థాన ఏకేషామ్" (సూ4-128) చే వకారమునకు కొన్ని చోట్ల రాదు. 2-వ ఉదాహరణలో-వకార ఏకారములు సస్థానీయములు కావు కనుక వకారము లోపించ లేదు. కాని 4-వ ఉదాహరణలో అవి "వ-ఉ" లు సస్థానీయములు. కనుక వకారము లోపించినది. [48]

సూత్రము : ఉదాత్త స్యాన్తస్థి భావే స్వరితం పరమను దాత్తమ్ ॥

పరిమళ : ఉదాత్తస్య । అన్తస్థిభావే । స్వరితమ్ । పరమ్ । అను దాత్తమ్ ॥

పూర్వపదాన్త మందున్న ఉదాత్తమగు అచ్చు అన్తస్థగ మారినచో, పరమందు అనుదాత్తమగు అచ్చు ఉన్నచో అనుదాత్తము స్వరితముగ మారును. దేవీ ఏతు - దేవ్యేతు ... (వా 33-89); త్రి అమ్బకమ్ - త్ర్యమ్బకం (వా 3-60); దుృ అన్నః - ద్రన్నః (వా 11-70).

సందేహము :- సూ 1-115 (యువర్ణౌ యవౌ క్షైప్రః) అను దానిచే స్వరము స్పష్టము చేయబడినది గద. మరల ఇచట "స్వరితం పరమనుదాత్తమ్" అని చెప్పిరి. నిజమే కాని అది పూర్వ పర స్వరముల (అచ్చులు) విషయము. ఇది అట్టిది కాదు కద. అందుకని స్పష్టము చేయవలసి వచ్చును. పరస్వరమే స్వరితముగ మారును. [49]

సూత్రము : కణ్ఠ్యా ఋకారే హ్రస్వమ్ ॥

పరిమళ : కణ్ఠ్యాః । ఋకారే । హ్రస్వమ్ ॥

పదాన్త మందలి దీర్ఘ, హ్రస్వ అకారములకంటె పరమందు ఋకార మున్నచో, పూర్వమందలి అకారము హ్రస్వమగును. అనగ సంధి కార్యములు జరుగవు.

విశ్వ కర్మా ఋషిః - విశ్వ కర్మ ఋషిః ... (వా 13-58).
స్వాహా ఋషభం - స్వాహ ఋషభం ... (వా 21-40).
యేన ఋషయః - యేన ఋషయః ... (వా 15-49).

హ్రస్వ అకారమునకు హ్రస్వమును విధించుట సంధి కార్యము వర్తించుటకుని. సంధి జరుగదు అని స్పష్టము చేయుటకు. [50]

సూత్రము : అథైకముత్తరశ్చ ॥

పరిమళ : అథ । ఏకమ్ । ఉత్తరః । చ ॥

పూర్వపదాన్త మందలి వర్ణము, ఉత్తర పదాది వర్ణము-ఈ రెండింటి స్థానమున, ఈ చెప్పబోవు కార్యములచే ఒకే వర్ణము వచ్చును. (ఏకః పూర్వపరయోః ... అని పాణిని) ఇది అధికార సూత్రము. [51]

సూత్రము : సిం సవర్ణే దీర్ఘమ్ ॥

పరిమళ : సిమ్ । సవర్ణే । దీర్ఘమ్ ॥

"సిం" సంజ్ఞక వర్ణముల కంటె (అఆ ఇఈ ఉఊ ఋౠ) అవే సవర్ణములు పరమగుచో, ఆ రెండింటి స్థానమున దీర్ఘము ఏకాదేశ మగును. (ఇది పాణినీయమున "అకః సవర్ణేదీర్ఘః")

1. ప్రి అర్పయతు - ప్రార్పయతు (వా 1-1); తవ అయమ్ - తవాయమ్ (వా 26-23); సుచి ఇవ - సుచీవ ... (వా 20-79); అను ఉత్ - అనూత్ (వా 2-15). [52].

సూత్రము : అనునాసికవత్యను నాసికమ్ ॥

పరిమళ : అనునాసికవతి । అనునాసికమ్ ॥

పూర్వ సూత్రమందు చెప్పిన స్వరములలో నొకటి అనునాసిక ధర్మము కలిగియున్నచో, ఏకాదేశము కూడ అనునాసిక ధర్మము గలిదియె యగును. ఉప + అ͡ంశు - ఉపా͡ంశు (వా 13-54).

[అనునాసికా చో పథా (సూ4-4) ఇత్యాదినా ఏకస్మిన్పక్షే ఉపధాను నాసిక్యం, ఏకస్మిన్పక్షే అనుస్వారో విహితః । తత్ర యస్మిన్పక్షే ఉపధాను నాసిక్యం తమధి కృత్యోచ్యత ఏతత్ "అను నాసికవత్యను నాసికమ్" ఇతి - ఉవటాచార్య వ్యాఖ్యా] [53]

సూత్రము : కంఠ్యా దివర్ణ ఏకారమ్ ॥

పరిమళ : కంఠ్యాత్ । ఇవర్ణః । ఏకారమ్ ॥

కంఠ్య స్వరము (అ, ఆ) కంటె ఇకారము పరమగుచో ఆ రెండింటి స్థానమున ఏకారము ఏకాదేశముగ వచ్చును. వరుణ ఇహ- వరుణేహ ... (వా 18-49); ఆ ఇదం - ఏదం...(వా 4-1) [54]

సూత్రము : ఉవర్ణ ఓకారమ్ ॥

పరిమళ : ఉవర్ణే । ఓకారమ్ ॥

కంఠ్య స్వరము కంటె (కంఠ్యాత్) అని పూర్వ సూత్రము నుండి వచ్చును. కాగ కంఠ్య స్వరముకంటె ఉకారము పరమగుచో ఓకారము ఏకాదేశముగ వచ్చును. త్వా ఊర్జే - త్వోర్జే... (వా 1-1). త్వా ఉత్తరతః - త్వోత్తరతః ... (వా 2-3). [55] [54, 55, సూత్రములు రెండింటికి పాణినీయమున "ఆద్గుణః" అని ఒకటే సూత్రము]

సూత్రము : సముద్రస్యేమ త్వేమ త్వోద్మన్నితి చ ॥
పరిమళ : సముద్రస్యేమన్, । త్వేమన్, । త్వోద్మన్ । ఇతి । చ ॥

ఈ సూత్రము చెప్పబోవు-58 వ సూత్రమునకు, పూర్వ మందు అపవాదము. సముద్రస్య, త్వా శబ్దముల కంటె ఏమన్ పరముగ నున్నచో పూర్వపర స్వరములకు పరస్వరమేకాదేశముగ వచ్చును. "త్వా" కంటె "ఓద్మన్" శబ్దము పరముగనున్నను అట్లే యగును. సముద్రస్య ఏమన్ - సముద్రస్యేమన్ (వా 13-17); త్వా ఏమన్ - త్వేమన్...(వా 13-53); త్వా ఓద్మన్-త్వోద్మన్ (వా 13-53) [56]

సూత్రము : ఏజత్యోజోరేకేషామ్ ॥
పరిమళ : ఏజతి । ఓజోః । ఏకేషామ్ ॥

కంఠ్య స్వరము (అ, ఆ) కంటె ఏజతి, ఓజోః అనునవి పరముగనున్నచో పూర్వపర స్వరములకు పరస్వరము ఏకాదేశముగ వచ్చును-అని కొంతమంది అభిప్రాయము. న ఏజతి - నేజతి (వా 40-5); సహ ఓజః-సహోజః (వా 36/1) [ఇది మాధ్యందిన సంప్రదాయ సమ్మతము కాదు. ఈ పదముల విషయమున కూడ సూత్రము - 58 యే ప్రవర్తించును] [57]

సూత్రము : సన్ధ్యక్షర ఐకారౌకారౌ ॥

పరిమళ : సన్ధ్యక్షరే । ఐకారౌకారౌ ॥

కంఠ్య స్వరము కంటె సంధ్య క్షరములు పరముగనున్నచో, పూర్వ పరస్వరములకు పరస్వర ద్వితీయ వర్ణమేకాదేశముగ వచ్చును. స్వాహా ఏకశతాయ–స్వాహైకశతాయ...(వా 22-34); ఇన్ద్రాగ్నియ ఐన్ద్రమ్ - ఇన్ద్రాగ్నైన్ద్రం ... (వా 19-18); ఇంద్ర ఓజిష్ఠ - ఇంద్రౌజిష్ఠ (వా 8-39); ప్ర ఔక్షన్ - ప్రౌక్షన్... (వా 31-9). ఈ సూత్ర విషయమున వికారీ యథా సన్నమ్ (సూ 1-142) పరిభాష వర్తించును. [58]

సూత్రము : వాహౌ చ స్వరభూతే ॥

పరిమళ : వాహౌ । చ । స్వరభూతే ॥

వహ్ ధాతువు. దాని రూపము వాహ్, ఇది సంప్రసారణము చెందగ ఊహ్ అగును. దీనిని స్వరభూత వాహ్ శబ్దము అని అందురు. కాగ కంఠ్య స్వరము కంటె స్వరభూతమగు వాహ్ (ఊహ్) పదము పరము కాగ, పూర్వ పరస్వరములకు ఔకారము ఏకాదేశముగ వచ్చును. ఈ సూత్రము "ఉవర్ణ ఓకారమ్" (సూ 4-55) నకు అపవాదము.

తుర్య ఊహీ - తుర్యౌహీ ... (వా 18-26).
వష్ఠ ఊహీ - వష్ఠౌహీ ... (వా 18-27). [59]

సూత్రము : అరమృకారోఽప్రృక్తాత్ ॥

పరిమళ : అరమ్ । ఋకారః । అపృక్తాత్ ॥

అపృక్తమగు అకారము కంటె ఋకారము పరమగుచో పూర్వ పరస్వరములకు "అర్" ఏకాదేశముగ వచ్చును. ఆ ఋత్యై-ఆర్త్యై పరివిత్తం ... (వా 30-9). ఈ సూత్రము కంఠ్య ఋకారే (సూ 4-50) నకు అపవాద. [60]

సూత్రము : ఇ కారశ్చాల్కారమ్ ॥

పరిమళ : ఇ కారః । చ । ఆల్ కారమ్ ॥

అపృక్తమగు అకారము కంటె ఇ కారము పరమగుచో, పూర్వ పరస్వరములకు "ఆల్"ఏకాదేశముగ వచ్చును. ఆ ఇకారః- ఆల్కారః (ఇతి లౌకికోదాహరణము). [61]

సూత్రము : ఏథోద్భ్యాం పూర్వమకారః ॥

పరిమళ : ఏత్ ఓత్ భ్యామ్ । పూర్వమ్ । అకారః ॥

పదాన్త మందలి ఏకార, ఓకారముల కంటె అకారము పరముగనున్నచో, పూర్వ పరస్వరములకు పూర్వస్వరమె ఏకాదేశముగ వచ్చును. 1. తే అవన్తు - తేఽవన్తు (వా 19-58); తే అప్సరసామ్ - తేఽప్సరసామ్ (వా 24-37); వేదః అసి - వేదో అసి - వేదోఽసి (వా 2-21); స్తుపః అసి - స్తుపో అసి - స్తుపోఽసి (వా 2-2). (ఉదాహరణలు 3, 4 విషయంలో సూ 4-43, 44 లు కూడ ప్రవర్తించినవి.) [62]

సూత్రము : తౌ చేదుదాత్తా వనుదాత్తే స్వరితౌ ॥

పరిమళ : త్ । చేత్ । ఉదాత్తౌ । అనుదాత్తే । స్వరితౌ ॥

ఈ సూత్రము పూర్వ సూత్రమునకు సంబంధించినది. అచట చెప్పిన పూర్వపదాన్త ఏకార, ఓకారములు ఉదాత్తములై, పరమందున్న అకారము అనుదాత్తమైనచో ఏకాదేశముగ వచ్చు ఏకార, ఓకారములు స్వరితములగును. వేదో అసి - వేదోఽసి (వా 2-21); తే అప్సరసామ్ - తేఽప్సరసామ్ (వా 24-37) [63]

సూత్రము : నదేశేఽభవతి ॥

పరిమళ : న । దేశే । అభవతి ॥

అన్తోదాత్తమగు "దేశే" పదము కంటె ఆద్యనుదాత్తమగు 'అభవత్' పరమగుచో, ఏకాదేశముగ వచ్చు ఏకారము స్వరితము నొందదు. ఇది పూర్వ సూత్రాపవాదము దేశే అభవత్-దేశేఽభవత్స్వరిత్ (వా 34-11). [64]

సూత్రము : గాహమానః శివో భరన్తో ద్వేషో భ్యో జమ్భయన్తో వాజే వాజజితః మదన్తః శోచేఽవసే సుషువే జ్యోతే సుపర్ణో వీరుధః సువీరో ధాతవే, సూనవే ద్రోణానో ఆశవో వహతః సంక్రన్దనో బాహోఽయుఖ్యోః ద్రుహః ॥

పరిమళ : ఇచ్చట నుంచి 82వ సూత్రం వరకు కొన్ని పదములకు పరమందున్న అకారముతో అభినిధానము (పూర్వ పదమును ఏకాదేశముగ కల్గియుండుటను) విధించుచున్నారు. కాగ ఈ దిగువ చెప్పిన 24 పదముల యొక్క పదాన్తమందలి ఏకార ఓకారము కంటె అకారము పరమగుచో, పూర్వ పరస్వరములకు పూర్వస్వరమేకాదేశమగును. వీనిలో విసర్గాంతములగు పదములకు సూత్రము 4-43 చే సోపాధికముగ ఓకారము వచ్చును తదనంతరము సూత్రము 4-62 చే పూర్వ రూపము ఏకాదేశమగును.

అయితే ఈ విషయం 43, 62 సూత్రములచే సిద్ధించుచుండగ మరల నీ సూత్రము ఎందుకు? నిజమే. కాని ఈ సూత్రము ముందు చెప్పబోవు "ప్రకృతి భావ ఋక్షు" (4-82) అను సూత్రమునకు పూర్వాపవాదము. ఆ సూత్రము 4-82 నకు పూర్వము కొన్ని సూత్రములలో కొన్ని పదముల ఏకారో ఓకారములకు అభినిహితత్వము చెప్పబడినది. కనుక 4-82 కంటె పూర్వ సూత్రము లందు స్పష్టముగ అభినిహితత్వము చెప్పిన పదములకే ఋక్కులందు అభినిహితత్వము సిద్ధించును. మిగిలిన పదములకు సంబంధించి ప్రకృతి భావమే యుండును. ఆ విధముగ ప్రకృతి సూత్రము నియమన సూత్రము అగును.

1. గాహమానః (గాహమానో) 2 శివః (శివో) 3 భరన్తః (భరన్తో) 4. ద్వేషో భ్యః (ద్వేషోభ్యో), జమ్భయన్తః (జమ్భయన్తో) 6. వాచే 7. వాజజితః (వాజజితో) మదన్తః (మదన్తో) శోచే 10. అవసే 11. సుషువే 12. జ్యోతే 13. సుపర్ణః (సుపర్ణో). వీరుధః (వీరుధో) 15. సుపిరః (సుపిరో) 16. ధాతవే 17. సూనవే 18. దూర్తిణానః (దూర్తిణానో); 19. ఆశవః (ఆశవో) 20. వహతః (వహతో), 21. సంక్రన్దనః (సంక్రన్దనో) 22. బాహవః (బాహవో) 23. అయుధ్వః (అయుధ్వో) 24. అదుర్తిహః (అదుర్తిహో).

1. గాహమానోదయః (వా 17-39); 2. శివోఽతిహి...(వా 3-61) 3. భరన్తోఽశ్వాయేవ...(వా 11-75); 4. ద్వేషేభ్యోఽన్యకృతేభ్యః (వా 5-35) 5 జంభయన్తోఽహిమ్ (వా 9-10); 6. వాజే వాజేఽవత...(వా 9-18); 7. వాజజితోఽధ్వనః (వా 9-13); 8. మదన్తోఽగ్నేమాతే...(వా 11-75); 9 భద్రశోచేఽపూపమ్ (వా 12-26); 10. అవసేఽగ్నిమ్ ... (వా 9-26); 11. సుషువేఽగేస్సోమ...(వా 9-23); 12. జ్యోతేఽదితే...(వా8-43); 13. సువర్ణోఽసి గురుత్మాన్ (వా 12-4); 14 వీరుధోఽస్యై ... (వా 12-94); 15. సుపిరోఽ పిరహా (వా 4-37); 16. తమిహ ధాతవేఽకః (వా 38-5) 17. సూనవేఽగ్నే...(వా 3-24); 18. దూర్తిణానోఽస్తాసి (వా 13-9); 19. ఆశవోఽస్తం...(వా15-41); 20. వహతోఽవర్తి...(వా8-35); 21. సంక్రన్దనోఽనిమిషః (వా 17-33); 22 బాహవోఽనాధృష్యా (వా 17-46); 23. అయుధ్వోఽస్మాకం ... (వా 17-39); 24. అదుర్తిహోఽనమీవా ... (వా 12-50). [65]

సూత్రము : వోఽహం, సోఽహం, సోఽస్మాకం తేఽభిగరో వోఽర్వాచీ ॥

పరిమళ. : వః తర్వాత అహం, అర్వాచీ పదములున్నను; సః కంటె పరముగ అహం అస్మాకం, తే, అనునని పరముగనున్నను, అల్లే పరముగ "అభిగరః" పదమున్నను, సోపాధికమగు

విసర్గ ఒకారముగ మారును. (సూ 4-43). ఈ ఓకారమునకు పరమందుండు అకారమునకు పూర్వరూపమె సిద్ధించును. యోఽనామ్ (వా 9-4); సోఽహం ... (వా 18-35); సోఽస్మాకం (వా12-101); అనుష్టుపే ఽభిగరః ... (వా 8-47); ఆయోఽర్వాచీ ... (వా8-47); ఆయోఽర్వాచీ ... (వా 8-4) [66]

సూత్రము : యేఽన్నాత్రయోః ॥

పరిమళ : యే । అన్న-అత్రయోః ॥

"యే" - అను శబ్దము కంటె పరముగ అన్న; అత్ర శబ్దములున్నచో అకారమునకు పూర్వరూపమే సిద్ధించును. యేఽన్నేషు ... (వా 16-62); యేఽత్రస్థ ... (వా 12-45) [67]

సూత్రము : అవిద్యా అసమ్భూత్యోః చ ॥

పరిమళ : అవిద్యా - అసమ్భూత్యోః । చ ॥

పూర్వ సూత్రము నుండి "యే" అనునది అనువృత్తమగును. కాగ, "యే" అనుపదము కంటె పరముగ అవిద్యా, అసమ్భూతిః అను పదములున్నచో అభినిధానము (అకారమునకు) పూర్వ రూపము) వచ్చును. యేఽవిద్యాముపాసతే ... (వా 40-12); యేఽసంభూతిముపాసతే (వా 40/9) [యే కంటె పరమందు అన్న, అత్ర, అవిద్యా, అసంభూతి - ఈ పదముల కంటె భిన్నమగు అకారాది పదములున్నచో, వాని పూర్వ పరస్వరములకు ప్రకృతి భావమే యుండును (సూ 4-82); ఉదా : యే అస్య సత్వానః... (వా 16-8). [68]

సూత్రము : ఉపస్థేఽన్తస్తేభ్యోఽకరమ్ ॥

పరిమళ : ఉపస్థేఽన్తః । తేభ్యోఽకరమ్ ॥

"ఉపస్థే" కంటె "అన్తః"శబ్దము పరముగనున్నను, "తేభ్యః"

కంటె "అకరం" అను శబ్దము పరముగనున్నను అచట అభినిధాన
మగును. ఉపస్థేఽన్తరస్యామ్ (వా12-39); అహం తేభ్యోఽకరన్నమః
(వా 16-8). [69]

సూత్రము : నమోఽస్త్వ సౌత్రామణ్యామ్ ॥

పరిమళ : నమోఽస్తు । అసౌత్రామణ్యామ్ ।

సౌత్రామణి మంత్రములందు మినహా, (సంహితలో 19-వ
అధ్యాయము సౌత్రామణి అధ్యాయము) ఇతరత్ర వచ్చు నమో
కంటె పరమగు 'అస్తు' శబ్దమునకు అభినిధానమగుగు. నమః అస్తు →
నమో అస్తు → నమోఽస్తు ... (వా 13-6); సౌత్రామణి
మంత్రములందు ప్రకృతి భావమె యుండును. ఉదా : నమో
అస్త్వద్య యే ... (వా 19-68) [70]

సూత్రము : విశ్వేఽగ్నే విశో రాయోఽనగ్నౌ ॥

పరిమళ : విశ్వే । అగ్నే । విశః । రాయః । అనగ్నౌ ।

అగ్నిచయన మంత్రములందుగాక, అన్యత్ర ఉండు విశ్వే,
అగ్నే, విశో, రాయో పదములకంటె పరమగు అకారమునకు
అభినిదానము (పూర్వ పదాన్త రూపము ఏకాదేశముగ) అగును.
1. విశ్వేఽనుజ్ ఘర్మం...(వా 8-19); 2. తే అగ్రేఽశ్వమయుంజన
(వా 9-7); 3. ఇద్విశోఽసపత్నాః ... (వా 7-25); 4. రాయోఽ
ను ... (వా 8-14). ॥ అగ్నిచయన మంత్రములనగ సంహితలో
11-వ అధ్యాయము ప్రారంభము నుండి 18-వ అధ్యాయాంతము
వరకున్న మంత్రములు. వీనిలో విశ్వే అగ్నే విశో రాయో
పదముల కంటె పరమగు అకారమునకు ప్రకృతి భావమె యుండును
ఉదా : విశ్వే అద్యమరుతః ... (వా 18-31); అగ్నే అగ్నిం...
(వా 13-1); పాయుర్విశో అస్యాః ... (వా 13-11); రాయో
అమర్త్యః ... (వా 12-109). [71]

సూత్రము : సూర్యోఽగ్నేఽభౌ ॥

పరిమళ : సూర్యః । అగ్నే । అభౌ ॥

సూర్యః, అగ్నే - ఈ శబ్దములకంటె పరముగ నుండు అభి శబ్దము యొక్క అకారమునకు అభినిధానమగును. 1. సూర్యోఽభితాప్సీత్ ... (వా 13-30); 2. అగ్నేఽభ్యావర్తిన్ (వా 12-7).

సూర్యో, అగ్నేలకంటె "అభి" కంటె భిన్నమగు అకారాది పదమున్నచో అచట ప్రకృతి భావమే యగును అభినిధానము రాదు. చక్షోః సూర్యో అజాయత ... (వా 31-12); అగ్నే అచ్ఛావదామహే ... (వా 9-28). [72]

సూత్రము : రిషోయవసే పురుప్రియోఽన్నపతేఽర్ణవే ॥

పరిమళ : 1. రిషో 2 యవసే 3. పురుప్రియో 4. అన్నపతే 5. అర్ణవే - ఈ పదములకంటె పరమగు అకారమునకు అభినిధానమగును. (ప్రకృతి భావము రాదు). ఉదా : 1. మాను రిషోఽమ్బ ... (వా 11-68); 2. యవసేఽవిష్యన్ (వా 15-62); 3. పురుప్రియోఽగ్నే ... (వా11-72); 4. అన్నపతేఽన్నస్య (వా11-83) 5. అర్ణవేఽన్తరిక్షే ... (వా 16-55). [73]

సూత్రము : వ్యపరే చ ॥

పరిమళ : వ్ య పరే । చ ॥

వకారమును కాని, యకారమును కాని పరమందు గల్గిన అకారము కంటె నుండు పూర్వ పదాన్తమున ఏకార, ఓకారములున్నచో, ఆ అకారమునకు అభినిధానము అగును.

1. సహస్రియోఽజనేఽవథన్వాని ... (వా 16-54)

2. తిగ్మతేజోఽయస్మయమ్ ... (వా 12-63) [74]

సూత్రము : గవే మే మనసో వాజయన్తః సోమ్యాసః పాశినో విదానోఽ నృతే మూజవతో వృష్ణేఽపాకో దీదివస్త్రయస్త్రింశే బ్రహ్మణే యకో రథో విశ్వతః పాదోవసన్తః ॥

పరిమళ : ఈ దిగువ చూపిన పందొమ్మిది పదములకంటె పరమగు అకారమునకు అభినిధానమగును :

1. గవే	గవేఽశ్వాయ ... (వా 3-59)
2. మే	మేఽగ్నాని ... (వా 20-8)
3. మనసః	మనసోఽసి ... (వా 20-34)
4 వాజయన్తః	వాజయన్తోఽశ్యామ ... (వా 18-74)
5. సోమ్యాసః	సోమ్యా సోఽగ్నిష్వాత్తాః ... (వా 19-58)
6. పాశినః	పాశినోఽశి ధన్వేవ ... (వా 20-53)
7. విదానః	సం విదానోఽను ద్యావాపృథివీ...(వా 19-54)
8. అనృతే	అనృతేఽదధాత్ ... (వా 19-77)
9. మూజవతః	మూజవతోఽతీహి ... (వా 3-61)
10. వృష్ణే	వృష్ణేఽపాకః ... (వా 20-44)
11. అపాకః	అపాకోఽచిష్టుర్వ్యశసే ... (వా 20-44)
12. దీదివః	దీదివోఽగ్నే ... (వా 17-9)
13. త్రియస్త్రింశే	త్రియస్త్రింశేఽమృతాః ... (వా 21-28)
14. బ్రిహ్మణె	బ్రిహ్మణేఽస్మైతుతారియ ... (వా 7-21)
15. యకః	యకోఽసకౌ ... (వా 23-23)
16. రథః	రథోఽస్మాన్ ... (వా 3-36)
17. విశ్వతః	విశ్వతోఽద బ్ధాసః (వా 25-14)
18. పాదః	పాదోఽస్య విశ్వా ... (వా 31-3)
19. వసన్తః	వసన్తోఽస్యా సీదాజ్యం...(వా 31-14) [75]

సూత్రము : ఈ క్రింది చూపబడిన జంట పదములలో ఉత్తర పదాది యందున్న అకారమునకు అభినిధానమగును.

అవోస్త్వగ్నే గృహపతేఽభి సత్వానోఽహం నోఽజస్రయా విమానోఽజస్రః సుతేఽశ్వినా నమోఽగ్నయే తేఽగ్రం తేఽగ్రే వృక్షస్య ప్రథమోఽన్తస్తేఽన్యేన ॥

పరిమళ : ఈ క్రింద చూపిన పదములలో 2, 9 లోని మూడు పదములు అదే క్రమములో నుండవలెను

1. అవః అస్తు – అవో అస్తు – అవోఽస్తు ... (వా 3–31)
2. అగ్నే గృహపతే అభి – అగ్నే గృహపతేఽభి ... (వా 3–39)
3. సత్వానః అహం–సత్వానో అహం–సత్వానోఽహం... (వా 16–8)
4. నః అజస్రయా – నో అజస్రయా – నోఽజస్రయా...(వా 17–76)
5. విమానః అజస్రః–విమానో అజస్రః–విమానోఽజస్రః (వా 18–66)
6. సుతే అశ్వినా – సుతేఽశ్వినా ... (వా 20–56)
7. నమః అగ్నయే–నమో అగ్నయే–నమోఽగ్నయే. (వా 23–13)
8. తే అగ్రం – పితా చ తేఽగ్రం ... (వా 23–24)
9. తే అగ్రే వృక్షస్య – తేఽగ్రే వృక్షస్య ... (వా 23–25)

ఇచట అగ్నే తర్వాత వృక్షస్య అని లేనిచో అభినిధానము రాదు. ఉదా : తే అగ్రేఽశ్వమయుంజన్ (వా 9–7)

10. ప్రథమః అన్తః–ప్రథమో అన్తః–ప్రథమోఽన్తః ..(వా 23–63)
11. తే అన్యేన – తేఽన్యేన ... (వా 23–15) [76]

సూత్రము : పణయో జహీమోఽమ్బికే ॥

పరిమళ : పణయః, జహీమః, అమ్బికే – ఈ పదములకంటె పరమందున్న అకారమునకు అభినిధానము కలుగును.

1. పణయః అసూమ్నాః-పణయో అసుమ్నా-పణయోఽసుమ్నాః (వా 35-1); జహీమః అశితా-జహీమో అశితా-జహీమోఽశితా (వా 35-10); అమ్బికే అమ్బాలికే-అమ్బికేఽమ్బాలికే(వా23-18) [77]

సూత్రము : నోనుమోఽదుగ్ధా ఇవ, ప్రచేతసోఽశ్వాన్నరోఽస్మాకం వృషపాణయోఽశ్వాః ప్రదిశోఽనూదితోఽనాగా అన్ధసోఽర్వా పనస్యతేఽద్ధా యజ్ఞియేభ్యోఽమృతత్వం విపశ్చితోఽభి జనోఽన మీవ ఆయవోఽను నోఽద్యదేశేఽభవద్వయునేఽజనిష్ట విద్మనాపసోఽజాయన్త పూర్వ్యాసోఽరేణవో నోఽశ్మా నోఽదితిర్నోఽహిః ॥

పరిమళ : ఈ దిగువ చెప్పిన ఇరువది ద్విపదములు యథాస్థితిలో అభినిధానము అగును.

1. నోనుమో అదుగ్ధా ఇవ - నోనుమోఽదుగ్ధా ఇవ (వా 27-35)
2. ప్రచేతసో అశ్వాన్ - ప్రచేతసోఽశ్వాన్ (వా 29-50)
3. నరో అస్మాకమ్ - నరోఽస్మాకమ్ (వా 29-57)
4. వృషపాణయో అశ్వా - వృషపాణయోఽశ్వా (వా 29-44)
5. ప్రదిశో అను - ప్రదిశోఽను (వా 32-4)
6. ఉదితే అనాగాః - ఉదితేఽనాగాః (వా 33-20).
7. అన్ధసో అర్వా - అన్ధసోఽర్వా (వా 33-23)
8. పనస్యతే అద్ధా - పనస్యతేఽద్ధా (వా 33-39)
9. యజ్ఞియేభ్యో అమృతత్వం-యజ్ఞియేభ్యోఽమృతత్వం(వా33-54)
10. విపశ్చితో అభి - విపశ్చితోఽభి (వా 33-81)
11. జనో అమీవః - జనోఽమీవః (వా 33-86)
12. ఆయవో అను - ఆయవోఽను (వా 33-97)
13. నో అద్య - నోఽద్య (వా 34-9)
14. దేశే అభవత్ - దేశేఽభవత్ (వా 34-11)

15 వయునే అజనిష్ట – వయునేఽజనిష్ట (వా 34–14)
16. విద్మనాపసో అజాయన్త – విద్మనాపసోఽజాయన్త (వా34-12)
17. పూర్వ్యాసో అగ్రేణవః – పూర్వ్యాసోఽగ్రేణవః (వా 34–27)
18. నో అశ్మా – నోఽశ్మా (వా 29–49)
19. నో అదితిః – నోఽదితిః (వా 29–49)
20. నో అహిః – నోఽహిః (వా 34–53) [78]

సూత్రము : బ్రాహ్మణః ॥

పరిమళ : బ్రాహ్మణః శబ్దము కంటె పరమగు పదాది యందలి అకారమున కభి నిధానమగును. బ్రాహ్మణః అస్య – బ్రాహ్మణో అస్య – బ్రాహ్మణోఽస్య ముఖమ్ (వా 31–11) [79]

సూత్రము : యజుష్షు చ ॥

పరిమళ : యజస్సు । చ ॥

ఇంతకు పూర్వ సూత్రములందు (సూ 4–65 నుంచి 4–79 వరకు) అకారమునకు విధింపబడిన అభినిధానము, ఋక్కులలోని పదములకే వర్తించును. యజుస్సులలోని అవే పదములకు వర్తించక పోవచ్చును. కనుక ఆ ఆపత్తిని వారించుటకై ఈ సూత్రము చెప్పబడినది. యజస్సు లందు కూడ పదాన్త ఏకార, ఓకారముల కంటె పరమగు అకారమునకు అభినిధానమగును. వేదః అసి – వేదోఽసి (వా 2–21) ... కః అసి – కో అసి – కోఽసి (వా7–29) తే అప్సరసాం – తేఽప్సరసాం ... (వా 24–37) మొదలగునవి. [80]

సూత్రము : సంక్రమే చ సర్వత్ర ॥

పరిమళ : సంక్రమే । చ । సర్వత్ర ॥

సంక్రమ మందు అనగ అగళిత పదములతో పదాన్తర సంధానము చేయునపుడు, పదాన్త ఏకార, ఓకారముల కంటె పరమగు అకారమునకు అభినిధానమగును. సర్వత్ర అని చెప్పుటచే ఈ సూత్రము ఋక్కులయందు, యజుస్సుల యందు గూడ ప్రవర్తించును సంక్రమణము లేని పాఠమందు ప్రకృతిభావమె యుండును. [మంత్ర పాఠము (సంహిత) నుండి పదపాఠము (సంహిత) వ్రాయుదురు. మంత్ర సంహితయందు మూడుగాని అంత కంటె ఎక్కువ పదములు అదే క్రమములో పునరుక్తమవ వచ్చును. అట్లే ఒకే అనువాకమున. రెండుగాని, ఒక్క పదము గాని మరల మరల పునరుక్తమగును. ఇట్టి పునరుక్త పదములను పద సంహిత యందు చెప్పరు. వీనిని వదలివేసి పదపాఠమును కూర్తురు. కనుక ఈ విధముగ వదలి వేయబడిన పదములను గలిత (గళిత) పదములందరు.

క్రమ సంహితకు పద సంహిత ఆధారము. పద సంహిత యందలి పూర్వపదముతో పరపదమును కలిపి చెప్పుట (కూర్చుట) ద్వార క్రమ సంహిత ఏర్పడును. కాగ ఇప్పుడు క్రమ సంహితను కూర్చుటలో, గళిత పదములను వదలి వేయగ నుండు అగళిత పదములతో సంహితను కూర్చుటను సంక్రమమందురు. ఈ సూత్రము ఇట్టి సంక్రమ విషయమున ప్రవర్తించును. పదముల పునరావృత్తి గూర్చి సూత్రములు 4-168, 169 లలో చెప్పబడినది. ఇచట భాష్యములు ఆవర్తమానాని పదాని అతిక్రమ్య అనావర్తమానేన పదేన సహ సంధిర్భవతి ఇత్యర్థః। గళితపదమతి క్రమ్య అగళితా సహ సంధానం సంక్రమః। త్రిపదాద్యా వర్తమానే సంక్రమః (సూ 4-168), ద్విపదైక పదాన్యవ్యనువాకే (సూ 4-169) అనన్తరే (సూ 4-170) రెండు పదములను కూర్చి "ఇచట సంక్రమము జరిగినది" అని చెప్పినచో, మనము "మంత్ర సంహితలో ఆ రెండు పదముల మధ్య మరికొన్ని పదములుండెడివనియు, కాని అవి

పునరుక్త పదములగుటచే పద సంహితలో అవి వదలి వేయబడినవని గ్రహించవలెను. అట్టి స్థలమున చేసిన సంధానము (పూర్వ, సంధి) నకే సంక్రమమని సాంకేతిక సంజ్ఞ.] ఉదాహరణలు : శూద్రే అర్యే - శూద్రేఽర్యే ... (వా 20-17). [...యత్సభాయాం యదిన్ద్రియే యచ్ఛూద్రే యదర్యే యదేనశ్చకృమా ... ॥ ఇది మంత్ర పాఠము. ఇందులో యత్ అనుపదము అనేక మార్లు పునరుక్తమయ్యెను. కనుక పదపాఠమున పునరుక్తమగు 'యత్' ను వదలి వేయుదురు. కాగ ... సభాయాం । ఇన్ద్రియే । శూద్రే । అర్యే । ... పదపాఠము. ఇపుడు పూర్వ పదమును పరపదముతో కూర్చుటకు సంక్రమమని పేరు ఆ క్రమంలో శూద్రే అర్యేలను కలుప "శూద్రేఽర్యే" అని అగును.] ఇట్లే తార్క్ష్యః అరిష్టనేమిః- తార్క్ష్యో అరిష్ట నేమిః - తార్క్ష్యోఽరిష్ట నేమిః ॥ (వా 25-19). ఇచట "స్వస్తిన ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తినః పూషా విశ్వవేదాః। స్వస్తిన స్తార్ క్ష్యో అరిష్ట నేమిః స్వస్తినో బృహస్పతి ర్దధాతు ॥ ఇది మంత్ర సంహిత. ఇందులో స్వస్తి, నః అనునవి అనేక మార్లు పునరుక్తమయ్యెను. కనుక పదపాఠములో వీనిని వదలి వేయుదురు. "స్వస్తి । నః । ఇంద్రః । వృద్ధశ్రవాః । పూషాః । విశ్వవేదాః । తార్క్ష్యః । అరిష్ట నేమిః। బృహస్పతిః । దధాతు" ఇది పదపాఠము; తార్క్ష్యోఽరిష్టనేమిః - ఇది క్రమ పదము. ఇచట సంక్రమము చెప్పబడినది.

[పూర్వోత్తర పదముల మధ్య నుండు ఒకటి గాని, అంతకంటె ఎక్కువ పదములను గాని వదలివేసి అ పూర్వోత్తర పదముల రెండింటిని కలుపుటను సంక్రమ మందురు]. మంత్ర పాఠమున సంక్రమముండదు. [81]

సూత్రము : ప్రకృతి భావ ఋకః ॥

పరిమళ : ప్రకృతి భావః । ఋక్షు ॥

గాహామానాది సూత్రములచే ఋక్కులందు అభినిధానము వచ్చు స్థలములు చెప్పబడినవి కద. అట్టి స్థలములను మినహాయించి, ఇతర స్థలములందు "ఋక్కులలో ప్రకృతి భావమె యుండును"– అని సూత్ర భావము. సూ 4-62 నకిది అపవాద. ఉపప్రయన్తో అధ్వరం ... (వా 3-11); అరే అస్మే చ ... (వా 3-11) [82]

సూత్రము : జుషాణశ్చాన ధ్వని ॥

పరిమళ : జుషాణః । చ । అనధ్వని ॥

"జుషాణ" శబ్ద సంబంధియగు ఓకారము కంటె అధ్వ భిన్నమగు అకారాది పదము పరమగుచో, వానికి ప్రకృతి భావమె యుండును జుషాణో అప్తు రాజ్యస్య ... (వా 5-35); ప్రత్యుదాహరణ : జుషాణోఽధ్వాజ్యస్య ... ఇది శాఖాంతరము నుండి గ్రహింపబడినది. మాధ్యం దినశాఖలో జుషాణ సంబంధియగు ఓకారం కంటె పరముగనున్న అధ్వ శబ్దము లేదు. [83]

సూత్రము : తే చానుదాత్తమను దాత్తే ॥

పరిమళ : తే । చ । అనుదాత్తమ్ । అనుదాత్తే ॥

అనుదాత్తమగు "తే" అనుపదము కంటె, అనుదాత్తమగు అకారము పరమయ్యెనేని అచట ప్రకృతి భావమె యుండును. యాతే అగ్నే ... (వా 5-8); అనుదాత్తమగు 'తే' కంటె అనుదాత్తము కాని అకారము పరమైనచో అభినిధానమగును. తే అప్సరసాం → తేఽప్సరసాం ... (వా 24-37) ॥ [84]

సూత్రము : హేడ ఆపోగువోఽపాగ్నే ధీరాసోదేవాస ఉరో రక్షణో మో వైశ్వానరో వృషభో వచః ప్రాణః ఉధానోఽజ్ఞ ఇమామే వృష్ణో దశమాస్యోఽన్త అవిత్తోఽరిష్టో అర్జునః ప్రత్యాశ్రావః స్వష్టో ఘాసే ప్రణీత స్తైభ్యో

నమో అస్తుదూరేనో అధ్యయజ్ఞే సథస్థే సో అధ్వరాయేన్ద్రో హిరణ్యపర్ణో ద్వారో దేవోఽబ్దో రథిభ్యో మహ ద్భ్యః సంసదః ॥

పరిమళ : ఈ క్రింది చెప్పిన 39 పదములలోని పదాన్త మందలి ఏకార, ఓకారము కంటె పరముగ అకారమున్నచో, ఋక్కుల యందైనను, యజుస్సులయందైనను, ఓకార, ఏకారములు అకారము ప్రకృతి భావమునే యుండును. కొన్ని ద్విపదములు, త్రిపదము లున్నవి. ఆ పదములు అదే క్రమములోనున్నపుడె ఈ సూత్రము అచట వర్తించును. పదాన్త మందలి సోపాధిక విసర్గ సూ 4-44 చే ఓకారముగ మారును. అపుడు ఈ సూత్రము, సూ 4-62 నకు అపవాదము.

1. హేడః	దేవస్య హేడో అవ ... (వా 21-3). ఇచట "వ్యపరేచ" సూ 4-74 చే అభినిధానము. దానిని ఈ సూత్రం వారించినది.
2. ఆపః	దేవీ రాపో అపాన్నపాత్ (వా6-27); ఆపో అస్మాన్ ... (వా 1-12)
3. గువః	దేవీ రాపో అగ్రే గువో అగ్రే పువః ... (వా 1-12)
4. అపాగ్నే	అపాగ్నే అగ్నిం ... (వా 1-17)
5. ధీరాసః	తాము ధీరాసో అనుదిశ్య ... (వా 1-28)
6 దేవాసః	యత్ర దేవాసో అజుషన్త ... (వా 4-1)
7. ఉరః	ద్యావాపృథివీ ఉరో అన్తరిక్ష ... (వా 4-7)
8. రక్షాణో	రక్షాణో అప్రయుచ్ఛన్ ... (వా 4-18)
9. మో	మో అహన్తవ వీరం ... (వా 4-23)
10. వైశ్వానరః	వైశ్వానరో అదబ్ధః ... (వా 4-25)
11. వృషభః	వృషభో అన్తరిక్షం ... (వా 4-14)
12. వచః	వచో అపావధీత్ ... (వా 5-8)

13. ప్రాణః	ప్రాణో అంగే అంగే ... (వా 6-20)
14 ఉదానః	ఉదానో అంగే అంగే ... (వా 6-20)
15. అంగే	అంగే అంగే నిధీతః ... (వా 6-20)
16. ఇమామే	ఇమామే అగ్న ఇష్టకాః (వా 17-2)
17. వృష్ణః	వృష్ణో అంశుభ్యాం ... (వా 7-1)
18 దశమాస్యః	దశమాస్యో అస్రత్ ... (వా 8-26)
19. అన్నః	అన్నో అచ్ఛేతః ... (వా 8-54)
20 ఆవిత్తః	ఆవిత్తో అగ్నిః ... (వా 10-9)
21. అరిష్టో అర్జునః	అరిష్టో అర్జునః ... (వా 10-21)
22. పరిత్యాశ్రిపః	పరిత్యాశ్రిపో అనురూపః (వా 19-24)
23 స్విష్టః	స్విష్టో అగ్ని రగ్నినా ... (వా 21-58)
24 ఘాసే	ఘాసే అజ్రాణాం ... (వా 21-44)
25. పరిణీతః	పరిణీతో అగ్ని రగ్నినా ... (వా 19-17)
26. తేభ్యోనమో అస్తు	తేభ్యో నమో అస్తు ... (వా 15-15)
27. దూరే	దూరే అమిత్రశ్చ ... (వా 17-83)
28. నో అద్య	నో అద్యసఘరసో ... (వా 17-84)
29. యజ్ఞే	యజ్ఞే అస్మిన్ ... (వా 17-84)
30. సధస్థే	సధస్థే అంగిరస్వత్ ... (వా 11-61)
31. సో అధ్వరాయ	సో అధ్వరాయ ... (వా 33-75)
32. ఇంద్రే	సుదేవమిన్ద్రే అశ్వినా ... (వా 21-48)
33. హిరణ్యవర్ణః	హిరణ్యవర్ణో అశ్విభ్యామ్...(వా 21-56)
34 ద్వారః	దేవీర్ద్వారో అశ్వినా ... (వా 21-49)
35. దేవః	దేవో అగ్నిః ... (వా 21-58)
36. అబ్దః	సజూరబ్దో అయవోభిః ... (వా 12-74)
37. రథిభ్యో	రథిభ్యో అరథేభ్యః ... (వా 16-26)
38. మహద్భ్యః	మహద్భ్యో అర్భకేభ్యః ... (వా 16-26)
39. సంవదః	సంవదో అష్టమీ ... (వా 6-20). [85]

సూత్రము : ఛన్దో అఙ్కుపమఙ్కొ౦ ఙ్కమ స్త్రీ వయః ॥

పరిమళ : ఛన్దో అఙ్కుపమ్ । అఙ్కాఙ్కమ్ । అస్త్రీవయః ॥

చన్దో - అను ఈ పదము కంటె అఙ్కుపం (అంకుపం); అఙ్కాఙ్కమ్ (అంకాంకమ్) అస్త్రీవయః - ఈ పదములలో ఏది పరముగనున్నను ప్రకృతి భావమే యుండును. ఛన్దో అఙ్కుపం... (వా 15-4); ఛన్దో అంకాంకం ... (వా 15-5); చన్దో అస్త్రీవయ శ్ఛన్దః ... (వా 14-18) ఛందో తర్వాత ఈ పదముల కంటె భిన్నమగు అకారాది పదమున్నచో ఓకార అకారముల కభినిధానము అగును ... ఛందోఽనుష్టుప్ ... (వా 15-5) [86]

సూత్రము : కా ధ్రువోతీ సదనా హోతా రాజ్యాస్వధా పృథివీ ప్రతిమేమ సదన్న శ్యామా కర్మోర్ధ్వమియమ వస్తాదుతాస్మి ॥

పరిమళ : కా, ధ్రువా, ఊతీ, సదనా, హోతారా, జ్యా, స్వధా, పృథివీ, ప్రతిమా - అను ఈ తొమ్మిది పదముల కంటె క్రమముగ (యథా సంఖ్యం) ఈమ్, అసదన్, అశ్యామ, అకర్మ, ఊర్ధ్వమ్, ఇయమ్, అవస్తాత్, ఉత, అస్మి - అను ఈ తొమ్మిది పదములు పరమగుచో ప్రకృతి భావమె యగును. అచ్సంధి కార్యములు జరుగవు.

1. కా ఈమరే...(వా 23-55); 2. ధ్రువా అసదన్...(వా 2-6) 3. ఊతీ అశ్యామ ... (వా 18-74); 4 సదనా అకర్మ ... (వా 8-18); 5. హోతారా ఊర్ధ్వం ... (వా 27-15); 6. జ్యా ఇయం ... (వా 29-40); 7. స్వధా అవస్తాత్ ... (వా 33-74); 8. పృథివీ ఉత ద్యౌః ... (వా 33-42); 9. ప్రతిమా అస్మి ... (వా 32-3). [87]

సూత్రము : ప్రగృహ్యం స్వరే ॥

పరిమళ : ప్రగృహ్యం । స్వరే ॥

ప్రగృహ్య సంజ్ఞక పదము కంటె స్వరము (అచ్చు) పరమగు నేని అచట సంధి జరుగదు. ప్రకృతి భావమె యుండును. ఇంద్రానీ అగతమ్ ... (వా 7-31); స్వర్గే అన్యాన్యా ... (వా 33-5) ఇది స్వర సంధికి అపవాద సూత్రము. [88]

సూత్రము : న రోదసీమే ॥

పరిమళ : న । రోదసీ । ఇమే ॥

"రోదసీ" - ఇది ప్రగృహ్య సంజ్ఞక పదము. దీని కంటె ఇమే అనుపదము పరమగుచో. (సంధి జరుగును) ప్రకృతి భావము రాదు. రోదసీ ఇమే → రోదసీమే రాయేదేవీ ... (వా 27-24). రోదసీ తర్వాత "ఇమే" కంటె భిన్నమగు స్వరాది పదము పరమగుచో ప్రకృతి భావమె యుండును, సంధి జరుగదు. రోదసీ అన్తరిక్షం ... (వా 17-59). [89]

సూత్రము : విశ్వపతీ వోపస్థితే ॥

పదమళ : విశ్వపతీ । ఇవ । ఉపస్థితే ॥

"విశ్వపతీ" శబ్దము కంటె "ఇవ" అనునది పరముకాగ (విశ్వపతీవ), దీనిని ఇతి కరణము ద్వార వివరించునపుడు, ఇతికి పూర్వమందు విశ్వపతీ ఇవలను వ్యస్తముగ చూపవలెను. విశ్వపతీవ। విశ్వపతీ ఇవేతి విశ్వపతీ - ఇవ ॥ (ఉపస్థితి అనగ పద పాఠమున ఇతి కరణముతో పదమును వివరించుట) [90]

సూత్రము : ఉకారోఽపృక్తోఽస్పర్శాత్ ॥

పరిమళ : ఉకారః । అపృక్తః । అస్పర్శాత్ ॥

అస్పర్శ వర్ణము కంటె పరమగు అపృక్త ఉకారము, దాని కంటె పరముగనున్న అచ్చుతో ప్రకృతి భావము నొందును. సంధి జరుగదు. ఉదా : నవా ఉ ఏతత్ ... (వా 23-16); ఏతవా ఉ అంజి ... (వా 17-97). [91]

సూత్రము : ప్లుతమితౌ ॥
పరిమళ : ప్లుతమ్ । ఇతౌ ॥

ప్లుత స్వరము కంటె పరముగ "ఇతి" ఉన్నచో, అచట ప్రకృతి భావమె యుండును. విశేశా౩ ఇతి...(వా 23-49). [92] [ఈ దూరాద్ధూతే వచనం ప్రగృహ్యాం ప్లుత ప్రగృహ్యా అచినిత్యమ్ అని పాణినీయము).

సూత్రము : ఓకారశ్చ ॥
పరిమళ : ఓకారః । చ ॥

పదాన్త మందున్న ఓకారము కంటె ఇతి పరముగ నున్నచో ప్రకృతి భావమె యగును. కృశానో ఇతి→కృశానో ఇతి (వా 4-27)

సూత్రములు 92, 93 ఇతిని గురించియె చెప్పుచున్నవి. ఇక్కడొక విషయమును గమనించవలెను – మాధ్యందిన, కాణ్వ సంహితలందు ప్లుతము కంటె పరముగ స్వరమున్న పదమె లేదు. కనుక "ప్లుతమితౌ" అను సూత్రము వ్యర్థమగుచున్నది. కాని తర్వాత సూత్రములోనికి "ఇతి" ని అను వృత్తి చేయుటకై ఈ సూత్రము చెప్పబడినదని ఉవటాచార్య వ్యాఖ్య. "ఓకారశ్చ" అను ఈ సూత్రములోని చకారముచే పూర్వ సూత్రము నుండి "ఇతి" పదము అను వృత్తి వచ్చుచున్నది. పదాన్త ఓకారము కంటే "ఇతి" కంటె భిన్నమగు అజాది పదము (స్వరాది పదము) ఉన్నచో ఓకార స్వరములకు సంధి యగును. కృశానో ఏతే→కృశానవేతే వః ... (వా 4-27). [93]

సూత్రము : ఉకారోఽపృక్తో దీర్ఘమను నాసికమ్ ॥
పరిమళ : ఉకారః । అపృక్తః । దీర్ఘమ్ । అనునాసికమ్ ॥

సంహిత యందలి అపృక్తమగు ఉకారము పదపాఠమున 'ఇతి' కరణముతో చూపబడునపుడు, దీర్ఘము, అనునాసిక్యము గూడ నగును. నవా ఉ ఏతత్ ... (వా 25-44) ఇది సంహిత. పద పాఠమున న । వై । ఊ౯ ఇత్యూ౯ ఏతత్ ॥ అపృక్త ఉకారము మంత్ర సంహితయందు హ్రస్వము, నిరనునాసికముగ నుండును. [94]

సూత్రము : ఇతేశ్చ పరం పదం చర్చాయామ్ ॥

పరిమళ : ఇతేః । చ । పరమ్ । పదమ్ । చర్చాయామ్ ।

ఈ సూత్రము కూడ పూర్వ సూత్రమువలె అపృక్తమగు ఉకారమునే చెప్పుచున్నది. "చర్చా" అనగ పదపాఠము నందు వేష్టనమున ఇతి (కరణము) తర్వాత నుండు పదము. అట్టిది అపృక్తమగుచో, అది అచట దీర్ఘము అనునాసికము నుండును. కాగ, అపృక్త ఉకారమును పదపాఠమున చూపునపుడు "ఇతి" పదము నకు పూర్వమందు, పరమందు ఉండు ఉకారము దీర్ఘము, అనునాసికముగను ఉండును. ఉదుత్యం జాత వేదసం ... (వా 8-41) ఇది మంత్ర సంహిత. పదపాఠమున ఉత్ । ఊ౯ ఇత్యూ౯ । త్యమ్ ॥ ఇచట ఇతికి పూర్వమందున్న ఉకారముతో సంధి యుండదు. కాని పరమందున్న ఊకారముతో సంధి యగును. [95]

సూత్రము : తకార వర్గశ్చ కారవర్గే చకారవర్గమ్ ॥

పరిమళ : తకారవర్గః । చకారవర్గే । చకారవర్గమ్ ॥

పదాన్తమందలి త వర్గము చ వర్గ పరమగునపుడు, త వర్గ చ వర్గగ మారును. తత్ చక్షుః → తచ్చక్షుః ... (వా 36-24); ఆరాత్ చిత్ → ఆరాచ్చిద్ద్వేషః ... (వా 20-52); అచ్ఛత్ ఛన్దః → అచ్ఛచ్ఛన్దః (వా 15-5); ఉత్ జిహానాః → ఉజ్జిహానాః ... (వా 15-24).

తవర్గ కంటె పరమగు ఝ కార, ఞ కారములు ఆది యందు గల పదములు లేవు. పదాన్త సకారము కంటె చ వర్గ పరమగు నపుడు వచ్చు కార్యములు ఇదివరలో నః (సూ 3-134); చఛ యోః శమ్ (సూ 3-135) అను సూత్రములలో చెప్పబడెను. ఇక వాజాన్ జయతు → వాజాఞ్జయతు ... (వా 5-37). [96].

సూత్రము : శకారే చ ॥

పరిమళ : శకారే । చ ॥

పదాన్త త వర్గ వర్ణముల కంటె శకారము పరముగనున్న చో, త వర్గ చ వర్గ గ మారును. తత్ శకేయమ్ → తచ్ఛకే యమ్ ... (వా 1-5); ఉత్ శివః → ఉచ్ఛివః ... (వా 17-45); స్వధావాన్ శుక్రః → స్వధావాఞ్ఛుక్రః (వా 33-5) పిశంగాన్ శిశిరాయ - పిశంగాఞ్ఛిశిరాయ ... (వా 24-11) ఆదిత్యాన్ శ్మ శ్రుభిః - ఆదిత్యాఞ్ఛ్మశ్రుభిః ... (వా 25-1) [97]

సూత్రము : పరశ్చాస్పర్శ పరశ్ఛమ్ ॥

పరిమళ : త వర్గ కంటె పరమగు శకారము అస్పర్శ వర్ణమును పరమందు గల్గినచో, చ కారముగ మారును. తత్ శకేయమ్ - తచ్ఛకేయం ... (తచ్ శకేయం) (వా 1-5) ఉత్ శివః - ఉచ్ శివః - ఉచ్ఛివః (వా 17-45). స్వధావాన్ శుక్రః - స్వధావా ఞ్ఛుక్రః (వా 33-5).

ఈ శకారము కంటె స్పర్శ వర్ణము పరముగనున్నచో ఆ శకారము ఛ కారముగ మారదు. ఆదిత్యాన్ శ్మశ్రుభిః - ఆదిత్యా ఞ్శ్మశ్రుభిః ॥

అనంతభట్టు మతానుసారము ఈ సూత్రము పూర్వ సూత్రమునకు (97) నకు గూడ వర్తించును. అపుడు ఆదిత్యాన్ శ్మశ్రుభిః అనునది అట్లే ఉండును. ఇచట శకారము తర్వాత స్పర్శ వర్ణము

న్నదిగద. వారు "సన్నియోగ శిష్టానాం సహ వా ప్రివృత్తిః సహ వా నివృత్తిః" అను పరిభాషను చూపిరి. (సన్ని యోగ విశిష్టానాం సహ వా ప్రివృత్తిః సహ వా నివృత్తిః "ఇతి వచనాత్ శకారే చేతి సూత్రే తవర్గస్య చవర్గోప్యత్రైస భవతి। సన్నియోగ శిష్టత్వం చ సూత్రయో రుపజీవ్యోపజీవకత్వేన। తస్మాత్" ఆదిత్యాన్ శ్మశుభి రిత్యేవ) ॥ [సూత్రములు 96, 97 98 "స్తోశ్చునా శ్చుః" పాణిని] [98]

సూత్రము : ఉదః స్తభానే లోపమ్ ॥

పరిమళ : ఉదః । స్తభానే । లోపమ్ ॥

ఉత్ పదముకంటె "స్తభాన" అనునది పరముగ నున్నచో స్తభానలోని సకారము లోపించును. (తస్మాదత్యోత్తరస్య ఆదేః) ఉత్ స్తభాన – ఉత్తభాన ... (వా 17-72); ఉత్ స్తమ్భనమ్ – ఉత్తమ్భనమ్ ... (వా 4-36); ధాతుగ్రహణముచే స్తమ్భనమ్ అనునది గ్రహింపబడెను. [99]

సూత్రము : అశ్వాత్ స్థే తకారం సంజ్ఞాయామ్ ॥

పరిమళ : అశ్వాత్ । స్థే । తకారమ్ । సంజ్ఞాయామ్ ॥

"అశ్వ" శబ్దము కంటె "స్థ" శబ్దము పరమగుచో 'స్థ' యందలి సకారము తకారముగ మారును. మొత్తము పదము సంజ్ఞా పదము కావలెను. అశ్వ స్థః–అశ్వత్థః; అశ్వత్థే వో నిషధనం ... (వా 12-79) అశ్వత్థము వృక్ష విశేషము. రావిచెట్టు, పదము సంజ్ఞా పదము కానిచో సకారమునకు మార్పు లేదు. అశ్వే స్థః – అశ్వస్థః (గుర్రముపై నున్న వ్యక్తియని యౌగికార్థమే యగును). [100]

సూత్రము : స్వరాత్ సంయోగా దిర్ద్విరుచ్యతే సర్వత్ర ॥

పరిమళ : స్వరాత్ । సంయోగాదిః । ద్విః ఉచ్యతే । సర్వత్ర ॥

పదములో వర్ణములకు ద్విరుక్తి (ద్విర్భావము) వచ్చు వివరములనిపుడు చెప్పాచున్నారు. స్వరము కంటె పరమగు సంయోగ (సంయుక్త) వర్ణమందలి పూర్వ వ్యంజనము సర్వత్రి ద్విరుక్తమగును. సర్వత్రియని చెప్పుటచే ఈ ద్విత్వము (ద్విరుక్తి) పదము యొక్క ఆదిమధ్యాంతములనెందైనను రావచ్చును. ఇది సామాన్య సూత్రము ఉదా : సమ్యక్స్రవంతి – సమ్యక్క్స్రవంతి... (వా 13-38). ఇచట కకార సకార రేఫలకు సంయోగము. అందు మొదటిదగు కకారమునకు స్వరము (అచ్చు) పూర్వమందు ఉన్నది కనుక కకారమునకు ద్విత్వము (ద్విరుక్తి ద్విర్భావము) వచ్చును. ఇట్లే ప్రతి స్థలమునను వివేచనము చేసి గ్రహించవలెను. అనుష్టుప్ స్వారదీ – అనుష్టుప్ప్స్వారదీ...(వా 13-57). ఇది పదాన్త వర్ణమున కుదాహరణము. అట్లే అశ్వాః – అశ్శ్వాః (వా 24-1); పదాది యందుండు వ్యంజనమునకు స్వర పరత్వము ఉండదు. కనుక ద్విత్వము రాదు. శ్రిధిః । శ్రిత్కర్ణ ॥ [101]

సూత్రము : పరంతు రేఫ హకారాభ్యామ్ ॥

పరిమళ : పరమ్ । తు । రేఫ హకారాభ్యామ్ ॥

సూత్రమందలి "తు" శబ్దమునకు చకారార్థము చెప్పవలెను. దానిచే పూర్వ సూత్రమంతయును అనువృత్తమగును. కాగ రేఫ, హకారముల కంటె పరమగు వ్యంజనము ద్విరుక్తమగును. ఊర్జే- ఊ ర్ రే జ్ జే (వా 1-1) పూర్వ సూత్రముచే రేఫకు ద్విత్వము. ఈ సూత్రముచే జకారమునకు ద్విత్వము. సూర్యః – సూ ర్ ర్ య్ యః; బాహ్వోః – బా హ్ హ్ వ్ వోః (వా 24-1) [102]

సూత్రము : ఊష్మాన్తస్థాభ్యశ్చ స్పర్శః ॥

పరిమళ : ఊష్మాన్తస్థాభ్యః । చ । స్పర్శః ॥

శ, ష, స, హ – ఊష్మలు. య, ర, ల, వ – అంతస్థలు.

కనుక వీనికంటె పరమగు స్పర్శ వర్ణమునకు ద్విరుక్తమగును. వృశ్నిః - వృశ్‌శ్‌న్‌నిః సూ 101 చే శకారమునకు, ఈ సూత్రం చే నకారమునకు ద్విరుక్తి. (వా 24-4). 2. పార్ష్ణ్యా - పార్‌ష్‌ష్‌ణ్ ణ్‌ర్‌ర్ య్‌యా - సూత్రములు 101, 102, 103 చే ఈ ద్విర్భావము వర్ణములకు వచ్చినది (వా 25-40). 3. సస్నితమమ్ - సస్‌స్ న్ ని తమమ్...సకార నకారములకు ద్విత్వము (సూ 101, 103).

యకారము కంటె పరమగు స్పర్శ వర్ణమునకు ద్విరుక్తి నిషేధము తర్వాత చెప్పుచున్నారు. రేఫ, హకారముల గురించి పూర్వ సూత్రమున చెప్పబడెను. ఇక లకారము. ఉల్బమ్ - ఉల్ ల్‌బ్‌బ్‌మ్ బకారమునకు ద్విరుక్తి.దధి క్రావ్ణః-దధి క్రావ్‌వ్‌ణ్‌ణః ఇచట వకారము కంటె పరమగు ణ కారమునకు ద్విరుక్తి [103]

సూత్రము : జిహ్వామూలీయో పధ్మానీయాభ్యాం చ ॥

పరిమళ : జిహ్వామూలీయ-ఉపధ్మానీయాభ్యామ్ । చ ॥

జిహ్వామూలీయము, ఉపధ్మానీయము - వీనికంటె పరమగు స్పర్శ వర్ణమునకు ద్విత్వము వచ్చును. మయి వఃకా మధరణం - మయి వఁక్కా మాధరణం (వా 3-27); తతః ఖనేమ - తతఁఖ్ఖనేమ ... (వా 11-22); యాః ఫలినీ - యాఁప్ఫలినీ ... (వా 12-89); ఓషధీః పూర్వా - ఓషధీఁప్పూర్వా ... (వా 12-75)॥
గమనిక : ఈ సూత్రము కాణ్వ సంహితకే వర్తించును. మాధ్యందిన సంహిత యందు ఙ్క్, జిహ్వామూలీయోపధ్మానీయాను నాసిక్యములం వేవు. (చూడుము సూత్రం 8-39). [104]

సూత్రము : య్యె స్తు పరం త్రైర్న పూర్వమ్ ॥

పరిమళ : య్యైః । తు । పరమ్ః । త్రైః । న । పూర్వమ్ ॥

పదమధ్యమున యందు సంయుక్త వ్యంజనమున పూర్వ పర వ్యంజనముల రెండింటికి ద్విత్వము వచ్చు అవకాశమున్నచో,

(సూ 101, 102, 103 లచే) అందు పూర్వ వ్యంజనమునకు ద్విత్వము రాదు. ద్విత్వము పర వర్ణమునకే వచ్చును.

సూత్స్మ, వత్స్మ పదములను చూడుము. ఇచట కకార షకార మకారములకు సంయోగము. పూర్వమందు స్వరముండుటచే కకారమునకు ద్విత్వము. (సూ 101). అట్లే షకారము కంటె పరమగు స్పర్శ వర్ణం మకారమునకు ద్విత్వము. ఈ మూడు వర్ణములు ఒకే సంయుక్తాక్షరము కనుక ఇట్టి స్థితిలో పూర్వమందున్న కకారమునకు ద్విత్వమురాదు. పరవర్ణమగు మకారమునకే ద్విత్వము వచ్చును. కాగ సూక్ష్మ్మః; (వా 1–27); అయక్ష్మ్మః ... (వా 4–12). ఈ సందర్భంలో శిక్షాకారిక –

యత్రోభయతః స్పర్శైః సంయుక్తాః శషసాః సహ ।
న తత్రాద్యః క్రమో జ్ఞేయో న వరో బాధితో బుధైః ॥

అనగ శ, ష, స వర్ణముల కిరువైపుల స్పర్శ వర్ణమున్నచో అందు పూర్వమందున్న స్పర్శకు ద్విత్వమును పండితులు నిషేధించిరి. కాని పర స్పర్శకు ద్విత్వము వచ్చునని భావము. [105]

సూత్రము : నాస్వర పూర్వా ఊష్మాన్తస్థాః ॥
పరిమళ : న । అస్వర పూర్వాః । ఊష్మాన్తస్థాః ॥

స్వరమును పూర్వమందు కలిగి యుండనట్టి ఊష్మ, అంతస్థల కంటె పరముగనున్న స్పర్శవర్ణములకు ద్విత్వము లేదు. సూత్రము 103 నకు ఇది నియమనమని చెప్పుదురు. ఉదా : స్థాలీ భిః స్థాలీ... (వా 19–27). దివః స్కంభనీః ... (వా 1–19) స్వరమును పూర్వమందు కలిగిన ఊష్మాన్తస్థలగుచో ఈ సూత్రము వర్తించదు. ఉదాహరణ సూ 103 వద్ద చూడుము. [106]

సూత్రము : విసర్జనీయా ద్వ్యంజన పరః ॥

పరిమళ : విసర్జనీయాత్ । వ్యంజనపరః ॥

స్పర్శ వర్ణమునకు పూర్వమందు విసర్గయున్నను పరమందు వ్యంజనమున్నచో ద్విత్వము వచ్చును. ఉదా : విష్ణోః క్రామః - విష్ణోః క్క్రామః - (వా 12-5). నీలంగోః క్రిమిః (వా 24-30); సవితః ప్రసువః - (వా 9-2); యుంజానః ప్రథమమ్ । వ్యంజన పరమని ఎందుకు ? వ్యంజనము పరమందు లేనిచో స్పర్శ వర్ణమునకు ద్విత్వము రాదు వసోః పవిత్రమ్ (వా 1-2) యాః ఫలినీః... (వా 12-89). [107]

సూత్రము : జ్నౌ చేద్ధ్రస్వ పూర్వౌ స్వరే పదాన్తౌ ॥

పరిమళ : జ్నౌ । చేత్ । హ్రస్వ పూర్వౌ । స్వరే । పదాన్తౌ ॥

పదాన్త మందలి జకార నకారములకు పూర్వమందు హ్రస్వము, పరమందు స్వరమున్నచో, జకార, నకారములకు ద్విత్వము వచ్చును. యుజ్ అసి - యుజ్జ్ అసి...(వా 10-25) దధ్యజ్ ఋషిః - దధ్యజ్జ్ ఋషిః ... (వా 11-33); అశ్మన్ ఊర్జం-అశ్మన్నూర్జం...(వా 17-1); అహాన్ అమీ - అహాన్నమీ ... (వా3-51); పూర్వమందు హ్రస్వమె స్వరమే యుండవలెను. అట్లులేనిచో నకార జకారములకు ద్విత్వము రాదు. తాన్ ఉజ్జేషం - తానుజ్జేషం...(వా 9-31). ఇచట దీర్ఘము నకారమునకు పూర్వమందున్నది. కాన నకారమునకు ద్విత్వము లేదు. [108]

సూత్రము : సంయోగ పూర్వ వ్యంజ నాన్తావసాన గతాః స్వరా ద్విమాత్రాః ॥

పరిమళ : సంయోగ పూర్వ-వ్యంజనాన్తావసానగతాః । స్వరాః । ద్విమాత్రాః ।

లఘు స్వరములకు గురుత్వ సంజ్ఞ వచ్చు సందర్భము చెప్ప బడుచున్నది. సంయోగమునకు పూర్వమందున్న స్వరము, పదాన్త మందున్న వ్యంజనమునకు పూర్వమందున్న స్వరము, అవసాన మందున్న స్వరము ద్విమాత్రా కాలికము లగును. అనగ స్వరము హ్రస్వమేయైనను, ద్విమాత్రా కాలికముగ భావించి గురువుగ గుర్తించబడును. ఉదా : అగ్నిః; దధ్యఙ్, ఏహి ॥ [సంయోగా త్పూర్వాః సంయోగ పూర్వాః। వ్యంజనమన్తే యస్య సః వ్యంజనాన్తః। అవసానం గతాః ప్రాప్తాః అవసానగతాః । సంయోగ పూర్వాశ్చ వ్యంజనాన్తాశ్చ అవసాన గతాశ్చ సంయోగ పూర్వ వ్యంజనాన్తా వసాన గతాః స్వరాః ద్విమాత్రాః స్యుః । గురు సంజ్ఞా భవన్తి । సతు దీర్ఘాభవన్తీత్యర్థః ॥] [109]

సూత్రము : ప్రథమై ర్ద్వితీయాస్తృతీయై శ్చతుర్థాః ॥

పరిమళ : ప్రథమైః । ద్వితీయాః । తృతీయైః । చతుర్థాః ః

ద్విరుక్తి చెందు వర్ణములు వర్గ ద్వితీయ చతుర్థములగుచో, వాని ప్రథమ, తృతీయ వర్ణములే క్రమముగ అధికముగ వచ్చును. అనగ వరుసగ రెండు ద్వితీయ, లేక రెండు చతుర్థ వర్ణములుండవు. ఉదా : విఖ్యాయ – విక్ఖ్యాయ ... (వా 11-20) [సూ 4-101] విష్ఫురన్తి – విష్ప్ఫురన్తి ... (వా 29-41); [సూ 4-103] గోష్ఠానమ్ – గోష్ట్ఠానమ్ ... (వా 1-25); [సూ 4-103] ఆఖరేష్ఠః (వా 2-1); పాత్ధ్యః (వా 11-34); రాత్ధ్యై (వా 23-13); అజిగ్ఘ్రి ... (వా 8-42); మీఢ్ఢ్వః (వా 16-50); అద్ధ్వనః (వా 4-19); విబ్భ్రాట్ ... (వా 33-30) మొదలగునవి. [110]

సూత్రము : నానుస్వారః ॥

పరిమళ : న । అనుస్వారః ।

సంయుక్త వ్యంజనమునకు పూర్వమందున్న అనుస్వారకు ద్విత్వము రాదు. ఉదా : సోమానం స్వరణమ్ ... (వా 3-28); ఇమం స్తనమ్ ... (వా 17-87).

సూత్రము : సవర్ణే ॥

పరిమళ : సవర్ణే । (న)

సవర్ణమును పరమందు కల్గియున్న వ్యంజనమునకు ద్విత్వం రాదు. సమ్ యామి → సంయ్ యామి (సూ 4-10); (వా 1-22) ఇచ్చట రెండు యకారములకు సంయోగమున్నది. కాని పూర్వయకారమునకు ద్విత్వము రాదు. అట్లె సమ్ వపామి-సంవ్వపామి (వా 1-21). సమ్యామి అనుచోటు మకార యకార సంయోగమున్నది కద. మరి మకారమునకు ద్విరుక్తి రాదా? సమాధానము : రాదు. మకారమునకు ద్విరుక్తి "స్వవర్గీయే చానుత్తమే" (సూ 4-117) అను సూత్రించే నిషిద్ధము. [112]

సూత్రము : ఋవర్ణే ॥

పరిమళ : ఋకారమును పరమందుగల వ్యంజనమునకు ద్విరుక్తి లేదు. ఉదా : అనిష్కృతిః ... (వా 27-4) సూత్రము 4-103 చే కకారమునకు ద్విరుక్తి కాని ఈ సూత్రించే నిషేధము. [113]

సూత్రము : ఌ వర్ణే ॥

పరిమళ : ఌ కారమును పరమందు గల్గిన పూర్వ వ్యంజనమునకు ద్విరుక్తి రాదు ఋద్ధిః కౢప్తః ... (వా 18-11). ఇచట సూత్రం 4-107చే ద్విరుక్తి కాని ఈ సూత్రించే నిషేధము [114]

సూత్రము : యమే ॥

పరిమళ : యమ సంజ్ఞక వర్ణము పరమందున్నచో, పూర్వమందున్న వ్యంజనమునకు ద్విరుక్తి రాదు. ఉదా : సక్థ్న్యా దేదిశ్యతే నారీ... (వా 23-29). ఇచట పదమందు కకారము, రెండు థకారములు (యమ) నకారమునకు సంయోగ మున్నది కనుక సూత్రము 4-101 చే కకారమునకు ద్విరుక్తి ప్రాప్తించుచుండగ ఈ సూత్రము నిషేధించుచున్నది. ఇల్లే సఞ్జ్ఞ్ఞానమసి ... (వా 12-46); ఇచటను ఞ కారము, రెండు జకారములు (యమతో కలిపి) ఞ కారమునకు సంయోగము.

కొంతమంది ఆచార్యులు రుక్మ్మిః, పాప్మ్మ ఇత్యాదులను ఉదాహరణగ చూపుచున్నారు అట్టిచో వారికి "యమశ్చ" (సూ 1-103) అను సూత్రముతో విరోధమగును-అని ఉవటాచార్యులు. [115]

సూత్రము : విసర్జనీయః ॥

పరిమళ : విసర్గకు ద్విత్వము లేదు రాదు. కాదు. విసర్గ కూడ వ్యంజనమె కనుక, సూ 4-101 చే దీనికిని ద్విత్వము వచ్చునను శంకతో నిషేధము చెప్పబడినది. [116]

సూత్రము : స్వవర్గీయే చానుత్తమే ॥

పరిమళ : స్వవర్గీయే । చ । అనుత్తమే ॥

స్వవర్గీయమగు పంచమ వర్ణము కంటె భిన్నమగు వర్ణము పరమందున్నచో, పూర్వమందున్న స్పర్శ వర్ణమునకు ద్విత్వము నిషిద్ధము. (రాదు).

తద్దేవానామసో...(వా 33-17); ఇంచట రెండు దకారములకు సంయోగము. కనుక సూత్రము 4-101చే ద్విత్వము రావలసియుండగ, నిషేధము చెప్పబడినది ఇల్లే అన్తరిక్షమ్పూరీతత్ ..

(వా 25-8). ఇచట మకారపకారములకు సంయోగము. కాని మకారమునకు ద్విత్వము నిషేధింపబడినది. పంచమ వర్ణము పరమగుచో ద్విత్వము వచ్చును. తన్నో మిత్రో...వా 33-42) ఇచట రెండు నకారములకు సంయోగము. ద్విరుక్తి రాగ మూడు నకారములగును తన్న్నో మిత్రో... [117]

సూత్రము : అవసితం చ ॥

పరిమళ : అవసితమ్ । చ ॥

అవసానమందున్న, నిరర్థకమగు వ్యంజనము "అవసిత" మనబడును. అట్టి వర్ణమునకు ద్విత్వమురాదు. అనగ పదపాఠమున పదాన్తమందున్న వ్యంజనము. ఇట్లే వాక్యాంతమున ఉండు వ్యంజనము. వీనికి ద్విత్వము లేదు ఉదా : పదపాఠము ఊర్క్... (వా 18-9); కాని ఈ పదమునకు మంత్ర సంహితలో-ఊర్క్చమే (వా 18-9) సూ 4-102 చే కకారమునకు ద్విత్వము వచ్చును. ఊర్ క్క్చమే ॥ [118]

సూత్రము : నాన్తఃపదే స్వరపంచమాన్తస్థాసు ॥

పరిమళ : న । అన్తః పదే । స్వర పంచమాన్తస్థాసు ॥

ఇది అధికార సూత్రము. ఈ చెప్పబోవు సూత్రములచే విధించు కార్యములు స్వరమును కాని, వర్గ పంచమాక్షరమును గాని, అంతస్థ వర్ణమునుగాని పరమందుగల్గి పదమధ్య మందుండు వర్ణములకు వర్తించవు. కాగ పదాన్తమందుండు వర్ణములకె వర్తించును. అని భావము.

పూషన్ - ఈ పదమును పరిశీలిద్దాము. ఈ తర్వాత 4-120 సూత్రించే స్వరమును పరమందు గల్గిన స్పర్శకు ఆ వర్గ తృతీయ వర్ణము వచ్చునని చెప్పబడెను. అట్లగుచో పూ లోని పకారమునకు బకారము రావలెను. కాని ఈ సూత్రించే నిషేధింపబడినది. అట్లే

అరత్నీ – అనుపదము. సూత్రము 4-123 చే వర్గ పంచమాక్షర మును పరమందు గల్గిన స్పర్శ వర్ణము ఆ వర్గ పంచమాక్షరముగ మారునని చెప్పబడినది. అట్లయినచో అరత్నీలోని తకారము నకారముగ మారవలసి యున్నది. కాని ఈ సూత్రముచే నిషేధము చెప్పబడినది. ఇట్లే యథోచితముగ ఈ సూత్ర ప్రవృత్తిని గ్రహింపవలెను. ఈ విధముగ ఈ సూత్రము వక్ష్యమాణ సూత్రములకు పూర్వాపవాద మగును.

పదాన్తమందుండు వర్ణములకు జరుగు కార్యములను ఇది నిషేధించదు. యత్ ఇన్ద్రః → యదిన్ద్రః (సూ 4-120) అట్లే తత్ నః → తన్నః (సూ 4-123) [119]

సూత్రము : స్పర్శోఽపంచమః స్వరధౌ తృతీయమ్ ॥

పరిమళ : స్పర్శః । అపంచమః । స్వరధౌ । తృతీయమ్ ॥

పదాన్తమందుండు నట్టియు, వర్గ పంచమాక్షరము కానట్టి స్పర్శ వర్ణము కంటె స్వరముకాని ధి సంజ్ఞక వర్ణము (గఘఙ జఝఞ డఢణ దధన బభమ యరలవహ) గాని పరముగనున్నచో ఆ స్పర్శ ఆ వర్గ తృతీయాక్షరముగ మారును. ఉత్ ఏనం → ఉదేనం ... (వా 17-50); సముద్రాత్ ఊర్మిః → సముద్రాదూర్మిః ... (వా 17-89); యత్ గ్రామే → యద్గ్రామే (వా 3-45) యత్ వర్మ → యద్వర్మ ... (వా 29-38). [120]

సూత్రము : జితి ప్రథమమ్ ॥

పరిమళ : జితి । ప్రథమమ్ ।

పదాన్తమందుండు నట్టియు, వర్గ పంచమాక్షరము కంటె భిన్నమగు స్పర్శ వర్ణమునకు "జిత్" సంజ్ఞక వర్ణము (కఖ చఛ టఠ తథ పఫ శషస) పరముగనున్నచో, ఆ స్పర్శ వర్ణము ఆ వర్గ ప్రథమాక్షరమగును.

అనుష్టుప్ తే → అనుష్టుప్తే ... (వా 8-47);

ఊర్క్ చ → ఊర్క్ చ మే ... (వా 18-9) [121]

సూత్రము : అసస్థానే ముది ద్వితీయం శౌనకస్య ॥

పరిమళ : అసస్థానే । ముది । ద్వితీయమ్ । శౌనకస్య ॥

శౌనకాచార్యుని మతము ననుసరించి, పదాన్త మందలి అ పంచమాక్షర స్పర్శ వర్ణముకంటె స్థాన భేదము కల్గిన "ముత్" సంజ్ఞక వర్ణము (శ, ష, స) పరముగనున్నచో ఆ పదాన్త స్పర్శ వర్ణం ఆ వర్గ ద్వితీయాక్షరముగ మారును.

సమ్యక్ స్రవన్తి → సమ్యఖ్ స్రవన్తి ... (వా 13-38).

అనుష్టుప్ శారదీ → అనుష్టుఫ్ శారదీ ... (వా 13-57).

"అసస్థానమ" నగ - ఉచ్చారణ స్థానములందు భేదము కల్గిన (స్థాన సామ్యములేనట్టి) అని భావము. పదాన్తమందున్న స్పర్శ వర్ణము, దాని కంటె పరముగనున్న ముద్వర్ణము. రెండును భిన్న స్థానీయము లైనపుడే ఈ సూత్రము వర్తించును. లేనిచో వర్తించదు. ఉదా : తత్ సవితుః → తత్సవితుః ... (వా3-35) [122]

సూత్రము : పఞ్చమే పఞ్చమమ్ ॥

పరిమళ : పఞ్చమే । పఞ్చమమ్ ॥

పదాన్త మందున్న అపంచమాక్షర స్పర్శ వర్ణము కంటె పంచమాక్షరము పరముగనున్నచో, ఆ స్పర్శ వర్ణము ఆ వర్గ పంచమాక్షరముగ మారును. బట్ మహాన్ → బణ్మహాన్ (వా 33-39) తత్ మిత్రః → తన్మిత్రః ... (వా 33-38). [123]

సూత్రము : హశ్చతస్మాత్పూర్వ చతుర్థమ్ ॥

పరిమళ : హః । చ । తస్మాత్ । పూర్వచతుర్థమ్ ॥

పదాన్తమందు వర్గ తృతీయ వర్ణముగ మారిన స్పర్శ వర్ణము కంటె (సూ 4-120), హకారము పరముగనున్నచో, ఆ హకారము స్పర్శవర్గ చతుర్థాక్షరముగ మారును. ఉత్ హర్షయ-ఉద్ హర్షయ-ఉద్ధర్షయ ॥ అవాట్ హవ్యాని-అవాడ్ హవ్యాని-అవాడ్ఢవ్యాని ॥ [124]

సూత్రము : నర్కారపరో జాతూకర్ణ్యస్య ॥

పరిమళ : ఆచార్య జాతూకర్ణుని మతము ననుసరించి, పూర్వ సూత్రమున చెప్పిన హకారమునకు పరముగ ఋకారమున్నచో, ఆ హకారము వర్గ చతుర్థాక్షరముగ మారదు. హకారముగనె యుండును. సమముద్రోత్ హృదః - సమముద్రోద్ హృదః... (వా 18-57) (ఇది కాణ్వామాధ్యం దినశాఖీయుల కంగీకారము కాదు) [125]

సూత్రము : హి ॥

పరిమళ : హి - కాలాన్తరమును సూచించును. (చూడుము సూ 3-5) కాలశబ్దమిచట అవధిని చెప్పును. అనగ ఈ అవధిలో చెప్పిన సూత్రములను తర్వాత అవధిలో చెప్పిన సూత్రములు నిషేధించ లేవు. న పర కాలః పూర్వకాలే పునః ॥ (సూ 3-4). [126]

సూత్రము : యవయోః పదాన్తయోః స్వరమధ్యేలోపః ॥

పరిమళ : యవయోః । పదాన్తయోః । స్వరమధ్యే । లోపః ॥

పదాన్తమందుండు యకార, వకారములకంటె పూర్వ పరములందు స్వరము (అచ్చు) ఉన్నచో ఆ యకార వకారములు లోపించును. అట్లు లోపించిన తర్వాత స్వరసంధి కవకాశమున్నచో ఆ సంధి కార్యము జరుగదు. (సూ 3-4). అనగ పరకాలమందు చెప్పిన కార్యము ప్రవర్తించిన పిదప, పూర్వ కాలమందు చెప్పిన సూత్రముచే కార్యము జరుగుట కవకాశమున్నచో, ఆ పరకాల

సూత్రి కార్యము అసిద్ధమగును. కనుక పూర్వ సూత్రమున కవకాశము లేదు.

పదాన్తమందు యకార వకారములు సహజముగ గాని, లేక, "ఆకారో పధో యకారమ్ - సూ 3-142; కంఠ్య పూర్వో యకార మరిఫితః - సూ 4-38; సన్ధ్య క్షరమయవాయాణమ్. సూ-4-48- ఈ సూత్రములచే గాని రావచ్చును ॥ ఉదాహరణలు సూ3-142 : మహాఀయ్ ఇన్ద్రః - మహాఀ ఇన్ద్రః (వా 7-39); స్వాఀయ్ అహమ్ - స్వాఀ అహమ్ (వా 11-82); సూ 4-38 శ్వాత్రియ్ ఆదిత్యానాం - శ్వాత్రి ఆదిత్యానాం ... (వా 24-39); తాయ్ అస్య - తా అస్య ... (వా 12-55); సూ 4-48 ఇడయ్ ఏహి - ఇడ ఏహి ... (వా 3-27); అదితయ్ ఏహి - అదిత ఏహి ... (వా 3-27) భూమ్యాయ్ ఆఖూన్ - భూమ్యా ఆఖూన్ ... (వా 24-26) విష్ణవ్ ఉరుగాయ - విష్ణ ఉరుగాయ (వా 8-1); తావ్ ఉభా - తా ఉభా ... (వా 23-20). [127]

సూత్రము : న వకారస్య అసస్థాన ఏకేషామ్ ॥

పరిమళ : న । వకారస్య । అసస్థానే । ఏకేషామ్ ॥

కొంత మంది మతమున, వకారము కంటె అసస్థానీయ స్వరము పరముగనున్నచో వకారము లోపించును. అసస్థానీయ స్వరమున్నచో వకారము లోపించదు. విష్ణవ్ ఏతే - విష్ణ వేతే... (వా 5-16); కృశానవ్ ఏతే - కృశానవేతే (4-27వా) ॥ వకార పరస్వరములు సస్థానీయములగుచో వకారము లోపించును. విష్ణవ్ ఉరుగాయ-విష్ణ ఉరుగాయ (వా 8-1) హిరణ్యరూపావ్ ఉషసః- హిరణ్యరూపా ఉషసః (వా 10-16) ఈ సూత్రము కాణ్వశాఖీయులకే సిద్ధించునని అనంతభట్టు వ్యాఖ్య. [128]

సూత్రము : అసౌ చ శాకటాయనః ॥

పరిమళ : అసౌ । చ । శాకటాయనః ॥

శాకటాయన మతానుసారము, "అసౌ" (అసావ్) లోని వకారము కంటె అసస్థానీయమగు స్వరము పరమయ్యేనేని వకారము లోపించదు. అసా ఏహి – అసావ్ ఏహి – అసావేహి ... (వా 33-2). కాణ్వశాఖీయులదీ మతము అని అనంతభట్టు. పూర్వ సూత్రమందు చెప్పిన "ఏకేషాం"మతమునను సరించి ఇది సిద్ధించును. అట్లుకాదనినచో సూ॰ 4-127చే నిది సిద్ధించును. ఎట్లు చూచినను ఈ సూత్రము అనవసరము. [129]

సూత్రము : ప్రఉగమితి యకార లోపః ॥

పరిమళ : ప్రఉగమ్ । ఇతి । యకార లోపః ॥

ప్రయుగమ్ – అను పదములోని యకారము లోపించును. కాగ ప్రఉగమ్ అని మిగులును (వా 5-11). ఇపుడు "న పరకాలః" అను సూత్రముచే స్వర సంధి జరుగదు. [130]

సూత్రము : అనాదేశే అవికారః ॥

పరిమళ : అనాదేశే । అవికారః ॥

ఆదేశాది విశేష కార్యములు లేని స్థలమందు మార్పు ఉండదు. ప్రకృతి భావమే యగును. అని భావము.

ఇది పరిభాషా సూత్రము ఈ చెప్పబోవు సూత్రములలో రెండు అక్షరముల (అచ్చుల) కలయికలో, ఉదాత్తాది స్వరములలో కలుగు మార్పులు చెప్పబడును. అట్టి మార్పులను చెప్పనిచో అచట ప్రకృతి భావమె యుండును వికారమనగ రెండక్షరములు (స్వరోఽక్షరమ్ సూ 1-99) కలిసినపుడు కలుగు మార్పు. ఉదా : అగ్నిర్మూర్ధా దివః కకుత్ (వా 3-12). ఇయముపరి...(వా 13-58.) ఇచట పూర్వాపర స్వరములకు సంబంధించిన ఆదేశాది వికారము

లేవియును లేవు. కనుక వాని యొక్క ఉదాత్తాది స్వరములలో మార్పు లేదు. [131]

సూత్రము : ప్రాగుపర్ణాదక్షరాణా మేకీభావః ॥

పరిమళ : ప్రాక్ । ఉవర్ణాత్ । అక్షరాణామ్ । ఏకీభావః ॥

ఈ సూత్రము పూర్వసూత్ర పరిధిని పరిమితం చేస్తోంది. పైని చెప్పిన సూత్రము "ఉదాత్తాచ్చాను దాత్తం స్వరితమ్" (4-137) అను సూత్రము వరకు వర్తించును. ఈ చెప్పబోవు అక్షరముల (అచ్చుల) యొక్క ఏకీ భావము "ఉదాత్తా ... (4-13)" సూత్రమునకు పూర్వమందు వరకు వర్తించును. ఇది అధికార సూత్రము. [132]

సూత్రము : స్వరితవాన్ స్వరితః ॥

పరిమళ : స్వరితవాన్ । స్వరితః ॥

రెండు స్వరిత స్వరములు ఏకీభావము చెందగ వచ్చు స్వరము కూడ స్వరితమె యగును.

జాత్య తైరో వ్యంజన స్వరితములతో పరమందున్న అనుదాత్తముగాని, స్వరితముగాని మేళవించగ వచ్చు స్వరము స్వరితమె యగునని భావము. (స్వరితః అస్మిన్నస్తీతి స్వరితవాన్)

ఉదా : చమ్వ్యా ఇవ - చమ్వ్యేవ ... (వా 20-79)

పథ్యా ఇవ - పథ్యేవ ... (వా 11-5). ఇవి జాత్య స్వరమున కుదాహరణలు. ఇక తైరో వ్యంజనమునకుదాహరణలు-

బ్రహ్మా అసృజత - బ్రహ్మా సృజత ... (వా 14-28)

మృత్యవే అసితః - మృత్యవేఽసితః (వా 24-37). [133]

సూత్రము : ఉదాత్త వానుదాత్తః ॥

పరిమళ : ఉదాత్తవాన్ । ఉదాత్తః ॥

ఉదాత్తమును కలిగినది "ఉదాత్తవాన్" అగును. అట్టి ఉదాత్తము కంటె పూర్వమందుగాని, పరమందుగాని, ఉదాత్తానుదాత్త స్వరిత ప్రచయాది స్వరములలో, నేదియైన ఏకీభావము చెందగ వచ్చు స్వరము ఉదాత్తమే యగును.

ఉభయతో౽దాత్తమున కుదాహరణ :

ద్రాణానః అస్తాసి – ద్రాణానో౽స్తాసి ... (వా 13-9)

యే అన్నేషు – యే౽న్నేషు – (వా 16-62)

ఉదాత్త పూర్వ – అనుదాత్త పరము నందు :

ప్ర అర్పయతు – ప్రార్పయతు ... (వా 1-1)

ఆ ఇదమ్ – ఏదం ... (వా 4-1)

ఉదాత్తపర – అనుదాత్త పూర్వము :

త్వా ఆశాభ్యః – త్వాశాభ్యః ... (వా 1-18)

మే అజాని – మే౽జాని ... (వా 20-8).

ఉదాత్తము పూర్వము – స్వరితము పరమందు.

సు ఊర్వ్యాయ – సూర్వ్యాయ ... (వా 16-45)

స్వరితము పూర్వమందు ఉదాత్తము పరమందు.

అద్యాత్యై అవసే – అద్యాత్యై౽వసే... (వా 34-29)

సుప్వా ఇతి – సుప్వేతి ... (వా 1-3)

పరమందు ఉదాత్తము – పూర్వమందు ప్రచితము.

ఓజిష్ఠ ఓజిష్ఠః – ఓజిష్ఠో జిష్ఠః (వా 8-39)

వాజజితః అధ్వనః – వాజజి తోఽధ్వనః (వా 9-13)

ఉదాత్త స్వరిత సంధియందు ఉదాత్తమే యగును. స్వరిత సూత్రము పూర్వము ఉదాత్త సూత్రము పరము. ఇందుకు "విప్రతిషేధ ఉత్తరం బలవదలోపః" (సూ 1-159) ప్రమాణము. [134]

సూత్రము : ఇవర్ణముభయతో హ్రస్వముదాత్త । పూర్వమనుదాత్తపరం స్వరితమ్ ॥

పరిమళ : ఇవర్ణమ్ । ఉభయతః । హ్రస్వమ్ । ఉదాత్త పూర్వమ్ । అనుదాత్తపరమ్ । స్వరితమ్ ॥

ఉదాత్తమగు హ్రస్వ ఇకారము కంటె అనుదాత్తమగు హ్రస్వ ఇకారము పరమగునేని, సంధిజమగు ఈకారము స్వరితమగును. ఇది ఇకార విషయమున పూర్వ సూత్రమున కపవాదము.

ఉదా సృచి ఇవ – స్రు చీవ ... (వా 20-79)

అభి ఇన్ధతామ్ – అభీన్ధతాం ... (వా 11-61)

పూర్వమందు హ్రస్వము ఉదాత్తమగు ఇకారము, అట్లే పరమందు హ్రస్వము అనుదాత్తమగు ఇకారమున్ననే ఈ సూత్రము వర్తించును. లేనిచో పూర్వ సూత్రము వర్తించును హి ఈమిద్ధ–హీ మిద్ధ (వా 12-6). వి ఈర్ధ్యాయ – వీర్ధ్యాయ...(వా 16-37) [135]

సూత్రము : వీక్షితాయేతి చ ॥

పరిమళ : వీక్షితాయ – అను ఈ పదమందు "వీ" స్వరితమగును

-అని ఈ సూత్రము నిపతించును వి ఈ క్షితాయ-ఇది సూత్రము 4-134 చే "వీ క్షితాయ" అనగ 'వి' ఉదాత్తమగును. కాని అది ఇష్టము కాదు. కనుక ప్రత్యేకముగ ఉదాత్త స్థానమున స్వరితము విధించబడినది. (వి ఉదాత్తము ఈ - స్వరితము ఫలితాంశము నిపతనముచ్ఛే స్వరితము) (వా 22-8). [136]

సూత్రము : ఉదాత్తాచ్చానుదాత్తం స్వరితమ్ ॥

పరిమళ : ఉదాత్తాత్ । చ । అనుదాత్తమ్ । స్వరితమ్ ॥

ఉదాత్తము కంటె పరమగు అనుదాత్తము మంత్ర సంహితా పాఠమున స్వరితమగును.

పూర్వ సూత్రము (136) తో, "పూర్వపరములకు సంధి యందు" అను అధికార సూత్రము (132) ముగిసినది. కనుక ఇది సంధిజములకు సంబంధించినది కాదు. కనుక నిపుడు వ్యంజన విహితములగు అక్షరములకు సంబంధించిన స్వరసంహితను చెప్పుచున్నారు. స్వాహా (వా 4-6); వాజః (వా 18-1); పయః (వా 18-36) నమః (వా 16-1); మో నునః - మోషూణః (వా 3-46) [137]

సూత్రము : నిహితముదాత్తస్వరిత పరమ్ ॥

పరిమళ : నిహితమ్ । ఉదాత్త స్వరిత పరమ్ ॥

స్వరితము కంటె క్రమముగ ఉదాత్తముగాని స్వరితముగాని పరమగుచో, పూర్వమందున్న స్వరితమునకు అభినిహితము (అనుదాత్తము) అగును.

స్వాహా సోమాయ (వా 10-5); నమో హిరణ్య బాహవే ...

(వా 16-17); అస్థూరిణౌ గార్హపత్యాని (వా 2-27) భాసేత్యా
జ్యోతిషే (వా 13-39); స్వర్ణ ఘర్మః (వా 18-50) స్వర్గాయేతి
స్వః -గ్యాయ (వా 11-2); ప్రశవేఽశ్వినోః ... (వా 1-10);
అయుధ్యోఽస్వాకం (వా 17-39); పరమేష్ఠ్యభి ధీతః (వా 8-54)
స్రుచీవేతి స్రుచి - ఇవ ఘృతం ... (20-79); దివీవేతి దివి ఇవ
చక్షుః ... (వా 6-5). ఇవి ఉదాత్తమును పరమందు గల్గిన, తైరో
వ్యంజన, జాత్య, అభినిహిత క్షైప్ర ప్రశ్లిష్ట స్వరితములు అనుదాత్త
ముగ మారిన స్థలములు ఉదహారణములు. ఇక స్వరితమును
పరమందుగల్గి అనుదాత్తముగ మారిన స్వరితమున కుదాహరణాలు-
భూర్భువః స్వః ద్యౌరివ (వా 3-5); స్వర్ణఘర్మస్వాహా స్వర్ణార్కః
... (వా 18-50) [138]

సూత్రము : అనవగ్రహే ॥

పదములు : అనవగ్రహే ॥

పూర్వ సూత్రమున చెప్పిన కార్యము అనవగ్రహస్థా స్థితి యందే జరుగును. అవగ్రహ స్థితిలో స్వరితమె యుండునని కొందరి మతము. తనూ నపాదితి తనూ - నపాత్ (వా 21-13) తనూ నప్త్రే ఇతి తనూ - నప్త్రే (వా 5-5).

అవగ్రహో యదా నీచ ఉచ్చయోర్మధ్యతః క్వచిత్ ।
తథా భావ్యో భవేత్కంప్యస్తనూనప్త్రే నిదర్శనమ్ ॥- అని
శిక్షా వాక్యము [139]

సూత్రము : స్వరితస్య చోత్తరోదేశః ప్రణిహన్యతే ॥

పరిమళ : స్వరితస్య । చ । ఉత్తరః । దేశః । ప్రణిహన్యతే ।

కొంతమంది మతమున ఉదాత్తమునుగాని, స్వరితమునుగాని పరమందు గలిగిన స్వరితము యొక్క ఉత్తరార్థము అనుదాత్తమగును. వానికి ఉదాహరణలు జాత్య, అభినిహిత, క్షైప్ర, ప్రశ్లిష్టములందే యున్నవని వారి యభిప్రాయము. ఉదాహరణలు : స్వర్ణ ఘర్మః (వా 18-50); ప్రస వీరశ్వాసే (వా 1-10); పరమేష్ఠ్యభిధీతః (వా 8-54); సుప్రచీ వేతి స్రుంచి-ఇవ... (వా 20-79).

కాత్యాయనశాఖీయులు ఈ సూత్రము నంగీకరించరు. వారి మతమున స్వరితమంతయు స్వరితముగనె యుండును. (సూ 138) [140]

సూత్రము : స్వరితాత్పరమనుదాత్త ముదాత్తమయమ్ ॥

పరిమళ : స్వరితాత్ । పరమ్ । అనుదాత్తమ్ । ఉదాత్తమయమ్ ।

స్వరితము కంటె పరమగు అనుదాత్తము ఉదాత్తమయము అగును. ప్రచితమన్నను, ఏకశ్రుతియన్నను ఉదాత్తమయమన్నను సమానార్థకములే. వాయవ స్థ ... (వా 1-1); అగ్నే అఙ్గిరః (వా 12-8) [141]

సూత్రము : అనేకమపి ॥

పరిమళ : అనేకమ్ । అపి ।

స్వరితము కంటె పరముగనున్న అనుదాత్తములన్నియు ప్రచయములు, ఏకశ్రుతులు, ఉదాత్తమయము లగును. వాజే

వాజేంవత వాజినః (వా 9-18) త్వా మద్య ఋష ఆర్షేయ ఋషీణామ్ ... (వా 21-61). [142]

సూత్రము : నోదాత్త స్వరితో దయమ్ ॥

పరిమళ : న। ఉదాత్త స్వరితో దయమ్ ॥

స్వరితము కంటె పరమగు అనుదాత్తమునకు పూర్వ సూత్రమున స్వరితోదయము చెప్పబడినది. కాని ఆ అనుదాత్తము కంటె పరముగ ఉదాత్తముగాని, స్వరితము గాని యున్నచో ఆ అనుదాత్తము అనుదాత్తముగనె యుండును. అది స్వరితోదయము నొందదు. ఇది పూర్వ సూత్రమునకు అపవాదము. ఉదాహరణలు: ఉదాత్తము పరముగనున్నపుడు సరస్వతి తమిహ ధాతవేంకః (వా 38-5), వాజే వాజేంవత వాజినో నో ధనేషు (వా9-18); స్వరితము పరమందున్నపుడు గ్రిమణ్యో (వా 15-5); ఉపయామగృహీతోంసి సహస్యాయ త్వా (వా 7-30) ॥ ఇది "అనేకమపి" (సూ 142) నకు ప్రాప్తాపవాదము. [143]

సూత్రము : ద్వివర్ణమేకవర్ణవద్ధారణాత్ స్వరమధ్యే సమానపదే ॥

పరిమళ : ద్వివర్ణమ్। ఏకవర్ణవత్ । ధారణాత్ । స్వరమధ్యే । సమానపదే ॥

పూర్వ సూత్రము (4-101) చే స్వరము కంటె పరమగు సంయోగ మందలి తొలివ్యంజనమునకు ద్విర్భావమగునని చెప్పిరి. ఇప్పుడట్లు ద్విర్భావము నొందిన వర్ణమును చ్చరించవలసిన విధము చెప్పుచున్నారు. ఏక పదమున రెండచ్చుల మధ్య నుండు వర్ణద్వయమును, శ్వాసానురోధముచే ఏక ప్రయత్నముతో, ఒకే వర్ణముగ

నుచ్చరించవలెను. వ్యాత్రమ్ (వా 31-22); కుక్కుటః (వా 1-16) "ద్విపర్ణ. స్వరమధ్యే" అని ఎందుకు ? రెండు స్వరముల మధ్యనే వర్ణద్వయమె యుండవలెను. వర్ణత్రియ ముండరాదు. అట్లున్న స్థలమున [ఆ జ్యం - (వా 2-8); భుజ్యః - (వా 18-42)] ఈ సూత్రము వర్తించదు.

సమాన పదే అని చెప్పుటచే సంహితా పాఠము నందే ఈ నియమము వర్తించును. పద పాఠమున ఇది వర్తించదు. ఇమమ్ । మే । ... (ఇమమ్మే వరుణ ... వా 21-1) [144]

సూత్రము : ఐకా రౌకారౌ చ ॥

పరిమళ : ఐకార - ఔకారౌ । చ ॥

ఐకార, ఔకారములను గూడ ఏక వర్ణములగనె పలుక వలెను. ఇవి నిజమునకు (అఇ అఉ) రెండేసి అక్షరములు. కాని వానిని ఏక వర్ణముగనె పలుకువలెను. కస్మైత్వస్మై ... (వా 2-6); ఆసన్దనస్తా అణ్డే ... (వా 20-9) [145]

సూత్రము : డఢౌ ళ్ళ్హ వేకేషామ్ ॥

పరిమళ : డఢౌ । ళ్ళ్హ । వా । ఏకేషామ్ ।

కొంతమంది ఆచార్యుల మతమున, సమాన పదమున స్వర ద్వయ మధ్యనుండు డకార, ఢకారములు క్రమముగ ళకార, ళ్హకారములుగ మారును. ఈళే (ఈడే) వా 8-43; అషాళ్హా (అషాఢా) వా 13-26; ఈ సూత్రములోనికి సమానపదే, స్వర మధ్యే అనునవి అనువృత్తి వచ్చును. కాగ సమాన పదమందు లేనట్టియు, స్వరద్వయమధ్యయందు లేనట్టి డకార, ఢకారములకీ మార్పురాదు. వనస్పతే వీడ్వంగః ... (వా 2?-52); మీఢ్వ

స్తోకాయ - (వా 16-50). ఈ సూత్రమును మాధ్యందిన శాఖీయు లంగీకరించరు. (సూత్రము 8-39 ను చూడుము) . [146]

సూత్రము : ద్విసకారం శాస్స్వ రాస్స్వేతి ॥

పరిమళ : ద్విసకారమ్ । శాస్స్వ - రాస్స్వ - ఇతి ।

శాస్స్వ, రాస్స్వ - అనుపదములందు రెండు సకారములే యుండును. సూ 4-101 చే మూడవ సకారము వచ్చుట కవకాశ మున్నను దానిని ఈ సూత్రము నిషేధించుచున్నది. ఆ చశాస్స్వ ...(వా 21-61); రాస్స్వేయత్సోమ ... (వా 4-16). [147]

సూత్రము : ఋౡ వర్ణే రేఫలకారౌ సంశ్లిష్టావశ్రుతి ధరావేకవర్ణౌ ॥

పరిమళ : ఋౡ వర్ణే । రేఫలకారౌ । సంశ్లిష్టౌ । అశ్రుతి ధరౌ । ఏకవర్ణౌ ।

ఋకార, ౡ కారములందు క్రమముగ అర్ధమాత్రా కాలిక ములగు రేఫలకారములు సమ్మిశ్రములై ఏకీభూతములై యున్నవి. అవి వేరుగ (ప్రత్యేకముగ) వినిపించక పోయినను ఒకే వర్ణముగ ఉచ్చరింపబడు చున్నవి. కనుకనె పాణిని ఉరణ్రపరః (పా 1-1-51) అని సూత్రీకరించెను ఉదా : కౢప్తివాసాః । ఋద్ధిః క్ౢప్తిః (వా 18-11).

ఇక రలావృ ఇ వర్ణాభ్యాం ... అను సూత్రము 4-17, ఇచట పునరుక్తమైనట్లు భావించరాదు. అది కేవలము ఊష్మ వర్ణములు పరమగునపుడు చెప్పిన విధి. కనుక పునరుక్తి ప్రసంగము లేదు. [148]

సూత్రము : మాత్రార్ధ మాత్రాణుమాత్రా వర్ణాపత్తినామ్ ॥

పరిమళ : మాత్ర-అర్ధమాత్ర-అణుమాత్రాః । వర్ణాపత్తీనామ్ ।

పూర్వ సూత్రమున ఋకార ౡకారములలో క్రమముగ రేఫ లకారములున్నవని చెప్పితిమి కద. అయితే అందు స్వరకాల భాగమెంత, వ్యంజనకాల భాగమెంత అని ప్రశ్న. ఈ సందర్భమును పురస్కరించుకొని "ఒక వర్ణ స్థానములో వచ్చు వర్ణము సామాన్యముగ ఏకమాత్ర, అర్థమాత్ర, పావు మాత్రాకాలికములుగ నుండును"– అని సూత్రార్థము. (చూడుము సూ 1–142 వికారో యథాసన్నమ్). ప్రస్తుతము స్వర భాగమున కర్థ మాత్ర, వ్యంజన భాగమున కర్థ మాత్రగ ఋ, ౡ ల యొక్క ఆంతరంగిక కాల విభజనము, [149]

సూత్రము : అనుస్వారో హ్రస్వపూర్వోఽధ్యర్ధ మాత్రా పూర్వాచార్ధ మాత్రేతి ॥

పరిమళ : అనుస్వారః । హ్రస్వపూర్వః । అధ్యర్థమాత్రా । పూర్వా । చ । అర్థమాత్రా । ఇతి ॥

నానుస్వారః (సూ 4–111) అను సూత్రమున సంయోగ పరమగు అనుస్వార అర్థమాత్రా కాలికము అని చెప్పబడినది. కనుక ఇపుడు సంయోగ పరముకాని శుద్ధ అనుస్వారకాలమును చెప్పుచున్నారు. హ్రస్వ స్వరమును పూర్వమందు గల్గిన అనుస్వారము ఒకటిన్నర (అధ్యర్థ $1\frac{1}{2}$) మాత్రాకాలము కల్గియుండును. హ్రస్వ స్వరము మాత్రము అర్థ మాత్రికము. కాగ అనుస్వారముతో కూడిన స్వరము ద్విమాత్రా కాలికము. మాధుశం సో ధ్రువాః (వా 1–1); మహింత్సో మత్సదస్థసః...(వా 27–40) [150]

సూత్రము : దీర్ఘాదర్ధమాత్రా పూర్వాచాధ్యర్థా ॥

పరిమళ : దీర్ఘాత్ । అర్థమాత్రా । పూర్వా । చ । అధ్యర్థా ॥

పూర్వ సూత్రమున హ్రస్వమును పూర్వమందు గల్గిన అను

స్వారోచ్చారణకాలము చెప్పబడినది. ఇపుడు దీర్ఘమును పూర్వ మందు గల్గిన అను స్వారకాలమును చెప్పుచున్నారు.

దీర్ఘ స్వరమును పూర్వమందు గల్గిన అను స్వారోచ్చారణ కాలము అర్ధమాత్ర. పూర్వమందున్న దీర్ఘము అధ్యర్ధమాత్రా కాలికము. మొత్తము రెండు కలసి ద్విమాత్రా కాలికములు. ఉదా : త్వాం హి (వా 33-13); మాంసమ్ (వా 20-13) [151]

సూత్రము : ద్వియకారమ్ ॥

పరిమళ : ద్వియకారమ్ ॥

ఇది అధికార సూత్రము. ఈ క్రింది సూత్రములలో కొన్ని యకారద్వయమున్న పదములు చెప్పబడుచున్నవి. అట్టి యకార మునకు ఇతర సూత్రములచే ద్విరుక్తి వచ్చి, మొత్తం మూడు యకారముల సంయోగముండుట కవకాశము కలదు. అట్టి అవకాశ మును నిషేధించుచు, ఆ పదములను కంఠరవేణ ఉచ్చరించుచు" ఇవి ద్వియకార సంయోగ పదములుగనె యుండును. త్రియకార సంయోగము రాదు" - అని స్పష్టము చేయుచున్నారు. [152]

సూత్రము : ఆప్యాయ్యమానో యమోరయ్యై ధాయ్యారూపం శ్రావాయ్యం నృపాయ్యం పారుషేయ్యా హృదయ్యాయ సహరయ్యానిచాయ్య సాన్నాయ్య సన్నాయ్యేతి చ ॥

పరిమళ : ఈ క్రింది చెప్పబోవు పది పదములలో ద్వియకార సంయోగమునకు సంయోగాదిః (సూ 4-101) అను సూత్రంచే త్రియకార సంయోగము కల పదములుగు మారు నవకాశము కలదు. కనుక దానిని నిషేధించుచు ఇవి ద్వియకార సంయోగక ములె యగును - అని చెప్పుచున్నారు.

1. యమః శబ్దమును పరముగ గల్గిన ఆప్యాయ్యమానః...(వా8-57)
2. రయ్యై ... (వా 14-22); 3. ధాయ్యారూపం ... (వా 19-4)

4 శ్రీవాయ్యం ... (వా 19-64); 5. నృపాయ్యం...(వా20-81); 6. పౌరుషేయ్యా ... (వా 21-43); 7. హృదయ్యాయ ... (వా 16-44); 8 సహరయ్యా ... (వా 12-10). 9. నిచాయ్యా... (వా 11-1); 10. సాన్నాయ్య ... (వా 39-5); సన్నాయ్య (వా 39-5) ఇందు 7-వ ఉదాహరణ పదము తానుసారము. కాణ్వశాఖ యందు "హృదాయ" అని పాఠము ॥ [153]

సూత్రము : ఏకః ॥

పరిమళ : ఏకః ॥

ఇది అధికార సూత్రము. ఈ క్రింది సూత్రములో చెప్ప బోవు పదములందు ఏక యకార సంయోగమె కాని, ద్వియకార సంయోగ ముండదు - అని నియమనము చేయును. [154]

సూత్రము : జ్యోతిశ్చ్యవనః శ్యేనః శ్యామం శ్యామాకాః శ్యేతో, జ్యేష్ఠాః జ్యోగ్ జ్యా చ్ఛ్యతి ॥

పరిమళ : 1. జ్యోతిః 2 చ్యవనః 3. శ్యేనః 4. శ్యామమ్; 5 శ్యామాకాః 6. శ్యేతః 7. జ్యేష్ఠ 8. జ్యోక్ 9. జ్యా 10. చ్ఛ్యతి అను ఈ పది పదములలో ఏక యకారమె యుండును

వీనికి సూత్రాంతరములచే ద్విత్వ ప్రాప్తి లేదు. పై పదము లలో శ, చ, జ వర్ణముల కంటె పూర్వమందు స్వరములేదు. స్వరమున్నచో సూ 158 చే ఏక యకారము సిద్ధించును కనుక నే- అనగ శ చ జ లకు స్వరము పూర్వమందులేకున్నను, ఈ పది పదములలో ఏక యకారమె యుండును. సంహిత యందనేక ఉదాహరణలు గలవు. ఐనను - 1. బృహజ్జ్యోతిః (వా 11-3); దుశ్చ్యవనః ... (వా 17-39); శ్యేన ఋతావా (వా 18-53); 4. శ్యామంచ (వా 18-13); 5. శ్యామాకాశ్చమే ...(వా 18-12)

6. శ్యేతో మల్హాషిః; జ్యైష్ఠ్యంచ, జ్యోక్ తే (వా 36-19); 9. జ్యా ఇయం ... (వా 29-40); 10. కస్త్వా చ్ఛ్యతి (వా 23-39] [155]

సూత్రము : జుషస్వ యవిష్ఠ్య; శోచాయవిష్ఠ్యేతి చ ॥

పరిమళ : జుషస్వ యవిష్ఠ్య । శోచాయవిష్ఠ్య । ఇతి । చ ॥

జుషస్వ యవిష్ఠ్య ... (వా 11-73); శోచాయ విష్ఠ్య... (వా 3-3) ఇచట యవిష్ఠ్య అనుపదములో ష కార ఠ కారములతో ఏక యకారము మాత్రమే యుండును. ఇది "య్యైస్తుపరం..." సూ 105 నకు అపవాద. [156]

సూత్రము : స్యేతి ణ్యత్వం చ ॥

పరిమళ : స్య, ణ్య - అనునవి పదావయవములగు నేని, ఏకయకార సంయోగమును మాత్రమె గల్గి యుండును. ఉదా : యస్య (వా 7-29) కస్య (వా 23-47); హిరణ్యం ... (వా 34-52) ఓణ్యోః (వా 4-25) ఇత్యాదులు. [157]

సూత్రము : స్వరపూర్వాశ్చ శచజాః సమానపదే ద్విరుక్తాః ॥

పరిమళ : ఒకే పదమందు స్వరము పూర్వమందు గల్గిన శ చ జ వర్ణములకు ద్విత్వము వచ్చినను వానికి పరమందుండు యకారము నకు ద్విత్వము రాదు అవి ఏక యకార సంయుక్తములుగనె యుండును. అశ్శ్యామ (వా 18-74); పశ్శ్యేమ (వా 36-24); ప్రైచ్చ్యదిశే (వా 22-24) ఆచ్చ్యా జాను ... (వా 19-62) భుజ్జ్యుః ... (వా 18-42) [158]

సూత్రము : వ్యఞ్జనపరాశ్చ న ॥

పరిమళ : వ్యఞ్జనపరాః । చ । న ॥

వ్యంజనమును పూర్వమందుగాని, పరమందునగాని కల్గిన శ, చ, జ వర్ణములకు సంయోగమున యకారముండదు. అద్రుశ్రి మస్య ... (వా 8-40); ప్రశస్త దర్శతం ... (వా 11-37); అర్చింషి. కూర్చ్ఛః; వజ్రిః ... (వా 10-21) ఇత్యాదులు. [159]

సూత్రము : కశ్యపస్యానార్షేయే జాతుకర్ణ్య స్య ॥

పరిమళ : కశ్యపస్య । అనార్షేయే । జాతూకర్ణ్య స్య ॥

జాతూకర్ణ్యని మతానుసారము, "కశ్యప" శబ్దము ఋషి నామధేయమగునపుడే శకారము కంటె యకార ముండును. ఋషి నామధేయముకాని కశ్యప శబ్దము లేదు. కచ్ఛప శబ్దమే యున్నది ఇది జాతూకర్ణ్యని అభిప్రాయము. "అపాముద్రో మాసాజ్ కచ్ఛపః (వా 24-37) ఋషి వాచకమగుచో "కశ్యప స్య ...(వా 3-62) ।

అయితే ఇతర ఆచార్యుల మతమున అనార్షేయ కశ్యప శబ్దము కలదు. అచట శకారమునకు ద్విత్వము వచ్చును. కశ్యపో రోహిత్ ... (వా 24-37). [160]

సూత్రము : ఉచ్చై రజ్జు మజ్జానశ్చ ॥

పరిమళ : ఉచ్చైః, రజ్జుః, మజ్జానః-అను ఈ మూడు పదములలో చ, జల కంటె పరముగ యకారము లేదు. ఈ సూత్రం సందేహ నివృత్తికై చెప్పబడినది. ఇది మతాంతరమునకు చెందినదికాదు ఇది స్వరపూర్వాశ్చ శచజాః (సూ 4-158) కి అపవాదము. [161]

సూత్రము : మర్తో పురీత మర్త్యేష్వగ్నిః పరోమర్తః తే మర్తః ఇతి చ ॥

పరిమళ : మర్తో పురీత । మర్త్యేష్వగ్నిః । పరోమర్తః । తే మర్తః । ఇతి । చ ॥

ఉక్త ఆనుపూర్వి కల్గిన ఈ దిగువ పదములలోని మర్తః కంటె యకారము లేదు. మర్తో పురీత ...(వా 4-8); మర్త్యేష్వగ్ని

... (వా 12-24); పరోమర్తః ... (వా 22-5); తే మర్తాః ...
(వా 29-18).

ఇవికాక ఇతర పదముల ఆనుపూర్వియందు మర్త శబ్దము నకు యకార సంయోగ ముండవచ్చును. మర్త్యేష్వా...(వా 4-16); తన్మర్త్యస్య ... (వా 31-17). మొదలగునవి. [162]

సూత్రము : అన్తః పదేఽపఞ్చమః పఞ్చమేషు విచ్ఛేదమ్ ॥

పరిమళ : అన్తః పదే । అపఞ్చమః । పఞ్చమేషు । విచ్ఛేదమ్ ।

ఏక పదమధ్యమందు, పంచమాక్షరమును పరమందు గల్గిన, స్పర్శ వర్ణమునకు ద్విత్వముురాగ, అందు అధికముగ వచ్చిన స్పర్శ వర్ణమునకు "విచ్ఛేదము" (యమ) అని సంజ్ఞ. వ్యవహారము. విచ్ఛేదః యమః – ఇవి పర్యాయ పదములు. ఇచట పంచమాక్షర మునకు పూర్వమందున్న స్పర్శకు సూ 4-101 మొదలగు వానిచే ద్విత్వము రావచ్చును. అట్లు అధికముగ వచ్చిన స్పర్శకు యమ వర్ణమని అభిధానము. రుక్క్మః, దద్ధ్నా ... ఇత్యాదులు ఉదాహరణలు. ఈ సూత్రము ఏక పదమధ్యమందున్న వర్ణములకే వర్తించును. కనుక "త్మన్యా" అనుచోట తకారమునకు ద్విత్వము లేదు. యమ సంజ్ఞము రాదు. [163]

సూత్రము : ఊష్మభ్యః పఞ్చమేషు యమాపత్తిర్దోషః ॥

పరిమళ : ఊష్మభ్యః । పఞ్చమేషు । యమాపత్తిః । దోషః ॥

"ఊష్మ కంటె పరమగు పంచమాక్షరమునకు ద్విత్వము కల్పించి, యమ సంజ్ఞ చెప్పుట దోషము."

ఇంతకు పూర్వపు సూత్రము 4-103 చే ఊష్మ కంటె పరమగు స్పర్శ వర్ణమునకు ద్విత్వము చెప్పబడినది. కాని ఇపుడు ఆ స్పర్శ వర్ణము వర్గ పంచమాక్షరమగుచో ద్విరుక్తి రాదని

నిషేధము. కనుక యమ సంజ్ఞను రాదు. కాగ వర్గ పంచమాక్షరమునకు "యమ" సంజ్ఞ ఎన్నడును రాదు. అట్లు విధించట దోషము. [164]

సూత్రము : స్ఫోటనం చ కకార వర్గే వా స్పర్శాత్ ॥

పరిమళ : స్ఫోటనమ్ । చ । కకార వర్గే । వా । స్పర్శాత్ ॥

సూత్రమందలి "చ" పూర్వ సూత్రము నుండి "దోషః" అనుదానికి అనువృత్తి చెప్పను. స్ఫోటనమనగ సంయోగమందు పిండీ భూతమగు వర్ణములను వేరు చేసి కాలవ్యవధానముతో పలుకుట. అదిదోషమని ఈ సూత్రమున చెప్పుచున్నారు. సూత్రమందలి "వా" వికల్పార్థకము. కాగ స్పర్శ వర్ణము కంటె పరమందున్న కవర్గాక్షరమునకు వికల్పముగ స్ఫోటనము వచ్చునని చెప్పుట దోషము – అని సూత్రార్థము.

దీనిని బట్టి కొందరాచార్యులెవరో కవర్గాక్షరమునకు వికల్పముగ స్ఫోటనము చేయుచు పల్కుచున్నారని తెలియును. కావున అట్టి ఉచ్చారణకు నిషేధించుచున్నారు. ఇందుకు కారణమిట్లున్నదని భావించవచ్చు – "స్వరాత్ సంయోగాది" ... (సూ 4-101) అను సూత్రముచే ద్విరుక్తి చెప్పబడుచున్నది. కాని స్ఫోటనము చేసినచో సంయోగమె సిద్ధించుట లేదు. కనుక 'ఆది యందున్న వర్ణము" – అని చెప్పుట యాదర్థము లేదు. కావున ఇట్టి దోషములను వారించుటకె ఈ సూత్రముచే స్ఫోటనము చేయుటను నిషేధించిరి. ఉదా : కాణ్డాత్ కాణ్డాత్ ... (వా 13-20); వషట్కృతః (వా 7-26); యుక్ష్మాకం మావ్ ... (వా 19-85). [165]

[యమా న్వాద్యాదయ స్పిండాన్ స్థానస్థాన్ దారుపిండవత్ । అనస్థా యమ వర్ణం తు ఊర్ణా పిండం వినిర్దిశేత్ ॥ జ్వాలా పిండస్య

నాసిక్యాః సానుస్వారశ్చమృణ్మయః । సోపధ్మో వాయు పి డశ్చ జిహ్వామూలేతు వజ్రివత్ । సప్తపిండా న్విదిత్వాపి సాక్షాత్ బ్రహ్మణి లీయతే ॥ – అని శిక్షా వచనము]

సూత్రము : స్వరాత్ స్వరే సమానపదే జోయన్నతు ఋకారే ॥

పరిమళ : స్వరాత్ । స్వరే । సమాన పదే । జః। యత్ । న। తు।
ఋకారే ॥

"ఏకపదమున పూర్వాపరములందు స్వరమును కల్గిన జకారము వికల్పముగ యకారమగును. కాని పరమందు ఋకారమున్నచో జకారము జకారముగనె యుండును." – అని సూత్రార్థము.

ఈ సూత్రమును పరిశీలించగ కొన్ని శాఖలందు జకారము యకారముగ నుచ్చరింపబడు చుండెను. అట్టి మార్పును తెలియ చేయుటకై ఈ సూత్రమును కాత్యాయనులంగీకరించిరి. అజో హ్యాగ్నే – [అయోహ్యాగ్నే] (వా 13-51). స్వరాత్ – పూర్వముగు స్వరమున్నపుడు అని చెప్పుటచే "అబ్జా" లోని జకారము యకారముగ మారదు.

ఏక పదమున అని చెప్పుటచే "తదిన్ద్రేణ జయత" అనుచోట జకారము మార్పు చెందదు. ఇచట జకారమునకు పూర్వమందున్న స్వరము అదే పదమున (ఏక పదమున) లేదు. [166]

సూత్రము : ఖ్యాతేః ఖయౌ కశౌ గార్గ్యః సఖ్యోఖ్య ముఖ్య వర్జమ్ ॥

పరిమళ : ఖ్యాతేః । ఖయౌ । కశౌ । గార్గ్యః । సఖ్య–ఉఖ్య–
ముఖ్య–వర్జమ్ ॥

"ఖ్యా" ధాతువు నుండి అనేక పదములు వచ్చును. అయితే వానిలో సఖ్య, ఉఖ్య, ముఖ్య – అను ఈ మూడు పదములను మినహాయించి, మిగిలిన పదము లన్నిటియందు ఖకార, యకారముల

స్థానే క కార శ కారములు వచ్చును" – అని ఆచార్య గార్గ్యుల వారి మతము. విఖ్యాయ→విక్యాయ; అఖ్యాతం→అక్యాతం మొదలగునవి ఉదాహరణములు. ఖ కార స్థానే క కారము, య కార స్థానే శ కారము వచ్చును. గార్గ్య (చరక) శాఖ యందు ఈ మార్పు సాధువే యగును. కాని మాధ్యందిన శాఖలో "ఖ్యా" అట్లే ఉండును. [167]

సూత్రము : త్రిపదాద్యా వర్తమానే సంక్రమః ॥

వరియుక : త్రిపదాది । ఆ వర్తమానే । సంక్రమః ॥

సంహితాయామ్ (సూ3-1)అను సూత్రము నుంచి ఇంతవరకు (4-167) వరకు, మంత్ర సంహితా లక్షణములు చెప్పబడినవి. ఇకనిప్పుడు ఈ సూత్రము నుండి పద సంహితా లక్షణములు చెప్పు చున్నారు. అనగ మంత్ర పాఠము నుండి పద సంహితను కూర్చు విధానము చెప్పబడుచున్నది. సూత్రమందలి "సంక్రమః" అనునది సాంకేతిక పదము. సంక్రమ మనగ లోపించుట అని భావము.

ఒక మంత్రములో చెప్పబడిన ఏదేని మూడు లేక అంతకన్న ఎక్కువ పదములు అదే క్రమములో ఇతర మంత్రములందు మరల మరల పునరుక్తములైనచో, అట్లు పునరుక్తములైన పదములు ఆ మంత్రము యొక్క పద సంహిత యందు లోపించును. సంక్రమము చెందును – అని సూత్రార్థము.

ఉదాహరణకు : ... వయం స్యామ పతయో రయీణాం స్వాహా । రుద్రయత్తే ..." అనునది అధ్యాయము 10 అనువాకం 20లో భాగము. అట్లే "... తస్మై త ఇందో హవిషా విధేమ । వయం స్యామప పతయో రయీణాం॥ బర్హిషదః పితరః..." అనునది 19వ అధ్యాయంలో 54-55 అనువాకములలోని భాగము. ఈ రెండింటిలోను "వయం స్యామ పతయో రయీణాం" అను

పదములు కలవు అనగ ఆ పదములు అధ్యాయం 19-54లో పునరుక్తములైనవి. కనుక అధ్యాయం 19-54 యొక్క పద పాఠం యందు ఆ పునరుక్తపదములు లోపించును. ఇట్లే "ఇన్ద్ర ఆయాహి" అను పదములు అధ్యాయం 20- అనువాకం 87, 88లలో కలవు. కనుక 88-వ అనువాకపు పద సంహితలో ఆ పదములు లోపించి, 'ధియా । ఇషితః । అనియె ప్రారంభమగును. ఇది సామాన్య సూత్రము. ఇక మీదట కొన్ని విశేష (అపవాద) సూత్రములను చెప్పచున్నారు. [168]

సూత్రము : ద్విపదైక పదాన్యప్యనువాకే ॥

పరిమళ : ద్విపదైక పదాని । అపి । అనువాకే ॥

ఈ సూత్రములోనికి తర్వాత చెప్పబోవు "త్రిరావృత్తే" (సూ 4-175) అను సూత్రము వచ్చును. కాగ "ఒకటి గాని, రెండుగాని పదములు అదే క్రమములో ఒకే అనువాకములో మూడుగాని అంతకంటె ఎక్కువ సార్లు పునరావృత్తమగుచో, పద సంహితలో ఆవృత్త పదములకు సంక్రమ మగును." - అని సూత్రార్థము.

అనగ పూర్వ సూత్రమందు చెప్పినట్లు మూడు పదము లుండనక్కరలేదు. కాని ఒకే అనువాకమున, మూడుకాని అంత కంటె ఎక్కువ పర్యాయములు పునరుక్తము కావలెను. ఉదాహరణ : వాజశ్చమే ప్రసవశ్చమే ప్రయతిశ్చమే ప్రసితశ్చమే ధీతిశ్చమే ... (18-1). ఇచట "చ, మే" అను రెండు పదములు అనేక పర్యాయములు వా 18-1 లో పునరుక్తమైనవి. కనుక పద సంహితల్లో పునరుక్త స్థలమున నవి లోపించును. కాగ "వాజః । చ । మే । ప్రసవః । ప్రయతిః । ప్రసితః ..." అని పద సంహిత. ఇది ద్విపదముల కుదాహరణ. ఇక ఏక పదమున కుదాహరణ- అధ్యాయము 14- అనువాకం 18. ఇందు "మా ఛందః ప్రమా

ఛందః ప్రతిమా ఛందః ..." అని మంత్ర సంహిత. ఇచట ఛందః" అను పదమనేక సార్లు ఆవృత్తమైనది. కనుక పద సంహితలో పునరుక్త పదములు లోపించును. "మా। ఛందః। ప్రమా। ప్రతిమా। ..." ॥

సూత్ర వివరణమున "మూడు పర్యాయములు" అని చెప్పుటచే వ్రతం కృణుత వ్రతం కృణుత వ్రతం కృణుత (వా 4-11); సోమః పవతే సోమః పవతే (వా 7-21); ఇషే త్వా ఊర్జే త్వా (వా 1-1) ఇచట అనువాకములో పదములు రెండు పర్యాయములు మాత్రమే పునరుక్తమైనవి. కనుక వానికి పద సంహితలో సంక్రమము లేదు. అనగ అవి వ్రతం కృణుత, సోమః పవతే, త్వా-అనునవి పద సంహితలో లోపించవు ॥ [169]

సూత్రము : అనన్తరే ॥

పరిమళ : అనన్తరే ॥

ఈ సూత్రము పూర్వముందు చెప్పిన రెండు (168, 169) సూత్రములతో ప్రత్యేకముగ నన్వయించును. అనన్తరమనగ అవ్యవధానము. కాగ "త్రిపదాద్యా వర్తమానే, ద్విపదైక పదా న్యవ్యనువాకే" అను సూత్రములచే చెప్పబడిన పదావృత్తి అవ్యవ ధానముగ నున్నపుడె సంక్రమము జరుగును" - అని సూత్ర భావము. ఈ అవ్యవధానము "అర్థకృతము, శబ్దకృతము" అని రెండు విధములు.

ప్రస్తుతము "త్రిపదాద్యా వర్తమానే" అను సూత్ర విష యమును పరిశీలింతము. ఆసన్నర్యమగు అర్థము వ్యవహితమైనను, లేక బుద్ధి యందు అవ్యవహితముగ పరినిష్ఠితమైనను, అది అర్థ కృతా నన్తర్యమగును.

అవ్యవహితమగు అర్థా నన్త్ర్యమునకు ఉదాహరణము-
"గన్థర్వ స్త్వా విశ్వా సుః పరి దధాతు విశ్వస్యారిష్ట్యై యజమానస్య పరిధిరస్యగ్ని రిడ ఈడితః । ఇంద్రస్య బాహురసి దక్షిణో విశ్వస్యారిష్ట్యై యజమానస్య పరిధిరస్యగ్ని రిడ ఈడితః । మిత్రా వరుణౌ... (వా 2-3) ఇది మంత్రము.

పై మంత్రములో "విశ్వస్యారిష్ట్యై యజమానస్య పరిధిరసి యజమానస్య అగ్నిరిడ ఈడితః" అను పదములు పునరుక్తములైనవి. అర్థము కూడ సమానమె. ఇవి అవ్యవహితముగ "ఒకే అనువాకమున" పునరుక్తములైనవి. కనుక వీని పద సంహిత యందు ఈ పునరుక్త పదములు లోపించును. కాగ వాని పద సంహిత-" గన్థర్వః । త్వా। విశ్వావసుః । పరి । దధాతు । విశ్వస్య । అరిష్ట్యై । యజమానస్య । పరిధిః । అసి । అగ్నిః । ఇడః । ఈడితః । ఇన్ద్రస్య । బహుః । అసి । దక్షిణః । మిత్రా వరుణౌ । త్వా । ఉత్తరతః । పరిధత్తాం । ధ్రువేణ । ధర్మణా ... (వా 2-3)

ఇక వ్యవహితార్థా నన్త్ర్యము: అధ్యాయము 13 అనువాకం 25; మరియు అధ్యాయము 14 అనువాకము 6 - పరిశీలింతము. "మధుశ్చ మాధవశ్చ వాసన్తి కా వృతూ అగ్నే రన్తః శ్లేషోఽసి కల్పేతాం ద్యావా పృథివీ కల్పన్తాం, మాపఓషధయః కల్పన్తామగ్నయః ... (వా 13-25) ॥ ఇక" శుక్రశ్చ శుచిశ్చ గ్రైష్మా వృతూ అగ్నేరన్తః శ్లేషోఽసి కల్పేతాం ద్యావా పృథివీ కల్పన్తా మావ ఓషధయః ... (వా 14-6) ॥

ఈ రెంటు మంత్రములను పరిశీలించిన చో పునరుక్త పదములు స్పష్టముగ తెలియును. కనుక వా 14-6 యొక్క పద సంహిత- "శుక్రః శుచిః గ్రైష్మా ॥ అని మాత్రమె యుండును.

ఇక శబ్ద కృతమగు ఆనన్తర్యమున కూదాహరణము : మంత్రి సంహితలో అధ్యాయము 1 అనువాకం 15 యందు "అగ్నేస్తనూ రసి...శమీష్వ । హవిష్కృదేహి హవిష్కృదేహి ॥ ఇందు "హవిః కృత్ ఆ ఇహి" అను ఈ పదములు వెనువెంటనె పునరుక్తమయ్యెను. కనుక నీ పునరుక్త పదములు పద సంహితలో లోపించును. కాగ పద సంహిత "...శమీష్వ । హవిః । కృత్ । ఆ । ఇహి ॥ అని యుండి వెంటనే తర్వాత మంత్రము యొక్క పద సంహిత "కుక్కుటః । అసి । ..." ఆరంభమగును.

ఇక నిపుడు "ద్విపదైకపదాన్యనువాకే" (సూ 4-169) సూత్రమునకు - అర్థానన్తర్యమున కుదాహరణము : "కస్త్వా యునక్తి స త్వా యునక్తి కస్మై త్వా యునక్తి తస్మై త్వా త్వా యునక్తి ॥ ఇందు కొన్ని పదములు పునరుక్తములైనవి. కనుక వీనికి పద సంహితలో లోపము వచ్చెను. అపుడు పద సంహిత- "కః । త్వా । యునక్తి । సః । కస్మై । తస్మై । అని యుండును.

ఇక్లే శబ్దానన్తర్యమున కుదాహరణము : వా 38-4 "అశ్విభ్యాం పిన్వస్వ సరస్వత్యై పిన్వస్వేన్ద్రాయ పిన్వస్వ । స్వాహేన్ద్రవత్ స్వాహేన్ద్రవత్ స్వాహేన్ద్రవత్ ॥ ఈమన్త్రములో పునరుక్త పదములు స్పష్టమే కద కనుక దీని పద సంహిత - "అశ్విభ్యామ్ । పిన్వస్వ । సరస్వత్యై । ఇన్ద్రాయ । స్వాహా । ఇన్ద్రవత్ ॥

ఇంకొక ఉదాహరణ అధ్యాయము 37 - అనువాకము 13 చూడుము. ఈ విధముగ "అనన్తరే" అను సూత్రము పూర్వోక్త సూత్ర ద్వయముతో కలిపి వివరింపబడినది. [170]

సూత్రము : అపరాజ్ఞే ॥

పరిమళ : అపరాజ్ఞే ।

అపరమనగ అన్యమని అర్థము. ఇతరమని భావము (అపరస్య అన్యస్య అంగభూతే పునరుక్తే సంక్రమః). "ఒక పదము వేర్వేరు పదములకు అంగభూతమగునట్లు పునరుక్తమయ్యేనేని, ఆ పదము పద సంహితలో లోపించును." ఉదాహరణ : మంత్ర పాఠము 4-6. ఇచట "స్వాహా యజ్ఞం మనసః స్వాహోరోన్తరిక్షాత్ । స్వాహా ద్యావాపృథివీభ్యాం స్వాహావాతాదారభే స్వాహా... ॥ ఇచట "స్వాహా" అనునది వేర్వేరు పదములకు సంబంధించి యున్నది. కనుక ఇది పద సంహితలో లోపించును. కాగ పద సంహిత– "స్వాహా । యజ్ఞమ్ । మనసః । ఉరోః । అన్తరిక్షాత్ । ద్యావా పృథివీభ్యాం । వాతాత్ । ఆ । రభే ॥ – అని యుండును.

సూత్రము "అపరాఙ్గే" అని చెప్పబడుటచే స్వతంత్రమగు పదమునకు లోపము రాదు. స్వాహా । ఆకూత్యై । ప్రయుజే ॥ (వా 4-7). ఇచట స్వాహా అను పదము స్వతంత్రమైనది. కనుక పద సంహితలో లోపించలేదు. [171]

సూత్రము : అస్వరవికారే ॥

పరిమళ : అస్వరవికారే ॥

"స్వరమందు మార్పు లేనిచో, పునరుక్త పదము పద సంహిత లో లోపించును". ఉదాహరణ : అధ్యాయం 1-31 "తేజోసి శుక్రమ స్యమృతమసి ధామ నామాసి ..." ఇచట "అసి" అనునది అన్నిచోట్ల సర్వానుదాత్తముగ నున్నది. కనుక పద సంహితలో లోపించును. కాగ– "తేజః । అసి । శుక్రమ్ అమృతమ్ । ధామ । నామ । ... అని పద సంహిత ॥

ఒకే పదము కొన్ని స్థలములందు ఆద్యుదాత్తముగను, కొన్ని చోట్లు సర్వానుదాత్తముగను, ఇట్లు భిన్న స్థలములలో భిన్న

స్వరము యుండును. పద స్వరూపము ఒకటియైనను, స్వర వైవిధ్యమున్నది గనుక ఆ పదమునకు సంక్రమము లేదు. ఉదా : సూతాస్మా । చ । అసి । శివా । చ । అసి । స్యోనా ... ॥ (వా 1-27) ఇచట "అసి" ఒకచోట ఆద్యుదాత్తముగను, ఇంకొక చోట సర్వానుదాత్తముగ నున్నది కనుకనె పద సంహితలో లోపించ లేదు. ఇట్లే అతన్వత (వా 19-12) సర్వానుదాత్తము. కాని వా 31-14 మంత్రమున అతన్వత ఆద్యుదాత్తము. కనుక వీనికి పద సంహితలో లోపము (సంక్రమము) లేదు ॥ [172]

సూత్రము : అలింగ వికారే ॥

పరిమళ : అలింగ వికారే ॥

ఒక పదము అదే లింగమునందు పలుమార్లు పునరుక్త మగుచో ఆ పునరుక్తి పద సంహితలో లోపించును. లింగమందు భేదముండెనేని అది లోపించదు. సంక్రమము సమాన లింగముననె సిద్ధించును. ఉదాహరణ : మంత్ర సంహిత 14-24 అనువాకం. "అగ్నేః భాగః అసి దీక్షాయాః ఆధిపత్యం బ్రహ్మ స్పృతం త్రివృత్ స్తోమః ఇన్ద్రస్య భాగః అసి విష్ణోః ఆధిపత్యం క్షత్రం స్పృతం పంచదశ స్తోమః ॥ ఇందు సమాన లింగక, సమాన స్వరము గల్గిన కొన్ని పదములు పునరుక్తములైనవి. కనుక అవి పద సంహితలో సంక్రమము (లోపము) పొందును. "అగ్నేః । భాగః ॥ అసి । దీక్షాయాః । అధిపత్యమ్ । బ్రహ్మ । స్పృతమ్। త్రివృత్ । స్తోమః । ఇంద్రస్య । విష్ణోః । క్షత్రం । పంచదశ ॥ – అని పద సంహిత ॥ లింగ వికారము (భేదము) ఉన్నచో సంక్రమము లేదు. ఉదా వా 14-25. ఈ మంత్రం" ... గర్భాః స్పృతాః । ... దిశః స్పృతాః ..." అని యున్నది. మొదటి స్థలమున స్పృతాః అనునది పుం లింగము. రెండవ స్థలమున అది స్త్రీ లింగము. కనుక పద స్వరూప

మొక్కటియెయైనను లింగ భేదముండుటచే పద సంహిత యందు లోపించదు. ఇట్లే మంత్రము వా 12-113 ను చూడుము. "సం తే పయాంసి సం ఉయన్తు వాజాః సం వష్ణ్యాన్యభిమాతి షాహః ॥ (వా 12-113). ఇందు మూడు "సమ్" పదములు కలవు అందు ప్రథమ, తృతీయములు నపుంసక లింగపరములు. రెండవది పుం లింగపదము. కనుక మూడవ "సమ్" పదము మాత్రమె పద సంహితలో లోపించును. లింగ వికార ముండుటచే రెండవ "సమ్" పదము లోపించదు. [173]

సూత్రము : అసమానే ॥

పరిమళ : అసమానే ॥

భిన్న విషయములందు ఆవృత్తమగు ఒకే పదము సంక్రమము చెందును. అనగ ఆవృత్తమగు పదమునకు వేర్వేరు పదములతో నన్వయమున్నచో అది పద సంహితలో లోపించును. అట్లు కాక సమాన పదముతో నన్వయమున్నచో అది లోపించదు. ఉదా : మంత్ర పాఠము (వా 9-21) – "ఆయుర్యజ్ఞేన కల్పతాం ప్రాణో యజ్ఞేన కల్పతాం చక్షుర్యజ్ఞేన కల్పతాం శ్రోత్రం యజ్ఞేన కల్పతాం పృష్ఠం యజ్ఞేన కల్పతాం యజ్ఞో యజ్ఞేన కల్పతామ్ ॥ ఇందు 'యజ్ఞేన కల్పతాం" అనునవి భిన్న పదములతో (ఆయుః, ప్రాణః, చక్షుః...) అన్వయించును. కనుక పునరుక్తములగు ఆ పదములకు సంక్రమము కల్గును. కాని "యజ్ఞో యజ్ఞేన కల్పతాం" అనుచోట యజ్ఞ కల్పిత్తి యజ్ఞముతోనే (సమాన పదములతోనె) అన్వయించు చున్నది. కనుక పద పాఠమున ఆ పదములు లోపించవు కాగ పద సంహిత – "ఆయుః । యజ్ఞేన । కల్పతామ్ । ప్రాణః । చక్షుః । శ్రోత్రమ్ । పృష్ఠమ్ । యజ్ఞః । యజ్ఞేన । కల్పతామ్ ॥ [174]

సూత్రము : త్రిరావృత్తే ॥

పరిమళ : త్రిః । ఆవృత్తే ॥

ఈ సూత్రము "ద్విపద్యైక పదాన్యప్యనువాకే"(సూ4-169) అను సూత్రము యొక్క శేష భాగము. ఆ సూత్రములో చెప్పిన పునరుక్తి ముమ్మారు గాని అధికముగ గాని జరిగిననే, ఆ పదము పద సంహితలో లోపించును. ఉదా : మంత్ర సంహిత 14-22 "ఇచట ఇషే త్వోర్జేత్వా రయ్యై త్వా పోషాయ త్వా ॥ అని మాత్రము ఇందులో "త్వా" అనునది మూడు కంటె అధిక పర్యాయములు ఆవృత్తమైనది. కనుక పద సంహితలో లోపించును. కాగ ఇషే । త్వా । ఊర్జే । రయ్యై । పోషాయ ... అని పద సంహిత ॥

ఒక పదము ముమ్మారు ఆవృత్తము కానిచో దానికి పద సంహితలో లోపము రాదు. ఉదా : (1-1 వా) । ఇషే త్వా ఊర్జే త్వా వాయవః... ॥ ఇచట "త్వా" రెండు పర్యాయములే ఆవృత్తమైనది కనుక పద సంహితలో లోపించదు. [175]

సూత్రము : గూఢే ః

పరిమళ : గూఢే ॥

గూఢ మగు ఆవృత్తిచే త్రిరావృత్తమైనను సంక్రమము చెందును అనగ ఒక పదము వాచ్యముగ ముమ్మారు ఆవృత్తము కాక పోవచ్చును. కాని సందర్భానుసారముగ ఆ పదమును మరల మరల అధ్యాహారము చేసికొనవలసి వచ్చినచో, ఆ పదము త్రిరావృత్తమైనట్లుగనె భావించి, దానికి పదసంహితలో సంక్రమం చూపవలెను. (లోపము కల్గును). (గూఢం నామ యత్ర తృతీయ పదస్య ఆవృత్తిః అనుషంగాపేక్షితత్వాత్, పదస్యాధస్తన పదానుషంగేణ భవతి ॥] ఉదాహారణ : మంత్రము వా 9-22 చూడుము అచట "...ఇయంతే రాడ్యన్తాసి యమనో ధ్రువోఽసి ధరుణః । ఇచట "అసి" అనునది వాచ్యముగ రెండు మారులే చెప్పబడినది. కాని

సందర్భాను సారముగ" యమునోఽసి ధరుణః అసి" అని "అసి" శబ్దము అధ్యాహారము చేసి అర్థమును చెప్పుదురు. ఇట్లు అధ్యాహారమును చేయుటనే గూఢోచ్చారణ మందురు. ఈ విధంగ "అసి" అనునది నాల్గు పర్యాయములున్నట్లు భావించి పద సంహితలో పునరావృత్తమగు "అసి" శబ్దమును లోపింప చేయుదురు. కాగ పద సంహితలో ఒక్క "అసి" శబ్దమె యుండును. రెండవ పదము లోపించును. "ఇయమ్ । తే ॥ రాట్ । యన్తా । అసి । యమనః । ధ్రువః । ధరుణః ॥ గూఢోచ్చారణమనగ అధ్యాహారము ద్వార పదమును ఆవృత్తి చేయుట అని భావము. [176]

సూత్రము : పదసమూహే ॥

పరిమళ : పదసమూహే ॥

ఒకటి లేక ఎక్కువ పదములను ఆవృత్తి చేయగ వచ్చు పద సముదాయమునె ఇచట "పద సమూహా" మని గ్రహించ వలెను. అట్టి ఆవృత్త పద సముదాయము పద సంహితలో లోపించును. నిజమునకీ సూత్రము అనవసరము. ఈ సూత్రముచే చెప్పదలచిన భావము. త్రిపదాద్యా వర్తమానే; ద్విపదైక పదాన్యన్యనువాకే; త్రిరావృత్తే (సూ 4-168; 169; 175) ఈ సూత్రములచే గతార్థమైనది. కనుక ఈ సూత్రమును సామాన్యోప సంహార సూత్రముగ గ్రహించ వచ్చును.

ఉదాహరణ : శతరుద్రీయాధ్యాయమును (16-వ అధ్యాయము) పరిశీలించ వచ్చును. అట్లే వా 18-1 నందు "వాజశ్చమే ప్రయతిశ్చమే ..." అని చ, మే అనునవి అనేక పర్యాయములు ఆవృత్తములైనవి. కనుకనె పద సంహితలో లోపించినది. పద సంహితలో "వాజః । చ । మే । ప్రసవః । ప్రయతిః ।..." అని యున్నది.

అయితే చిన్న సందేహము పైన చెప్పిన పదపాఠంలో (వా 18-1) "స్వశ్చమే యజ్ఞేన కల్పన్తామ్" అను స్థలమున స్వరితి స్వః । చ । మే । యజ్ఞేన। కల్పన్తామ్" – అని యున్నది. ఇచట చ, మే ఎందుకు లోపించలేదు ? వినుము అవికారార్థంచ పునరుక్తస్య గ్రహణమ్" అని చెప్పబోవు సూత్రమును పురస్కరించుకొని లోపించ లేదు

ఇట్టి పునరుక్త పదములను "ద్రవ్య, దేవతార్థలింగ వచన స్వరకర్తృ భేదములున్న స్థలము" లందు గ్రహింతురు. అపుడవి పద సంహితలో లోపించవు. ఈ సందర్భంలోనిదే ఈ శిక్షా వాక్యము-

పునరుక్తాని లుప్యన్తే పదానీ త్యాహ శాకలః ।
అలోప ఇతి గార్గ్యస్య కాణ్వస్యార్థ వశాదితి ॥ [177]

సూత్రము : సంహితాయామ్ ॥

పరిమళ : సంహితాయామ్ ॥

ఆర్షియమగు సంహిత యందు కూడ పునరుక్తములైన మంత్రములు కొన్ని కలవు అట్టి మంత్రములు కూడ పద సంహిత లో లోపించును. ఉదా : లోకన్తా ఇన్ద్రమ్ (వా 12-54); హిరణ్య గర్భ...(వా 32-3); మామా హింసీత్ (వా 12-102); యస్మాన్న జాతః ... (వా 8-36) మొదలగునవి.

అయితే బ్రహ్మ యజ్ఞ సంహిత యందు పునరుక్త మంత్రములను (గలితర్చములను) పఠింపవలెనా అక్కరలేదా అని సందేహము కాగ మాధ్యందిన శాఖీయులు మాత్రము మంత్రము లన్నిటిని పూర్తిగ పఠింతురు. లేనిచో బ్రహ్మ యజ్ఞ సంహితకు పరిపూర్ణత సిద్ధించదు. కాని కాణ్వశాఖీయులు గలితర్చములను

వదలివేయుదురు. ఇట్టి విషయములు ఆయా శాఖా సంప్రదాయము ననుసరించి యుండును. [178]

అవతారిక :

ఇంత వరకు పద సంహితలో పద సంక్రమ స్థలములను చెప్పిరి. ఇకనిపుడు సంక్రమ నిషేధమును చెప్పుదురు.

సూత్రము : అవసానార్థం పునర్గ్రహణమ్ ॥

పరిమళ : అవసానార్థమ్ । పునః । గ్రహణమ్ ॥

మంత్ర మందు అవసానమందున్న పదము, పునరుక్తమై సంక్రమ యోగ్యమైనను, సంక్రమము నిషేధించబడినది. దానిచే మంత్రావసానము తెలియు గలదు ఉదాహరణకు మంత్ర సంహితలో అధ్యాయము 4 అనువాకము 7 పరిశీలింపుము. ఆకూత్యై । ప్రయుజే । అగ్నయే । స్వాహా । మేధాయై । మనసే । దీక్షాయై ... అగ్నయే । స్వాహా ॥ ఈ మంత్రములో స్వాహా పదము అనేక సార్లు చెప్పబడెను. కనుక ఆ పునరుక్త పదములు పద సంహితలో లోపించినను, మంత్రావసానమందున్న "స్వాహా" అను పదము మాత్రము లోపించలేదు (సంహితావసాన ప్రజ్ఞప్త్యర్థం పదపాఠే పునరుక్తస్య సంగ్రహణమ్ ॥ [179]

సూత్రము : అవికారార్థం చ ॥

పరిమళ : అవికారార్థమ్ । చ ॥

పద, క్రమ సంహితా పాఠములందు వైరుధ్య ముండరాదు. కనుక అట్టి వికారమును తొలగించుటకు పద సంహితలో కొన్ని చోట్ల పునరుక్తమగు పదమును కూడ గ్రహింతురు. (పద–అవికార జ్ఞాపనార్థం చ పునరుక్తం గృహ్యతే). అట్లు చేయుట వలన క్రమ పాఠము నందు వైరుధ్యముండదు. ఉదాహరణకు : ఇషాయ ।

ఊర్జాయ । స్వరితిస్వః । స్వాహా । మూర్ధ్నే । వ్యశ్నువిసే । ... (వా 22-31) ఇది పద పాఠంలో కొంత భాగము. ఇపుడు దీని నాధారముగ క్రమ పాఠము చెప్పునపుడు ... ఊర్జాయ స్వః । స్వః స్వాహా । స్వరితి స్వః । స్వాహా మూర్ధ్నే । మూర్ధ్నే వ్యశ్నువిసే । ..." అని యుండును.

పద పాఠములో స్వః తర్వాతనున్న 'స్వాహా' లోపించినచో (అనేకమార్లు స్వాహా పునరుక్తమైనది కనుక) అపుడు పద సంహిత "...ఇషాయ । ఊర్జాయ । స్వః । మూర్ధ్నే । వ్యశ్నువిసే..." అపుడు క్రమ పాఠము" ... ఇషాయ ఊర్జాయ । ఊర్జాయ స్వః । సర్ మూర్ధ్నే । మూర్ధ్నే వ్యశ్నువిసే ..." అని అగును. కాగ స్వర్ మూర్ధ్నే అనుచోట స్వర్ యందు రేఫ యందుటచే దానికి క్రమ పాఠమున వేష్టనము సిద్ధించదు. అయితే ఈ నియమం మాధ్యందినశాఖ యందు మాత్రమే, కాణ్వశాఖలో ఈ నియమము లేదు. [యదిహ స్వాహాకారో లుప్యతే తదా క్రమ సంహితా యామవ్యస్య పదస్య వికారః స్యాత్ । స్వర్ మూర్ధ్నే । మూర్ధ్నే వ్యశ్నువిసే । తథాచ సతి దృష్టరేఫత్వాదస్య పదస్య క్రమ సంహితాయాం వేష్టకో న స్యాత్ । అతః పద క్రమ సంహితాయా అవికారార్థం స్వాహేత్యస్య పదస్య గ్రహణమ్ । - ఇతి ఉవటాచార్యః] [180]

సూత్రము : ఉత్సర్గశ్చ ॥

పరిమాణి : ఉత్సర్గః । చ ॥

ఇచట "ఉత్సర్గః = త్యజించుట" అని అర్థము. ఈ సూత్రము కాణ్వశాఖీయుల పాఠ సాధుత్వము కొరకు చెప్పబడినది. పూర్వ సూత్రములలో చెప్పినట్లు, పునరుక్త పదములు పద సంహితలో కొన్నిచోట్లు గ్రహించ బడుచున్నవి. కాని కాణ్వశాఖీయ మతాను

సారము అట్టి పునరుక్త పదములను త్యజించ వచ్చును. గ్రహించ నక్కర లేదు. అని భావము. కాగ పూర్వోదాహరణమును ఇచట గ్రహించ వచ్చును. స్వాహా పదమును త్యజించిన యెడల అచట క్రమ సంహిత..." ఊర్జాయస్వాః । స్వర్మూర్ధ్నే । మూర్ధ్నే వ్యశ్నువిన ..." అనియె యుండును.

పునరుక్త పదములు లోపించునని శాకల్యుని మతము.

పునరుక్త పదములు లోపించవని గార్గ్య మతము. అయితే కాణ్వశాఖీయులు మాత్రం ద్రవ్య దేవతా త్వ లింగ వచన స్వర కర్తృకముల నాధారము చేసికొని పునరుక్తములైన పదములను గ్రహింతురు. కొన్ని చోట్ల లోపించవనియు చెప్పిరి. ఈ విధముగ పునరుక్త పద లోపము (సంక్రమము) ఆయా శాఖీయ సంప్రదాయమునను సరించి మారు చుండును. [181]

అవతారిక :

ఇంత వరకు పద సంహితా విషయములను చెప్పిరి. ఇకనిపుడీ పద సంహిత నాధారము చేసుకొని చెప్పబడెడు క్రమ సంహితా విషయములను చెప్పచున్నారు.

సూత్రము : క్రమః స్మృతి ప్రయోజనః ॥

పరిమళ : క్రమః । స్మృతి ప్రయోజనః ॥

క్రమ సంహితా ప్రయోజనము ఈ సూత్రముచే చెప్పబడు చున్నది. స్మృతిః ప్రయోజనం యస్య సః స్మృతి ప్రయోజనః । సః క్రమః । క్రమ సంహితా ఇతి భావః ॥ కాగ, క్రమ పాఠమునకు స్మృతి = జ్ఞాపకమె ప్రయోజనము అని భావము. క్రమ పాఠమునకు అనేక ప్రయోజనములున్నను, వానియన్నిట. జ్ఞాపకమె ప్రధానము గనుక దానినె – స్మృతినె ముఖ్య ప్రయోజనముగ చెప్పిరి. మంత్రి

సంహితచే యజ్ఞయాగాది క్రితు నిర్వహణము స్వాధ్యాయాధ్యయనాధ్యాపనములు ప్రయోజనములు.

పద సంహితచే పదార్థ జ్ఞానము, దాని ద్వార వాక్యార్థ (మంత్రార్థ) జ్ఞానము సిద్ధించుటయె ప్రయోజనము, మరి ఈ విధమగు ప్రయోజనము క్రమ సంహితకు కలదా ? ఉన్నది. ఈ క్రమ సంహిత, మంత్ర సంహితా పాఠమును, పద సంహితా పాఠమును బాగుగ జ్ఞాపకముంచుకొనునట్లు దృఢీకరించును. మరియు రెండేసి పదములను కలుపుట ద్వార వర్ణ సంహిత, స్వర సంహితా జ్ఞానము కలుగును. దీనివలన వ్యాకరణ జ్ఞానము కలుగును. సంహితావసానము స్పష్టముగ తెలియును. ఈ విధముగ శబ్ద బ్రహ్మ సాక్షాత్కారము కలుగును.

ఈ క్రమ సంహిత ఆర్షము. అనగ ఋషి ప్రోక్తము. అన్నమును కోరువాడు నిర్భుజమును (పద సంహిత) గానము చేయును. స్వర్గకాముడు ప్రతృణము (మంత్ర సంహితను) గానము చేయును. కాని ఈ ఉభయమునుకోరువాడు క్రమ సంహితను గానము చేసిన చాలును. అది క్రమ ప్రయోజనము.

(అన్నాద్యకామో నిర్భుజం బ్రూయాత్, స్వర్గకామః ప్రతృణం ।
ఉభయ కామః ఉభయమన్తరేణేతి విజానీయాత్ ॥). [182]

ఇకనిపుడు క్రమపాఠము నెట్లు చెప్పవలెనో ఈ క్రింది సూత్రములలో వివరించబడును. క్రమః అనునది అధికారపదము ఈ అధికారమీ అధ్యాయాన్తము వరకు వచ్చును.

సూత్రము : ద్వేద్వేపదే సన్ధధా త్యుత్తరేణోత్త రమావసానాదపృక్త వర్జమ్ ॥

పరిమళ : ద్వే । ద్వే । పదే । సన్దధాతి । ఉత్తరేణ । ఉత్తరమ్ । అవసానాత్ । అపృక్త వర్జమ్ ।

పూర్వపదమును తర్వాత పదముతో చేర్చుచు, రెండేసి (జంటలను) కూర్చవలెను. అపృక్త పదమును ప్రత్యేక పదముగ భావించరాదు. ఈ విధముగ క్రమ పాఠమును చెప్పవలెను. **ఉదాహరణ :** ఉప । త్వా । అగ్నే । హవిష్మత్ । ఘృతాచీ । యన్తు । హర్యత । ..." ఇది మంత్రము వా 3-4 లోనిది. దీనికి క్రమ సంహిత – "ఉప త్వా । త్వాగ్నే । అగ్నే హవిష్మతీః । హవిష్మతీ ర్ఘృతాచీః । ఘృతాచీర్యన్తు । యన్తు హర్యత । హర్యతేతి హర్యత ॥

ఇక అపృక్త పదమున్నచో క్రమ సంహిత కుదాహరణ– సోమాయ హంసాన్ । హంసాన్ ఆ లభతే । ఆ లభతే । లభతే వాయవే । వాయవే బలాకాం ..." (వా 24-22).

ఆకార, ఉకారములు అపృక్త పదములు. అందు ఉకారమునకు ప్రగృహ్య సంజ్ఞ కలదు. కనుక దానికి వేష్టనము వచ్చును. ఈ విషయములనన్నిటిని దిగువ సూత్రములలో విశదము చేయుదురు. వివరించుచున్నారు. [183]

సూత్రము : అపృక్తమధ్యాని త్రీణి స త్రిక్రమః ॥

పదవిభాగ : అపృక్తమధ్యాని । త్రీణి । సః । త్రిక్రమః ॥

అపృక్త పదమును మధ్యయందు గల్గిన పూర్వోత్తరద్వయము అపృక్తమధ్యము మనబడును. అట్లు మొత్తమీ మూడు పదములకు కలిపి త్రిక్రమః (త్రిక్రమము) అని సాంకేతిక సంజ్ఞ. ఇది సంజ్ఞా సూత్రము. ఉదాహరణలు "... సోమాయ హంసాన్ । హంసాన్ ఆ లభతే । ఆ లభతే । లభతే వాయవే । ...॥ (వా 24-22) ॥ ఇచట "హంసాన్ ఆ లభతే" అను ఈ మూడు పదములు త్రిక్రమము. ఇట్లే "ఉత్ ఉ త్యమ్ । ఉో (ఇత్యూ) । త్యం జాత వేదసం । ..." (వా 7-41). ఇచట "ఉత్ ఉ త్యమ్" – ఇది త్రిక్రమము. [184]

సూత్రము : పునరాకారేణోత్తరమ్ ॥

పరిమళ : పునః । ఆకారేణ । ఉత్తరమ్ ॥

త్రిక్రమ పదమందు అపృక్తము ఆకారమయ్యేనేని తర్వాత చెప్పు క్రమ పదము ఆకారముతో కూడిన ఉత్తర పద మగును. ఉదాహరణ. హంసాన్ ఆ లభతే – ఇది త్రిక్రమము. కనుక తర్వాత పదము ఆ లభతే యగును. కాగ క్రమ సంహిత – "సోమాయ హంసాన్ । హంసాన్ ఆ లభతే । ఆ లభతే । లభతే వాయవే । ..." (వా 24-22) ॥ అట్లే "కర్మణ ఆ ప్యాయధ్వం । ఆ ప్యాయధ్వం । ప్యాయధ్వమఘ్న్యాః । ... ॥ (వా 1-1). [185]

సూత్రము : మోషూణాభీ షుణౌ చ ॥

పరిమళ : మో । షూ । ణః । అభీ । షుణౌ । చ ॥

మోషూణః, అభీషుణః – ఈ రెండును త్రిక్రమములు. ఇది నిపాత సూత్రము. మోషూణః । మో ఇతి మో, సునః, న ఇన్ద్ర ।...॥ (వా 3-45) ॥ ఇట్లే అభీషుణః । సునః । నః సఖీనామ్ । ... ॥ (వా 27-41) [186]

సూత్రము : చత్వార్యపృక్త పూర్వేనకారపరే సౌ ॥

పరిమళ : చత్వారి । అపృక్త పూర్వే । నకారపరే । సౌ ॥

ఈ సూత్రముచే ఎట్టి నాలుగు పదములను కలపి ఒకే క్రమ పదముగ చెప్పవలెనో తెలియ చేయుచున్నారు. మొదటి పదము తర్వాత అపృక్త పదముండవలెను. తర్వాత సు అను పదముండవలెను. తర్వాత నకారాది పదముండవలెను. అట్టి నాల్గు పదములను కలపి ఒకే క్రమ పదముగ ముందుగ చెప్పవలెను. ఆ తర్వాత అపృక్త పదమును తర్వాత పదమును (సు) కలపి చెప్పవలెను. ఆ తర్వాత క్రమముగ రెండేసి కలుపుచు క్రమము చెప్పవలెను.

ఈ క్రింది ఉదాహరణలను జాగ్రత్తగ పరిశీలించిన స్పష్టముగ తెలియ గలదు. మరియు అపృక్త పదము ఊకారమగుచో దానికి వేష్టనము కూడ చెప్పవలెను. ఉదాహరణ – ఊర్ధ్వం ఊ షుణః।

ఊ ఇత్యూ । సునః । నః సద్యతూనః । ... ॥ (వా 17–84). ఇష్టే గోమదూషుణా సత్యా । గోమదితి గోమత్ । ఊ ఇత్యూ । సు నాసత్యా । నాసత్యాఽశ్వావతీ । ... ॥ (వా 20–81). గోమదూషుణా సత్యా – ఇది నాల్గు పదముల సముదాయము. గోమత్ ఊ సు నాసత్యా । పరిశీలించగ ముందుగ ఈ నాల్గు పదములను కలపి చెప్పితిమి. తర్వాత అపృక్తమగు ఊ కు వేష్టనము చెప్పితిమి. తర్వాత రెండేసి పదములను కలపి క్రమము చెప్పితిమి.

కాగ నాల్గు పదములలో మొదటి పదము తర్వాత అపృక్త పదము (అ; ఊ) ఉండవలెను. మూడవ పదము "సు". నాల్గవ పదము నకారాది పదము. అపుడీ సూత్రము వర్తించును. [187]

సూత్రము : మాకారపరే చైకే ॥

పరిమళ : మకారేపరే । చ । ఏకే ॥

పూర్వ సూత్రము నందు "నకారపరే" అని చెప్పబడినది కద. ఇపుడు కొందరాచార్యుల (ఏకే) మతమూననుసరించి పై సూత్రము "చత్వార్యపృక్తపూర్వే మకారపరే సౌ" అని యుండును. అనగ వీరి మతమున "సు" తర్వాత మకారాది పదముండవలెను. అప్పుడే నాల్గు పదముల సముదాయమును ఒకే క్రమ పదముగ సంధానము చేయవలెను. తర్వాత క్రమము చెప్పు విధానము పూర్వ సూత్రము నందు వలె యుండును. ఉదాహరణ : మహీమూషుమాతరం సువ్రతానా మృతస్య ..." (వా 21–5) ఇది మంత్రము. మహీమ్ । ఊ ఇత్యూ । సు । మాతరం ।... ఇత్యాది పదము. ఇపుడు క్రమము చెప్పనపుడు మహీమూషు

మాతరమ్ । ఊ ఇత్యూ । సుమాతరమ్। మాతరం సువ్రితానాం । ... ॥ ఇత్యాదిగ చెప్పవలెను.

ఇచట సూత్రమందు "ఏకే" అను పదముచే కాణ్వశాఖీయులుద్దేశింపబడిరి. మాధ్యందినశాఖలో "మహీమూషు" అని త్రిక్రమమేగాని, "మహీమూషుమాతరం" అని చతుః క్రమము రాదు. నకారపరే అనునది మాధ్యందిన సంప్రదాయము. మకారపరే అనునది కాణ్వ సంప్రదాయము. కనుక కాణ్వశాఖీయులకు "ఊర్ధ్వం ఊషుణః; గోమదూషుణాసత్యా" అనుచోట్లు చతుః క్రమము రాదు. వారికి "ఊర్ధ్వం ఊషు; గోమదూషు" అని త్రిక్రమమే యగును. [188]

ఇట్లు చతుః క్రమమును చెప్పి, ఊకారమునకు వేష్టనము చూపి. ఇకనిపుడు "సు" ను దేనితో కలపి చెప్పవలెనో ఈ క్రింది సూత్రములో చెప్పుచున్నారు.

సూత్రము : పునః సుపదేనోత్తరమ్ ॥

పరిమళ : పునః । సుపదేన । ఉత్తరమ్ ॥

పూర్వ సూత్రములో వివరించిన విషయమునే ఇపుడు సూత్రరూపమున చెప్పుచున్నారు. త్రిక్రమమునగాని, చతుః క్రమమునగాని తర్వాత నున్న పదముతో కలపి చెప్పవలెను. ఉదాహరణలు: మో షూణః । మో ఇతి మో । సునః । న ఇన్ద్ర ।...(వా 3-45) అభీషుణః । సునః । నః సఖీనామ్ । ... (వా 27-41). ఇవి త్రిక్రమమున కుదాహరణ. ఇక చతుః క్రమమునకు-ఊర్ధ్వం ఊషుణః । ఊ ఇత్యూ । సునః । నః సద్ర్పతూనః ... (వా 17-84) గోమదూషుణాసత్యా । గోమదితి గోమత్। ఊ ఇత్యూ । సునాసత్యా। ...(వా 20-81). [189]

సూత్రము : పూర్వస్యోత్తర సంహితస్య స్థితోప స్థిత మప గృహ్యస్య ॥

పరిమళ : పూర్వస్య । ఉత్తర సంహితస్య । స్థితోపస్థితమ్ । అవ్రి గృహ్యస్య ।

క్రమ పాఠమును చెప్పునపుడు రెండు పదములలో, పూర్వ పదము అవగ్రహ సంజ్ఞకమగుచో, క్రమ పదము చెప్పి, తర్వాత అవగ్రహ పదమునకు వేష్టనము చెప్పవలెను. అటు పిమ్మట ఆ రెండవ పదముతో తర్వాత పదమును చేర్చి క్రమము చెప్పవలెను. ఉదా : శ్రేష్ఠ తమాయ కర్మణే ॥ ఇది క్రమ పదము. దీని చెప్పిన తర్వాత, శ్రేష్ఠ తమాయేతి శ్రేష్ఠ – తమాయ అని వేష్టనము చెప్పవలెను. తర్వాత "కర్మణే అప్యాయధ్వం" అని తర్వాత పదముతో క్రమము చెప్పవలెను. ఇది (వా 1–1). ఇట్లే ఉపప్రయన్తోఽధ్వరమ్ । ఉపప్రయన్త ఇతి ఉప–ప్రయన్తః । అధ్వరం మన్త్రమ్ ... (వా 3–11) శ్రేష్ఠ తమాయ, ఉపప్రయన్తః ఇత్యాది పదములను క్రమమందు అవేష్టనముగనె చూపవలెను. అవి పదపాఠమున ఏక పదముగనె యుండును. [190]

సూత్రము : సుపదే శాకటాయనః ॥

పరిమళ : సుపదే । శాకటాయనః ।

ఆచార్య శాకటాయన మతమందు త్రిక్రమమునగాని, చతుః క్రమమునగాని ఎచటైనను "సు" పదమును స్థితోపస్థితము ద్వార చెప్పవలెను. అనగ "సు ఇతి సు" అని ప్రత్యేకముగ క్రమ సంహిత యందు చూపవలెనని భావము.

ఈ సూత్రము మాధ్యందిన, కాణ్వశాఖీయు లకెవ్వరికిని సమ్మతము కాదు. ఇచట శాకటాయన పదము మతాంతరమును చెప్పుటేగాని, పూజార్థమున కాదు. అనంతభట్టు, ఉవటాచార్యుల వారు కూడ ఇట్టి అభిప్రాయమునే కలిగి యుండెను. [191]

సూత్రము : అన్తః పద దీర్ఘీ భావే ॥

పరిమళ : అన్తః పద దీర్ఘీ భావే ॥

ఈ సూత్రములోనికి పూర్వ సూత్రి మంతయు అనువృత్తి వచ్చును. కాగ, క్రమ పాఠమున పూర్వ పదము నందు మంత్రి సంహితలో దీర్ఘీ భావము నొందిన లఘువున్నచో, ఆ పదము యొక్క నిజ స్వరూపమును స్థితోపస్థితి ద్వార తర్వాత చెప్ప వలెను. ఉదా : మామహాన్తామదితిః । ఇది క్రమ పదము. ఇందు పూర్వ పదము "మమ". కాని మంత్రి పాఠమున "మామ" గ మారినది. ఈ పదము క్రమ పాఠమున, పూర్వపదమున స్థితోప స్థిత ముద్వారచూపుచు తెలియ చేయవలెను. మామహాన్తామ్‌దితిః। మమహాన్తామితి మమహాన్తామ్ । అదితిః సింధుః ..." (వా 33-42) ఇట్లే సాదన్యాం విదథ్యామ్ । సదన్యామితి సదన్యాం । ... (వా34-21)

సూత్రము : వినామే ॥

పరిమళ : వినామే ॥

పూర్వ స్యోత్తర సంహిత స్య ... (సూ 190) అనునది అంతయు ఇందులోనికి అనువృత్తి వచ్చును. వినామమనగ దంత్య వర్ణము మూర్ధన్య వర్ణముగ మారుట. కాగ క్రమ పదమున, పూర్వపదమునందు దంత్య వర్ణము మూర్ధన్య వర్ణముగ మారియు న్నచో, ఆ వికృతిని తొలగించి పదము యొక్క నిజ రూపమును స్థితోపస్థితి ద్వార చూపవలెను. ఉదా : "సిషావన్తో వనామహే । సిసావన్తః ఇతి సిసావన్తః (వా 26-18) సుషావ సోమమ్। సుసా వేతి సుసావ । ... (వా 19-2). ఇట్లే ఇతరత్రి కూడ గ్రహించవలెను. [193]

సూత్రము : పగృహ్యే ॥

పరిమళ : ప్రగృహ్యే ॥

మంత్రి పాఠమున ప్రగృహ్య సంజ్ఞ కలిగిన పదము క్రమ పదమున పూర్వపదమగుచో, దానిని కూడ క్రమ పాఠమున స్థితో పస్థితి ద్వారా స్పష్టము చేయవలెను. ఉదా : ఇంద్రాగ్నీ అవాత్ । ఇంద్రాగ్నీతి ఇంద్రాగ్నీ । ... (వా) ఉదు త్వా । ఊం ఇత్యూం । త్వా విశ్వే । ... (వా 12-31) అమీ రోచనే । అమీతి అమీ । రోచనే దివః ॥ ... (వా 13-8). [194]

సూత్రము : రిఫితే నిరుక్తే ॥

పరిమళ : రిఫితే । నిరుక్తే ॥

విసర్జనీయో రిఫితః (సూ 1-160) అని చెప్పబడినది." పూర్వ స్యోత్తర పదస్య స్థితో పస్థితిమ్" అను సూత్రమంతయు ఈ సూత్రము లోనికి అనువృత్తి వచ్చును. కాగ" క్రమ పదమున, పూర్వమందు రిఫిత్ సంజ్ఞక వర్ణమున్నచో, దానిని 'స్థితో పస్థితి' ద్వార స్పష్టము చేయవలెను. ఉదాహరణ :

అన స్తే । అన్తరితి అన్తః । తే ద్యావా పృథివీ । ... (వా 7-5) నేష్టఃరితి నేష్ట । పిబ ఋతునా । ... (వా 26-21) [195]

సూత్రము : అవసానే చ ॥

పరిమళ : అవసానే । చ ॥

అవసాన మనగ విరామము. "విరామోऽవసానమ్" అని పాణిని సూత్రము. (పా 1-4-110). ఈ సూత్రములోకి కూడ "పూర్వస్యోత్తర పదస్య స్థితో పస్థితిమ్" అనునది అనువృత్తి వచ్చును. కాగ మంత్రి సంహితావ సానమందున్న పదమును కూడ క్రమ పాఠమున స్థితో పస్థితి ద్వార చూపవలెను ఉదాహరణ : మంత్రి సంహిత 3-2 నందు చివరి పదము "జాత వేదసే". పూర్వమందున్న క్రమ పదము "అగ్నయే జాత వేదసే". అంతటితో ఆ మంత్రము ముగియును. కనుక మంత్రావసాన మందున్న "జాత వేదసే" అను

దానిని" అగ్న యే జాతవేదసే" అని, క్రమము చెప్పిన తర్వాత, స్థితోపస్థితి ద్వారా, అనగ "జాతవేదస ఇతి జాతవేదసే" అని చెప్పుచు పూర్తి చేయవలెను. అనగ చివరి రెండు క్రమ పదములు– అగ్న యే జాతవేదసే । జాతవేదస ఇతి జాతవేదసే ॥" అని యగును. ఈ విధముగ స్థితోపస్థితి ప్రదర్శనము మంత్రావసానమందు కూడ చేయవలెను. [196]

అవతారిక :

ఇంత వరకు క్రమ సంహితనెట్లు కూర్చవలెనో సూ 183 నుండి చెప్పుచు, మతాంతర సంప్రదాయములను కూడ చూపిరి. కాగ పద సంహిత, క్రమ సంహిత నిర్మాణమును శాఖాంతర సంప్రదాయములతో సహా వివరించిరి. వీనినన్నిటినీ దృష్టిలో నుంచుకొని, ఇకనిపుడు ఉపసంహారముగ సర్వశాఖామోదమగు ఒక సామాన్య సూత్రమును చెప్పుచున్నారు.

సూత్రము : యథాసమామ్నాతం క్రమావసానం సంక్రమేషు ॥
పరిమళ : యథా। సమామ్నాతమ్। క్రమావసానమ్। సంక్రమేషు ॥

గలిత పదములను విసర్జించి అగళిత పదములతోని సంధాన మును సంక్రమ మందురు. అట్టి సంధానము చేయుట యందు, క్రమావసానము తత్తత్ క్రమ సంహిత ననుసరించియె యుండును. ఇది ఆయా శాఖా సంప్రదాయ బద్ధము. మంత్రావసానము క్రమావసానము కానేరదు. కాగ ఆయా శాఖలకు సంబంధించి క్రమ సంహిత యందలి అవసానమే క్రమావసాన మగునని భావము. [197]

సూత్రము : వృద్ధం వృద్ధిః ॥
పరిమళ : ప్రథమాధ్యాయాంతిమ సూత్ర వివరణమును చూచి గ్రహించునది. [198]

నాల్గవ అధ్యాయము సమాప్తము.

అధ్యాయము - 5

సూత్రములు 46. **అవగ్రహవిధి.**

అవతారిక :

ఆచార్య కాత్యాయనులు "స్వర సంస్కారయో శ్ఛందసి నియమః" అని గ్రంథారంభమున ప్రతిజ్ఞ చేసిరి తదనుగుణముగ ప్రథమాధ్యాయమున కొన్ని సంజ్ఞలను పరిభాషా రీతులను చెప్పిరి ద్వితీయాధ్యాయమున "స్వరిత వర్జమేకోదాత్తం పదం" (2-1 సూ) ఇత్యాది విషయములతో స్వరరీతులను చెప్పిరి. సంస్కారమునకు సంబంధించి అధ్యాయములు 3, 4 లలో వివరించిరి. అందు "అర్థః పదమ్" (సూ 3-2) అని పద లక్షణము చెప్పిరి. "పదాన్త పదాద్యోః సంధిః" (సూ 3-3) సంహితా లక్షణము చెప్పిరి. అట్లే "క్రమః స్మృతి ప్రయోజనః (సూ 4-182) అని ప్రారంభించి క్రమ సంహితను వివరించిరి. ప్రాసంగికముగ సంక్రమము మొదలగు కొన్ని విశేషములను వివరించిరి. ఇకనిపుడు పద, క్రమ సంహితలకు సాధారణమై యుండు అవగ్రహ విధానము, నియమములను చెప్పచున్నారు.

"అవగ్రహ" యనగ సమాస పదమందలి అవయవ పదముల రెండింటిని వేరుచేసి చూపుట. (సమాసపదే ద్వయోః పదయోః పృథ గ్గ్రహణం అవగ్రహః) ఇకనిపుడు వివిధములగు ప్రక్రియలను పరిశీలించుదము గాక.

సూత్రము : సమాసేఽవగ్రహో హ్రస్వసమకాలః ॥

పరిమళ : సమాసే । అవగ్రహః । హ్రస్వసమకాలః ॥

పద పాఠమున సమాస పదమును విభజించి అవగ్రహ చిహ్నముతో (-) చూపుదురు. అట్లు వేరు చేయబడిన రెండు పదములను ఉచ్చరించుట యందు హ్రస్వసమకాలము (ఒక మాత్రా కాలము) వ్యవధానము ఉండును. సమాస పదమును అవగ్రహతో చూపునపుడు రెండు పదముల మధ్య ఉచ్చారణ వ్యవధానము ఏక మాత్రాకాలికము. ఇది అధికార సూత్రము. [1]

ప్రక్రమ-థనము :

సంస్కృత భాష యందలి పదములు ప్రధానముగ రెండు విధములు. 1. శుద్ధ పదములు, 2. వృత్తి పదములు శుద్ధ ప్రాతి పదిక కంటె సుప్ ప్రత్యయములు చేరటచేతను, శుద్ధ ధాతువు కంటె తిజ్ ప్రత్యయములు చేరుటచేతను శుద్ధ పదములు ఏర్పడును ఇట్టి శుద్ధ పదములను, ధాతు ప్రాతి పదకము లనాధారము చేసికొని పంచవిధవృత్తుల వలన ఏర్పడు పదములు వృత్తి పదములు. ఈ వృత్తులు - "కృత్తద్ధిత సమాసైక శేషసనాద్యన్తాః పంచవృత్తయః అని వ్యాకరణ శాస్త్రమున వివరింపబడెను. ఈ వృత్తులచే నేర్పడిన కృదంత, తద్ధితాంత, సమాస, ఏకశేష, సనాద్యంత పదములలో, సమాసమును పదపాఠమున అవగ్రహతో, చూపవలెనని పూర్వ సూత్రముచే చెప్పబడినది.

ఇకనిపుడు సమాస పదము కాని పదములలో కూడ కొన్నిటి యందలి ప్రత్యయ భాగముగాని, ఏక దేశ భాగమునుగాని అవ గ్రహతో పద పాఠమున చూపుదురు. కనుక అట్టి వానిని ఈ క్రింది సూత్రములలో వివరింతురు. కాగ ఈ చెప్పబోవు సూత్రము సమాస భిన్న పదములకు సంబంధించినవి యగును (అసమాసార్థోఽ యమారంభః) ॥

సూత్రము : తరతమయో శ్చాతిశయేఽదక్షిణ ప్రత్యాసజ్గే ॥

పరిమళ : తరతమయోః । చ । అతిశయే । అదక్షిణ ప్రత్యాసజ్గే ॥

తర, తమ – ఇవి అతిశయార్థ వాచకములగు తద్ధిత ప్రత్యయములు. అట్టి ఈ ప్రత్యయములు "దక్షిణ" శబ్దము కంటె భిన్నమగు పదములతో కూడి యుండినచో, ఆ పదమును పద పాఠములో ప్రత్యయము నుండి వేరుచేసి అవగ్రహతో చూపవలెను.

పూర్ణ తరమితి పూర్ణ-తరమ్ । (వా 18-10) ॥ వహ్నితమమితి వహ్ని-తమమ్ (వా 1-8) ॥ సస్ని తమమితి సస్ని-తమమ్ (వా 1-8) ॥

సూత్రమున "అతిశయార్థ వాచకములగు" అని చెప్పుటచే కారోత్తరేణ (వా 19-82); మాతరమ్ (వా 19-12) ఇత్యాది పదములలో దేశియగు తర, తమ అనునవి అవగ్రహనించి వారింపబడెను.

"అదక్షిణ" (దక్షిణా శబ్దము కంటె భిన్నమగు) అని చెప్పుటచే దక్షిణ తర, దక్షిణ తమ పదములలోని తర, తమ అనునవి పద పాఠమున అవగ్రహ నుంచి వారింపబడినవి [2]

సూత్రము : వీతమ హూతమ సూతమ గోపాతమ రత్నధాతమ వసుధాతమాః పూర్వేణ ॥

పరిమళ : వీతమ, హూతమ, సూతమ, గోపాతమ, రత్నధాతమ, వసుధాతమ – ఈ పదములను, పూర్వ భాగము నుంచి వేరుచేసి పద పాఠమున అవగ్రహతో చూపవలెను. దేవవీతమ ఇతి దేవ-వీతమః (వా 11-37); దేవహూతమమితి దేవ-హూతమమ్ (వా 1-8); సుషూ తమమితి సు-సూ తమమ్ (వా6-30); సుగోపా తమ ఇతి సు-గోపాతమః (వా 8-31); రత్నధాతమమితి రత్న-

ధాతమమ్ (ఋక్ 1-1-1); వసుధాతమమితి వసు-ధాతమమ్ (వా 27-15)

గమనిక : సూత్రమున రత్నధాతమ, వసుధాతము-అని యుండ రాదు. కేవలము ధాతమ అనియె యుండవలెను. అపుడు సూత్రమే ఇచ్చిన ఉదాహరణలకు వీనితో సామ్యము సిద్ధించును. లేనిచో సూత్రార్థమునకు, ఉదాహరణములకు పొంతన కుదరాదు. పద కారులు రత్నధాతమ, వసుధాతమ పదములను అఖండ పదములుగనె భావించి, పద పాఠమున ధాతమ అను దానిని అవగ్రహతో చూపిరి. కనుక సూత్రమున ధాతమ అనియె యుండవలెను.

అట్లు కానిచో, ఈ రత్నధాతమ, వసుధాతమ పదములను తర్వాత సూత్రములో చేర్చవలెను. అపుడు "సర్వదేవ జనేభ్యః" యందువలె ఈ పదము నుండి కూడ పూర్వ భాగమును వేరుచేసి అవగ్రహతో రత్న-ధాతమమ్, వసు-ధాతమ్ అని చూపవచ్చును. అయితే పూర్వం ప్రకటించిన గ్రంథములలో కూడ ఈ సూత్రము, ఉవట భాష్యములు ఇట్లే యున్నవి. దీనిని మరి యొకసారి పరిశీలింతురు గాక యని పండితులను కోరుచున్నాను. [3]

సూత్రము : సర్వదేవ జనేభ్యశ్చ ॥

పదపాఠ : సర్వదేవ జనేభ్యః । చ ॥

"సర్వదేవ జనేభ్యః" అను పదమున, పూర్వ భాగమును మిగిలిన వాని నుండి వేరుచేసి అవగ్రహతో చూపవలెను. సర్వదేవ జనేభ్య ఇతి సర్వ-దేవ జనేభ్యః ... (వా 30-8)

ఈ పదమందు సర్వ, దేవ, జన అను మూడు అవాంతర పదములున్నవి. వీనితో సమాసము చెప్పునపుడు, 'జన' అనునది చివరి పదమగును. కనుక దీనిని మిగిలిన వాని నుండి వేరుచేయ

వలసి యుండగ (సూ 5-7); దానికి అపవాదముగ పూర్వముగనే
ఈ సూత్రము చెప్పబడినది. [4]

సూత్రము : తూణవధ్మముత్తరేణ ॥

పరిమళ : తూణవధ్మమ్ । ఉత్తరేణ ॥

"తూణవధ్మమ్" అను పదమున చివరి అక్షరమును అవగ్రిహతో చూపవలెను. తూణవధ్మమితి తూణవ-ధ్మమ్॥ (వా30-19].
[5]

సూత్రము : రాయస్పోషదే విజావేతి చ ॥

పరిమళ : రాయస్పోషదే । విజావా । ఇతి । చ ॥

రాయస్పోషదే, విజవా – అను ఈ పదములలోని చివరి అక్షరమును అవగ్రిహతో చూపవలెను

రాయస్పోషద ఇతి రాయస్పోష-దే (వా 5-1)
విజావేతి విజా-వా ... (వా 12-51). [6]

సూత్రము : బహుప్రకృతా వాగన్తునా పర్వణా ॥

పరిమళ : బహుప్రికృతౌ । ఆగన్తునా । పర్వణా ॥

బహు ప్రకృతి మనగ అనేక పదములు గల్గిన సమాస పదము. అట్టి దానిని పద పాఠములో చూపునపుడు, ఆగన్తునా పర్వణా = చివరి పదముతో అవగ్రహ చూపవలెను. అనగ సమాస పదమందు చివరనున్న పదమును పూర్వ భాగము నుంచి వేరుచేసి చూపవలెను. అంతియకాని ఆ సమాస పదమునకు విగ్రిహ వ్యాకము చెప్పునపుడు చివరన వచ్చు పదమును గ్రహించరాదు. [సమాస లక్షణేన యదాగన్తుకం పదం తదిహ గృహ్యతే । నతు పాఠేన । ఇతి ఉవటః ॥ అత్రాగన్తుక పదేన సమాసే యదన్త్యం

పదం తదేవాభిప్రేతమ్ । నతు పాఠతః । తేనాన్త్య పదస్య పదద్వయాత్మకత్వేఽపి ఏకపదవత్ పూర్వపదేఽపివా అవగ్రహః । యథా సుప్రజా ఇతి సు-ప్రజాః సుప్రియానా ఇతి సు-ప్రియానాః ॥ (అనంత భట్టః) ॥) ఉదాహరణాలు; ప్రజాపతిరితి ప్రజా-పతిః...(వా31-19); ప్రజాపతి గృహీతయేతి ప్రజాపతి-గృహీతయా ॥ (వా 13-54) ॥ [7]

సూత్రము : తద్వతి తద్ధితే న్యాయ సంహితం చేత్ ॥

పరిమళ : మత్వర్థీయ ప్రత్యయముతో గాని, తద్ధిత ప్రత్యయమగు "వత్" తో గాని కూడి యున్న పదము నుండి ఈ ప్రత్యయమును వేరుచేసి అవగ్రహతో చూపవలెను. ఈ ప్రత్యయములతో ఆ పద నిష్పత్తి వ్యాకరణ శాస్త్రరీత్యా సంధత్తమై యుండవలెను అపుడు మాత్రమే ఈ సూత్రము ప్రవర్తించును. ఉదాహరణ : మత్వర్థీయ ప్రత్యయాంత పదము : మధుమదితి మధు-మత్ (వా 13-28). హిరణ్యవదితి హిరణ్య-వత్ (వా 8-63) ॥. ఇక తద్ధితమగువత్ ప్రత్యయాంత పదములు, సంవతమితి సమ్-.తమ్ । (వా 11-12)

మత్వర్థీయ వతుప్ ప్రత్యయమగుటచే "ఏతావాన్" అను పదమున అవగ్రహరాదు. ఇచట ఈ పదము పరిమాణ వాచకము. వ్యాకరణ రీత్యా సంధత్తమై యుండవలెననుటచే ఊర్జస్వన్తమ్; పయస్వన్తమ్, మరుత్వన్తమ్ అను పదములలో అవగ్రహ వారింప బడినది. ఇచట సంధి కార్యము లేదు. [8]

సూత్రము : తస్త్వత్రాతాతిషు చ ॥

పరిమళ : తస్, త్వమ్, త్రా, తాతి - ఇవి తద్ధిత ప్రత్యయములు. వీనిని పద పాఠమున ప్రకృతి నుండి వేరుచేసి అవగ్రహతో చూపవలెను. 1. తస్ - ఋతుతః ఇత్యృతు - తః ... (వా 28-57) 2. త్వమ్ - దేవత్వమితి దేవ-త్వమ్ ... (వా 31-17); 3. త్రా-

దేవతేతి దేవ-తా ...(వా 6-20); 4. తాతి - జ్యేష్ఠ తాతిమితి దేవతేతి దేవ-తా ... (వా 6-20). 4. తాతి-జ్యేష్ఠ తాతిమితి జ్యేష్ఠ - తాతిమ్ ॥ (వా 7-12). [9]

సూత్రము : ధా త్వర్థే యకారే స్వరపూర్వే ॥

పరిమళ : "ధాత్వర్థే యకారే" - అను దానిచే సనాది ప్రత్యయం "య" తో కూడిన సుప్ ధాతువు నుండి నిష్పన్నమగు నామ పదము గ్రహించబడును. సుప ఆత్మనః క్యచ్ (పా 3-1-8); కర్తుః క్యఙ్ సలోపశ్చ (పా 3-1-11); లోహితాదిడాజ్భ్యః (పా 3-1-13) ఈ సూత్రముల నుండి వచ్చు య ప్రత్యయాన్తమగు నామ పదములు గ్రహింపబడును. అట్టి పదములలో నున్న ప్రత్యయ "యకారము" కంటె పూర్వమందు అచ్చు (స్వరము) యున్నచో, ఆ యకారము తో కూడిన తర్వాత భాగము నంతయు అవగ్రహాతో చూపబడ వలెను. ఉదాహరణలు వృషాయమాణః । వృషయమాణ ఇతి వృష - యమాణః (వా 3-26); అఘాయతః । అఘయత ఇతి అఘ-యతః (వా 3-26) వృషా, అఘా అను దీర్ఘము ఛాందసము. కనుక నె పదపాఠమున వికారములేని శుద్ధ పదమును చూపి అవగ్రహాతో వివరింపబడుచున్నది.

సూత్రమున "ధాత్వర్థే" యని చెప్పుటచే "జాయమానః" మొదలగు పదములు ఈ సూత్ర పరిధి నుండి వారింపబడినవి. ఇచట "య" సనాది ప్రత్యయము కాదు అట్లే "స్వరపూర్వే" అని చెప్పుటచే "ఇన్ద్రాయ పచ్యతే మధు" అనుచోట్ల పచ్యతే మొదలగు పదములు వారింపబడినవి. ఇచట 'య' కు పరముగ హల్లు ఉన్నది. అంతేకాదు 'య' సనాది ప్రత్యయమును కాదు. నిజమునకు స్వర పూర్వే - దీని విషయమున వైదికోదాహరణము దొరకలేదు. కనుక లౌకిక వాక్యము చూపబడినది. ఇట్టి ఉదాహరణకు రూపో దాహరణములని సాంకేతిక సంజ్ఞ. [10]

సూత్రము : వాంసౌ చ భూతకాలే స్వరేణ హ్రస్వాదనుషి ॥

పరిమళ : వాంసౌ । చ । భూతకాలే । స్వరేణ । హ్రస్వాత్ । అనుషి ॥

భూతకాలార్థ వాచక పదమందున్నట్టియు, హ్రస్వమగు స్వరమును పూర్వమందు కలిగినట్టియు, పద నిర్మాణములో సంప్రసారణముచే రూపాంతరము చెందనట్టి 'వాంస' ప్రత్యయము పద పాఠమున అవగ్రహంతో చూపబడును. ఉదా : జక్షివాంస ఇతి జక్షి-వాంసః (వా 8-19); పపి వాంస ఇతి పపి-వాంసః (వా 8-19); సస్రృవాంస ఇతి సస్రృ - వాంసః (వా 9-19) ॥

సూత్రమున "భూతకాలే" అని చెప్పుటచే "సువిద్వాంసః" మొదలగు పదములలోని "వాంస" కు అవగ్రహ వారింపబడినది. సువిద్వాంస ఇతి సు-విద్వాంసః ॥ ఇచట "వాంస" కాలవాచకము కాదు. అట్లే స్వరాత్ అని చెప్పుటచే చికిత్వాంసః మొదలగు పదములు వారింపబడినవి. అచట "వాంస" కుముందు హల్లున్నది. హ్రస్వేణ అని చెప్పుటచే జిగీవాంసః ఇత్యాది పదములు వారింప బడినవి. "వాంస" కు పూర్వమందు దీర్ఘ స్వరమున్నది.

"అనుషి" అని చెప్పుటచే "తస్థుషః" (వా 7-42) ఇత్యాది పదములు వారింపబడినవి. ఇచట వస్ నకు సంప్రసారణముచే 'ఉస్' అయినది. ఈ విధముగ దళ సార్థక్యము చూపడమైనది. [11]

సూత్రము : ప్రత్నపూర్వ విశ్వేమర్తుభ్యస్థా ॥

పరిమళ : ప్రత్న, పూర్వ, విశ్వ, ఇమ, ఋతు-వీని కంటె పరమగు "థా" ను అవగ్రహంతో చూపపలెను. ప్రత్నథేతి ప్రత్న-థా... (వా 7-12); పూర్వథేతి పూర్వ-థా, విశ్వథేతి విశ్వ-థా; ఇమథేతి ఇమ-థా (వా 7-12); ఋతుథేత్యృతు-థా (వా 20-65) ॥ [12]

సూత్రము : హ్రస్వవ్యంజనాభ్యాం భకారాదౌ విభక్తి ప్రత్యయే ॥

పరిమళ : హ్రస్వము కంటెగాని, వ్యంజనము కంటె గాని పరముగ నున్న భకారాది విభక్తి ప్రత్యయమును (భ్యామ్, భిః, భ్యః) పద పాఠమున అవగ్రహతో చూపవలెను. హ్రస్వము కంటె ఉదాహరణ : తత్కుభ్య ఇతి తత్కు-భ్యః (వా 16-27); అగ్నిభిరితి అగ్ని-భిః ॥ ఇక వ్యంజనము కంటె ఉదా : తిష్ఠద్భ్య ఇతి తిష్ఠత్-భ్యః; ధావద్భ్య ఇతి ధావత్-భ్య (వా 16-23).

"హ్రస్వము కంటె పరమగు" అని చెప్పుటచే కారేభ్యః, కూలేభ్యః ఇత్యాది పదములు వారింప బడినవి. అట్లే వ్యంజనము కంటె పరమగు" అని చెప్పుటచే "రామాభ్యామ్" మొదలగు పదములు వారింపబడినవి. విభక్తి ప్రత్యయమని చెప్పుటచే గర్దభః కుమ్భః ఇత్యాది పదములు వారింపబడినవి. ఇచట 'భ' విభక్తి ప్రత్యయముకాదు. [13]

సూత్రము : స్వితి చానతౌ ॥

పరిమళ : సు । ఇతి । చ । అనతౌ ॥

స్వితి = 'సు' ఇతి "సు" అను విభక్తి ప్రత్యయము. నతి అనగ మూర్ధన్యీకరణము. అనతి = మూర్ధన్య భావము పొందు నట్టి అని భావము. ఇక ఈ సూత్రములోనికి చకార బలముచే పూర్వ సూత్రమునుండి "హ్రస్వవ్యంజనాభ్యాం, విభక్తి ప్రత్యయే" అను పదములు అనువృత్తి వచ్చును. కాగ "మూర్ధన్యవికారము చెందనట్టియు, హ్రస్వముకంటె పరముగ నున్నట్టి, లేదా వ్యజనము కంటె పరముగనున్నటి 'సు' అను విభక్తి ప్రత్యయమును కూడ అవగ్రహతో చూపవలెను. అనగ 'సు' 'షు'గ మార్పు చెంద రాదని భావము.

ఉదా : అప్స్వితి అప్ - సు (వా 12-36); హృత్స్వితి హృత్ - సు (వా 17-44).

సూత్రమున "అనతి" అని చెప్పుటచే ఋతుః, అగ్నిషు ఇత్యాది పదములు వారింపబడినవి. హ్రస్వము కంటెయని చెప్పుటచే "రమాసు, యాసు" ఇత్యాది పదములు వారింపబడినవి. [14]

సూత్రము : వర్ణ సంఖ్యేఽన్య తరతః ॥

పరిమళ : వర్ణ సంఖ్యే । అన్యతరతః ॥

వర్ణశ్చ సంఖ్యా చ వర్ణ సంఖ్యే ॥ వర్ణమును (రంగు) తెలుపు పదములు, సంఖ్యా వాచక పదములు, సమాసములో ఉత్తర పదముగ నున్నచో, అవి పద పాఠమున వికల్పముగ (అన్యతరతః) అవగ్రహతో చూపబడును. ఉదాహరణలు : ధూమ్రరోహిత ఇతి ధూమ్ర-రోహితః కర్కన్ధు - రోహితః ॥ ఇక సంఖ్యా వాచకములు పంచదశేతి పంచ-దశ; సప్తదశేతి సప్త-దశ ॥ [15]

సూత్రము : అనుదాత్తోపసర్గే చాఖ్యాతే ॥

పరిమళ : అనుదాత్తమగు ఉపసర్గతో కూడిన క్రియా పదమును పద పాఠమున అవగ్రహతో చూపవలెను. ఉపస్తృణన్తీత్యుప-స్తృణన్తి (వా 25-39); అవధావతీత్యవ-ధావతి ॥ (వా 25-34).

ఉప, అవ అనునవి అనుదాత్తములు.

"అనుదాత్తమగు" అని చెప్పుటచే 'విభాతి' అనుపదము వారింపబడినది అచట వి ఉదాత్తము. [16]

సూత్రము : గిరిత్రశయోః ॥

పరిమళ : త్ర, శ అనువానివి పరమందు గల్గిన గిరి శబ్దమును అవగ్రహతో చూపవలెను. గిరిత్రేతి గిరి-త్ర (వా 16-3); గిరిశ ఇతి గిరి-శః (వా 16-4). [17]

సూత్రము : ఇవకారామ్రేడితా యనేషు చ ॥

పరిమళ : ఇవ, కార, ఆమ్రేడితము (ద్విరుక్త పదము), అయన- ఈ పదములు పరమందున్నచో, పూర్వ పదమును అవగ్రహతో

చూపవలెను. ఉదాహరణలు : ఇవ-సృచీ వేతి సృచి-ఇవ (వా 20-79); చమ్యా వేతి చమ్యా-ఇవ (వా 20-79); కార-హింకారా యేతి హిమ్-కారాయ (వా 22-7); వషట్కారేభిరితి వషట్-కారేభిః (వా 19-17); ఇక ఆమ్రేడిత పదము - యజ్ఞా యజ్ఞేతి-యజ్ఞా-యజ్ఞా (వా 27-41); సమ్సమితి సమ్-సమ్ (వా 15-76); యతో యత ఇతి యతః - యతః (వా 36-12); అయన-ఆయనా యేతి ఆ-అయనాయ (వా 22-7) [18]

సూత్రము : ఏకాత్సమీచీ ॥

పరిమళ : 'ఏక' శబ్దము కంటె పరమగు "సమీచీ" శబ్దమును అవగ్రహాతో పద పాఠమున చూపవలెను. ఏకమ్ । సమీచీతి సమ్-ఈచీ (వా 12-2); "సమీచీ" కంటె పూర్వమందు ఏక శబ్దము లేనిచో "సమీచీ" పదమును విడదీసి అవగ్రహాతో చూప నక్కరలేదు. విదా సమీచీ ఏదా । సమీచీతి సమీచీ ॥ [19]

సూత్రము : త్వాయవః శంయోర్బహిర్ధాస్మయుం మృణ్మయీం సుమ్న యాశుయా సాధుయా ధృష్ణుయా విశాల మనుయా ॥

పరిమళ : త్వాయవః శంయోః । బహిర్ధా, అస్మయుమ్, మృణ్మయీమ్, సుమ్నయా, ఆశుయా, సాధుయా, ధృష్ణుయా, విశాలమ్, అనుయా - అను ఈ పదునొకండు పదములు పద పాఠమున అవగ్రహాతో చూపబడును. త్వాయవ ఇతి త్వా-యవః...(వా20-87); శంయ్యోరితి శమ్-యోః (వా 3-43); బహిర్ధేతి బహిః - ధా (వా 5-11); అస్మయు మిత్యస్మ - యుమ్ (వా 11-13); మృణ్మయీమితి మృత్ - మయీమ్ (వా 11-59); సుమ్నయా ఇతి సుమ్న-యా (వా 12-67) ఆశుయేత్యాశు-యా (వా 13-10); సాధుయేతి సాధు-యా (వా 14-1); ధృష్ణయేతి ధృష్ణ-యా (వా 27-38); విశాలమితి వి-శాలమ్ (వా 14-9); అనుయేత్యను-యా (వా 15-6).

[ఉవట వ్యాఖ్యలో చివరగ వసుభ్య ఇతి వసు-భ్యః (వా 15-6) అని చూపెను. ఇది అసంగతము. వసుభ్యః అనునది 13-వ సూత్రించే గతార్థము చున్నది.] [20]

సూత్రము : మృగయుముభయాదతోఽపామార్గ కిమ్పూరుష మితి చ ॥

పరిమళ : మృగయుమ్, ఉభయాదతః; అపామార్గః, కిమ్పూరుషమ్-అను ఈ నాల్గు పదములను పద పాఠమున అవగ్రహాతో చూపవలెను 1. మృగయు మితి మృగ-యుమ్ (వా 30-7); ఉభయాదతః । ఉభయదత ఇతి ఉభయ - దతః (వా 31-8); అపామార్గః । అప మార్గేః అప-మార్గ (వా35-11); కిమ్పూరుషమ్। కిమ్పురుష మితి కిమ్-పురుషమ్ ॥ (వా 30-16). [21]

సూత్రము : పారావతానాగ్నిమారుతాశ్చేతి జాతూకర్ణ్యస్య ॥

పరిమళ : పారావతాన్, ఆగ్నిమారుతాః - అను ఈ పదములను కూడ అవగ్రహాతో చూపవలెనని జాతూకర్ణ్యని (వారొక శాఖా గురువులు) అభిప్రాయము. కాగ ఇతరులైన కాణ్వాది శాఖీయుల మతమున వీనికి అవగ్రహ రాదు. పారావతానితి పారా-వతాన్ (వా 14-25); ఆగ్నిమారుతా ఇతి ఆగ్ని-మారుతాః (వా 24-7). [22]

సూత్రము : అధీవాసమిత్యేకే ॥

పరిమళ : "అధీవాసమ్" అను పదమును కూడ అవగ్రహాతో చూపవలెనని కొందరి ఆచార్యుల మతము. అధీవాసమ్ । అధివాస మిత్యధి - వాసమ్ ॥ (వా 25-39) [23]

ఇంత వరకు ఏ పదములను పద పాఠమున అవగ్రహాతో చూపవలెనో చెప్పిరి. ఇకనిపుడు ఏ పదములను అవగ్రహాతో చూపకూడదో వానిని చెప్పుచున్నారు. కాగ ఈ చెప్పబోవు సూత్రములు అవగ్రహ నిషేధ సూత్రములు.

సూత్రము : ప్రతిషేధే నావగ్రహః ॥

పరిమళ : సమాసేఽవగ్రహః (సూ 5-1) అను సూత్రముతో అవగ్రహోధికారము చెప్పబడినది. దానికీ సూత్రము అపవాదము

"నిషేధార్థ వాచకమగు "నఙ్" నిపాతితో సమాసము జరిగిన, అట్టి సమస్త పదమును పద పాఠమున అవగ్రహాతో చూపరాదు" అని సూత్రార్థము. అరత్నసా (న రత్నసా); అనిరాః (న ఇరాః); అనమీవాః (న అమీవాః); ఇత్యాది పదములను అవగ్రతో చూపరాదు. పై స్థలములందు "నఙ్ (పా 2-2-6); నలోపోన ఞః (పా 6-3-7); తస్మాన్నుడచి (పా6-3-74) సూత్రములచే ఆ సమాస పదములు సిద్ధించును. [24]

ఈ దిగువ సూత్రములలోనికి ఈ సూత్రము నుండి "నాఽవగ్రహః" అనునది అనువృత్తిగ వచ్చును.

సూత్రము : ఉత్తరేణ చాకారేణ ॥

పరిమళ : ఉత్తరేణ । చ । అకారేణ ॥ నిషేధార్థ వాచకమగు "నఙ్" ఉత్తర వర్తియగు ఆ కారముతో సమసించగ వచ్చు సమాస పదమును అవగ్రహాతో చూపరాదు. అనాతతాయ (న ఆతతాయ) [వా 16-14]; అనాధృష్యః (న ఆధృష్యః) (వా 27-7), ఇత్యాది పదములను అవగ్రహాతో చూపరాదు. [25]

సూత్రము : ద్వా పూర్వమ్ ॥

పరిమళ : "ద్వా" - అను దానిని పూర్వమందు గల సమాస పదమును అవగ్రహాతో చూపరాదు. ఇది "వర్ణ సంఖ్యేఽన్యతరతః" (సూ 5-15) అను సూత్రమునకు అపవాదము.

ద్వావింశః (వా 14-28); ద్వాత్రింశత్ (వా 18-25) [26]

సూత్రము : సంఖ్యా పూర్వశ్చ ధా ॥

పరిమళ : సంఖ్యా వాచకమును పూర్వమందు గల్గిన ధా అను దానిని (ధా తో కూడిన సంఖ్యా వాచకమును) అవగ్రహతో చూపరాదు. అష్టధా (వా 8-62); దశధా, కతిధా (వా 23-57) ఇత్యాదులు. సంఖ్యా వాచకముతో కూడినట్టి అని చెప్పుటచే బహిర్ధా (వా 5-11); ఇత్యాది పదములకు అవగ్రహ యగును. బహిర్ధేతి బహిః - ధా ॥ (వా 5-11). [27]

సూత్రము : ద్వన్ద్వాని ద్వివచనాన్తాని స్వరాన్త పూర్వపదాని ॥

పరిమళ : ద్వివచనాన్తమగు ద్వంద్వ సమాసమున పూర్వపదము అజన్తముగ నున్నచో అట్టి సమాస పదమును అవగ్రహతో పద పాఠమున చూపరాదు. మిత్రావరుణా (వా 7-9); ఇంద్రాగ్నీ (వా 7-31); అగ్నీషోమయోః (వా 2-15) మొదలగునవి. ద్వివచనాన్తమగు ద్వంద్వమని చెప్పుటచే హవిర్ధానమ్ మొదలగు పదములకు అవగ్రహ నిషేధము లేదు. హవిర్ధేతి హవిః - ధా (వా 1-9) స్వరాన్త పూర్వ పదమనుటచే ఋక్సామయోః ఇత్యాది పదములకు అవగ్రహ నిషేధము వారింపబడినది. ఋక్సామయోరితి ఋక్- సామయోః (వా 4-9) [28]

సూత్రము : తద్ధితే చైకాక్షర వృద్ధావనిహితే ॥

పరిమళ : తద్ధితే । చ । ఏకాక్షరవృద్ధౌ । అనిహితే ॥

సమాసమందు పూర్వపదము ఏకాక్షరమై, సమాసోత్తర కాలమందు విధింపబడు తద్ధిత ప్రత్యయబలముచే ఆదివృద్ధి నొంది, ఆ వృద్ధ్యక్షరము ఉత్తర పదమునకు వ్యవహితముగనున్నచో, అట్టి తద్ధితాంత సమాస పదమును అవగ్రహతో చూపరాదు. అనిహిత మనగ అ వ్యవహితమని అర్థము. ఉదాహరణ : త్రైష్టుభేన (వా 11-9). త్రిష్టుప్-అనునది సమాసపదము. ఇందు త్రి ఏకాక్ష

రము. ఇపుడీ సమాస పదమునకు తద్ధిత ప్రత్యయము చేరుటచే "త్రైష్టుభమ్" అని ఆది వృద్ధితో నున్న పదము సిద్ధించెను. త్రైష్టుభమ్ వీని మ్యధవేకే అక్షరము లేదు. కనుక "త్రైష్టుభేన" అను పదమును అవగ్రహాతో చూపరాదు. అట్లే సౌభాగ్యమ్ (వా20-9) శోభనశ్చాసౌ భగశ్చ సుభగః। తస్యభావః సౌభాగ్యమ్ ॥

సూత్రమందు "తద్ధితే" అని చెప్పుటచే కేవల త్రిష్టుప్ పదమున కవగ్రహ కల్గును. త్రిష్టుప్ । తిస్రుబితి త్రి-స్తుప్ ॥ ఇట్లే సభగ ఇతి సు-భగః ॥ (వా 25-16).

ఏకాక్షర, వృద్ధౌ అని చెప్పుటచే అనేకాక్షర వృద్ధి కల్గిన పదమునకు నిషేధము లేదు. ప్రాజాపత్యా ఇతి ప్రాజా-పత్యాః (వా 24-31) ప్రజాపతి అను సమాస పదమున పూర్వ పదము అనేకాక్షర పదము.

అనిహిత అని చెప్పుటచే వృద్ధ్యక్షరమునకు ఉత్తర పదమునకు మధ్య అన్యవర్ణ వ్యవధానమున్నచో అవగ్రహకు నిషేధము లేదు. సామ్రాజ్యమితి సామ్-రాజ్యమ్. ఇచట పూర్వోత్తర పదములకు వ్యంజనమగు మకారముచే వ్యవధానమున్నదిగనుక అవగ్రహ సిద్ధించును. [29]

సూత్రము : అఞ్చతి సహత్యోః కృల్లోపే ॥

పరిమళ : అఞ్చ, సహ ధాతువుల కంటె విధించబడిన "కృత్" ప్రత్యయము లోపించగ ఏర్పడు పదమును అవగ్రహతో చూపరాదు. అఞ్చ → ప్రాఙ్ (వా 19-3); ప్రత్యఙ్ (వా 10-31).

సహ → ఋతాషాట్ (వా 18-38); పృతనాషాట్ (వా 17-39). ఈ అవగ్రహ నిషేధము అఞ్చతి, సహతి ధాతువులకు మాత్రమే. వాని కంటె విధించిన కృత్ప్రత్యయము లోపించినపుడే యగును.

ఇతర ధాతువులకుగాని, ఈ ధాతువులకైన కృత్ప్రత్యయము లోపించుచో ఈ నిషేధము వర్తించదు. అనగ వానికి అవగ్రహ సిద్ధించును సుకృదితి సు-కృత్ (వా 27-13); పృతనాషాహ్యాయ। పృతనాసహ్యాయేతి పృతనా-సహ్యాయ (వా 18-38). [30]

సూత్రము : అనురుసుభ్యామ్ ॥ (న। ఉరు-సు-భ్యామ్)

పరిమళ : ఈ సూత్రములోనికి పూర్వ సూత్రము అంతయు అనువృత్తి వచ్చును. కాగ న ఉరు సుభ్యామ్. ఉరు, సు పదములను పూర్వమందు కలిగి, అఞ్చతి, సహతి ధాతువుల కంటె విధించబడిన కృత్ప్రత్యయము లోపించినను ఆ సమస్త పదమును పద పాఠమున అవగ్రహతో చూపవలెను. ఉరువ్య ఇఞ్చ మిత్యురు - వ్య ఇఞ్చమ్ । ... (వా 15-25); సురుచ ఇతి సు-రుచః (వా 13-3); సుప్రాజి తి సు-ప్రాజ్ ... (వా 25-25) (న ఉరు అనురు)

ఈ సూత్రము పూర్వ సూత్రమునకు - కృత్ప్రత్యయము లోపించినపుడు అఞ్చ్, సహ్ ధాతుపదములకు విధింపబడిన అవగ్రహ నిషేధమునకు ప్రాప్తిశాపవాదము. [31]

సూత్రము : సమిదాభ్యాం వత్సరః ॥

పరిమళ : సమ్, ఇదా - వీనిని పూర్వమందు గల్గిన వత్సర శబ్దము లను పద పాఠమున అవగ్రహతో చూపరాదు ॥ సంవత్సరః । అసి । ఇదావత్సరః ... (వా 27-45) ॥ సమాసము నందు సమ్, ఇదా- వీని కంటె భిన్నముగు వానిని పూర్వమందు కల్గిన వత్సర పదమును అవగ్రహతో వ్యవధానము చూపవలెను. పరివత్సర ఇతి పరి- వత్సరః; ఇద్వత్సర ఇతీత్ - వత్సరః (వా 27-45) [32]

సూత్రము : ప్రాగ్నిభ్యామ న్ధౌ ప్రశ్లేషే ॥

ప్ర అగ్ని శబ్దములకు "ఇన్ధి-దీప్తౌ" అను ధాతువు కంటె

భిన్నమగు పదములతో ప్రశ్లిష్ట సంధి జరుగగ నేర్పడు సమస్త పదమును అవగ్రహాతో చూపరాదు ॥ ప్ర - ప్రాణః (వా 18-2); అగ్ని - అగ్నీధ్రీన్ (వా 19-18). ఇన్ధీ-దీప్తౌ అనుధాతువు కంటె భిన్నమగు వానితో ప్ర, అగ్ని అనువానికి ప్రశ్లిష్ట సంధి జరుగగ నేర్పడు సమస్త పదమునకు అవగ్రహ సిద్ధించును. ప్రేద్ధ ఇతి ప్ర-ఇద్ధ ॥ మరియు ఈ పదములకు ప్రశ్లిష్ట సంధి లేనిచో, అవగ్రహ సిద్ధించును. ప్రాయణాయ । ప్రాయనాయేతి ప్ర - అయనాయ (వా 22-7). [33]

ప్రక్రథనము :

ఇంత వరకు అవగ్రహ విధానముగాని, నిషేధముగాని స్పష్టమగు పదముల విషయముగ చెప్పబడినది. అనగ ఈ పదముల వ్యుత్పత్తి విషయమై సందేహము లేదు. కాని భాషలో కొన్ని పదముల వ్యుత్పత్తి సంశయగ్రస్తముగనున్నది. అట్టి పదముల విషయమై ఈ క్రింది సూత్రములలో అవగ్రహానుద్దేశించి చెప్పబడును. సారాంశము "అవగ్రహను సందిగ్ధ పదములకు చెప్పరాదు" అని సిద్ధాంతము.

సూత్రము : ప్రాజిత్రానుద్ధ్రిఃబ్రాయ సంశయాత్ ॥

పరిమళ : ప్రాజిత్రాను (వా 24-26); ఉద్ధ్రిః (వా 24-37) అబ్రాయ (వా 22-29)-ఈ పదముల వ్యుత్పత్తి సంశయగ్రస్తము కనుక వీనిని పద పాఠమున అవగ్రహతో చూపరాదు.

1. ప్రాజిత్రిన్ విషయమున పూర్వ పదము పచ్ - ధాతువగునా, పా-ధాతువగునా. అట్లే ఉత్తర పదము త్రా-ధాతుజమగునా, తనోతి ధాతునిష్పన్న మా అని సందేహము. కనుక "న అవగ్రహః ॥
2 ఉద్ధ్రిః విషయమున ఉత్ శబ్దము పూర్వ పదము, ధ్రిక-ధాతు

త్తర పదమగునా లేక ఉత్ రాతీతి ఉద్ధ్రిః అని వ్యుత్పత్తియా. - అని సందేహము. కనుక ఈ పదమునకు అవగ్రహ నిషిద్ధము.
3. అభ్రా్భయ - దీని విషయమున ఆపో బిభర్తి ధారయతీతి అభ్రః అనియగునా అనగ అప్ శబ్దము పూర్వ పదము, భృధాతుజ ముత్తర పదమగునా ? లేక అభ్రి వభ్రి మభ్రి చర గత్యర్థాః అను సూత్రమున చెప్పినట్లు ఇది గత్యర్థకమగు అభ్రిధాతుజ మగునా ? యని సందేహము. కనుక ఈ పదము పద పాఠమున అవగ్రహతో చూపబడదు. [34]

సూత్రము : జనయత్యా ఓషధయో వృషాయిపత నహి చన్మాస్మభ్య మజావయో వలగమ్ ॥

పరిషత్ : జనయత్యై, ఓషధయః వృషాయిపత, నహి, చన, అస్మభ్యమ్, అజావయః, వలగమ్ - అను ఈ ఎనిమిది సమస్త పదములను పద పాఠమున అవగ్రహతో చూపరాదు.

1. జనయత్యై : జనానాం యతిః తస్యై జనయత్యై (వా 1-22).

2 ఓషధయః : ఓషం దధతీ త్యోషధయః (వా 11-47). ఈ రెండింటికి సూ 5-1 చే అవగ్రహ ప్రాప్తించుచుండగ ఈ సూత్రముచే నిషేధము.

3. వృషాయిపత (వా 2-31). ఇచట సూ 5-10 చే అవగ్రహ ప్రాప్తి. కాని ఈ సూత్రంచే నిషేధము

4, 5, నహి । తేషామ్ । అమా । చన ... (వా 3-32). ఇచట సమాసత్వేన అవగ్రహ ప్రాప్తి. కాని ఈ సూత్రంచే నిషేధము.

6. అస్మభ్యమ్ - దీనికి సూ 5-13 చే అవగ్రహ ప్రాప్తి. కాని ఈ సూత్రంచే నిషేధము,

7. అజావయః (వా 3-43); ఏలగమ్ (వా 5-23) ఈ రెండింటికి సూ 5-1 చే అవగ్రహ ప్రాప్తించుచుండగ, ఈ సూత్రముచేత నిషేధము చెప్పబడినది. [35]

సూత్రము : సమానేఽనశ్వమేధే ॥

పరిమళ : అశ్వమేధ ప్రకరణము (అనగ సంహితలో 22, 23, 24, 25, మరియు 29వ అధ్యాయములు) నందు మినహాయించి, ఇతర అధ్యాయములందు వచ్చు "సమానః" అను పదమునకు అవగ్రహ నిషిద్ధము. అశ్వమేధ ప్రకరణమందు వచ్చు ఈ పదమును అవగ్రహతో చూపవలెను.

అశ్వమేధ ప్రకరణమున : సమాన ఇతి సమ్-ఆనః (వా 22-33).

ఇతర ప్రకరణములందు : మే । సమానః । అ సమానః (వా5-23). [36]

సూత్రము : వాయురసజాతః సముద్రమహోరాత్రే వైశ్వానరో విశ్వాహగ్ంయజ్ఞోఽసపత్నా గోధా గోధూమా ఆశుశుక్షణి ర్న్యగ్రోధః పురోడాశః ప్రావణేభిరశీతమతస్కరామస్మ సాశ్వత్థ ఉపస్తితిర్మాకి ర్విశ్వామిత్రో గోపాత్రమ్ప ఉగమంగాని కక్షీవన్త మదధాత్ వవీరవన్నిహరేణ ప్రావృతా ఘనాఘన ఈ దృఙ్ చాన్యాదృఙ్ శూషునాసః కుయవం కుచరః ప్రియఙ్గవో నీవారా ఏకాదశ షోడశ చన్ద్రమా ఆయవో వ్యాఘ్రోఽనడ్వాన్ గవిష్ఠరః కపర్దినే పులస్తయే నిషఙ్గిణే కులాలేభ్యః కర్మారేభ్యః పుఞ్జిష్ఠేభ్యో ద్వీప్యాయ నీప్యాయ కింశిలాయైలబ్బృదాః శూకరాయ శూకృతాయ చరాచరేభ్యః పారావతాన గోలత్తికా ఖురజగరో విపన్యవో దాక్షాయణా ఆయుధం సురామం బృహస్పతిర్వన స్పతిర్నరా శంసః సురభిర్నరిష్ఠాయై ॥

పరిమళ : 1. వాయుః (వా 33-44) 2. అసజాతః (వా 5-23) 3. సముద్రమ్ (వా 6-21) 4. అహోరాత్రే (వా 31-22) 5.

విశ్వానరః (వా 33/23) 6. విశ్వాహా (వా 17/48) 7. ఆగ్రయణః (వా 7-20) 8. అసపత్నాః (వా 7/25) 9. గోధా (వా 24-35) 10. గోధూమాః (వా 18-12) 11. ఆశుశుక్షణిః (వా 11/27) 12. న్యగ్రోధః (వా 23/13) 13. పురోడాశః (వా 21/59) 14. ప్రవణేభిః (వా 12/50) 15 అశీతమ (వా 2/20) 16 తస్కరాః (వా 11-78) 17. మస్మసా (వా 11-80) 18 అశ్వద్ధే (వా12-79) 19 ఉపస్తిః (వా 12-101) 20 మాంకిః (వా 13-11) 21. విశ్వామిత్రః (వా 13-57) 22. గోపామ్ (వా 3-23) 23. ప్రఉగమ్ (వా 15-11) 24. అంగాని (వా18-3) 25 కక్షీవన్తమ్ (వా3-28) 26. అదధాత్ (వా 19-77) 27. పవీరవత్ (వా 12-71) 28. నీహారేణ 29 ప్రవృతా (వా17-31) 30. ఘనాఘనః (వా17-33) 31. ఈదృఙ్ (వా 17-81) 32. చాన్యాదృఙ్ (వా 17-81) 33. శూఘనాసః (వా 17-95) 34. కయవమ్ (వా 18-10) 35 చరః (వా 5-20) 36. ప్రియఙ్గవః (వా 18-12) 37. నీవారాః (వా18-12) 38. ఏకాదశ (వా 18-24) 39. షోడశ (వా18-25) 40. చన్ద్రమాః (వా 33-90) 41. ఆయుఽః (వా 18-39) 42. వ్యాఘ్రః (వా 15-17) 43. అనడ్వాన్ (వా 29-59) 44. గవిష్ఠిరః (వా 15-25) 45. కపర్దినే (వా 16-43) 46 ప్రస్తరాయే (వా 16-43) 47. నిషఙ్గిణే (వా 16-20) 48 కులాలేభ్యః (వా 16/27) 49. కర్మారేభ్యః (వా 16-27) 50. పుఞ్జిష్ఠేభ్యః (వా16-27) 51. ద్వీప్యాయ (వా 16-31) 52. నీప్యాయ (వా 16-37) 53. కింశిలాయ (వా 16-43) 54 విలవృధాః (వా 16-60) 55 శూకరాయ (వా22-8) 56. శూకృతాయ (వా 22-8) 57. చరాచరేభ్యః (వా 22/29) 58. వారావతాన్ (వా 24/25) 59 గోలత్తికా (వా 24-37) 60. ఆఖుః (వా 3-57) 61. అజగరః (వా 24/38) 62 విపన్యవః (వా 34/44) 63 దాక్షాయణా (వా 34-52) 64 ఆయుధమ్ (వా 16-51) 65 సురామాణమ్ (వా 10-34) 66 బృహస్పతిః (వా 26-3)

67 వనస్పతిః (వా 29-35) 68. నరాశంసః (వా 29-37) 69. సురభిః (వా 25-35) 70 నగ్నిష్వాత్తా (వా 30-6) - ఈ డెబ్బది పదములను, విభజించి పద పాఠమున అవగ్రహాత్తో చూపరాదు.

ఈ డెబ్బది పదములలో కొన్నిటి వ్యుత్పత్తి సంశయగ్రస్తము. కొన్నిటి యందు సమాసము వ్యాకర శాస్త్ర బద్ధము కాదు. కొన్ని పదములు జాతి వాచకములు. ఇటువంటి కారణములచే వీనికి అవగ్రహ నిషేధింపబడినది. [యైశ్చ హేతుభిరేతాని పదాని నావగృహ్యన్తే తాన్వేతూ నన్యపదవ్యాజేన ఆచిఖ్యాసు రాచార్యాః వక్ష్యమాణ సూత్రైర్వక్ష్యతి। యేషు చ పదేషు వక్ష్యమాణ హేతవో న సన్తి తే జాతివచనాః ప్రత్యేతవ్యాః। యథాగోధూమ పారావతాదయః] [37]

విశేషాంశములు :

ఏ పదము యొక్క వ్యుత్పత్తి అస్పష్టముగను సందేహాస్పదముగ నుండునో ఆ పదము అవగ్రహాత్తో చూపబడదు ఉదాహరణకు "వాయుః" ఈ పదము "వీ" ధాతుజముగునా, "వా" ధాతుజముగునా "వాతేః వేతేర్వా" అని నిరుక్తకారులు అట్లే కొన్ని పదముల కాది యందు సందేహము. కొన్ని అన్యాయ సమాస పదములు. కొన్ని పదములలో ఉపసర్గ భాగమున కొంత లోపించుట జరుగును. అట్టి పదములు అవగ్రహాత్తో చూపబడవు. మరియు ఉపధా భూతమగు అచ్చునకు (స్వరము) అనునాసిక్యము వ్ననను ఆ పదము అవగ్రహాత్తో చూపబడదు. అను స్వారమాగము ముగ వచ్చినను అవగ్రహాత్తో చూపబడవు-అని కొందరి సిద్ధాంతము ఈ విషయములను ఈ క్రింది సూత్రముల ద్వార వివరించుచున్నారు.

సూత్రము : ఉత్తమ్భ నాదీన్యాది సంశయాత్ ॥

పరిమళ : ఉత్తమ్భ నాదీని। ఆది సంశయాత్ ।

సమాస పద మందలి ఉత్తర పదము యొక్క ఆది యందు సంశయమేర్పడినచో, ఆ పదమును అవగ్రహాతో చూపరాదు. ఉదా : ఉత్థమ్భనమ్ (వా 4-36); ఉత్థితాయ (వా 22-8); ఉత్థాయ (వా 11-64) ఈ మూడు సమాస పదములకు పూర్వ పదము 'ఉత్' రెండవ పదము స్థా, స్థంభ ధాతువులలో నొకటి. "ఉదస్థా స్తంభోః" అని పాణిని సూత్రము. ఈ పదముల సకారమునకు పూర్వ రూపము విధించెను. కాని కొందరాచార్యులు సకారమునకు లోపము చెప్పిరి. ఈ విధముగ ఉత్తర పదాది యందుండు సకారము పూర్వ రూపము చెందెనా లేక లోపించెనా అవి సంశయము. కనుక ఇట్టి పదముల నవగ్రహాతో చూపరాదు. కనుక "యథైతాన్యేవ మన్యాన్యపి ద్రష్టవ్యాని" అని ఉవటాచార్యులు చెప్పిరి। [38]

సూత్రము : విశౌజా ఇత్యన్యాయ సమాసాత్ ॥

పరిమళ : విశౌజా । ఇతి । అన్యాయ సమాసాత్ ॥ సంహితలో ఇన్ద్రోఽసి విశౌజాః (వా 10-28) అని యున్నది. ఇచట విశౌజా అనుపదము వ్యాకరణ సాధుత్వము లేనిది. నిజమునకు విదౌజా; (విదౌజా) అని యుండవలెను. ఇట్టి దుష్ట పదములను అవగ్రహాతో చూపరాదు. అనగ వీనికి అవగ్రహ నిషిద్ధము. [39]

సూత్రము : దిత్యౌహీ తుర్యౌహీ పష్ఠౌహీ హృదయౌపశేనేతి చ ॥

పరిమళ : దిత్యౌహీ, తుర్యౌహీ, పష్ఠౌహీ, హృదయౌపశేన అను ఈ పదములు కూడ దుష్ట సమాసజములు. కనుక వీనికి అవగ్రహ నిషిద్ధము. నిజమునకు దిత్య ఊహీ, తుర్య ఊహీ, పష్ఠ ఊహీ, హృదయ ఉపశేన అనియున్నపుడు అకార ఉకారములు కలసి ఓకారముగ మారవలెను (సూ 4-55). కాని ఔకారము వచ్చినది. ఇది వ్యాకరణ విరుద్ధము కనుక. ఇట్టి దుష్ట పదములను అవగ్రహాతో చూపరాదని భావము. [40]

సూత్రము : దుష్టరో విష్టరో విష్టపో విష్టమ్భో విష్టమ్భనీమ్ ॥

పరిమళ : దుష్టరః, విష్టరః, విష్టపః, విష్టమ్భః, విష్టమ్భనీమ్ – ఈ పదములను కూడ అవగ్రహాతో చూపరాదు.

దుష్టర పదమున "దుర్" అను ఉపసర్గ పూర్వ పదము. ఇక ఉత్తర భాగము తరతేర్వా తృణాతేర్వా అని ధాతు సంశయము. కనుక సంశయ గ్రస్త పదమునకు అవగ్రహ నిషిద్ధము. మిగిలిన పదములలో షకారము అన్యాయము. సాధురూపము విస్తరః ఇత్యాది. కనుక దుష్ట సమాసగ్రస్తములగుటచే మిగిలిన పదముల. కవగ్రహ నిషిద్ధము. [విష్టరాదీని అన్యాయ షత్వ సంహితాని । అతో షత్వాగమోఽపి పదకారైర్నకృతః ॥] [41]

సూత్రము : ఊవధ్యముగణా ఉఖఇష్కృతి రిష్కర్తార ముదర మిత్యు పసర్గైకదేశ లోపాత్ ॥

పరిమళ : ఊ వధ్యమ్, ఉగణా, ఉఖే, ఇష్కృతిః, ఇష్కర్తారమ్, ఉదరమ్ – ఈ పదముల యొక్క ఉపసర్గ పాక్షికముగ లోపించినది. ఇష్కృతిః, ఇష్కర్తారమ్ – వీని ఆదియందున్న "నిర్" అను ఉపసర్గలో నకార రేఫ భాగము లోపించినది. మిగిలిన పదములలో ఆది యందున్న "ఉత్" అను ఉపసర్గలో తకారము లోపించినది. ఇట్లు పదమందలి ఉపసర్గ యందు ఏకదేశి భాగము లోపించినచో వానికి అవగ్రహ నిషిద్ధము ఊవధ్యం వాతం... (వా 19–84); ఉగణా – నమ ఉగణాభ్యః (వా 16–24) ఉఖే – అభీన్ధతాముఖే (వా 11–61); ఇష్కృతిః – ఇష్కృతిర్నామ వః (వా 12–83) ఇష్కర్తారమధ్వరస్య (వా 12–110); పూష్టిర్మే రాష్ట్ర ముదరమ్ (వా 20–8) [42]

సూత్రము : సంస్కృతం సంస్కృతిర్మా సపచన్యః పుష్ట్రపలా మిత్యనునాసి కోపధత్వాత్ ॥

పరిమళ : సంస్కృతం, సంస్కృతిః, మాంస్పచన్యాః, పుంశ్చలూమ్ - ఈ నాల్గు పదములకు సూ 4-7; 8 సూత్రములచే ఉపధాను నాసికత్వము చెప్పబడినది. అట్లే ఈ తర్వాత సూత్రముచే కొందరాచార్యులు వీనికి అనుస్వారాగమమును చెప్పిరి. కనుక మాధ్యందిన శాఖీయులకు ఉపధాను నాసికత్వముచే ఈ పదములకు అవగ్రహ నిషిద్ధము. ఇక కాణ్వ శాఖీయుల మతమున అనుస్వారాగమముచే వీనికి అవగ్రహ నిషేధించబడినది. ఇట్లు ఉభయ మతమున ఈ నాల్గు పదములను అవగ్రహతో చూపరాదు.

తస్మా సంస్కృతమ్ (వా 4-34); ప్రథమా సంస్కృతిః (వా 7-14); మాంస్పచన్యా ఉఖాయాః (వా 25-36); పుంశ్చలూం హసాయా (వా 30-20). [43]

సూత్రము : అనుస్వారాగమత్వా దిత్యేకే ॥

పరిమళ : పూర్వ సూత్రమునుండి "సంస్కృతం సంస్కృతిః మాంసపచన్యా । పుంశ్చలూమితి" అనునది అంతయు ఈ సూత్రములోనికి వచ్చును. కాగ సూత్రము సంస్కృతం...... పుంశ్చలూమిత్యనుస్వారాగమత్వాదిత్యేకే । అని యగును.

కొందరాచార్యుల మతమున (కాణ్వశాఖీయులు) పూర్వ సూత్రమందు చెప్పిన సంస్కృతం...... మొదలగు నాల్గు పదములకు అనుస్వారాగమము వచ్చినది. కనుక అట్టి పదముల నవగ్రహతో చూపరాదని చెప్పిరి. కనుక వీరి మతమున "సంస్కృతమ్, సంస్కృతిః, మాంస్పచన్యాః పుంశ్చలూమ్" అనియే పదరూపము. అను నాసిక్యము లేదు. [44]

సూత్రము : పరీత్తోఽవత్తానాం సువితాయ సగ్దిరితి ॥

పరిమళ : పరీత్తః, అవత్తానామ్, సువితాయ, సగ్ధిః - అను ఈ నాల్గు పదములను అవగ్రహతో చూపరాదు.

పరీత్త : అవత్తానాం, సగ్ధిః – ఈ పదములు ధాత్వేక దేశ లోపముచే సిద్ధించినవి. కనుక లోప భూయిష్ఠములగువానికి అవగ్రహ నిషిద్ధము. "సువితాయ" అను పదము ఇణ్ గతౌ అను ధాతు నిష్పన్నమా? లేక ఉత్పత్తి వాచకమగు "సూ" ధాతు నిష్పన్నమా అని సందేహము కనుక సందేహగ్రస్తములగు వానిని కూడ అవగ్రహతో చూపరాదు. కాగ పరీత్తః, అవత్తానామ్, సువితాయ, సగ్ధిః – అను ఈ పదములకు పై చెప్పిన కారణములచే అవగ్రహ వారింపబడినది. ఉదా : పరీత్తోఽచరత్ (వా 9–9); అంగాదంగా దవత్తానాం... (వా 21–43);... సుదక్షః సువితాయ ... (వా 15–27); సగ్ధిశ్చమే సపీతిశ్చమే... (వా 18–9); ॥

మొత్తంమీద సమాస పదములకు అవగ్రహను నిషేధించు కారణములను క్రోడీకరించి ఈ దిగువ కారికను చెప్పిరి –

"ఆది మధ్యాన్తలుప్తాని సమాసాన్య న్యాయ భాఙ్జి చ॥
నావగృహ్ణన్తి కవయః పదాన్యాగమవన్తి చ॥ [45]

సూత్రము : వృద్ధం వృద్ధిః ॥

పరిమళ : ఈ సూత్రము ప్రథమాధ్యాయము చివర సూత్రముగ వ్యాఖ్యానించబడినది. ఆ వ్యాఖ్యనే ఇచటను గ్రహించవలెను.

పంచమాధ్యాయము సమాప్తము.

అధ్యాయము - 6

సూత్రములు 31. ఆఖ్యాతోపసర్గ స్వరనిరూపణము.

సూత్రము : అనుదాత్త మాఖ్యాతమామన్త్రితవత్ ॥
అనుదాత్తమ్ । అఖ్యాతమ్ । ఆమన్త్రితమ్ ॥

పరిమళ : ఆమన్త్రితమనగ సంభోధన పదము. ఆ పదమునకు "పద పూర్వ మామన్త్రితమనానార్థేఽపాదాదౌ" (సూ 2-17) అను సూత్రముచే, అనుదాత్తమును విధించిరి. ఆఖ్యాత అనగ క్రియా పదము. ఈ క్రియా పదము కూడ ఆమన్త్రితమువలెనే అనగ పద పూర్వం, అనానార్థే, అపాదాదౌ (ఆఖ్యాతం) అనుదాత్త మగును.

ద్వితీయాధ్యాయమందు "స్వరిత వర్జమేకోదాత్తం పదమ్" (సూ 2-1) అని పదమునకు స్వరవధిని సామాన్యముగ చెప్పిరి.

తరువాత "నో నౌ మే మదర్థే" (సూ2-3) మొదలగు సూత్రముల ద్వార నామ పదములకు సంబంధించిన స్వర విషయములు చెప్ప బడెను. అట్లే వా, చ, కము చిత్ మొదలగు నిపాతలను సూ 2-16 ఇత్యాది లందు నిపాత స్వర విధానము చెప్పిరి. అయితే ఆఖ్యాత, ఉపసర్గలకు సంబంధించిన స్వర నియమములు అచట వివరింపలేదు. కనుక వానినీ యధ్యాయమున వివరించుచున్నారు. అందును ఆఖ్యాతను గురించి ముందుగ చెప్పుచున్నారు. ఇదియును ఆమన్త్రితము వలెనె అను దాత్తమగును. అనుదాత్తమనగ సర్వాను దాత్తమనియె గ్రహించవలెను.

పదమును పూర్వమందు గల్గిన ఆఖ్యాత, నానార్థములు లేని ఆఖ్యాత, ఋక్ పాదాది యందు లేనట్టి ఆఖ్యాత, సర్వానుదాత్తము

లగును-అని సామాన్య సూత్రము. పదమును పూర్వమందు కల్గిన ధాతువు. పాదాది యందు లేనట్టి ధాతువు - ఈ రెండును క్రియా పదమునకు సర్వానుదాత్తమును చెప్పుటలో సమానములే. ఉదా : మా వస్తేన ఈశత గోవతే స్యాత (వా 1-1) ఇట్లే ... పరి తా బభూవ (వా 10-20) పాదాది యందున్న ధాతువు, పూర్వమందు పదము లేని ధాతువు రెండును సమాన స్థాయి లోనివే.

ఋధ్యామ త ఓహైః (వా 15-44). సుషావ సోమ ... (వా 19-2) ఈ యుదాహరణలోని ఋధ్యామ, సుషావ క్రియా పదములు. పాదాది యందున్నవి. పదమును పూర్వమందు లేనివి. కనుక నివి సర్వానుదాత్తములు కానేరవు. ఇవి మధ్యోదాత్తములు అనానార్థేః నానార్థకము కాని ధాతువు సర్వానుదాత్తము. నానార్థకమగుచో సర్వానుదాత్తము కాదు. ఉదా : పాహి యజ్ఞం పాహి యజ్ఞపతిం...(వా 2-6). ఇచట "పా" ధాతువు. రక్షించు, త్రాగు అను అర్థములను కల్గినది. కనుక సర్వానుదాత్తము కానేరదు. ఇది అంత్యోదాత్తము. [1]

ఈ విధముగ అనుదాత్తమగు ఆఖ్యాత లక్షణమును సామాన్యముగ వివరించి, ఇకనిపుడు ఉపసర్గకు చెందిన సామాన్య సూత్రమును చెప్పుచున్నారు.

సూత్రము : ఉపసర్గ ఉపసర్గే ॥

పరిమళ : ఉపసర్గ కంటె ఉపసర్గ పరముగనున్నచో, పూర్వమందున్న ఉపసర్గ సర్వానుదాత్తమగును. ఉదా : సమ్ప్రచ్యవధ్వముప సమ్ప్రయాతాగ్నే పథః (వా 15-53). ఇచట సమ్, ప్ర కలసియున్నవి. కనుక పూర్వమందున్న "సం" అనుదాత్తము.

మాధ్యందిన కాణ్వశాఖలలోని ఉపసర్గలను ఈ అధ్యాయము 24వ సూత్రమున చెప్పిరి ఉపసర్గకంటె ఉపసర్గ పరమగుట సమాస పదములందు చూడనగును. [2]

సూత్రము : ఆమ్రేడితే చోత్తరః ॥
(ఆమ్రేడితే। చ। ఉత్తరః).

పరిమళ : ద్విరుక్తమగు పదము ఆమ్రేడితము ఒకే ఉపసర్గ ద్విరుక్తమైనచో, అందు రెండవ పదము అనుదాత్తమగును. ఇది పూర్వ సూత్రమునకు అపవాదము. సంసమితి సమ్-సమ్ ... (వా 6-20); సంసమేతు ... (వా 6-20); ఉపోపేత్యుప-ఉప ... (వా 3-34); ఉపోపేన్నుమఘవనే ... (వా 3-34) [3]

సూత్రము : కృదాఖ్యాతయో శ్చోదాత్తయోః ॥

పరిమళ : కృదాఖ్యాతయోః । చ । ఉదాత్తయోః ॥

ఉదాత్తమగు కృదన్త పదమునుగాని, ఉదాత్తమగు ఆఖ్యాత పదమును గాని పరమందు గల్గిన ఉపసర్గ సర్వానుదాత్తమగును,

ఉదా : స్వః । ఆ భరన్తః ... (15-49). ఇచట భరన్తః అనునది ఉదాత్తమగు కృదన్త పదము 'ఆ' ఉపసర్గ అనుదాత్తము. ఇట్లే విభ్రాజమానః సరిరస్య ... (వా 15-52) ఇచట "వి" ఉపసర్గ అనుదాత్తము ఈ విధముగ ఆ, వి అనునవి ఉదాత్తమగు కృదన్త పదమును, ఉదాత్తమగు ఆఖ్యాతను పరమందు గల్గిన ఉపసర్గలు :

సంభరన్తి ... (వా 25-21); ఆ పవాతి ... (వా 25-33) ఇచట భరన్తి, పవాతి ఉదాత్తములగు ఆఖ్యాతలు కనుక పూర్వమందున్న ఉపసర్గలు సమ్, ఆ-ఇవి అనుదాత్తములు. కృదాఖ్యాతలని చెప్పుటచే తద్భిన్న పదములను పరమందు గల్గిన ఉపసర్గలు అనుదాత్తములు కావు. అనుగావోऽను భగ : ...(వా 29-19)

"ఉదాత్తములైన" అని చెప్పుటచే తద్భిన్న పదములను పరమందు గల్గిన ఉపసర్గలు అనుదాత్తములు కావు. ప్రయతిః, ప్రసితిః (వా 18-1) శివాం శగ్మాం పరిదధే ... (వా 4-2); పై వానిలో "యతిః, సితిః, దధే" అనునవి ఆద్యుదాత్తములుకావు. కనుక వానికి పూర్వమందున్న ప్ర, పరి, అను" - ఉపసర్గలు అనుదాత్తములు కావు. [4]

సూత్రము : నాభ్యేకాక్షరశ్చ స్వర సన్ధేయేఽకృతి ॥

పరిమళ : న । అభి । ఏకాక్షరః । చ । స్వరసన్ధేయే । అకృతి ॥

"అభి" అను ఉపసర్గ కంటెను; ఏకాక్షరమగు ఉపసర్గకంటెను స్వర సంధి చేయుట కవకాశము గల ఉపసర్గ కాని, కృదంత భిన్నమగు పదముగాని ఉన్నచో, అభి, ఏకాక్షరోపసర్గయు అనుదాత్తములు కానేరవు. అభికంటె స్వర సంధి చేయుట కవకాశము గల ఉపసర్గ యున్న ఉదాహరణ : అభి ఆ వర్తస్వ (వా 12-103) ॥ ఇట్లే అభి కంటె స్వర సంధి కవకాశము గల కృదంత భిన్న పదము అభి అసిఞ్చన్ (వా 10-1).

ఏకాక్షరోప సర్గ కంటె స్వరాత్మ
కోప సర్గ గల్గిన యుదాహరణ : వి ఆ అకరోత్ ...(వా 19-77)

ఏకాక్షర ఉపసర్గ కంటె స్వర సంధి చేయుగల కృదంతభిన్నపదము } వి ఆనట్ ... (వా 12-102)
వి అదధుః (వా 31-10)

ఇది పూర్వ సూత్రమున కపవాదము. [5]

సూత్రము : ఆ పూత జాతయోః ॥

పరిమళ : పూత, జాత - అను పదములలోనేది పరముగనున్నను తత్పూర్వమందున్న "ఆ" అను ఉపసర్గ అనుదాత్తము కాదు.

ఉదా : ఆ పూషః ఏభి ... (వా 4-2); ఆ జాతో విశ్వా ... (వా 12-13). ఇది కృదాఖ్యాతయోః ... అను 4వ సూత్రమున కపవాద. [6]

సూత్రము : అభినిప్రప్రతి శ్రితాత్రిణం భానవః పచతేషు ॥

పరిమళ : అభి, ని, ప్ర, ప్రతి అను ఈ ఉపసర్గల కంటె క్రమముగ శ్రిత, అత్రిణం, భానవః, పచత - అనునవి పరముగనున్నచో ఆ ఉపసర్గలు అనుదాత్తములు కావు.

ఉదాహరణలు : అధి శ్రితాః ... (వా 20-32); విశ్వం న్యత్రిణం ... (వా 17-16); ప్రభానవః ... (వా 15-24); ప్రతి పచతాగృభీమత ... (వా 21-60).

సూత్రము : ఉజ్జేష మావర్త అప నీ ఫణత్సనిష్యదత్సం వతం ప్రయాణం సఞ్చరన్తం సంరభధ్వం ప్రసితం విక్రమస్యేత్యేతేష్వను ॥

పరిమళ : ఉజ్జేషం, ఆవర్తే, ఆప నీ ఫణత్, సనిష్యదత్, సంవతం, ప్రియాణం, సంచరన్తం, సంరభధ్వం, ప్రసితం, విక్రమస్య — ఈ పది పదములలో దేనినైనను పరమందు గల్గిన "అను" - అనెడి ఉపసర్గ అనుదాత్తము కాదు.

1. ఉజ్జితమనూజ్జేషమ్ ... (వా 2-15), అను । ఉజ్జేషమ్ ।
2. సూర్యస్యావృత మన్వావర్తే ... (వా 2-27); అను । ఆవర్తే ।
3. అన్వాపనీఫణత్ ... (వా 9-14); అను । ఆపనీఫణత్ ।
4. అను సంసనిష్యదమ్...(వా 9-14); అను। సస్రసన్నిష్యదత్
5. పరిష్ఠామను సంవతమ్...(వా 11-12); అను । సంవతమ్ ।

6. అను ప్రియాణముపసో ..(వా 12-3); అను । ప్రియాణ మ్॥

7. యోనిమను సఞ్చరన్తమ్ ..(వా13-5) అను। సంచరన మ్॥

8. సఖాయోఽను సంరభధ్వమ్ ... (వా 17-38) అను । సమ్ । రభధ్వమ్ ॥

9. తృప్వీమను ప్రసితన్ద్రాణానః...(వా 3-9) అను । ప్రసితమ్॥

10. పృథివీమను విక్రమస్వ...(వా 12-5) అను। విక్రమస్వ॥ [8]

సూత్రము : ఓపప్రోదాత్తే ॥

పరిమళ : ఆ ఉప ప్ర ఉదాత్తే (అ+ఉప=ఓప; ప్ర+ఉదాత్తే= ప్రోదాత్తే).

ఉదాత్తమగు "ప్ర" అను ఉపసర్గ పరమందున్నచో తత్పూర్వమందున్న ఆ, ఉప-అను ఉపసర్గలు అనుదాత్తములు కావు. ఆ ప్రయాతు పరావతః ... (వా 18-72); ఆ ప్రయచ్ఛ దక్షిణాత్ (వా 5-19). ఉపప్రయాహి...(వా 34-19); ఉపప్రాగాచ్ఛసనమ్ (వా 29-23).

సూత్రము : అభిప్రేహ్యుప సమ్ప్రయాత ప్రత్యాతనుష్వా సుషావ ॥

పరిమళ : అభిప్రేహి, ఉప సంప్రయాత,ప్రత్యాతనుష్వ ఆసుషావ- ఈ పదము లందలి తొలి ఉపసర్గ సర్వానుదాత్తము కాదు. [అభి ప్ర ఏహి; ఉప సం ...; ప్రతి ఆ తనుష్వ; ఆ సు సావ;] ఉదాహరణాలు : అభిప్రేహి విర్దహ ... (వా 17-44); ఉప సంప్రయతాగ్నే ... (వా 15-53); ఉదగ్నే తిష్ఠ ప్రత్యాతనుష్వ ... (వా 13-17); ఆ సుషావ సోమమద్రిభిః ... (వా 19-2). [10]

ఇంతతో ఉపసర్గలకు సంబంధించిన విశేష స్వర వివరణము పూర్తి అయినట్లు భావించ వచ్చును.

ఇకనిపుడు పద మూడు సూత్రములలో ఆఖ్యాతకు సంబంధించిన స్వర విషయములు వివరింపబడును. అధ్యాయ ప్రథమ సూత్రమున ఆఖ్యాత అనుదాత్తమని సామాన్యముగ చెప్పబడినది. ఇకనిపుడా సూత్రమున కపవాదములను చెప్పుచున్నారు.

సూత్రము : ప్రకృత్యాఖ్యాత మాఖ్యాత పూర్వమ్ ॥

పరిమళ : ప్రకృత్యా । ఆఖ్యాతమ్ । ఆఖ్యాత పూర్వమ్ ॥

రెండు క్రియా పదములు వరుసగ నున్నచో, అందు పూర్వ మందున్న క్రియా పదము ప్రకృతి స్వరమును కలిగి యుండును. అనగ సంహిత, క్రమ, పద పాఠములయందు ఒకే స్వరమును కల్గియుండును. స్వరము నందు మార్పు ఉండదు ॥ ఉదా : పిబన్తు మదన్తు వ్యన్తు ... (వా 21-42) ॥ పిబన్తు మదన్తు । వ్యన్తు [11]

సూత్రము : ఉదాత్తాచ్చామన్త్రి తాదనన్తరమ్ ॥

పరిమళ : ఉదాత్తాత్ । చ । ఆమన్త్రితాత్ । అనన్తరమ్ ॥

ఉదాత్తమగు సంబోధనా వాచక పదము కంటె పరముగ నున్న ఆఖ్యాత పదము ప్రకృతి స్వరమునె కలిగి యుండును. ఉదా : అగ్నే పవస్వ (వా 8-38); హోతర్యజ ... (వా 21-29). హే అగ్నే పవస్వ ॥ హేహోతః యజ). [12]

సూత్రము : ఏకాన్తరాదపి ॥

పరిమళ : ఏకాన్తరాత్ । అపి ॥

ఉదాత్తమగు ఆమన్త్రిత పదముకంటె ఏక పద వ్యవధానము (ఒక పదము) గల్గిన ఆఖ్యాత పదమునకు ప్రకృతి స్వరమగును. ఉదా : బ్రహ్మన్నశ్వమ్భన్త్స్యామి ... (వా 22-42) (సంహితలో లేదు). దేవాః సధస్థా విద ... (వా 18-60); భన్త్స్యామి ॥ విద ॥ సూత్ర మందలి అపి శబ్దము ప్రకృతి స్వరమునకు వికల్పము చెప్పును ఉదా : ఇడే । ఆ । ఇహి । ఇచట ఇహి పద పాఠములో సర్వాను దాత్తముగ నున్నది. సంహితలో ఉదాత్తముగ నున్నది. ఇచటను ఆమన్త్రిత ఆఖ్యాతల మధ్య వ్యవధానము కలదు. [13]

సూత్రము : యద్వృత్తోప పదాచ్చ ॥

పరిమళ : యద్వృత్తమనగ యచ్ఛబ్ద రూపము. అన్ని లింగముల, లోను, అన్ని విభక్తులలోను, అన్ని సంఖ్యలలోను గల యచ్ఛబ్ద రూపములేగాక, యతః, యదా, యత్ర యది మొదలగు శబ్దములు కూడ యద్వృత్తమను పదముచే గ్రహింపబడును. ఇట్టి పదము ఆ వాక్యమందలి ఆఖ్యాత పదమునకు ఉప పదముగనున్నచో, అట్టి ఆఖ్యాతము ప్రకృతి స్వరమునె కలిగి యుండును.

ఇచట "ఉపపద" శబ్దముచే అర్థాన్వయము కలిగిన పద మనియె చెప్పవలెను. అనగ ఆ యద్వృత్తార్థము ఆఖ్యాతార్థముతో వేరుగ నేరుగ అన్వయించవలెను. ఈ యద్వృత్త పదము వాక్యము లో నెచటనైనను ఉండవచ్చును. అంతియెకాని ఆఖ్యాతకు అవ్యవ ధానమగు పూర్వమందుగాని, పరమందుగాని ఉండవలెనను నియ మము లేదు, అనగ అర్థాన్వయ ప్రాధాన్యతియెగాని, స్థాన ప్రాధా న్యము లేదు. ఈ విషయమె-

"యస్య యేనార్థ సంబంధో దూరస్థస్యాపి తస్యతత్ ।
అర్థతో హ్యసమర్థా నామానన్తర్యమకారణమ్ ॥ అను

కారికలో చెప్పబడినది. కనుక యద్వృత్తోపపదమును ఇట్టి భావము తో గ్రహించవలెను. అట్టి పదమునకు క్రియా పదముతో సాక్షా దర్థా న్వయముండెనేని, ఆ ఆఖ్యాతము ప్రకృతి స్వరమునె కలిగి యుండును. ఈ క్రింది ఉదాహరణలలో ఇది స్పష్టము కాగలదు.

1. యమాహుర్మనవస్తీర్ణ బర్హిషమ్ ... (వా 15-49)॥ ఇచట "యమ్" అర్థము కర్మత్వేన "ఆహుః" అనుక్రియా పదము తో నన్వయించుచున్నది.

2. యేన ఋషయస్తపసా సత్రమాయన్ ... (వా 15-49) ఇచట "యేన"కరణత్వేన క్రియతో నన్వయించును. ఆఖ్యాత

ఆద్యుదాత్త స్వరితములు. 3. యతో జాతో అరోచథాః ... (వా 3-14); ఇచట "యతః" అనునది అపాదానత్వేన క్రియాన్వయము అరోచథాః। 4. యథాయం వాయురేజతి...(వా 8-28) ఇచట "యథారేజతి" లోని "యథా" క్రియా విశేషణత్వేన క్రియాన్వయము ఏజతి। 5. యత్రి బుధయోజగ్మః ... (వా 18-58); 6. యది దివా యది నక్తమేనాసి చకృమ ... (వా 20-15)। యది చకృమ। యద్వృత్తమున కాఖ్యాతలో సాక్షాత్సంబంధము లేని ప్రత్యుదాహరణ - యదేకస్యాధి ధర్మణి తస్యావ యజనమసి। (వా 20-17) [14]

సూత్రము : హేశ్చ ॥

పరిమళ : "హి" కంటె పరమందున్న ఆఖ్యాత ప్రకృతి స్వరమును కలిగియుండును. ఆపో హి ష్ఠా మయోభువః...(వా 11-50). [15]

సూత్రము : ఉత్తరేఽపి ॥

పరిమళ : "హి" అనునది ఆఖ్యాత కంటె పరమందున్నను, ఆఖ్యాత ప్రకృతి స్వరమునె కల్గియుండును. ఇన్ద్రవా వామ శన్తి హి। (వా 7-8). [16]

సూత్రము : నేత్ ॥

పరిమళ : న, ఇత్ అను రెండు నిపాతుల కలయికచే "నేత్" ఏర్పడినది. ఇట్టి నేత్ కంటె పరముగనున్న ఆఖ్యాతకు ప్రకృతి స్వరమగును.

ఏష నేత్త్వదపచేతయాతై ... (వా 2-17). నేత్ త్వాత్ అపచేతయాతై। "నేత్" అనగ "కిమ్" (ఏమి) అను అర్థములో వాడుదురు. [17]

సూత్రము : సమనసస్కరత్ ॥

పరిమళ : "సమనసః" అను పదము కంటె పరముగనున్న "కరత్" అను ఆఖ్యాత ప్రకృతి స్వరము కల్గియుండును.

అసపత్నాః ససమనస స్కరత్ ... (వా 7-25). కరత్ ః [18]

సూత్రము : ద్వయోః పూర్వం సముచ్చయే ॥

పరిమళ : సముచ్చయార్థ వాచకములగు రెండాఖ్యాత పదములు వాక్యమందున్నచో, అందు పూర్వపదము ప్రకృతి స్వరమును కల్గియుండును. సముచ్చయమనగ రెండాఖ్యాతలు నొకే యర్థమును కలిగి యుండుట. లేదా ఒకే ఆఖ్యాతము వేర్వేరుగ భిన్న కర్తృ వాచకములతో గాని, కర్మ వాచకములతో గాని అన్వయించుట. శం చ స్థః వర్మ చ స్థః (వా 11-30). స్థః । స్థః ॥ శం చ వక్ష్వ పరిచ వక్ష్వ (వా 8-26). శం । చ । వక్ష్వ । పరి । చ । వక్ష్వ ॥ [19]

సూత్రము : వా విచారణే ॥

పరిమళ : ఒకే పనినివాడు చేయవలెనా, వీడు చేయవలెనా అని ఆలోచన (విచారము) చేయు వాక్యమందు "వా" అను పదముతో ఒకే క్రియా పదము రెండు సార్లు యోగించినచో అందు పూర్వమందున్నది ప్రకృతి స్వరమును కలిగి యుండును. దీనికి సంహిత యందుదాహరణము లేదు. కనుక లౌకికోదాహరణమును చూపుచున్నారు.

> దేవదత్తో భుంక్తామ్ వాయజ్ఞదత్తో భుంక్తామ్ ।
> మాధవః పశ్యతామ్ వా మధుసూధనో పశ్యతామ్ ॥ [20]

సూత్రము : అహ వినియోగే ॥

పరిమళ : వినియోగార్థము అనగ వేర్వేరు పురుషులను వేర్వేరు క్రియలందు నియోగించుట. అట్టి అర్థములో "అహ" వాడబడెనేని మొదటి క్రియాపదమునకు ప్రకృతి స్వరమగును. దీనికిని సంహితోదాహరణములు లేవు రూపోదాహరణము. దేవదత్తోఽహ గ్రామం గచ్ఛతు యజ్ఞదత్తోఽహ గాం పాలయతు ॥ ఇచ్చట "గచ్ఛతు" ప్రకృతి స్వరము కలిగి యుండును. (వినియోగో నామ ద్వయోః పురుషయోః కర్మద్వయే సమ్బన్ధః) [21]

సూత్రము : ఏవావధారణే ॥

పరిమళ : ఏవ । అవధారణే ॥

ఇద్దరు వ్యక్తులు రెండు పనులను చేయవలసియుండగా, అందు ఎవరు ఏ పనిని చేయవలెనో నిశ్చయించి చెప్పుటకు అవధారణ మందురు. ఈ నిశ్చయ భావము "ఏవ" చే సూచింపబడును. దీనికిని రూపోదాహరణమేగాని సంహితోదాహరణము లేదు. దేవదత్త ఏవ గ్రామం గచ్ఛతు, యజ్ఞదత్త ఏవ భుంక్తామ్ ॥ వాడే వెళ్ళాలి. వీడే తినాలి - ఇట్లు ఏవకారముతో చెప్పుటయె అవధారణము [అవధారణం నామ ద్వయోః కర్మణోః ద్వయోశ్చ కర్త్రోరేకస్మిన్ కర్మణ్యేకః కర్తావధ్రియతే, పరస్మిన్నన్యః).

పూర్వ సూత్రంలో చెప్పిన వినియోగమును సాధారణముగ మనం తెలుగులో వాడేమొ వెళ్తాడు, వీడేమో చదువుతాడు. ఇలా "ఏమొ" లను ఉపయోగించి చెప్తాము. [22]

సూత్రము : ఉపపదా ప్రయోగేఽపి చ ॥

పరిమళ : ఉపపదములనగ రెండు పదముల మధ్యగల-ప్రకృతము రెండాఖ్యాతల మధ్యగల - సముచ్చయార్థము, విచారణార్థము, వినియోగార్థము మొదలగు వానిని సూచించు, చ, వా, హ, అహ,

ఏవ – మొదలగు పదములు ఈ పదములు వాక్యములో స్పష్టముగ నున్నచో, పూర్వాఖ్యాత స్వర నిర్ణయము చెప్పబడినది.

ఇపుడీ సూత్రములో, ఆ వాక్యమందట్టి పదములను స్పష్టముగ చెప్పకపోయినను, వాక్యార్థముచే అట్టి సముచ్చయాద్యర్థము భాసించినచో తదనుకూలమగు ఉప పదమును చెప్పినట్లే భావించవలెను. అపుడు పూర్వమందుండు ఆఖ్యాత పదమునకు ప్రకృతి స్వరమగును. వీనికిని రూపోదాహరణములనె చూపుచున్నారు. సుఖం భవథ పవిత్రకం భవథ । ఇచట 'చ' లోపించినది. సుఖం చ భవథ పవిత్రకం చ భవథ ।

వైదికోదాహరణలకు శాఖాన్తమందు అన్వేషించవలెను. [23]

సూత్రము : పరోపాపావ ప్రతి పర్య న్వ ప్య త్య ధ్యాజ్ ప్రసన్నిర్దురు న్నివి స్వభి ॥

పరిమాళ : పరా, ఉప, అప, అవ, ప్రతి, పరి, అను, అపి, అతి, అధి, అజ్, ప్ర, సమ్, నిర్, దుర్, ఉత్, ని, వి, సు, అభి – ఈ ఇరువది (20) శుక్లయజుర్వేదమందు ఉపసర్గలుగ గ్రహింపబడినవి. వీనిలో ఏకాక్షరములు అగు తొమ్మిది ఉపసర్గలు ఉదాత్తములు. "అభి" యొక్కటియె అన్తోదాత్తము. మిగిలిన పదియును ఆద్యుదాత్తములు నిపాతలన్నియు ఆద్యుదాత్తములు. వీనిని గురించి శాకటాయనుడు తన ఫిట్ సూత్రములు 80, 81 యందు స్పష్టపరచెను.

